జనరంజని పుస్తకమాల * 40 *

LAXMI LIBRAR
MAGZINES, NEWS ...
& Telugu, Hindi, English. Books
No, 2-2-1164/1/4, Tilak Na...

## మాదిరెడ్డి సులోచన

# అభినేత్రి

నవభారత్ బుక్ హౌస్
ఏలూరురోడ్డు * విజయవాడ-2

ఆసక్తి దాయకమైన
నవభారత్ వారి
నవలా ప్రియదర్శిని
సాహితీ బాలెట్ పోటీలను
పరిశీలించి
పాల్గొనండి !

బహుమతులు పొందండి!

# అభినేత్రి

"రాజేశ్వరీ ఆర్ట్స్" నాట్యమండలి వారు నిర్వహించే నాటకం చూడటానికి జనం తండోప తండాలుగా రాకపోయినా నాట్యమండలి నడవడానికి డబ్బు వస్తుంది.

దాని మేనేజర్ సభాపతి బయటికి వచ్చి ఒకసారి ఆదుర్దాగా జనాన్ని చూసి వెళ్ళబోయాడు. పరుగెత్తుకుంటూ వచ్చే తబలిస్టు సాయినాథ్ కనిపించాడు.

"రాణీ బస్సు స్టాండులో లేదు గురూ!" ఒగరుస్తూ చెప్పాడు.

సభాపతికి ముచ్చెమటలు పోశాయి. "కనకతార" ఆడతామని టిక్కెట్లు అమ్మారు. మధ్యాహ్నం కథానాయికగా వేసే అమ్మాయి రాణి సభాపతితో పోట్లాడింది. అంతమాత్రానికే చెప్పకుండా పోతుందనుకోలేదు.

"ఇప్పుడెలా?"

"పోనీ, దమయంతిని వేషం వెయ్యమనండి."

"నీకు బుర్రుందా సాయీ! కనకతార కథ కోసం వస్తారుటోయ్ జనం. ఆ రాణిది పిటపిటలాడే వయసు. మత్తెక్కించే అందం. దాని కోసం వస్తారు."

"పోనీ, 'అనివార్యకారణాలవల్ల నాటకం వెయ్యటంలేదని ప్రకటిద్దాం."

"ఈ నాటకాల కోసం బంగారంలాంటి పొలం, మేడ అమ్మాను. ఇక కాళ్ళు చేతులే మిగిలాయి. అవి విరగకొట్టుకోమంటావా?"

"మరేం చేద్దాం? అరగంటే ఉంది సమయం"

ఇద్దరూ ఆలోచనలోపడిపోయారు. సభాపతి ఓ నిర్ణయానికి వచ్చినట్టు తల పంకించాడు.

"ఈ పూటకు దమయంతినే వేషం కట్టమంటాను. కాని ప్రజలు గోల చేస్తారు." సభాపతి గబా గబా బెంచు వెనకాలఉన్న మూడు గదుల ఇంట్లోకి వెళ్ళాడు. దమయంతి తీరికగా చాపపై పడుకుని చక్కెరపాకంలో వేసిన గవ్వలు తింటూంది. చేతిలో "అభిసారిక" పత్రిక ఉంది.

"దమీ...."

"మళ్ళీ ఏం అవసరం వచ్చింది?" విసుగ్గా ఇటు తిరిగింది. మొన్ననే సరదాపడి కొన్న నైలాన్‌చీర హీరోయిన్‌కని తీసుకుపోయాడు ఇంతకుముందే.

"నీ తిండి యావ యెంత తంటా తెచ్చిందోచూడు. భారత దేశంలోని జనాభాలా, అప్పుల్లా, తప్పుల్లా నీ ఒళ్ళు పెరిగిపోతుంది" అన్నాడు అక్కసుతో.

"నేను ఎలా పోతే మీకేం?"

"నాకే నష్టం. ఇప్పుడా రాణి మాయం అయింది. కథానాయిక వేషం వేయిస్తే నీవు వేదిక దడదడలాడిస్తావు" అన్నాడు.

"నే నెంత నష్టపోయానో మీకేం తెలుసు?" చివాల్నలేచి కూర్చుంది దమయంతి.

"డబ్బూ, అందం చూసి మోసపోయి, పరువు, మర్యాద వదిలి, ఆత్మీయులను దూరం చేసుకొని, మీ వెంట వచ్చినందుకు మిగిలిందేమిటి?" కళ్ళు ఒత్తుకుంది. "గిల్టు నగలు, ఊరూర తిరగటం ఇదేగా?"

"ఇది రోజూ ఉండే సోది. త్వరగా లే కనకతార వేషం వెయ్యాలి." అన్నాడు విసుగ్గా.

"మీ వేదిక విరిగిపోదూ?" వెటకారంగా అన్నది.



"పోయినా బాగుచేసుకోవాలి. లే....లే" అన్నాడు. దమయంతి ఆయాసపడుతూ లేచింది. లేపకపోతే సభాపతి మనిషికాడు." ఆ దెబ్బలు భరించటం చాతకావటంలేదు ఈ మధ్య.

లేచి మేకప్పు వేసుకోసాగింది విసుగ్గా. సభాపతి కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. దమయంతి అప్పుడప్పుడు వేషాలు వేస్తుందికాని కథానాయిక వేషం వేయటం ఇదే మొదటిసారి.

తొమ్మిదిన్నరకు నాటకం మొదలవుతుందని ప్రకటించారు. కాని పది కావస్తోంది. జనం ఈలలు వేస్తున్నారు. సభాపతి వేదిక మీదకివచ్చి. త్వరలోనే కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పాడు. ఆ మాత్రం ప్రకటనకే చప్పట్లు కొట్టారు జనం. అందరికీ నమస్కరించి తెర లోపలికి వచ్చాడు. హార్మోనియం వాయించే రత్నం కిల్లీ నములుతూ జులపాలు దువ్వుకుంటున్నాడు.

"అంతా సిద్ధమేనా?"

"మేం తయారే. మరి రాణి తిరిగి వచ్చిందా?"

"రాణి వెళ్ళిపోయిన సంగతి అందరకూ తెలుసన్న మాట?"

"ఆఁ....ఏదో అన్నది లెండి...." అన్నాడు ఆడంగిలా చేతులు తిప్పుతూ. నౌఖరుగా వేసే అబ్బి.

"అంటుంది. మీరు వింటారు. అందరికీ బుద్ధి చెబుతానురా. ఆంధ్ర దేశంలో సినిమాలు వచ్చాక నాటకాల ముఖం చూచిన నాథుడు లేడు. మూలపడిన ఈ కళను పునరుద్ధరిద్దాం అనుకోవటం నా మూర్ఖత్వం" టపా టపా లెంపలు వాయించుకున్నాడు సభాపతి.

"ఉన్న ఆస్తిపాస్తులు పోగా, జోలి మిగిలింది." విసుగ్గా లోపలికి వెళ్ళి నాటుసారా తీసుకుని గడ గడా రెండు గుక్కలు త్రాగాడు.

లోపలినుండి మందగమనంతో వచ్చే దమయంతి సీసా లాక్కుంది.

"ఇప్పుడేమొచ్చిందని సారా మూతికేశావ్?"

"నా కష్టాలు మరిచిపోదామని. శనిముఖమా. నిన్ను ఏ క్షణంలో ... వెంట తెచ్చానో నా సుఖశాంతులు హరించుకుపోయాయి, తగలడు" ...మెను మిగిలిన నటులున్నవైపు నెట్టాడు. సీసా తీసుకుని కూర్చున్నాడు.

సాయినాధ్‌కు సభాపతి అంటే గౌరవం జాలి ఉన్నాయి. ఆ కంపెనీలో మిగిలిన వారు తిట్టినా, అలక సాగించినా, తనుమాత్రం సభాపతితో స్నేహంగానే ఉంటాడు. ఈ రోజు కార్యక్రమం తన భుజస్కంధాలమీద వేసుకున్నాడు. కనకతార చాలా చోట్ల ఆడారు కాబట్టి అందరూ మొదటి అంకం ఏమిటో యెరుగుదురు. అది సిద్ధం చేశారు. రాజు, రాణి పిల్లలతో కొలువుతీరి ఉండటము. రాజుగా వేషంకట్టిన తను ముఖం చిట్లించుకున్నాడు. తనకు రెండంతలున్న మనిషి తనకు భార్యగా వేయటమా! దమయంతి మాత్రం నిండుగా కూర్చున్నది. తెరయెత్తే "రంగుడు" మహా ఆత్రంగా ఉంది. రంగస్థలంలో దమయంతిని చూచిన ప్రేక్షకుల భావాలు యెలా ఉంటాయో, చూడాలని తెర యెత్తబోయాడు. సాయినాధ్ వెళ్ళి టపా టపా రెండు బుర్రమీద ఇచ్చుకున్నాడు.

"ఒరేయ్ రంగూ! నీకు మతిగాని పోయిందేమిట్రా. ప్రార్థన కాకుండానే తెర యెత్తుతావా?"

"ఆలస్యం అయిందని...." ఏడ్పు గొంతుకతో అన్నాడు.

"ఊఁ.... రండర్రా...." మిగిలినవారిని పిలిచి ప్రార్థనా కార్యక్రమం పూర్తి చేశాడు.

తెర లేచింది. ప్రేక్షకులలో కలకలం బైలుదేరింది. సభాపతి ఓ క్రొత్తప్రక్రియ కనిపెట్టాడు. కథానాయిక వయ్యారంగా వెళ్ళి ప్రేక్షకులకు నమస్కరించటం, రాణి గొప్ప నటకురాలు. ఆమె నమస్కరిస్తుంటే కూర్చున్న అయిదు వందలమంది జనం తన ఒక్కరికే ప్రత్యేకంగా నమస్కరిస్తోందని భ్రమ పడేవారు.

దమయంతికి ఆ సంగతి తెలుసు. అందుకనే తనూ లేచి, ఆయాసపడుతూ వేదిక ముందుకు వచ్చింది.

"ఖర్మ! ఈ పూట పులుసు బావుందని రెండు ముద్దలు యెక్కువ తిన్నాను" అనుకుంది.

"ఈ హిడింబి యెవత్తిరా!"

"బుబ్బుడు పొత్రంలా దొర్లుతోంది చూడు."



"హాయిగా పడుకో పో మహాతల్లీ...." ఇలాంటి వ్యాఖ్యానాలు, ఈలలు మొదలయ్యాయి. సభాపతి తొంగిచూశాడు. వాళ్ళు అన్నదాంట్లో అబద్ధం ఏంలేదు? శరీరం అంతా ఒకే సైజులో ఉంది. పెద్ద గోలెంపై చెంబు బోర్లించినట్టు ఉంటుంది. దమయంతి ఆకారం.

"సభికులకు వందనం...." అన్నది. అంతే రాళ్ళు, చెప్పులూ, చెత్తా, చెదారం వేదిక నలంకరించ సాగేయి. భయపడి అందరు లోపలికి పరుగులుతీశారు. దమయంతి పరుగెత్తలేక బోర్లాపడింది. ఈలలు, నవ్వులు మిన్ను ముట్టాయి.

"రాజేశ్వరి ఆర్ట్స్ నాటక సమాజం."

"జిందాబాద్...."

"సభాపతి!"

"ముర్దాబాద్....సభాపతి మోసం నశించాలి." సాయినాధ్ చెప్పులను, రాళ్ళను లెక్కచేయక పద్మవ్యూహంలోకి వెళ్ళే వీరాభిమన్యుడిలా వేదిక పైకి వచ్చి చేతులు జోడించాడు.

"ప్రేక్షకులారా! నాదో విన్నపం...." అలా పది నిమిషాలు ప్రయత్నించాక. ఓ రాయి అతని నుదురు ముద్దుపెట్టుకున్న తరువాత, రక్తం కళ్ళ చూసిన ప్రేక్షకులు కాస్త శాంతించారు. సాయి మహావీరుడిలా నుదుటి రక్తం తుడుచుకుని చిరునవ్వు నవ్వాడు.

"మీరు చేసిన అల్లరి తప్పని అనటంలేదు అది మీ హక్కు, కథానాయిక పాత్రధారిణి రాణి జ్వరంతో ఉంది."

"ఏమయ్యో! మేం వెర్రి పీనుగులమా? సాయంత్రం దాన్ని మేం షావుకారు లింగిచెట్టి ఇంట్లో చూశాను." ఒకతను అరిచాడు.

"అయితే దాన్ని నైటు బుకింగులకు పంపి, నాటకంలో అంతర్ నాటకం ఆడుతున్నారా?" మరో యువకుడు రంయిమని లేచాడు.

"ఆ సంగతి మా మేనేజర్‌గారికి తెలియనే తెలియదండీ. ఆ దొంగ సన్యాసి జ్వరం అన్నది. ఈ పూట దానివర్ప అనవసరం. దమయంతితో నాటకం ప్రారంభించాలా, లేక రేపు రాణితోనే నాటకం వెయ్యాలా? ఇది మీరు చెప్పాలి" వినయంగా అడిగాడు.

"మళ్ళీ ఈ చక్కని డ్రామా చూడ్డానికి రేపుకూడా రావాలా అయ్యా!" అని ఒకరు.

"రేపు మన ముఖాలు చూస్తారా!" ఇంకొకరు.

"మనల్ని మోసగించి, ఈ ఊరుదాటి పోతారా ఈ కొడుకులు!" ఇంకొకతను అన్నాడు ధీమాగా.

"రేపు రాణి వస్తుందా?" కొందరి సందేహం.

మీ కెందుకు? అది రాకపోతే కట్టి తెచ్చే బాధ్యత మాది" అన్నాడు సాయినాథ్ వినయంగా.

"ఈ బొండాము నెవడు చూస్తాడు!" అందరూ రెండవరోజు రావటానికి అంగీకరించారు. గోలపెడుతూ, బూతులు తిడుతూ ఒక్కొక్కరే వెళ్ళిపోయారు. టెంట్ ఖాళీ అయ్యాక అందరి ప్రాణాలు కుదుటపడ్డాయి. ఒక్కొక్కరే వేదికమీదికి వచ్చి తమ కెంత భయం వేసిందో చెప్పసాగేరు.

"సాయినాథ్.. ప్రేక్షకులు మంచివాళ్ళు. దానిజాడ చెప్పి వెళ్లారు" అన్నాడు సభాపతి.

"అది నాలాంటి వెర్రి బాగులదేంకాదు. మళ్లీ ఈ దొక్కు కంపెనీలోకి రావటానికి" మూత తిప్పింది దమయంతి.

"నోరు ముయ్యవే దబ్బా!" ఫెడీమని ఒకటిచ్చాడు సభాపతి. వెళ్ళి ప్రక్కనే ఉన్న బల్లపై పడింది. లేచి ఏడుస్తూ నానా శాపనార్థాలు పెడుతూ వెనుక గదులలోకి వెళ్లిపోయింది. దమయంతికి తెలుసు. తను ఎక్కడికీ పోలేదని, శరీరం తగ్గించుకుంటేగాని డ్రామాలో వేషం దొరకదు. ఒక్కసారి లావయితే తగ్గటం మహాకష్టం. పని పాట అసలే చేతకాదు. ఎక్కడివి అక్కడ సర్ది అందరూ నిద్రపోయారు. వినోదం కలిగించే నటుల జీవితంలో ఎంత విషాదముంటుందో ఎవరికీ తెలియదు. రేపు అన్నది వాళ్ళకు తీయని ఊహ మరి అది భయంకరంకూడాను. సభాపతి నిషాలో వేదికమీదే నిద్రపోయాడు.



# 2

ప్రజాపతిని చూస్తూనే రాణి ముఖం మాడ్చుకున్నది.

"ఎందుకొచ్చావ్?"

"నిన్ను తీసుకుపోదామని" అన్నాడు.

"అది నీ తరంకాదు. నాకు సినిమాలో ఛాన్సు ఇప్పిస్తారు సేట్ గారు." అన్నది గర్వంగా.

"ఇలాంటి షావుకార్లను చాలా మందిని చూశాను. అందమైన ఆడపిల్ల కనిపించగానే సినిమా తారలనుచేసి, అందల మెక్కిస్తామని, ఉంపుడుకత్తెలను చేస్తారు."

"నువ్వు దయంతిని చేసినట్టు" అన్నది వెటకారంగా.

"లింగిశెట్టికి ఉంపుడు కత్తెగా ఉన్నానయమే, పొట్టా, బట్టా ధోకా లేకుండా వెళ్ళమారుతాయి. నీ దగ్గర ఏముంది?"

"రాణీ! ఒక్కసారి నీ పాత జీవితం గుర్తుకు తెచ్చుకో."

"ఈ రాణికి భవిష్యత్తేగాని, గతం అనవసరం" అంది బింకంగా చేతికున్న బంగారు కడియం చూచుకుంటూ.

"పోనీ ఒక్క సాయం చెయ్యి."

"ఏమిటో. బుద్ధికి రూపాయలు కావాలా?" లోపలికివెళ్ళి పది రూపాయలు తెచ్చి అతనిమీదికి విసిరింది.

"ఇలాంటి రూపాయలు చాలా చూశాను ఉంచు" నోటు యెత్తి బల్లమీద పెట్టాడు.

"ఈ రాత్రి ఒక్క 'షో'లో నువ్వు నటించాలి. నీ పేరు ప్రకటించాము. నిన్న రాత్రే మా అందరి ప్రాణాలు పోయేవి. కాని ఈ రోజు నాటకం జరుగుతుందని హామీ ఇచ్చాను" అన్నాడు.

రాణి గర్వంగా నవ్వుకుంది. తన విలువ తనకు తెలుసు.

"నన్నడిగి మాటిచ్చావా!"

"తప్పయింది అన్నానుగా ?"

"నీ తప్పు, ఒప్పులు నాకనవసరం. నేను మరో గంటలో ఊరు వదిలి వెళ్ళిపోతున్నాను. నన్ను విసిగించక వెళ్ళిపో. నన్ను కనకమ్మ లాడ్జి నుంచి బయటకు లాగినందుకు, నాదంటూ ఏంలేకుండా, రెండేళ్లు నీ కంపెనీ వెంట వెర్రిముండలా తిరిగాను నీకా అభిమానముందా ?"

"అభిమానం లేనిదే నిన్ను ప్రాధేయ పడుతున్నానంటావా ?"

"అభిమానం కాదు. అవసరం అను."

"అవసరముందేనా, కనకమ్మతో విరోధం తెచ్చుకుంది ? ఈ కంపెనీ వల్ల నేను ఆర్జించిన లాభాలు ఏమున్నాయి ? నేను డబ్బు కూడబెట్టుకున్నానా ?"

"అది నీకే తెలియాలి. దయచేసి నా జీవితానికి అడ్డురాకు" అన్నది అకస్మాత్తుగా గొంతుమార్చి, సభాపతి నిరాశగా వెనుతిరిగాడు.

అతను సంపన్నుల ఇంట బుట్టాడు. చిన్నప్పటినుంచి ఒక తత్వం అలవరచుకున్నాడు. స్వతంత్ర్యం, వ్యక్తిత్వమంటే, తల్లి దండ్రులను ఎదిరించడమేనని, తండ్రి కాలేజీకి పంపితే, కాలేజి వదిలిపెట్టి నాటకాల ట్రూపుల వెంట తిరిగేవాడు.

"నీ కిష్టమైన వృత్తి చేపట్టుగాని నా దొక్కమాట వినరా, ఏ పని చేసినా మనిషి తన రెక్కలపై తాను ఆధారపడగలిగే విద్య నేర్చుకోవాలిరా, డిగ్రీ చేతిలో వుంటే యెంత ధైర్యం...."

"డిగ్రీలు పుచ్చుకున్నవారు రిక్షాలు తోలుతున్నారు. చురుకుగా జవాబు చెప్పాడు.

"ఎక్కడో ఓ చోట జరిగిందని అందరకు అన్వయించకురా. ఒక్కగా నొక్క కొడుకువు మాకు గ్లాసు యెత్తిపెట్టలేని వాడవు. నాటకాల కంపెనీ నడుపుతావా !" తల్లి బ్రతిమాలింది. అన్నీ పెడచెవిన బెట్టాడు. వాళ్ళున్నంత వరకు ఆ స్తిని ఎలాగో కాపాడి, దానిపై వచ్చే ఆదాయం మాత్రం సభాపతికిచ్చి పంపేవారు. ఇంకా కొన్నాళ్ళు బ్రతికే వారేమో, కొడుకుపై దిగులుతో ఒకరి తరువాత ఒకరు మరణించారు. వసకు స్వేచ్ఛ లభించిందని మురిసిపోయాడు.



సంవత్సరానికి ఎకరం పొలం చొప్పున అమ్మాడు. పొలం హరించాక, గత సంవత్సరం విజయవాడలోని మేడ అమ్మాడు. అదీ అయిపోయింది. ఒక్కరొక్కరే కంపెనీ వదిలి పోతున్నారు. పోయిన నెలలో మాటా మాటావచ్చి. హాస్యనటుడు హనుమంతు వెళ్ళిపోయాడు. పదిహేను రోజుల క్రితం పాటపాడే మురళి తప్పుకున్నాడు. ఈ రోజు రాణి తప్పుకున్నది. అతనికేదో అవ్యక్తమయిన బాధ కలిగింది.

కాళ్ళీడుస్తూ, ఇంటికి వచ్చాడు. సాయినాథ్ ఎదురు వచ్చాడు.

"ఏమంది గురూ ?"

"రాత్రికి చెప్పుదెబ్బలు తినమంది."

"అప్పుడే చేసిన మేలు మరిచిపోయిందా, విశ్వాస ఘాతకురాలు ?"

"ఎం డైలాగు కొట్టావయ్యా...." తన శరీరం అంతా కదిలిస్తూ నవ్వింది దమయంతి.

"దమీ !"

"నన్నేం తరిమి చూడవద్దు. రాణీ రాదని నాకు తెలుసు. ఉన్నవాళ్ళ గతిచూడు."

"ఈ పూట ఫలహారం ఏం చెయ్యాలి ?"

"ఫలహారం, భోజనం, ఇవి తప్ప నీకీ ప్రపంచంలో ఏమీలేవా ?" తీక్షణంగా అడిగాడు సభాపతి.

"మీకు నాటుసారా. నశ్యంపొడి కావాలిగా, అలాగే...."

"నోరు ముయ్యి దొంగ సన్యాసి. నా సారాకు డబ్బులు ఇచ్చావుటే! నా బాధలు మరిచిపోవాలని తాగుతాను. రెండు రోజులు పస్తుండు. కాస్త వేదిక మీద కాలు కదులుతుంది" అన్నాడు నిరసనగా.

"నేను తినే లావెక్కానంటారా.... ఏడ్పు గొంతుకతో అడిగింది దమయంతి. అతనేం జవాబు చెప్పలేదు. సాయినాథ్ కషాయంలాంటి కాఫీ తెచ్చి అందరిచేతా త్రాగించాడు, అన్నం. బాదు చేసి కూర్చున్నాడు రంగు.

చాపమీద పడుకుని కుమిలి కుమిలి ఏడుస్తోంది దమయంతి. బీదరికాన్ని ఏవగించుకుని, పునాదులు లేని మేడలు కట్టుకుంది. ఆ మేడలు

కాలిపోయాయి. బీదరికమే వేయినోళ్ళు చాచి కబళించటానికి సిద్ధంగా ఉంది.

"ఏయ్ దమీ!"

"ఊఁ...."

"మీ అబ్బ ఉత్తరం రాశాడే."

"ఏం రాశాడు?" అన్నది లేచి కూర్చుని పీడిన జుట్టు ముడివేసుకుంటూ.

"అబ్బంటే ప్రాణం లేచివచ్చిందేమిటే సన్యాసీ. మహా కట్నం కానుకలిచ్చి పెళ్ళి చేసినట్టు ఏం రాస్తాడు, నెలకు పాతిక రూపాయలు పంపితే గంజి త్రాగుతాడట."

"ఊఁ...." అన్నది మళ్ళీ దిండుమీదికి ఒరుగుతూ తన దుస్థితి వాళ్ళకు తెలియదు కాబోలు.

"ఒరేయ్ రంగూ! నాలు ఇడ్లీలు పట్టుకురా పోయి" రూపాయి గిరా టేశాడు సభాపతి. రంగు వెళ్ళిపోయాడు; టెంట్‌లో, ఇంటిలో ఇద్దరే మిగిలారు. సభాపతి దమయంతి దగ్గరగా వచ్చి కూర్చున్నాడు.

"ఒసేయ్.... దమి...."

"ఏమిటి?"

"లాభంలేదే. వీళ్ళంతా ఒక్కరొక్కరే తప్పుకుంటున్నారు. నా ఆస్తి కరిగిపోయిందని తెలుసు. మనదారి మనం చూచుకోవాలి."

"ఆఁ...." అన్నది.

"రాత్రికి ప్రేక్షకులు ప్రాణాలతో బ్రతుకనియ్యరు. వీళ్ళంతా ఒంటి గంట అయ్యేసరికి నిద్రలు పోతారు. సామాన్లు సర్ది ఉంచు, పెరటి తలుపు తీసుకుని పారిపోదాము."

"ఊఁ "

"ఏమిటే ఆఁ, ఊఁ అంటావు! నాతో రావటం ఇష్టంలేదా?.... సరే నీ ఇష్టమొచ్చిన చోటుకు వెళ్ళు."

"ఉహూ....ఏం మాటలు, నా ఆలోచనలో నేనున్నా. బెల్లం ఉంటేనే ఈగలు ముసురుతాయి. మిమ్మల్ని వదలటానికి నేను రాణిని



"ఒసేయ్ దమీ! నువ్వు రాణివి అయ్యేదానివేనే కాని నీ శరీరం అడ్డు వస్తోంది" అన్నాడు నవ్వుతూ.

"మరి వీళ్ళంతా!"

"యెవరికివారే. యమునాతీరే" అన్నాడు సిగరెట్టు వెలిగించుకుని.

"ఏపాటి డబ్బుందేమిటి చేతిలో?"

"నీకు లెక్కలు యెవడు చెబుతాడే? మళ్ళీ యే నైలాన్ చీరకో యెసరు పెట్టాలనా? రెండు, మూడు నెలలు హాయిగా ఉండొచ్చు సిగరెట్టు పొగ గుప్పు, గుప్పుమని వదులుతూ.

"అది కాదు. ఒక్కసారి మా అమ్మ, నాన్నను చూసిపోదాం."

"నీ వేషాలు కుదరవు. మళ్ళీ వాళ్ళకు ఉన్నది ఊడ్చి పెట్ట మంటావు."

"అలా ఏం అనను. అక్కడ మాత్రం మనం పెళ్ళి చేసుకోలేదని అనబోకు" అన్నది.

"ఎంత నంగనాచివే" అతని మాట పూర్తికాక పూర్వమే, రంగు ఇడ్లీ పొట్లం తెచ్చాడు. అవి తీసుకుని అయిదు రూపాయలు వాడికిచ్చాడు సభాపతి.

"ఇంకేం లేనయ్యా?"

"నాకే" వద్దురా. రేపు అవసరం కావచ్చు. ఉంచు" అన్నాడు. రంగు మిడిగుడ్లేసికుని చూచాడు. అయిదు పైసలడిగితే అడ్డమైన తిట్లుతిట్టే సభాపతిగారేనా అన్నట్టుంది వాడి ధోరణి.

సభాపతి ఒక్క ఇడ్లీ తీసుకుని మిగతాది దమయంతి కిచ్చాడు. అతను త్రాగడమంటే యెంతయినా త్రాగగలడుకాని, తిండిమాత్రం పిట్ట తిండే. దమయంతికంటే ముందే ఆకలి పుట్టిందేమో అన్నట్టు తింటుం దామె.

# 3

సంగారెడ్డి చిన్న పట్టణం. పదేళ్ళ క్రితం చిలకలూరిపేటనుంచి వచ్చాడు అచ్చయ్య, ఇద్దరు కొడుకులు ఓ చంటి అమ్మాయితో భార్య రోగిష్టిది. పెద్దబ్బాయి ఎట్లాగో కష్టపడి "మంజీరా" నీటి రిజర్వాయర్ దగ్గర ఉద్యోగం సంపాదించాడు. అక్కడే ఓ ముస్లిమ్ యువతితో ఉంటాడు. రెండో అబ్బాయి ఉమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులో ప్యూన్‌గా పనిచేస్తున్నాడు. అతను తన డబ్బుతో, తన తిండీ, తిప్పలు చూసుకుంటాడు. అచ్చయ్యకు విశ్రాంతి తీసుకునే వయసేంకాదు. నలభై యెనిమిదేళ్ళుంటాయి. కాలం కరచిన మనిషి. అరవై ఏళ్ళ వాడిలా కనిపిస్తాడు. చిట్టికి పదమూడోఏడు వచ్చింది. మూడు పొట్టలు గడవాలి ఎలా? అతను కూలికి వెడదాం అనుకున్నా అతని ఆకారం చూసి యెవరూ పిలవ రతన్ని.

"నాయనా ఓ....నాయనా!" చిట్టి బయటి నుండి పరుగెత్తుకు వచ్చింది. గుడిసెలాంటి ఇంట్లోకి.

"ఏంది చిట్టీ?"

"మరి ..ఆ పక్క బంగ్లకడతలేదూ! ఆడపోరకాడు కావాల్నంట" అన్నది ఒగురుస్తూ.

".నిడేసే పోరకాడు కావాలమ్మా. నేను కాదు" అన్నాడు. అతనికి తెలుసు పొద్దుట త్రాగిన టీ ఎప్పుడో అరిగిపోగా, ఆవురావురుమనే కడుపుతో తను పని చెయ్యలేడు. వాళ్ళు చేయించుకోరు.

"నువ్వు పోకొచ్చినవా నాయనా?"

"చెప్పానుకదమ్మా... " అన్నాడు విసుగ్గా.

"అయితే నేను బోతా. అకలికి మాడి యెవడు సస్తడంట." చిట్టి విసుగులు పెట్టింది.



"ఊఁ....చిట్టి పుట్టినప్పుడెలా ఉండేది. వెన్నముద్దలా ఉండేది. పెద్ద చదువులు చదివించి డాక్టర్‌ను చెయ్యాలనుకున్నాము. కనీసం చదువుకున్న అమ్మాయిలా మాట్లాడదు" నిట్టూర్చింది సుబ్బాయమ్మ.

"అది దాని తప్పు కాదే. అది తిరిగే పరిసరాలు అటువంటివి." అన్నాడు అచ్చయ్య.

కూతురు చదువుకోవాలన్న ఆదుర్దాకొద్దీ, అనాథ అని, స్త్రీ సంక్షేమ శాఖవారు నడిపే హాస్టల్‌లో ఉంచాడు. చిట్టికి చిలక్కు చెప్పినట్టు చెప్పాడు. ఎవరయినా అడిగితే తండ్రి లేడని చెప్పమని, అమాయకురాలు అక్కడే మరిచిపోయింది. మూడు, నాల్గు నెలల తర్వాత ఏదో సందర్భంగా పెద్దలు విచారణ జరుపగా చిట్టి, తనకు తల్లి, తండ్రీ ఇద్దరు అన్నలు, దూరాన యెక్కడో సినిమా హీరోయిన్‌గా పనిచేసే అక్క ఉన్నారని గర్వంగా చెప్పింది.

అధికారులు ముఖా, ముఖాలు చూసుకున్నారు. ఫలితం నాల్గురోజుల తరువాత పెట్టెబేడా సర్దుకుని చిట్టి ఇంటికి వచ్చింది. అచ్చయ్య నిట్టూర్చాడు. ఆ తరువాత దిన, దిన గండంగా గడుపుతున్నారు.

"ఏమండీ.... " సుబ్బాయమ్మ పిలిచింది.

"ఏమిటే?"

"ఒక్కసారి పెద్దాడి దగ్గర కెళ్ళండి. అయిదు రూపాయలన్నా ఇవ్వడా."

"వెళ్ళొస్తానులేవే" అన్నాడు చిరుగులు పట్టిన తువాలు భుజంమీద వేసుకుని వెళ్ళాడు. అతని పెద్దకొడుకు శేషు. షేక్‌గా పేరు మార్చుకున్నాడు. అక్కడి పరిసరాలు చూచి కాసేపు మైమరిచిపోయాడు.

"దూకేద్దునా మంజీరా! నా దుఃఖాలు అంతం చెయ్యమ్మా" అనుకున్నాడు.

"యెవరయ్యా! అంత కొనకు నిలబడ్డావు అక్కడ తిరిగే కాపలాదారుడు అదలించాడు.

"ఆఁ... శేషు ఉన్నాడా, అతని తండ్రిని."

"అట్లమీదికి పో.... " అన్నాడు.

"యెవర్రా...." ఇంకెవరో అడిగారు.

"అదేరా, ఆ శేషుగాడి తండ్రి."

"ఇంకెక్కడి శేషురా, షేక్‌గాడతను" వాళ్లు నవ్వుకున్నారు. బుగ్గన ఖారా కిళ్ళీ పెట్టుకుని, పిల్లి గడ్డం చేత్తో రాసుకుంటూ శేష కనిపించాడు. తండ్రిని చూడగానే అతను ముఖం చిట్లించాడు.

"శేషు! అలా నెలకొక్కసారయినా ఇంటికిరారా! మీ అమ్మ కోసం" అన్నాడు.

"పని తెమలొద్దూ! యెలాగు వచ్చావు."

"ఓ పది రూపాయలుంటే సర్దు. దానికి పురుడువచ్చే రోజులు" అన్నాడు. ఎర్రబడిన లాలాజలం ఉమ్మేస్తూ.

ట్రాన్స్‌పడి పోయాడు అచ్చయ్య. మళ్ళీ డబ్బు అడగడానికి మనస్కరించలేదు.

"నా దగ్గర పది రూపాయలు యెక్కడివిరా" అన్నాడు.

భారంగా వెనుతిరిగాడు.

"మీ అయ్యా!"

"అవును. ఈ కాలంలో తనది తనకే సరిపోదు. మమ్మల్ని పోషించమంటూ పీక్ల తయార్... విసుక్కున్నాడు శేషు.

ఒక్కసారి వెనక్కు తిరిగిచూసి, ముందుకు సాగాడు అచ్చయ్య.

సుబ్బాయమ్మ వీధిలో నిలబడి భర్త రాకకోసం చూస్తోంది. ఆమెకి పంచభక్ష్య పరమాన్నాలు కాదు కావల్సింది. కాలే కడుపుకింత గంజి. కొడుకు అయిదు రూపాయలిచ్చినా, వారం రోజులు గడుస్తాయి.

"అమ్మా.... ఓయమ్మా...." వెక్కి వెక్కి ఏడుస్తూ వచ్చిం చిట్టి తల్లిని చుట్టేసింది.

"ఏమిటే!" కూతురి తలనిమురుతూ అడిగింది.

"చూడమ్మా! ఆ మేస్త్రిగాడులేడూ, ఆడి నోట్లో దుమ్ముపడ. మా కలపవే.... అంటే రెండు రూపాయలన్నా ఇవ్వడా అని పోయిన."

"ఏడ్వక సంగతేమిటో చెప్పు."



"ఆడి చేతులకు చెదలుపట్ట....యెవరు లేంది చూసి, ఏమేమో అంటూ చాతిమీద చెయ్యేసి...." బావురుమంది. సుబ్బాయమ్మ రక్తం ఉడికపోయింది. లేవడానికి సత్తువ లేకపోయినా, రోషంవల్ల కలిగిన బలంతో కూతురు వెంట మేస్త్రీ దగ్గరకు వెళ్లింది. చిట్టితల్లి వెనుకాల వెళ్ళింది.

"ఏమయ్యా, ఏదో పొట్టకోసం పనిలోకి వస్తే, పిల్లనేదో అన్నావట."

మేస్త్రీ గోవా కర్రలపై తడిక వేసుకుని కూర్చున్నాడు. చిద్విలాసంగా నవ్వాడు.

"ఆ పోరి చెప్తే నువ్వెట్లు ఇంటివమ్మా పనిచేసే తన చెయ్యే తగలదా?" అన్నాడు.

"చెయ్యి, కాలు తగలకుండా పని చెయ్యాలని ఉంటే, ఇంట్లో ఉంచుకో అమ్మో?...." ఇంకో మేస్త్రీ అన్నాడు. సుబ్బాయమ్మ, ఉక్రోషం పట్టలేక చిట్టికి రెండిచ్చింది.

"సిగ్గూ, బిడియం లేక పనిలోకి వస్తే మనల్ని ఇంతకంటే గౌరవంగా యెవడు సూత్తాడే."

ఇంటికి వచ్చేసరికి రోషం, కోపం అన్నీ దిగిపోయాయి. తల్లి గామిగిలిపోయింది.

"నా కడుపులో యెందుకు పుట్టావే? పెద్దది అట్టా వెళ్ళిపోయింది. నువ్వేమయి పోతావో?"

చిట్టి మాట్లాడక రెండు మోకాళ్ళపై తల పెట్టుకుని కూర్చుంది.

దూరం నుంచి వచ్చే భర్తను చూస్తూనే ఏం జరిగిందో తెలుసుకుంది సుబ్బాయమ్మ. ఏమయిందని ఆమె అడగలేదు. అతను చెప్పలేదు. వెళ్ళి కుండలోంచి గ్లాసుడు మంచినీళ్లు త్రాగి పడుకున్నాడు.

సాయంత్రం అయ్యేసరికి యెక్కడలేని నీరసం వచ్చింది చిట్టికి. తల్లికి తండ్రికి చెప్పకుండా మెల్లగా బయటికి బయలుదేరింది. చిన్నన్న ప్రభాకర్ గెస్ట్‌హౌస్‌లో ఉంటాడు. ఒక్క రూపాయి అయినా ఈ పూట గడుస్తుంది. లేచి శక్తికొద్దీ పరుగెత్తింది.

"ఏమిటే ఇలా వచ్చావు?.... ఉష్-మెల్లగా పెద్ద ఆఫీసర్ వచ్చారు... నువ్వెళ్లు."

"ఓరేయ్... అన్నా! ఒక్క రూపాయి ఉన్నా ఇయ్యిరా ఆకలవుతోంది." ఏడుపు గొంతుకతో అడిగింది.

"నీ దెప్పుడూ పరగడుపేనా...." విసుక్కున్నాడు.

"లేదన్నా! ఒట్టు, నిన్న పొద్దుగూకి తిన్న రొట్టె. పొద్దున బెల్లం ముక్కతో ఇంత 'చా' చేసింది" అన్నది దీనంగా.

అతను దీక్షగా చూశాడు. పీక్కుపోయిన ముఖం, జారిపోయిన బుగ్గలు చూస్తే జాలేసింది.

"మల్ల రాకు" రూపాయి నోటు ఇచ్చాడు.

"ఇంటికిరా అన్నా" బ్రతిమాలి బయలుదేరింది. ఆమె ఆలోచిస్తుంది. చిన్నన్నే నయం. సినిమా గేటు కీపర్‌గా పనిచేసేటప్పుడు రోజుకో కొత్త సినిమా చూపించేవాడు అనుకుంది. దారిలో ఓ అమ్మాయి అబ్బాయి ముఖాలకు రంగుపూసుకుని ఆడుతున్నారు.

"గోదారీ గట్టుందీ....గట్టుమీద చెట్టుందీ...." అంటూ గంతులు వేస్తూ. పైసలు అడుక్కుంటున్నారు. ఆ ఆడే అమ్మాయి నల్లగా, వికారంగా, చింపిరి జుట్టుతో ఉంది. ముఖానికి దట్టంగా రంగు పూసుకుంది. అక్కడ కడలి నూకలమ్మే దగ్గరకువెళ్ళి కిలో నూకలుకొన్నది. ఇంటికి వచ్చి దోసెడు నూకలు గాలించి, ఉప్పేసి జావలా కాచి, తల్లికి, తండ్రికి ఇచ్చింది. తనూ త్రాగి వాకిట్లో నిలబడింది. చీకటి అయినా, దీపం వెలిగించ డానికి తమవద్ద డబ్బుందా?

"ఓ పిల్లా...." పక్కింటి రాజమ్మ పిలిచింది.

"ఏంది రాజమ్మా?" రాజమ్మ గొప్పవాళ్ళ దగ్గర పని మనిషి. అప్పుడప్పుడు లడ్డు ముక్కలు, గారె ముక్కలు పెడుతుంది. అందుకే వెళ్ళింది.

"ఏంలేదు బిడ్డా. నా కోడలు నీళ్ళాడిందంట, పోకుంటే అయితదా! దొరసానమ్మ ఇంకో మనిషిని నువ్వే పెట్టు అన్నది. నెల దినాలు పన్జెయ్యి. యెక్కడన్నా ఇషూకల్లు ఫ్యూవన్‌గా పెట్టిస్తదు దొర" అన్నది.



"అమ్మ ఏమంటదో!"

"ఇంకి మీకు నీలుడు పోలేదే పిల్లా. లంజతనం చేస్తున్నమా, దొంగతనమా పని చేసుకుంటున్నాము."

"అట్లనే వస్త రాజమ్మా." "సకుజున్న బిడ్డవు" మెటికలు విరిచింది. దొరసాని పెట్టిన పులిహోర ఇంత పెట్టింది చిట్టికి. పులిహోర తిని వేళ్ళు శుభ్రంగా నాకింది.

మర్నాడు ఇద్దరూ వెళ్ళారు రాజమ్మ పనిచేసే ఇంటికి ఆమె వచ్చింది. రాజమ్మ చిట్టిని చూపి తను వచ్చిన పని చెప్పింది. ఆమె ఎగా దిగా చూచి రాజమ్మను పక్కకు పిలిచింది.

అరగంట తరువాత ఇవతలికి వచ్చింది రాజమ్మ. "పా బిడ్డా." ఇద్దరు గేటు బయటికి వచ్చారు.

"అయ్య బుద్ధి మంచిది కాదంట విన్నేం చేస్తాదోనని భయం" అన్నది. చిట్టికి అర్థం కాలేదు. తనకిచ్చే పనికి. అయ్య బుద్ధికి లంకె యెక్కడ? చిట్టికి రేపు తలుచుకుంటే భయంగా ఉంది. తల్లి, తండ్రీ ఇద్దరూ పడకబెట్టారు. శక్తి లేనట్టు ఒక్కొక్క అడుగు వేస్తూ రాజమ్మను అనుసరించింది.

# 4

ప్రభావతిని దమయంతిని దింపిన బస్సు దుమ్ము రేపుకుంటూ వెళ్లింది. సంగారెడ్డికి అవతలి స్టేజిలో దిగితే ఇల్లు దగ్గరని యెప్పుడో తండ్రి రాసినట్టు గుర్తు. దిగనయితే దిగారుగాని ఇల్లు కనుక్కునేది యెలా?

"ఒసేయ్ దమీ! మొదట కాసింత కాఫీ త్రాగుదామే. తరువాత ఇల్లు వెతుకుదాము" అన్నాడు.

"ఒట్టి కాఫేనా?"

"నీ ఆకలి నాకు తెలియదంటే...." ఇద్దరూ పెట్టెలు పట్టుకుని ఆపసోపాలు పడుతూ హోటల్ చేరారు.

దమయంతికి ఇడ్లీ, దోసె, ఉప్మా తెప్పించుకున్నాడు.

"చేతిలో డబ్బుంటే ఇలా ఖర్చుపెట్టుకోవాలా? ఇడ్లీ చాలు."

"నోరుముయ్యే, నాలుక చివరగా ఆ మాట అంటావు. పరగడుపు సన్యాసీ" అన్నాడు.

అకస్మాత్తుగా అతని కళ్ళు హోటల్ ముందు చేరిన గుంపును ఛేదించుకుని వెళ్ళాయి. గుంపు మధ్యలో ఓ అందాల చిన్నది "దులపర బుల్లోడో దుమ్ము దులపర" అంటూ నాట్యం చేస్తుంది. నాట్యం సంగతి ఏమోగాని పిల్ల బంగారు తీగెలా ఉంది" అనుకున్నాడు.

"ఏమిటండీ! మీ సాయినాధ్ వచ్చాడా?"

"సాయినాధ్ కాదే. బంగారు చిలక" కాఫీ కప్పుక్రింద పెట్టి బయటికి వచ్చాడు. ఆ అమ్మాయి నాట్యం అయిపోయింది నిలబడి చెమట ఒత్తుకుంటుంది. ఓ నల్లపిల్ల, ఓ అబ్బాయి అందరి దగ్గర డబ్బులు అడుగుతున్నారు. గుంపు చెదిరిపోయింది. కుర్రాడు పైసలు లెక్కకట్టి, యెంతో అమ్మాయి చేతిలో పెట్టాడు.

"మరిచిపోకే. పొద్దుమూకి బస్సుస్టాండుకు రా"

"అట్లాగేలే...." అమ్మాయి ముందుకుపోయింది. నల్లపిల్ల ఈసుగా చూసింది.

సభాపతి తొందరగా వెళ్ళి ఆ అమ్మాయిని అడ్డగించాడు. "యహా! యెవరు?" అన్నది చీదరించుకుంటూ.

"నేను.... నన్ను సభాపతి అంటారు. నీ పేరు?"

"పెసరగింజ."

"మహా జోరుగా వుందే."

"ఏయ్....ఎవర్రా నువ్వు. పేరు, ఊరు ఇంకేం కావాలి?"



"ఇంకా చాలా కావాలి " అతని మాట వినకుండే ప్రక్కనున్న పళ్ళదుకాణం వద్దకుపోయి రెండు బత్తాయిలు కొని, ఆ ప్రక్కనే ఉన్న వరాండాకొట్టుకు వెళ్ళింది.

"ఒసేయ్ దమీ...."

"ఏమిటా గావుకేకలు?" విసుక్కుంటూ తేనుస్తూ వచ్చింది.

"అదిగో ఆ వెళ్ళే అమ్మాయిని చూశావు?"

"సిగ్గులేదూ? ముసలాడివయితుంటే మతిపోతుంది. ఆ పిల్ల పసి పిల్ల."

"పిచ్చి సన్యాసి! నా కెక్కడ దొరికావే. ఆ పిల్ల మన కంపెనీలో ఉంటే అని ఆలోచిస్తున్నాను."

"ఏం లాభం రెండేళ్ళు కాగానే వెళ్ళిపోతారు."

"ఆ రెండు సంవత్సరాలు చింతలేకుండా వెళ్ళమారిపోతే హాయి కదా!" అన్నాడు ఆ పిల్లను అనుసరిస్తూ.

"ఆగు, రెండు పెట్టెలు మోయలేను" అన్నది.

అయితే ఇక్కడే కూర్చో. అమ్మాయి బియ్యం గియ్యం కొన్నది. ఇంటికే వెళ్తుంది, ఇల్లు చూసి వస్తాను" గబా గబా వెళ్ళాడు.

"నన్ని నడిరోడ్డుమీద అన్యాయం చేయడు కదా!" దమయంతి హృదయం ఆక్రోశించింది. క్షణమొక యుగంలా కూర్చుంది. ఓ అరగంట గడిచాక సభాపతి వచ్చాడు.

"దమీ! లే. దగ్గర్లోనే ఇల్లు అక్కడ ఉంది మీ నాన్న అడ్రసు వాకబు చెయ్యవచ్చు. పద" అన్నాడు. చెరో పెట్టె పట్టుకుని ఆపసోపాలు పడుతూ ఇల్లు చేరారు.

వరుసగా పాకలున్నాయి. పాకలమీద, ఒకోచోట రేకు ముక్కలున్నాయి. వాటిమీద గంప, చాట, కట్టె, బట్ట యెండకు యెండుతూ, వానకు తడుస్తూ, ఇంటివారి ఆర్థికస్తోమతను తెలియజేస్తున్నాయి.

"ఆ ఎర్రబట్ట అడ్డం కట్టారు చూడు. అదే వారిల్లు" అన్నాడు సభాపతి. అతనికి బాగా తెలుసు మనుష్యులని పరిచయం చేసుకోవటం.

"ఏమండీ....యెవరీ ఇంట్లో?" చప్పట్లు కొట్టి పిలిచాడు. జవా
రాలేదు. మళ్ళీ కాస్త గట్టిగా పిలిచాడు.

"చిట్టీ! యెవరో చూడవే అమ్మా, పిలుస్తున్నారు. ఖంగు, ఖంగు
దగ్గుతూ ఓ ముసలి కంఠం వినిపించింది.

"యెవలూ!" విసుగ్గా వచ్చింది ఇందాకటి అమ్మాయ్.

సభాపతి అయోమయములో పడ్డాడు. మీ తాతగార్ని చూడా
అనాలా? మీ నాన్నగార్ని చూడాలి అనాలా, వెంటనే ఉద్దేశం మార
కున్నాడు.

"యహ....అవకల పనుంది. ఏంగావాలే?" అన్నది కోపంగా.

"ఏం లేదమ్మా, అచ్చయ్య అనే అతను ఈ పేటలో గ
ఉంటాడా. కనుక్కుందామని వచ్చాను" అన్నాడు.

"అచ్చయ్యా!" ఆ అమ్మాయి కళ్ళు పెద్దవి అయ్యాయి. "అ
నతో మీకేం పని?" అన్నది.

"ఆయన....ఇదే దమి... మా ఇంటిదాని తండ్రి చూసిపోదా
వచ్చాము."

"ఆఁ...." జవాబు చెప్పకుండానే తుర్రున లోపలికి పోయింది.

"అమ్మాయ్...." అతని మాట వినిపించుకోనేలేదు.

"అమ్మా, నాయనా, రండే. బావ, అక్క వొచ్చింద్రే..." ఈన
సభాపతి తెల్లబోయాడు. దమయంతికి ఉద్వేగంగా, ఉత్సాహంగా ఉం
రంయిమని లోపలికి వెళ్ళింది. పెట్టెలతో సభాపతి వెళ్ళేడు. అక్క
దృశ్యం చికాకు కల్గించింది. తల్లి, కూతుళ్లు ఒకర్ని ఒకరు కావలిం
కున్నారు.

"ఎంత కాలమయిందే తల్లీ! నా పిల్లలు నాకు కాకుండాపోయ
దేవుడో!....మా పాట్లు పగవారికి వద్దే తల్లీ. ఈ పది సంవత్సరాలు
కష్టాలు నువ్వే చూశావు దేవుడో! తల్లి శోకాలు పెట్టింది. దమయంతికు
బుడి బుడి దీర్ఘాలు తీసింది.

"ఊర్కేవే....చిట్టీ, ఆ ముక్కాలు పీటిలా పట్రా తల్లీ" అచ్చ
కేక పేశాడు. అరక్షణంలో అతని ఆలోచనలు పరిపరి విధాలుగా పోయా



అల్లుడి అండ వదలరాదు. అతని నీడలో చిట్టికి పెళ్ళిచేసి, హాయిగా
ఉండొచ్చు.

"ఈ పిల్ల మరదలు పిల్లా బజార్లో మెరుపు తీగెలా ఆడుతుంటే..."
నీళ్ళందుకున్నాడు సభాపతి. చిట్టి ముఖంలో రంగులు మారటంతో
ఊరుకున్నాడు.

"మా చిట్టి బజార్లో ఆడిందా? కూలికి వెళ్ళి ఇప్పుడే వచ్చిందే"
అన్నాడు.

"ఆ....ఏంలేదు నాయనా, ఈ ఒక్కరోజు మరే కూలి దొరకలేదు.
నీకు జొరంగా ఉందని, అదే....హొటెలుకాడ జర దాన్స్‌చేసిన...."
అన్నది తడబడుతూ.

"బజార్లో హోటల్ ముందు ఆడతావుటే?" అసలే బలహీనంగా
ఉన్న అచ్చయ్యకు రంయిన కోపం వచ్చింది. లేచి మూల్గుతూ చిట్టి చెయ్యి
పట్టుకున్నాడు. సభాపతి అతని చేయి వదిలించాడు.

"కోపం వద్దు మామగారూ. ఆడితే తప్పేం? అడుక్కుంటే తప్పు
గాని. మరదలు పిల్లా, ఒక్క గుక్కెడు కాఫీ ఇట్టాతే"

చిట్టి లోపలికి పోయింది దమయంతి కళ్ళు పెద్దవి చేసి, అప్పుడే
విచ్చిన గులాబిలా ఉన్న చెల్లెలిని చూసింది. సభాపతితో వెళ్ళే రోజు తను
అలాగే ఉండేది. ప్చ! నిట్టూర్చి, చిట్టి వెనకాలే వెళ్ళింది.

"ఇంత ఉండే దానివి, ఎంత యెదిగిపోయావే! నేను మాత్రం
నీలాగే ఉండేదాన్ని ఇప్పుడు చూడు అమ్మమ్మలా అయ్యాను" అన్నది
చెల్లెలి భుజాలుతడుతూ. "ఏం పెరుగుడో, ఏమోనే అమ్మా! ఒక్క పూట
తిండి ఉంటే రెండో పూట ఉండదు. కూలి పనులు, పాచి పని ఏది దొరి
కితే అది చేస్తుంది. మాలాంటి వారింట్లో యెందుకు పుట్టిందో ఈ పిల్ల!
అన్నది. దమయంతి తల్లివైపు చూసింది, ఎముకలు లెక్కపెట్టవచ్చు. పైన
ఎండిపోయినట్టున్న చర్మం.

సాయంత్రం వరకు ఒకరి కష్టాలు ఒకరు చెప్పుకున్నారు. సభాపతి
సంతోషం ఇంతా, అంతా కాదు. పరాయి పిల్లయితే తన ప్రణాళిక చెప్పి
నమ్మించటం చాలా కష్టం. తనకు దగ్గరమ్మాయి చిట్టి, ఆ ఊహే అతన్ని

వో లోకాలకు తీసుకుపోతోంది. చిట్టిని ఎలా ఉపయోగించుకోవాలో అర్థం వటం లేదు. మొదట తనను పూర్తిగ నమ్మేలా చేయాలి. దమయంతిని సుకువెళ్ళినప్పుడు వయసుంది, చేతిలో డబ్బు ఉంది. ఇప్పుడు ఆ రెండూ వు. మాటలే పనిచేయాలి.

మర్నాడు పగలు దమయంతి, సుబ్బాయమ్మా, అచ్చయ్య నిద్ర ోతున్నారు.

"చిట్టీ."

"ఏం బావా?" అన్నది.

"బజార్లో డాన్స్ చేయనిదే గడవటం లేదా?"

"లేదు బావా. నన్ను చూసిన ఏ అమ్మ పనికి పెట్టుకోదు. నేనేం జేయను బావా?"

"చిట్టీ! నిన్ను చూస్తే నాకు జాలేస్తుందే ఉన్న నాలుగురాళ్ళతో ఎక్క డయినా కాలక్షేపం జరిగిపోతుంది. నీలాంటి రత్నం వీధులపాలు కావద్దు."

"ఏం చేస్తారు బావా?"

"నువ్వు ఊఁ అను సినిమా స్టార్‌ను చేస్తాను."

"నాకేమొచ్చని?"

"సినిమా స్టార్స్ అంతా అన్నీ వచ్చిన వారు కారు చిట్టీ. నీ భవిష్యత్తు నా చేతిలో పెట్టి హాయిగా ఉండు."

"ఏమిటో బావా నువ్వు చెప్పేది నాకేం తెలువదు" అన్నది అయోమయంగా చూస్తూ. ఆమె కళ్ళముందు తను చూచిన సినిమాలలోని హీరోయిన్లు కదిలారు. ఊహాలోకంలో విహరించ సాగింది. సభాపతి హాయిగా నిట్టూర్చాడు.

అచ్చయ్యకు అరచేతిలో స్వర్గం చూపాడు. సుబ్బాయమ్మ గొణుక్కుంది. కాని కొన్ని రోజులుగా అకలి రుచి యెరిగింది కాబట్టి పెద్దగా యెదురు చెప్పలేదు. ఉన్నవాటిలోనే. కొన్ని రూపాయలు ఖర్చు పెట్టి ఓ అల్లు సిల్క్ లంగా, ఓణీ, జాకెట్టు కొన్నాడు. ఆ దుస్తుల్లోనే మెరిసిపో సాగింది చిట్టి.

"బావా!" సభాపతి ఒంటిగా ఉన్నప్పుడు అడిగింది చిట్టి.



"నాతోపాటు డాన్స్ చేశాడే, అతన్ని, ఆ పిల్లను సినిమాలో తీసుకోరా?"

"ఆఁ....అప్పుడే నీ మాటలో మార్పు వచ్చిందే అమ్మాయి." సభాపతి గలగల నవ్వాడు.

"తీసుకుంటారా బావా?"

"మొదట నీ సంగతి కానియ్యవే" అన్నాడు. చిట్టికి, సభాపతి చెప్పింది ఒకోసారి నిజమనిపిస్తుంది. ఒకోసారి అబద్ధం అనిపిస్తుంది. ఎటూ తేల్చుకోలేకపోతోంది. పరధ్యానగా ఉండిపోయింది.

# 5

పధ్నాలుగుదాటి పదిహేనులో అడుగుపెట్టుతున్న చిట్టి, పరికిణీలు వదిలి చీర కట్టుకోవంటే విసుక్కునేది. ఒకవైపు చెంగు, రెండోవైపు కొంగు సర్దుకోవటంతోనే సరిపోయేది. ఆ రోజు ముడి వేసుకురమ్మని పురమాయించాడు సభాపతి. ముడి వేసుకున్న దగ్గరనుండి ఒకటే యాతనగా ఉంది. తల యెటూ తిప్పలేదు విసుగ్గా లేచింది.

"ఉండవే. అంతా తొందరే" దమయంతి విసుక్కుంటూ ప్లాస్టిక్ పుల్లతో కాటుక వాడిగా రెండు కొసలకు దిద్దింది.

సభాపతి వచ్చి ఒక్క నిముషం చిట్టివంక చూశాడు. అతనికళ్ళు తృప్తితో మెరిశాయి.

"మీ చెల్లెలు యాక్టర్ అవుతుందో లేదో కాని నువ్వు మాత్రం మంచి మేకప్ లేడివి అవుతావు దమీ" అన్నాడు.

"ఏండీ?" చిట్టి అడిగింది ముఖం చిట్లించి.

"నా తలకాయ.... మేకప్పంటే అలంకరించుట....అని తెలియదా
తద్దినం నిన్ను రంగు బట్టలు వేసి తయారుచేయుట అర్థం అయిందా?"
"ఓ.. అదా! అఁ....మా అక్కకున్న పనేందంట. వంట అంతా
అమ్మ నెత్తిన కొట్టది."
"నాకు వంట రాదనుకున్నావా ఏం?"
"వచ్చినా చెయ్యవు. చేస్తే దొడ్డయితవా?" అన్నది చిట్టి.
"నీ కండ్లు యెప్పుడూ నా లావునే చూస్తాయికదే."
"ఊఁ....చాలు సోది. అమ్మాయ్ ఇలారా" చిట్టి వెళ్లింది.
"కూర్చో" ఒదిగి ఓ మూలకు అద్దెకు తెచ్చిన సోఫాలో
కూర్చుంది.
"అలా కాదు" విసుక్కుంటూ, యెలా కూర్చోవాలో సోఫాలో
రెండో ప్రక్కన కూర్చుని చూపించాడు.
"అలాగేలే" బుగ్గన గోక్కుంది.
"ఛ... ఛ....బ్యూటీ స్పాట్ గోవింద కొట్టించావు" విసుక్కుంటూ
దగ్గిరగా వచ్చి చెయ్యి ఎలా పెట్టుకోవాలో నేర్పాడు.
"అబ్బ దూరముండరాదూ? నశ్యంకంపు. బీడీల ఆనస" ముఖం
చిట్లించి లేచింది.
"నీతో చావు వచ్చిపడిందే" అతను లేచాడు.
"దూరం నుండి చెప్పరాదూ?"
"నీకు అర్థంకాదా? ఇప్పుడు కూర్చో. వయ్యారంగా... అలా ముఖం
ముటముటలాడించకపోతే, కాస్త చిన్నగా నవ్వరాదూ?"
పిలయినంతవరకు తన విసుగు, కోపం మరచిపోయి, అతను చెప్పి
నట్టే కూర్చుంది. చెక్కిలికి చేయి చేర్చి నవ్వుతూ.
"గుడ్ గుడ్... అమ్మాయ్ నీ పేరేమిటి?"
"చిట్టి అన్నది తపిమని."
"అయిందా నిన్న చెప్పిన పాఠం గంగల్లో కలిసిపోయిందా. నీ పే
చిట్టికాదు, "రాణీ యెవరన్నా పేరడిగితే నా పేరు షీలారాణి. ఇంట్లో
ముద్దుగా రాణీ" అంటారని చెప్పాలి" అన్నాడు.



"ఛీ ...బావా. ఎం. ఎల్. ఎ. గారి కుక్క పేరుకూడా రాణి"
అన్నది.
"ఆ ఎం. యల్. ఏ. మద్రాసు వాడు కాదుకదా. నేను చెప్పినట్టు
విను."
"అట్లనే...."
"అట్లనే. అట్లనే మరచిపోవాలి. అలాగే మంచిది" అనాలి తెలి
సిందా?"
"సరే. మంచిది."
"గుడ్. అలా ఉండాలి. ఒక్కసారి చెబితే గ్రహించాలి"
"మనం ఇప్పుడే ఓ చోటికి వెళ్ళాలి. అక్కడ అతను అడిగిన
ప్రశ్నలకు జవాబులు నేను చెబుతాను, నువ్వు చిరునవ్వు నవ్వాలి. అతని
కొత్త సినిమాలో హిరోయిన్ ఛాన్స్ రావచ్చు."
"అట్ల....కాదు మంచిది."
"ఆ అనటంకూడా యెవరో తరుముకు వస్తున్నట్టు అంటావు.
అలా అనకూడదు. నాజూకుగా ముద్దుగా అనాలి."
"అలాగే" మెల్లగా దీర్ఘం తీసింది.
"అలా వుండాలి." సిగరెట్ వెలిగించుకున్నాడు. గుప్పు గుప్పుమని
పొగ వదులుతూ చిట్టి ముందుకు వచ్చాడు.
"ఇప్పుడు నేను మీ బావ సభాపతినికాదు. ప్రొడ్యూసర్‌ను అనుకో.
అతను నీకు టీ ఇస్తున్నాడు ఏం?" సభాపతి దూరంగా ఉన్న గ్లాసు
అందుకున్నాడు.
"మిస్ రాణీ....కొంచెం టీ తీసుకుంటారా?" గ్లాసు ఆమె ముందుకు
చాపాడు.
"మెంషన్....మెంషన్ నాటు...." అన్నది గ్లాసు అందుకుని.
"మీ అక్క వెధవ సన్నాసి అంటే, నువ్వు సన్యాసిన్నరలా
ఉన్నావే" మండిపడ్డాడు సభాపతి.
"ఓ .. ఐసీ....అనాలికదు బావా?"

భాపతి

"నా బావు. నా పిండాకూడు అను."

"అదెందుకు?"

"నీతో యెలాచచ్చేది? యెవరన్నా ఏదయినా యిస్తే థ్యాంక్యూ ...."

"అం... అం.... మర్చిపోయా.... మాఫ్‌చెయ్యి.... కాదు క్షమించు... థ్యాంక్యూ.... థ్యాంక్యూ అనాలి కదూ."

"థ్యాంక్యూ........అనాలి అది సరే. అక్కడికి వెళ్ళినాక మరిచి పోతే."

"యహా! యెప్పటికి గట్లయితదా?"

"అదుగో మళ్ళీ ఆ భాష...." తలపట్టుకున్నాడు సభాపతి.

"చూడు చిట్టీ! మనము యిల్లు విడచి యెన్ని రోజులయింది."

"అం...." వేళ్లు లెక్కపెట్టింది. "ఆరు నెల్లు అయింది."

"అయిందా ఆరునెల్లో నువ్వు యెన్ని సార్లు డబ్బు తీసుకుని డాన్సు చేశావు?"

"రెండుసార్లు."

"ఆరు నెలలకు రెండు సార్లుకాదు, నెలకు రెండుసార్లయినా డాన్సు చేస్తే, నీకు గడుస్తుంది. అందరం అన్నం తింటాము. లేకపోతే ఒక్క పూట తిండే."

"అలా అనకు బావా" ఒక్కపూట తిండి అనేసరికి జడుసుకుంది చిట్టి. పాత జ్ఞాపకాలు చేదుమింగినట్టు ఉన్నాయి. సుఖం అంటే ఏమిటో ఇప్పుడే అర్థం అవుతుంది. మళ్ళీ అది జారవిడుచుకోవటమా?

"పొరపాటన్న" పాత అలవాట్లు వస్తుంటాయి బావా. ఒక పనిచేయి. కొన్నాళ్ళు నువ్వు నా దగ్గరే ఉండి. పొరపాటుగా చెప్పాను అనుకో. నా తొడ గిల్లెయ్యి. ఏం?"

"సరె....పద" ఇద్దరు బయటికి వచ్చారు. అయిదు నిమిషాలకు టాక్సీ వచ్చి ఆగింది వారిముందు. సభాపతి యెక్కి "పోనియ్యి" అని అడ్రసు చెప్పాడు. రెండోవైపునుండి చిట్టి యెక్కింది. దారిలో ఒక్క కూడా మాట్లాడలేదు. అక్కడ యెంత జాగ్రత్తగా ఉండాలో ఆలోచి చిట్టి ఇతను అంతే. చాలా అశాంతిగా ఉన్నాడు.



కారు వెళ్ళి ఓ హోటల్ ముందు ఆగింది, ఇద్దరు దిగారు. భయంగా ఉన్నా, పైకిమాత్రం ఉత్సాహంగా కనిపించాలని మహా తాపత్రయపడ సాగింది. అందుకు తోడు కిందివరకు కట్టిన చీర. తను నడవకపోయినా వయ్యారంగా నడిపింపచేస్తున్నాయి, చిట్టి అలాంటి హోటల్ ఉంటుందని కూడా యెరగదు. అందుకే చిత్రంగా చూడసాగింది. పైకి చూస్తున్న ఆమెకు కార్పెట్టు కన్పించలేదు. కాలుకు తట్టుకొని ముందుకు తూలింది. మెరుపులా సభాపతి పట్టుకోకపోతే పడిపోయేది .... ముందటిపండ్లు ఊడి పోయేవి.

"అమ్మా...." అన్నది హడలిపోతూ.

"ఉష్!" యెవరయినా చూశారేమోనని ఆదుర్దాగా చుట్టూ చూశాడు. యెవరి పనులలో వారున్నారు.

"కాస్త చూచి నడువు."

"మంచిది.... ఈ హోటల్ గదికి అద్దె చాలా ఉంటుంది కదూ?"

"ఉండదా! ఇక్కడంతా పెద్ద పెద్దవారే దిగుతారు."

"రోజుకు పది రూపాయలు ఉంటుందా?"

"ఛ... ఇలాంటి మాట ఇంకెవరిదగ్గరయినా అనేవు. నవ్వుతారు. రోజుకి ఏభై నుండి రెండువందల యాభయివరకు ఉంటుంది.

"అమ్మో...." అనబోయి ఆగిపోయింది. నూటపదిహేడుముందు ఆగాడు. మెల్లగా కాలింగ్‌బెల్ నొక్కాడు. తలుపులు తెరుచుకున్నాయి. ఒకతను మల్లుపంచతో, సన్నని లాల్చీతో. బంగారు గొలుసు మెడలో వేసుకుని నిల్చున్నాడు.

"రండి. కూర్చోండి" అన్నాడు.

"మీరు కూర్చోండి రాణీ...." డబుల్ సోఫా చూపించి యెదురుగా ఉన్న సింగిల్ చైర్‌పై తను కూర్చున్నాడు. ఇంకోటి ఖాళీగా వుంది. కాని సభాపతి చూపించిన చోట్లోనే ఒదిగి కూర్చుంది చిట్టి.

"ఏం తీసుకుంటారు. కూలా, హాటా. ప్రొడ్యూసర్ అడిగాడు.

"కూల్‌డ్రింకే తెప్పించండి. రాణిగారికి టీ, కాఫీలు పడవు" సభాపతి అన్నాడు.

"అలాగా?" అతను బెల్ నొక్కి. బేరర్ రాగానే. మూడు ఆరంజి జూస్‌లు తెమ్మని చెప్పాడు.

"మీరు ఈ అమ్మాయికి ఏం కావాలి?"

"నిజానికి వాళ్ళ అంతస్తుకు నేను వారి గుమస్తా కావల్సినవాడిని. వాళ్ళ నాన్నగారు జమిందారుగా వున్నప్పుడు మేనేజర్‌గా వుండి, వాళ్ళ పెద్దమ్మాయి ప్రేమించటంచేత వారింటి అల్లుడిని అయ్యాను."

"ఓహో! మరి మీరు అని మన్నించాలా?"

"మరంతే కదండీ. వాళ్ళ డాబు, దర్పం యెక్కడికి పోతాయి. ఈ అమ్మాయికి చిన్నప్పటినుంచి కళలయందు ఆశక్తిమెండు. సినిమాలో వేషం అనగానే వాళ్ళ నాన్న అగ్నిహోత్రావధానులే అయ్యారంటే నమ్మండి."

"అలాగా!"

"దానికితోడు ఈ మధ్యే లాండ్ సీలింగ్ వచ్చింది. ఆయన కొత్త తగ్గాడు."

"ఐసీ!" అన్నాడు. తనో సిగరెట్టు వెలిగించి సభాపతికిచ్చాడు.

"మిస్ రాణి! యెంతవరకు చదివారు?"

"చంపేశారు. ఆమె తన గురించి ఏది చెప్పుకున్నా, డబ్బా అనుకుంటారుట. ఆమెకు డిగ్రీలు లేవంట. ఈకాలపు పోకిళ్ళుచూసి, వాళ్ళ నాన్న ఇంటిదగ్గరే ట్యూషన్లు పెట్టి చదివించారు."

"ఆహా....యిదివరకు ఎక్కడయినా వేషం వేసిందా!"

"అబ్బే లేదండీ. పోయినసంవత్సరం రెండు మూడు పెద్ద కంపెనీల వారు అడిగారు. వయస్సు లేదని అంగీకరించలేదు వాళ్ళ నాన్నగారు."

"మంచి అభిరుచే, సినిమాలు చూడటానికి ప్రాణంపెట్టే ప్రజలే. సినిమాలో పని చేసేవారంటే తేలిక భావంతో చూసే ఈ రోజులలో ఈ అమ్మాయి ధైర్యం మెచ్చుకోవాలి." అన్నాడు కూల్‌డ్రింక్స్ వచ్చాయి. బేరర్ ముగ్గురికి మూడు ఇచ్చాడు.

"థ్యాంక్యూ." అన్నది వెంటనే సభావతి మండిపడే కళ్ళతో రాణి వంక చూచాడు. తనేం తప్పు చేసిందో అర్థంకాలేదు. అందరు మెల్లగా జూస్‌సిప్ చేయసాగేరు. సగం త్రాగుతూనే బల్లమీద పెట్టేశాడు ప్రొడ్యూసర్. చిట్టిమాత్రం జాగ్రత్తగా ఒక్క బొట్టులేకుండా త్రాగేసింది. తనను చూచిఅయినా గ్లాసు క్రింద పెడుతుందేమోనని. సగంలో పెట్టేశాడు సభాపతి. ఆమె వాలకంచూస్తే అవి రెండు కలబోసి త్రాగేలా అనిపించింద తనికి.



MAGAZINES, NEWS & Telugu, Hindi ... Shop No. ... Nagar

"మీకు ఎలాంటి పాత్రలంటే ఇష్టం? మీ అభిరుచిని బట్టి ఏ పాత్ర ఇవ్వగలమో చూస్తాము."

"నాకు....నాకు...." తడబడి సభాపతివంక చూచింది.

"అంత భయం దేనికి రాణీ. చెప్పు. నాయిక పాత్రలు" సభాపతి చెప్పాడు.

"అవునయ్యా. నాయిక పాత్రలే. శోకరస ప్రధానమైనవా, లేక చిలిపి పిల్లగానా?...."

"అది మీ ఇష్టం. చిన్న పిల్లకదండీ. ఇంకా ఆలోచించుకోలేదు" అన్నాడు.

"అవునా అమ్మా?"

"నాకేం అర్థం కాలేదు...." సభాపతి చూపులు చూచి భయపడిపోయింది. అసలు మాట్లాడలేదు.

"ఏమ్మా మీకు ఏ తార అంటే ఇష్టం."

"తనకు...." సభాపతి చెప్పబోయాడు.

"క్షమించండి" మధ్యలో ఆపాడు. "నటించేది ఆ అమ్మాయా. మీరా? కనీసం సంభాషణలు చెప్పగలదో, లేదో చూసుకోవద్దా" అతని కంఠం తీవ్రంగా వుంది."

సభాపతి పని ఇరకాటంలో పడింది. మర్యాదలు నేర్పాడుగాని ఇలాంటివి నేర్పలేదు.

"నిరభ్యంతరంగా చూడుకోండి దానికేం? అమ్మాయి మొగవారి ముందు మొహమాటపడుతుంది.... అహ...."

"మరి సినిమా తీసేటప్పుడు మొగవారుకాక, ఆడవారుంటారా?" అన్నాడు విసుగ్గా.

"మరేనండి ..." నసిగాడు.

"లక్షలతో చేసే వ్యాపారం. ఈ కాలంలో స్టార్ వాల్యూతో సినిమాలు నడుస్తున్నాయి."

"అవునవును. చూడు రాణీ, ఆయన అడిగే వాటికి జడుసుకోకుండా జవాబు చెప్పాలి" అన్నాడు.

"మీరే చూపుతో హడలకొట్టేస్తున్నారు. చూడమ్మా. నీకు యెలాంటి సినిమాలు ఇష్టం."

"నాకు సినిమాలన్నీ ఇష్టమేనండీ. వెళ్ళటానికి డబ్బు లెక్కడివి. ఇప్పుడు మా సభాపతి బావ చూపిస్తున్నాడు లెండి..." అన్నది. అంతా నిజమే చెప్పాననన్న ధైర్యంతో.

"అదేం? ఇదివరకు బురఖా?"

"బురఖా పాడా? డబ్బు లెక్కడివి? మాచిన్నన్న గేట్ కీపర్‌గా ఉన్నప్పుడు చూచేదాన్ని మొనగాళ్ళకు..." అంతే కెవ్వున అరిచింది.

"అమ్మో! తొక్కి సంపేసినావు బావో....నీ కాళ్ల పడిపోను." ఏడ్పు మొదలుపెట్టింది.

"బీదగా పుట్టటం నేరంకాదు సభాపతి. ఆ అమ్మాయిచేత ఆ పీట్లు యెందుకు చేయిస్తావు" ప్రొడ్యూసర్ ఆపైన అనే మాటలు వినలేను అన్నట్టు చిట్టి చేయి పట్టి ఈడ్చుకుని బయటికి వచ్చాడు.

# 6

సుబ్బాయమ్మ కూతురి దెబ్బలకు కాపడము పెడుతూ ఓదార్చింది.

ఊరొక్క చిట్టి ఊరొక్క.... ఒక పూట ఉపవాసమున్నా నీపై చేయి చేసుకోలేదు. మన దురదృష్టం" అన్నది కన్నీరు ఒత్తుకుని. ఆ మాటలు దమయంతి హృదయానికి ములుకుల్లా గ్రుచ్చుకున్నాయి.



"నన్నయితే రోజూ బావ బాదేవారు. ఎవరి కోసం నా కోసం అని ఊరుక్కున్నాను. మీరు ఇలాంటి ఇంట్లో ఉన్నారా, ఇంత మంచి భోజనం చేశారా?"

"అవునమ్మా, ఇలాంటి సుఖాలు మా కెక్కడివి. పసిది, ఏదో చెప్పిందే అనుకో. ఇంతలా బాదాలా?" అచ్చయ్య అన్నాడు నిష్ఠూరంగా.

"ఆయన బాధ మీకు అర్థం కాదు. పదివేలు పోయాయి కదా?" దమయంతి సమర్థించింది. స్థానబలం లేని వృద్ధులు ఏమనగలరు?

నాల్గు రోజులకు పూర్తిగా కోలుకున్నది చిట్టి. తను చేసిన తప్పు అర్థంకాలేదు. నిజం మాట్లాడటం తప్పా? సభాపతి హడావుడిగా వచ్చాడు.

"చిట్టి లే....లే. బంగారంలాంటి చాన్స్" అన్నాడు. చిట్టి భయంగా తల్లివంక చూచింది.

"అమ్మాయి భయపడుతుంది" అన్నది.

సభాపతికి జాలేసింది. చాన్స్ పోయిందన్న కోపంతో గొడ్డును బాదినట్టు బాదాడు. పాపం పసిపిల్ల! దగ్గరిగా వెళ్ళి ప్రేమగా ఆమె తల నిమిరాడు.

"సారీ చిట్టి, యెంత ప్రేమాభిమానం లేకపోతే నీ పైకి చెయ్యి యెత్తుతాను!"

చిట్టి బావురుమన్నది. ఓ క్రొత్త చీర, గిల్టు నక్లేసు తీసుకువచ్చి, ప్రసన్నురాలినిచేసుకున్నాడు.

"బావా! నా గురించి అబద్ధాలు చెప్పబోకు. అవి మాటల్లో బయటికి వస్తాయి" అన్నది గునుస్తూ.

"అలాగే. తయారవ్వు. మా తల్లివి కదూ?... ఒసేయ్ దమీ, కాస్త తయారుచెయ్యవే."

"ఆఁ...." మూల్గింది. చెల్లెలే అయినా చిట్టిపై అసూయగా ఉంది. దమయంతికి చీరలంటే ప్రాణం. మూతి తిప్పుతూ జడవేసింది.

"ముడి వెయ్యమన్నాను కదే."

"చిన్న పిల్ల. ఆ ముడితో కంగారుపడి పోతుంది. ఉండనియ్యరాదూ" అన్నది. అప్పుడు పరీక్షగా చూశాడు. జడతో కూడా అప్పుడే వికసించిన కుసుమంలా ముద్దుగా ఉంది.

"సరే. ఆ కాటుక కొసలు దిద్దు" దగ్గరుండి అలంకరణ చేయిం చాడు. శరీరంలోని ఒంపులు కనిపించేలా పమిట సర్దాడు. టాక్సీలో ఇద్దరూ ఓ ఇల్లు చేరారు. అక్కడ చిట్టికి హాయిగా ఇంట్లో ఉన్నట్టు అన్పించింది. అతను చాలా సినిమాలు తీసిన ప్రొడ్యూసరట. ఆయన పేరు శ్రీరాములు. అతను ప్రశ్నలు అడగలేదు. ఒక్కసారి ఆమెవంక చూచి తల పంకిం చాడు.

"మా క్రొత్త పిక్చర్లో ఉపనాయిక వేషం వేయించాలని ఉంది. ఒకటి రెండు డాన్సు లుంటాయేమో ఆగండి డైరెక్టరుకు ఫోన్ చేస్తాను. అన్నాడు అతను డైరెక్టరుకు ఫోన్‌చేసి, లోకాభిరామాయణం మాట్లాడుతూ కూర్చున్నాడు.

అరగంట తర్వాత డైరెక్టర్ వచ్చాడు. మరోసారి కాఫీలు అయ్యాయి. చిట్టిని ఓ సారి పరీక్షగా చూశాడు అతను. చిట్టి అనుభవం లేనిదయినా. అ చూపులు గుర్తుంచుకుంది. అవి శరీరంలో ప్రతిభాగం తాకినట్టు అనిపిం చాయి. శ్రీరాములు చూపులు అలా కాదు. ఏదో అంచనా వేసినట్టున్నాయి.

"ఏం పేరమ్మాయ్?"

హఠాత్తుగా వచ్చిన ప్రశ్నకు బిత్తరపోయింది.

"నా పేరు....చి....రాణి. మిస్ రాణి అండి" అంది.

అతను పకూన నవ్వాడు. బావుందన్నట్టు శ్రీరాములుకూడా చిన్నగా నవ్వాడు.

"ఎక్కడి నుండి పట్టుకొస్తున్నావయ్యా ఈ చిట్టిని?"

"మా మరదలండీ" అన్నాడు అభిమానపడుతూ. చిట్టికి ముళ్ళమీద ఉన్నట్టు ఉంది. ఇబ్బందిగా కదిలింది. అది గమనించినట్టు శ్రీరాముల వారిని వెళ్ళమన్నాడు.

"మరి...." చేతులు నులుముతున్నాడు సభాపతి.

"మా డైరెక్టరుతో మాట్లాడి, కబురు చేస్తాను" అన్నాడు. ఇద్దరు లేచి నమస్కరించారు.

"ఓ పిల్లా, యెవరయినా నీ పేరు చెబితే "మిస్" అనాలి నీ చెప్పుకుంటే ఆ తర్వాతే. తెల్సిందా?"

తెలిసిందని తలాడించింది. ఇద్దరూ బయటికి వచ్చారు. చిట్టి ఒళ్ళంతా చెమట పట్టింది. ఈ తప్పుకు ఇంకెన్ని దెబ్బలు తినాలో. సభాపతి పలుసార్లు, మిస్ రాణి, మిస్ రాణి పిలిచాడు. అలాగే తను చెప్పింది.

"ఏమిటలా ఒణికిపోతున్నావు, చెమట కారుతుందే. బాప్‌రే...." అన్నాడు.

"నాకు నటనా వద్దు, డబ్బూవద్దు బావా, మా ఊరు వెళ్ళిపోతాను" భయంగా అన్నది.

"అలా అనకు చిట్టీ, అందరం అనాధులం అవుతాం. ఇక మళ్ళీ కొట్టనుగా" అన్నాడు అనునయంగా.

"ఫో...." అన్నది బుంగమూతిపెట్టి, తాము వున్న బసకు వచ్చాక యెన్నో విషయాలు చెప్పాడు. ఎందరు తారలు పైసాకు కటకటలాడి ఈనాడు కోటీశ్వరు లయ్యారో వివరించాడు.

మూడు రోజుల తర్వాత శ్రీరాములు చెప్పాడు. డాన్సు చేస్తుందిట. కాని ఉపనాయిక వేషానికి పనికిరాదని చెప్పాడు.

"అదేమిటి సర్"....సభాపతి నీళ్ళు నమిలాడు.

"డైరెక్టర్‌గారు పర్సనాలిటీ లేదంటున్నారు" అన్నాడు.

కాళ్ళీడ్చుకుంటూ మెల్లగా గదిచేరాడు. డైరెక్టర్‌గారు ఎలా ప్రసన్నులౌతారో అతనికి తెల్సు, కాని తన ప్రణాళికకు మొదటికి మోసం రావచ్చు కదా! డాన్సర్‌గానైనా తెరకు పరిచయం అయితే, తరువాత చూడ వచ్చు అనుకున్నాడు.

"ఏమండీ....వింపాదిగా కూర్చున్నారా. నూనె, సబ్బులు నిండు కున్నాయట" అన్నది దమయంతి.

"చెప్పావుగా. ఇక వెడుతున్నాను. కాస్త చూచి ఖర్చుపెట్టుకో" హెచ్చరించి బయటపడ్డాడు. టాక్సీ అయితే మరో పది రూపాయలు ఖర్చు అనుకుని బస్సెక్కి స్టేషన్ దగ్గరగా ఉన్న ఓ చిన్న లాడ్జి చేరుకున్నాడు ఆ లాడ్జిలోనే ఓ ధనవంతుడు ఉంటున్నాడు. అతని పేరు రాయ్. అన్ని భాషలు మాట్లాడగలడు. అతని జాతి, భాష వగైరా ఎవరూ చెప్పలేరు,

అలాగే అతని వయస్సు, అతను చేసే ఉద్యోగం యెవరూ చెప్పలేరు. పుష్కలంగా డబ్బు ఖర్చు పెడతాడు. పెద్ద హోటళ్ళు వదిలి ఆ చిన్న లాడ్జిలో ఎందుకు ఉంటున్నాడో అర్థం కాలేదు. ఎవరికీ అతన్ని అడిగే సాహసం లేదు. ఆలోచనలు అవతలకి నెట్టి, బస్సు దిగాడు.

రాయ్ మల్లెపూవులాంటి తెల్లటి బట్టలు వేసుకుని సిగరెట్లు కాలుస్తూ కూర్చున్నాడు.

"నమస్తే రాయ్‌గారూ!"

"ఓ నువ్వటోయ్, సభాపతి? ఏమంటుంది నీ చిలక."

"ఇంకా అలకలోనే ఉందిసార్."

"నన్ను మోసం చేయాలనే!"

"అమ్మమ్మ ఎంత మాట! ఇందాక శ్రీరాములుగారింటికి వెళ్ళాను. డైరెక్టర్ కన్ను కూడా చిట్టి మీదపడింది. ఆ పిల్లను అతనింటికి తీసుకుపోయి పరిచయం చేస్తే అమాంతంగా హీరోయిన్ ఛాన్స్ వచ్చేది. మీ కోసం...."

"ఆ మాత్రం విశ్వాసముంటే చాలు. కూర్చో" అన్నాడు యెదుటి కుర్చీ చూపించి, కూర్చున్నాక సభాపతి అడక్కుండానే వెయ్యిరూపాయలు ఇచ్చి పంపేడు అతను. రాయ్ మెట్లు దిగుతుండగా, ఓ స్త్రీలగుంపు వచ్చి అతనిముందు ఆగింది.

దూరంగా నిల్చున్న సభాపతికి అంతమంది స్త్రీలు అతనికెందుకో, అని కుతూహలంకూడా కలిగింది. అతను తలా రెండేసి రూపాయలు ఇవ్వటం కనిపించింది. వారేదో అడుగుతుండగానే రాయ్ కోపంగా వెళ్ళిపోయాడు. వెళ్ళి ఆ స్త్రీలను అడుగుదామా, వారి పనేమిటో, అది అనవసరపు కుతూహలం అవుతుందేమోనని ఊరుకున్నాడు. దమయంతి చెప్పిన వస్తువులకోసం బజారువైపు నడిచాడు.

రాణిగా మారిన చిట్టి సినిమాలో, లైట్ల ముందు నిలబడగలిగి రెండు డాన్స్‌లు చేసింది. సినిమా రిలీజ్ అయితేగాని ఆమె యెలా చేసిందో తెలియదు. పదిహేను వందల రూపాయలు ముట్టాయి. అవి తీసుకుని బయటికి వచ్చాడు.



"ఆ నిర్మాత దొర యెంత మంచి మనిషని ..."

"ఇంకెవరయినా చెడ్డవాడు కనిపించేరా?"

"ఆ డైరెక్టర్ బాబు....ఛీ....ఏం చెప్పాలి! శరీరం అంతా తాకి ఇట్లాఅట్లా, అంటూంటే? సిగ్గుతో చచ్చిపోయాను అనుకో" అన్నది.

"అలా బాధపడకూడదు చిట్టీ, ఆయనవల్లేకదా సినిమాకు పేరు వస్తుంది. ఈ సారి ముఖం అందంగా కనిపిస్తే సినిమా ఛాన్స్‌లు వస్తాయి" అన్నాడు. సభాపతి మనసు డోసువైపు వెళుతుంది. అప్పటికి ఇంకా మద్రాసులో ప్రొహిబిషన్ ఉంది. రాయ్ దగ్గర దొరుకుతుంది, కాని అతను తన అప్పు కట్టమంటాడు.

"బావా!"

"ఏం చిట్టీ?"

"అమ్మకు నాన్నకు మంచి బట్టలేలేవు. మనకు బోలెడున్నాయి. ఓ రెండు జతలు కొందామా?"

"తప్పకుండా." మనసులో తిట్టుకుంటూనే అంగీకరించాడు చిట్టి లైనులో పడేవరకూ బాధపడాలి, ఎందరిని తీసుకువచ్చి ట్రైనింగ్ ఇచ్చాడని, అందరూ, అన్యాయం చేశారు. అందరినీ తను రాణులనుచేస్తే వారు బికారిని చేసి వెళ్ళారు.

బట్టల కొట్టులో, బట్టలు కొని, ఇంటిదారి పట్టారు. చేతిలో డబ్బుండే త్రాగాలన్న కోర్కెను అణచుకోలేడు చిట్టిని ఇంట్లో వదిలి బయటికి వెళ్ళాడు. ఒకరిద్దరు దొంగతనంగా నాటుసారా అమ్ముతారు. అక్కడికివెళ్ళి పాతిక రూపాయలు తగలేసి ఇల్లుచేరాడు. అప్పటికి అక్కా, చెల్లెళ్ళు షూటింగ్ కబుర్లు చెప్పుకుంటున్నారు.

"మళ్ళీ మొదలు పెట్టావు! మదనష్టపోడా, డబ్బంటే ఒళ్ళు తెలియదు" దమయంతి మెటికలు విరిచింది కోపంగా.

"ఏయ్ సన్యాసీ, ఏమిటే అంటున్నావ్."

"ఉన్నమాటే నా డబ్బు పాడుచేశావు. దాన్ని నాశనం చేస్తావా?"

"జోరుగా ఉందేమిటే వ్యవహారం! నువ్వు రెండేళ్ల సంపాదించి, జీవితాంతం పీక్కుతింటున్నావ్? నీ తిండికి పెటిన డబ్బుతో సినిమా తీసే

ఈ పాటికి కోటీశ్వరుడిని అయ్యేవాడిని" అన్నాడు చాపమీదకు చేరబడుతూ. లోపల వృద్ధులు నిద్రపోయారు.

"చిట్టీ... బంగారు .. ఏది. ఇందాకటి డాన్స్ చెయ్యి." చిట్టి చెయ్యి పట్టుకు లాగాడు.

"వదులు బావా. ఏమిటీ కంపు ఛీ....ఛీ....వదులు. వదిలించుకుని వెళ్లింది. సభాపతికి ఆ క్షణంలో కావల్సిందేమిటో దమయంతికి బాగా తెలుసు. తను పడ్డ యాతనబాలు, ఇంకా ఆ పసిదానికెందుకు! ఆమెను లోపలి గదిలోకి పంపి, తలుపు గడియవేసి సభాపతి దగ్గరకు వచ్చింది.

"పోవే డబ్బా!... దాన్ని తీసుకురా."

దమయంతి అతడిని కుదిపింది. సభాపతి కూర్చున్నాడు.

"అదసలే భయపడింది. నువ్వు ఇట్లాగే గొడవచేస్తే అదికా సంగారెడ్డికి వెళ్ళిపోతుంది. మనము బిచ్చమెత్తుకుందాము."

"అవునే....సన్యాసివే అనుకున్నాను. కాస్త బుర్రకూడా ఉందే.... పెద్దగా నవ్వుతూ దమయంతిని దగ్గరకు లాక్కున్నాడు.

"ఒసే....దమీ....పాత బంగారానివే...." అర్ధరాత్రివర వాగుతూనే ఉన్నాడు.

మర్నాడు దమయంతి అవతారం, సభాపతి వాలకముచూచిన చిట్టి ఏవగింపు కల్గింది. "ఛీ....ఇలాంటి అనుభవం కోసమా బజార్న పడతారు అనుకుంది. వాళ్ళ ముఖం చూడలేకపోయింది, బయట వరండాలో మో వేసుకుని కూర్చుంది.

విపరీతమైన సిగరెట్టు వాసన రావటంతో ఉలిక్కిపడింది. అగి చి పరిచితమైనదికాదు. క్రొత్తగా ఉంది వాసన. తలయెత్తి చూసింది. క్రొ మనిషిని చూసి కంగారుగా లేచింది.

"భయం లేదు రాణీ. కావలసిన వాడినే" అన్నాడు.

"ఎవరూ!" అన్నది విసుగ్గా.

"సభాపతి లేడా?"

"బావా!... ఓ బావా!" అంటూ లోపలికి వెళ్లింది. అతని చూపు తన బావ చూపులాగే, డైరెక్టర్ చూపులాగే ఉన్నాయి.



"ఏమిటే" సభాపతి అడిగాడు.

"నీ కోసం ఎవరో వచ్చారు."

"ఎవరు రాయ్....కాదు కదా?" అతని భయమే నిజమైంది. సభాపతిని చూచి వంకరగా నవ్వాడు.

"నేను గుర్తున్నానా?"

"అదేమన్న మాట" కృత్రిమంగా నవ్వాడు.

"అందుకే డబ్బు చేతిలో పడగానే కనిపించావుకదూ?" అన్నాడు.

"వద్దామనే అనుకుంటున్నాను...."

"అవును, అది అయిపోగానే....కదూ!"

"మీరలా నిష్ఠూరపడితే నేనేం చెప్పలేను సర్. చిల్లర అప్పులు బోలెడున్నాయి. ఈ మద్రాసు మహాపట్టణం గూర్చి మీకు తెలియందేమిటి?"

"పట్టణం గురించేమోగాని, నీ గురించి బాగా తెలుసు" అన్నాడు. చిట్టి లేచిన మోడాపై కూర్చుని సిగరెట్ వెలిగించుకున్నాడు.

"శ్రీరాములుగారి పిక్చర్లో మంచి ఛాన్సు పోగొట్టావు. డైరెక్టర్‌కు మీ మరదల్ని పరిచయం చెయ్యకపోయావా?"

"అనుకున్నాను. వారెటువంటివారో తెలియదు. ఇక ఈ పిల్లో బెదురుగొడ్డు. మంచి చెడు అర్థంచేసుకునే తెలివి తేటలు లేవు."

"ఆ పిల్లకులేవు. నీ తెలివి ఏమయింది? నాకు పరిచయం చేస్తానన్నావు?"

"మరిచిపోతానా! మరీ తొందరపడితే బెదిరిపోతుందేమోనని...." నసిగాడు.

"ఇలారా"—సభాపతి దగ్గరగా వెళ్ళాడు. ఇద్దరూ గుసగుసలాడుతున్నారు.

చిట్టికి ఏమి అర్థంకాలేదు. "ఒట్టి వెర్రివాడు ఆ వచ్చినాయన. డైరెక్టరుతో నాకు పరిచయంలేదా?" అని నవ్వుకుంది. అరగంట తరువాత ఇద్దరూ వెళ్ళిపోయారు, మళ్ళీ రాత్రికే వచ్చాడు.

"తిండీ తిప్పలూ లేకుండా ఏమిటా తిరుగుడు?" దమయంతి కోపంగా చూసింది.

"నీలాగ అన్ని వేళలా తిండిపై ధ్యానవుంచితే, ఒళ్లు పెరుగుతుంది బుర్ర తరుగుతుంది. నా పాకెట్ యెవరో కొట్టేశారే సన్యాసీ" అన్నాడు.

"మరెలా!" దిగులుగా అడిగింది.

"ఒళ్లు తగ్గుతుంది. మరేం దిగులుపడకు" అన్నాడా. అతను సగం అన్నంతిని మిగతాది వదిలి లేచాడు.

"నా మనసు ఒప్పదు అన్నం పారవెయ్యటానికి. అన్నం పర బ్రహ్మం అన్నారు." గబా, గబా వదిలిన అన్నం ముద్దలుచేసి మింగింది. చిత్తుగా తాగివుండటంమూలాన. అక్కడేపడి నిద్రపోయాడు సభాపతి.

# 8

మోకాళ్ళ నడుమ తల పెట్టుకుని కూర్చుంది చిట్టి. మూడు పూటలనుం భోజనంలేదు. అచ్చయ్య ఓమూలకు ముడుచుకున్నాడు. సభాపతివెంట యెన్నడూ లేనిది దమయంతి బయటికి వెడుతుంది. దాని అర్థం సుబ్బ యమ్మ గ్రహించలేనంత వెర్రిదేం కాదు.

అరగంట తరువాత మసిలాంటి నీళ్ళు తీసుకువచ్చింది సుబ్బ యమ్మ.

"చిట్టీ ఈ నీళ్ళు త్రాగవే."

"ఉంచమ్మా. పాపం అక్కకు ఆకలి యెక్కువ."

"వెర్రి తల్లీ, అక్క ఆకలికేం చావదు" నవ్వుకుంది. ఆ గ్లాసుది టీ ముగ్గురు మూడు గుక్కలు త్రాగేరు కాస్త ప్రాణం లేచివచ్చింది చిట్టికి వచ్చి. బయటి గుమ్మంలో నిల్చుని సభాపతి రాకకై ఆశగా యెదురు చూడసాగింది. కొందరు ఆడవారు గుంపుగా వెడుతున్నారు.

"ఎక్కడికి?" అన్నది. ప్రక్కింటామెకూడా వారిలో ఉంది. ఆమె అరపా తడపా మాట్లాడుతుంది.

"స్టూడియోలో ఏదో పెళ్ళిసీను తీస్తారట. అక్కడికి ముత్తయిదు వులు కావాలిట వెడుతున్నాము."

"నేను రానా?"

"ఏజెంటుగార్ని అడుగుదాముండు." ఆమె వెనక్కు తిరిగి యెవరి తోనో మాట్లాడుతున్న ఓ నడివయసు ఆయన దగ్గరకు వెళ్ళింది.

"అన్నా! ఓ అన్నా! ఆ అమ్మాయిని తీసుకోవచ్చా."

"ఏ అమ్మాయిని?" విసుగ్గా చిట్టివంక చూసిన అతని కళ్ళు విచ్చు కున్నాయి.

"రమ్మను ఆ తంగని వస్తానని ఠోకరా యిచ్చింది. అయిదు నిమి షాల్లో త్రిమ్మగా తయారయి రా. పెళ్ళికి వచ్చేవారిపై పన్నీరు చల్లాలి. ఊఁ...." అన్నాడు. నిలబడే ఓపిక లేకపోయినా, పరుగున వెళ్ళి తయా రయివచ్చిం. బస్సు స్టాండువరకు ప్రాణం బిగబట్టుకు నడిచింది. బస్సు ఎక్కగానే సీటుకు చేరబడింది. కళ్ళుమూసుకుపోయాయి.

"లే... లే ఇలా నిద్రముఖం పెస్తే యెలా?" బలవంతంగ కళ్లు విప్పింది. అందరూ హడావుడిగా దిగుతున్నారు. తనూ దిగింది. తూలి పడ బోయింది. ఆ ఏజెంటు పట్టుకు ఆపాడు.

"కాస్త జాగ్రత్త. ఆ డైరెక్టరు సొగసు, వయసు చూడడు. నువ్వు ఆ పాత్రకు సరిపోతావా అని చూస్తారు" అన్నాడు.

జాగ్రత్తగా వెళ్ళింది.

స్టూడియో చేరుకోగానే, ఒకతను వచ్చి, అందరిని యెక్కడెక్కడ నిలబడాలో చూపాడు. ఒకప్రక్క కొందరు మొగవాళ్ళు నిలబడ్డారు.

"రడీ...." అన్నారెవరో.

"కట్ ఒరేయ్ సద్దన్నముమ్మలల్లారా! ఏమిటిరా ఆ నీరసము" ఒక లావ్పాటి ఆసామిదగ్గరకెళ్ళాడు. అరుస్తూ డైరెక్టర్. విసురుగా అతన్ని ముందుకులాగి కూర్చోబెట్టాడు. "నువ్వు మినిష్టర్ హోదాలో వచ్చా వయ్యా కాస్త ఠీవిగా కూర్చో." అతనికి ఆదేశం యిచ్చి వెళ్ళాడు. అతన్ని

తన దగ్గరకు రానందుకు తేలికగా నిట్టూర్చింది. యెదురుగా పళ్ళెంలో కల కంత పోసివుంది. అప్రయత్నంగా రెండు పలుకులు నోట్లో వేసుకుంది.

"రెడీ...." అనగానే కంగారుగా వచ్చేవారిపై పన్నీరు చల్లసాగింది.

"ఓ. కే...." అన్నారెవరో. అందరూ ఒక్కసారే కదిలారు. ఆ తరువాత, బయటకు వచ్చి ఏజెంటు కొరకు కాచుకుకూర్చున్నారు. ఓగంట తరువాత అతను వచ్చి అందరకు ఆరేసి రూపాయలచొప్పున ఇచ్చాడు. ఆ క్షణంలో అవి ఆరువేల రూపాయల్లా కనిపించాయి. అందరితో పాటు బయటికి వచ్చింది. బస్సురాగానే అందరూ గబగబా యెక్కేసేరు. చిట్టి యెక్కలేకపోయింది. కళ్ళు బైర్లు కమ్మాయి. అక్కడే నిల్చుండిపోయింది.

"ఏయ్.... అమ్మాయి పేరేమిటి?"

"చిట్టికాదు.... రాణి" అన్నది.

"అందరు వెళ్ళిపోయినట్టున్నారు. ఆం, అలా కళ్ళు మూస్తావేం?"

"ఆం.... ఏంలేదు" అన్నది దగ్గరలోఉన్న చెట్టును ఆసరాగా చేసుకు నిల్చుంది.

అరే. ఏం లేదంటావేం? నీ ఆరోగ్యం బావున్నట్టులేదు" అతను ఆదరంగా అడిగాడు.

"ఆకలి.... మూడురోజులనుండి.... అన్నం.... అన్నం తినలేదు" ఆ మాటలు నూతిలోనుంచి వచ్చినట్లున్నాయి.

"ఓ!" అతను క్షణం ఆశ్చర్యపోయినా? ఇలాంటివి అనుభవమున్నట్టే ఆమె చేయిపట్టుకుని దగ్గరలో వున్న చిన్న కాఫీకొట్టుకు తీసుకుపోయాడు. అతను ఇప్పించిన ఇడ్లీ తిని, కాఫీ తాగాక, చిట్టి ప్రాణం లేచి వచ్చింది. అలసటగా ఆ బల్లవగ్గరే కూర్చుండిపోయింది. చుట్టున్న అరవవాళ్లు గలగలమని ఏదో మాట్లాడుకుంటున్నారు.

"మద్రాసులో బంధువులున్నారా?"

"లేరన్నట్టు తలాడించింది. అతను ఆమె యెదురుగాకుర్చీలాక్కుని ఆసక్తిగా వివరాలు అడిగాడు.

"వేషం కోసం దేశం వదిలి ఇలా నడివీధిలో ప్రాణం తీసుకోవటం ఉచితమా?"



"యహా.... ఏళం కోసం యెవడెడిసిండట. ఆ నచ్చినోడు తీసుకు వచ్చిండు." అన్నది కోపంగా. అప్పుడామెకు సభాపతి చెప్పిన తీయని మాటలేగుర్తుకు వస్తున్నాయి.

"బోనీ, నేను ప్రయత్నిస్తానులే. భయపడకు" అతను ఆమెను నఖశిఖపర్యంతం పరిశీలించసాగేడు, చిట్టికి కంపరమెత్తింది.

"ఏంది అట్లాచూస్తున్నవ్?"

"ఏ వేషం ఇస్తారా అని చూస్తున్నాను అమ్మాయ్."

"మొగవారంతా ఒకలాంటివారే. ఆడపిల్ల కనిపిస్తేచాలు" చటుక్కున లేచింది.

"నన్ను ఏం మింగనులే అమ్మాయ్. నీలా నేనూ బ్రతుకుతెరువు కోసం వచ్చినవాడినే-కూర్చో." అన్నాడు చిట్టి కళ్ళలోవిభయం గుర్తించినట్టున్నాడు.

"చూడు చెల్లమ్మా నన్ను శివరాజు అంటారు. అక్కడ యెవరినడిగినా నాగురించి చెబుతారు. అగ్గిలాంటి మనిషిని. నా పేరు వింటే పెద్ద పెద్ద ఘరానా వ్యభిచారులంతా భయపడతారు. అతని మాటలు అర్థం అయి కానట్టున్నాయి చిట్టికి.

మా అమ్మ నాన్న ఆకలితో ఉన్నారు. ఇంటికి పోదాం అన్నా" అన్నది దీనంగా.

"పద. అలా వెడుతూ మాట్లాడుకుందాం" అన్నాడు. బియ్యం. పప్పు, కూరలు కొని? నాల్గు ఇడ్లీలు కట్టించుకుని వెళ్ళారు ఇంటికి. రోజూను మల్లేనే దమయంతి సభాపతితో వెళ్ళిపోయింది బయటికి.

"చిట్టీ! ఇవ్వన్నీ యెక్కడివే?"

"అదిగో, ఆ అన్న...." అతని గురించి అంతా చెప్పింది. అతను ఎక్స్‌ట్రాలను అందజేస్తాడని చెప్పింది.

"అట్లాగా! ఏమిటో బాబూ! చెయ్యెత్తి దండం పెడతాను. చిన్నపిల్ల అన్నంలేక అల్లాడి పోయిందనుకో." అచ్చయ్య కళ్ళు ఒత్తుకున్నాడు.

"చిన్న పిల్ల. చూడగానే సహాయం చెయ్యాలనిపించింది. మీరేం దిగులుపడకండి. అమ్మాయిని స్టార్‌నుచేసే బాధ్యత నాది." శివరాజు హామీ ఇచ్చాడు. ఆ పూట అందరి ప్రాణాలు లేచి వచ్చాయి. శివరాజు వెళ్ళిపోయాక వంట చేసుకొని భోజనం చేశారు.

దమయంతికి అనుమానం వుంది. అందుకే బయటనుండి రాగానే వంట చేసినట్టు తెలుసుకుంది.

"అమ్మా! బియ్యం ఎక్కడివే!"

"అక్కా? నువ్వు హోటల్లో తినడానికి డబ్బులెక్కడివే?"

"నోరు ముయ్యి కుంకా!" దమయంతి గదమాయించింది. "నా మొగుడు రెక్కలు ముక్కలు చేసుకుంటున్నాడే."

"అక్కా! నాకు తోచిన పనేదో నేను చేసుకుని పొట్ట నింపుకుంటున్నా" అన్నది విసురుగా.

అర్ధరాత్రి సభాపతి ఇల్లు చేరాడు. దమయంతి లబడిబలాడింది.

"ఊ వాసముంచితే దారికొస్తుందన్నావ్! దాని దారి అది వెతుక్కుంటుంది!"

"పిచ్చి సన్యాసి. మద్రాసు మహా నగరంలో దారి దొరకటం అంత తేలికకాదే" అన్నాడు గర్వంగా. అతను నిషాలో ఉన్నాడు.

"నా మాటలు చెవికి యెక్కవులే. పిల్లముండ దాన్ని ఏడిపిస్తే మీ కేమొస్తుంది?"

"అన్నం వస్తుంది. త్రాగటానికి డబ్బులు వస్తాయి.... పోవే డబ్బా...." ఆమెను దూరంగా త్రోసి నిద్రపోయాడు. దమయంతిది స్త్రీ హృదయం. పండుకున్న చెల్లెలి దగ్గరకు వెళ్ళి ఆమె తల నిమిరింది. స్త్రీని అబల అంటారు. అన్యాయానికి గురి అవుతుందంటారు. ఇంకా చాలా అంటారు. కాని స్వంత అక్కయినా కూడా ఆదుకోలేని పరిస్థితి భగవంతుడా!" అని కాసేపు ఏడ్చింది. చిట్టి మాత్రం నిర్మలంగా అమాయకంగా అప్పుడే విచ్చిన కలువలా ఉంది. కప్పుకోవటానికి సరియైన బట్టలు లేక. కాళ్ళు కడుపులోకి ముడుచుకుంది. దమయంతి యెంత ప్రయత్నించినా నిద్ర రాలేదు. కడుపునిండుగా భోజనం చేస్తేనయినా నిద్ర వస్తుందేమో



నని వంట గది దగ్గరకు వెళ్ళింది. ఎవరయినా లేస్తారేమోనని భయం - అక్కడే అందరు పడుకున్నారు. అన్నం, పప్పు, కనిపిస్తుంది. రెండు కలగా పులగం చేసి తిన్నది. అప్పటికిగాని భుక్తాయాసం కలుగలేదు. వచ్చి ఆపసోపాలు పడుతూ పక్కపై పడి నిద్రపోయింది దమయంతి.

• • •

"ఊఁ.... అయితే ఇదంతా చేస్తుంది ఆ శివరాజుగాడని నన్ను నమ్మమంటావు." రాయ్ కళ్ళు కోపంతో జ్యోతుల్లా వెలుగుతున్నాయి.

"నమ్మడం కాదండీ బాబూ, నిజం చెబుతుంటే! కావాలంటే ఆ శివరాజునే అడగండి. ఓరోజు చిట్టిని ఎగస్ట్రాలతో తీసుకువెళ్ళాడట. ఆ సీన్ రషెస్ చూసిన ప్రొడ్యూసర్ చిట్టిని మెచ్చుకున్నాడట, పిలిపించుకున్నాడట."

"చాల్లే. నిన్ను నమ్ముకుని బాగుపడ్డట్టే. నాదారి ఏదో నేను చూసుకుంటాను. యిక వెళ్ళు."

"మీరు నన్ను...."

"క్షమించాం. వెళ్ళవోయ్" బీరువాలోంచి విస్కీతీసి గ్లాసులోకి ఒంపుతుంటే, సభాపతి నాలుక తడుపుకున్నాడు.

"వెళ్ళమంటే...."

"వెడుతున్నా...." సభాపతి వెనుతిరిగాడు. అతనికి చిట్టిపై కక్షగా ఉంది. వెళ్ళి గొంతు నులిమి చంపుదామన్నంత కోపం వస్తోంది. కాళ్ళీడ్చుకుంటూ వెళ్ళి పబ్లిక్ పార్కులో బెంచిపై పడుకుని నిద్రపోయాడు. దాదాపు పది రోజులు అలాగే తిరిగాడు. పదకొండవరోజు ఓ పాత స్నేహితుడు పదిరూపాయలు అప్పుగా ఇస్తే. తీసుకుని ఇంటి ముఖం పట్టాడు.

బయటి గదిలో కూర్చున్న వ్యక్తిని చూచి ఆశ్చర్యపోయాడు. అతనితో ఆప్యాయంగా మాట్లాడుతున్న చిట్టిని చూచి మరింత ఆశ్చర్యపోయాడు.

"నమస్కారాలు సభాపతిగారూ!" రాయ్ చిరునవ్వుతో పలకరించాడు.

"నమస్తే....నమస్తే" అన్నాడు తడబడుతూ.

"నువ్వు కనపడక చాలా రోజులయిందట. ఏ అప్పులవాడయినా చితక తన్నాడేమోనని మీ మరదలు ఒకటే బాధ పడుతోందోయ్." అన్నాడు చిట్టి కిల కిల నవ్వింది. సభాపతి ముఖం చిటపటలాడింది.

"అక్క బెంగ పెట్టుకుంది బావ" అన్నది. అతను అదే అదను అన్నట్టు ఇంట్లోకి పరుగుతీశాడు.

రాయ్ చిట్టి వంక చూసి కళ్ళు చిలికించి నవ్వాడు. అతని నవ్వుకు ముగ్ధురాలయింది.

"రేపు సాయంత్రం తప్పకుండా రావాలి. ఆ ప్రొడ్యూసర్‌కు నేను యెంత చెబితే అంతే."

"తప్పకుండా వస్తాను" అన్నది అతన్ని సాగనంపుతూ. చిట్టి ఆనం దంగా ఉంది. అనుకోకుండా జరిగిన పరిచయంతో రాయ్ ఎంత సాయ చేయడానికి సిద్ధపడ్డాడు; అనుకుంది. పదే పదే తనకు శివరాజా చూపించి ప్రొడ్యూసర్ ఏదో చిన్న వేషాన్ని ఇచ్చాడు. అది బాగా చేస్తే ఉపనాయి వేషం ఇస్తాడట. చిన్న వేషం వేసిన చిత్రం విడుదలయ్యేది యెప్పుడు తన వేషం అందరూ చూసేది ఎప్పుడు అనుకుంది. చిట్టికి ఇంకా తెలియదు ప్రొడ్యూసర్లు డిస్ట్రిబ్యూటర్లు యెప్పటికప్పుడు పూర్తి అయిన భాగ చూస్తారని; కమ్మని కలలుకంటూ లోపలికి వెళ్ళింది. సభాపతి ఆకలిగొన్న మృగంలా చూస్తున్నాడు.

"యెక్కడికి వెళ్ళావే? వాడెవడో తెలుసా?"

"నీలాంటివాడు కాదని తెలుసు. నాకు ప్రాణదానం చేసిన మం మనిషి అన్నది. సభాపతి అందరివంకా చూశాడు. అందరూ చిట్టి అభి యాన్ని బలపరచినట్టే కనబడ్డారు. సభాపతి అర్థం అయిందన్నట్టు తల పం టాడు. దమయంతి ఒంటరిగా ఉన్నప్పుడు అసలు విషయం చెప్పింది.

"ఊరుకాని ఊరు. పదేసి రోజులు కనిపించకుండా పోతివి. అ ఒక్కర్తీ స్టూడియోకి వెళ్ళి వస్తుండగా యెవరో దొంగలు చుట్టుముట్టార పాపం ఆ రాయ్ అన్నాయన సహాయానికి వచ్చి ఆదుకున్నాడట."



"ఒసేయ్ సన్యాసీ; దీన్ని దొంగలు పట్టుకుంటారని వాడికి కలగాని వచ్చిందేమిటే?"

"బావుంది ఆదార్న వెదుకుతున్నాడేమో."

"బుర్ర లేదే నీకు. వాడు చక్కని వల పన్నాడు. చిట్టి దానిలో చిక్కుకుంది" అన్నాడు సాలోచనగా.

"అన్నీ అనుమానాలే" దమయంతి తేలికగా కొట్టి పారేసింది. సభాపతికి యెందుకో జీవితం నిస్సారం అన్పించ సాగింది; తెల్లవార్లూ దొర్లుతూనే గడిపాడు.

అతని ప్రయత్నం ప్రమేయం లేకుండానే చిట్టి రాణిగా రెండు మూడు సినిమాలలో ఉప నాయకిగా బుక్ అయింది. రిహర్సల్‌కి. షూటిం గ్‌కి రాయ్ కార్లోనే వెళ్ళి వస్తుంది. సభాపతిపై దయదలచినట్టు అప్పుడప్పుడు పది రూపాయలు పడేస్తూ ఉంటుంది. అతనికి చాలా బాధగా ఉంది. ఓరోజు చిట్టి తయారవుతుండగా వెళ్ళి నిల్చున్నాడు.

"ఏం బావా నిన్న ఇచ్చిన పది రూపాయలు అప్పుడే ఖర్చయి పోయాయా?"

సభాపతి చిత్రంగా చూచాడు. తన జీవితంలో ఇలాంటిది ఓ దశ ఉంటుందని ఊహించనయినా లేదు. తనే తన క్రింది వారికి జీతాలు, డబ్బులు ఇచ్చాడు.

"మాట్లాడవేం బావా?"

"డబ్బుకోసం అడగటం లేదు చిట్టి. నీకు నిర్మాతలు యెంతిస్తు న్నారని అడగటంలేదు. నీ డబ్బు జాగ్రత్త చేసుకోమని చెబుతున్నాను. ఆ రాయ్ సంగతి నీకు తెలియదు" అన్నాడు.

"నీ సంగతి బాగా తెలుసు బావా. అక్కయ్యతో హోటల్లో తిని, నన్ను ఉపవాసాలుంచిన సంగతి జన్మ జన్మలకు మరిచిపోను" అన్నది వెటకారంగా.

సభాపతి వెనక్కు తిరిగి వచ్చాడు. మరో వారం రోజులలో చిట్టి మకాం చిన్న ప్లాట్‌లోకి మారింది. అందమైన ఫర్నిచర్ వచ్చింది. ఓ గది తల్లి, తండ్రి కోసం, మరో గది చిట్టికోసం అమిరాయి.

"ఇంకో గది ఉంటే బావుండేది" అన్నది చిట్టి.

"ఎందుకు, మీ అక్కా, బావలకేనా ?" రాయ్ అడిగాడు. తలూపిం చిట్టి.

"మరేం ఫరవాలేదు. హాల్లో సర్దుకుంటారు" అన్నాడు. దూరంగా నిల్చున్న రాయ్‌ను మింగేలా చూశాడు సభాపతి. ఎవరూ చెప్పకుండా దమయంతి వంట యింటి చార్జీ తీసుకుంది. అక్కడ వుంటే కా పిలున్నప్పుడల్లా కడుపులో పడేయవచ్చని ఆమె ఆశ. అలాగే సభా బజారు పనులు నెత్తిన వేసుకున్నాడు. తడవకో రూపాయి దొరికినా. సా సారాకు పనికి వస్తుందని సరిపెట్టుకున్నాడు. చిట్టి తల్లి రెండు, మూడుసా వంటింటికి వచ్చి దమయంతిని వారించి, తను వంట చేస్తానంది.

"ఎందుకే అమ్మా, ఇంకా శ్రమ పడతానంటావ్ ? పెద్దవాళ్ళము ఉండి నేను, తమ్ముడు నిన్ను ఆదుకోలేకపోయాం. చిట్టి ఆదుకుంటుం హాయిగా కాలుమీద కాలు వేసుకుని తిను" అన్నది. అది వ్యంగ్యమె యదార్థమో అర్థం కాలేదు. కాని వారం రోజులకు ఆమెకు అర్థం అయి దమయంతి ప్రణాళిక. పెద్ద కూతుర్ని చూసి జాలిగా నిట్టూర్చింది.

ఆ రోజు చిట్టి పదకొండు దాటాక ఇల్లు చేరింది. సుబ్బాయమ ఆలస్యం చేశావంటూ కూతుర్ని విసుక్కుంది.

"మా ఫొటోగ్రాఫర్ ఇంట్లో వాళ్ళ పెళ్ళి రోజు పార్టీ ఉందమ్మ రాయ్‌గారితో నన్నూ పిలిచాడు. ఆలస్యం అవుతుంది వెళ్ళకూడద అనుకున్నాను. అతనికి కోపం వస్తే ముఖం కోతిలా వస్తుంది మరి... చిట్టి బట్టలు మార్చుకుని, భోజనంచేసి అలసిపోవటంవల్ల వెంటనే ని పోయింది.

"అత్తా ! నేనో మాట చెప్పేదా !" సభాపతి కల్పించుకుని అడిగా

"ఏమిటి నాయనా ?" అన్నది.

"రాయ్ మంచివాడు కాదు. ఆ సంగతి నేను చెప్పినా అమ్మాయి అర్థంకాదు. కనీసం రేపటినుంచి దమయంతిని వెంట తీసుకువెళ్ళమన సలహా యిచ్చాడు.

ఆ సలహా బాగానే నచ్చింది సుబ్బాయమ్మకి.



మర్నాటినుంచి షూటింగ్‌లకు రాణితో పాటు దమయంతి హాజరవటం రాయ్‌కు నచ్చలేదు. ప్రొడ్యూసర్‌లకి అంతకంటే నచ్చలేదు. ఇక వారు, వెనకవచ్చేవారికి ఫలహారాలు, కాఫీలు అందించలేక బాధపడాలి. దానికయ్యే ఖర్చు దండగే.

రాణికి అక్క తోడు ఉండటం ఒక రక్షణలా అనిపించింది. మానసికంగా కొంత బలం పుంజుకుంది. రాయ్ కోపం ప్రదర్శించి పనులు చెడగొట్టుకునే వ్యక్తికాదు. అతని ప్రణాళికలు వేరే ఉన్నాయి. రాణికి ఆ రోజు షూటింగ్‌లో కాస్త బరువయిన సంభాషణలు చెప్పేది ఉంది. ప్రేమించిన వాడి కోసం తపిస్తూ, తల్లిదండ్రులు తెచ్చిన సంబంధం అంగీకరించలేక సతమతమవుతున్న కథానాయికకు ధైర్యం చెబుతూ "స్త్రీ ఒకనాటి సీతా, సావిత్రి కాదు. పురుషుడిలా ఆమే మనిషే. మనసుకు నచ్చని పని చేయకూడదని హెచ్చరించాలి." రాణి కథానాయిక కంటే బాగాచేసింది. డైరెక్టర్ గారి ప్రశంసలు అందుకుంది. విరామ సమయంలో ఓ నూతన వ్యక్తి వచ్చాడు.

"నమస్తే ! మిస్ రాణీ."

"నమస్తే. కూర్చోండి" అన్నది. అక్కడి వాతావరణం ఇప్పుడిప్పుడే వంట బడుతున్న రాణి.

"థాంక్ యూ...." అంటూ అతను కుర్చీ జరుపుకుని కూర్చున్నాడు.

"నా పేరు మురా అంటారండీ, బొంబాయిలో పెద్దపెద్ద వారివద్ద అసోసియేట్‌గా పనిచేశాను. కొందరు మిత్రులతో కలిసి ఓ న్యూవేవ్ చిత్రం తీయాలనుకుంటున్నాను. మీ నటన ఈ సీన్‌లో చూశాక మిమ్మల్నే కథానాయికగా తీసుకోవాలని అనిపించింది."

"థాంక్యూ. కథ ఒక సారివ్వండి" అన్నది. నిజానికి కథలు చదవాలన్న ఆసక్తి కాని, అభ్యంతరంపెట్టే పరిస్థితులు కానీలేవు ఆమెకు. ఆ పాఠం రాయ్ చెప్పి అప్పచెప్పించుకున్నదే.

"ఓ....యస్. మీ ఇంటికివచ్చి వివరాలు చెబుతాను." అతను లేచి వెళ్ళిపోతుండగా ఉస్సురుమంటూ డైరెక్టర్ కులశేఖరరావు వచ్చాడు. ఆ కుర్చీలో కూర్చున్నాడు.

"ఆ వచ్చింది యెవరూ?"

"మిష్టర్ మురా...."

అతను పకా, పకా నవ్వాడు. చిట్టికి ఆ నవ్వులోని అంతరార్థం అర్థం కాలేదు.

"ముత్యాలరావుకదూ. దూరం నుండి వాడే అనుకున్నాను. బొంబాయి వెళ్ళి కాస్త షోకిల్లాగా తయారయ్యాడులే" అన్నాడు. అతనొచ్చిన పని చెప్పింది చిట్టి.

"వాడి బొంద. వాడు సినిమా తీస్తాడా." అని మరోసారి నవ్వాడు. చిట్టికి అక్కడ వాతావరణంలో ఒక్క పాయింట్ అర్థం కాలేదు. ఎదురుగా ఉన్నప్పుడు ఎంతో ప్రీతిగా, అభిమానం ఒలకబోసుకుంటూను-కాస్త కను మరుగు అవగానే. అదా, వాడా, అనుకుని హేళనగా మాట్లాడుతారు. కులశేఖరరావు అందర్లోకి కాస్త నయమే.

"ఏమిటి రాణీ. నవ్వుకుంటున్నావు?"

"ఏం లేదండీ" అన్నది. అప్పుడే అక్కడకు రాయ్ రావటంతో సంభాషణ ఆగిపోయింది. దార్లో ప్రొడ్యూసర్ 'మురా' సంగతి చెప్పింది.

"అతను వచ్చాడా, వస్తాడని నాకు తెలుసు. నీ గురించి అతనితో ఎంత చెప్పాననుకున్నావు. మనిద్దరికి బాగా పరిచయం ఉందని చెబితే, రెమ్యునరేషన్ తగ్గిస్తా మంటారు. ఈ వెధవలతో తలనొప్పి, నువ్వా నా ప్రస్తావన తీసుకురావద్దు" అన్నాడు.

"అలాగే."

"ఎందుకు చెబుతున్నానంటే, మనదగ్గర లక్షలు మూలుగుతున్నాయా?"

"అవునండీ" అన్నది అతను అన్న మాట సబబుగానే తోచింది.

"యు ఆర్ క్లెవర్, మార్వలెస్ రాణీ!" మళ్ళీ తెలుగులో దానికి అర్థం చెప్పాడు. రాణీ సంతోషంగా నవ్వింది. దమయంతి అతన్ని చూచి లోలోపల మండిపడుతోంది. ఆమెను చూచి అతనూ అంతే పళ్ళు నూరుకో సాగేడు.



# 10

ఆ రోజు రాణికి ఎంతో ఉత్సాహంగా ఉంది. ముత్యాలరావు అయితేనేం మురాగా పేరు మార్చుకుంటేనేం. రాణికి కథానాయికగా ఛాన్స్ ఇచ్చి, ఆమెను వెలుగులోకి లాగాడు. ఆ రోజు పత్రికా విలేకరులకు విందు. సినిమాకంటే, ఒక్క రాణి నటనే బావుందని అంతా ప్రశంసించారు. అప్పుడే మరో నలుగురు నిర్మాతలు ఆమెను తమ సినిమాలలో బుక్ చేసుకున్నారు. నిర్మాణంలో ఉన్నవి మరో రెండు ఉండనే ఉన్నాయి. ఆ సాయంత్రమే ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ సురకంటి ఆధ్వర్యంలో ఆంధ్రా సినీ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు రాణిని. ఆ సభకు అధ్యక్షత వహించిన శ్రీమతి సురకంటి చాలా ఉత్తేజపరుస్తూ మాట్లాడింది.

"సురకంటి ఏమిటండీ!" అన్నది రాయ్‌ని గిల్లుతూ.

"సురకంటి గోపాలరావు. ఇంటిపేరుతో పిలిపించుకోవటం ఫ్యాషన్" సన్నటి గొంతుతో చెప్పాడు. సభ ముగిసింది. సురకంటి దంపతులు మరోసారి చిట్టిని అభినందించి, ఆమెను తమ ఆంతరంగిక స్నేహితురాలన్నట్టు అందరి ముందు ప్రకటించారు.

"ఇంకో రోజు మిస్ రాణికి విందు ఇచ్చి మిగిలిపోయిన కబుర్లు చెబుదువుగాని పద డార్లింగ్, నా కోసం క్లబ్బులో కాచుకుని ఉంటారు" సురకంటి తొందర చేశాడు.

"ఉండండి; మీరు మరీను...." ఆవిడ విసుక్కుంది. వారిని చూస్తే, రాణి వికసిస్తున్న మనసు. దాంపత్య జీవితం గూర్చి తీయని ఊహల్ని అల్లుకుంది. వారంతా వెళ్ళిపోయాడు. రాయ్ ఎవరితోనో మాట్లాడుతున్నాడు.

"ఏమండీ !"

వెనుతిరిగింది చిట్టి. నూనూగు మీసాలతో ఇరవైఏళ్ళ యువకుడు నిల్చున్నాడు.

"నన్నేనా ?" చిట్టి ఆశ్చర్యంగా అడిగింది.

"అవునండీ, నా పేరు క్రాంతికుమార్. "చిత్రవిచిత్ర"కు రిపోర్టర్‌గా పని చేస్తున్నాను."

"అలాగా ?" అన్నది. అర్థం కానప్పుడు అలా అనమని నేర్పించాడు రాయ్.

"రేపు సాయంత్రం మీతో కొద్దిగా మాట్లాడాలండి."

"ష్యూర్ !"

"ఎన్ని గంటలకు రమ్మంటారు ?"

"అయిదు తరువాత రండి" అన్నది. రాయ్ రావటంతో కారెక్కక తప్పలేదు. రాయ్ పూర్తిగా ఆమెను అనుకుని కూర్చున్నాడు. చిట్టికి ఎలాంటి అనుభూతి కలగటంలేదు. తండ్రి దగ్గర కూర్చున్నట్టే ఉంది. ఎందుకో ఇందాకటి క్రాంతికుమార్ చూపులు, ఆ చూపులలో కొత్తదనం ఆమెను మళ్ళీ మళ్ళీ గుర్తుంచుకొనేలా చేస్తున్నాయి. ఇంతవరకు అలా చూపులు వెంటాడుతాయన్న సంగతి తెలియదు. మనసంతా తెలియని ఆహ్లాదంతో నిండిపోయింది.

"ఏమిటి రాణీ ఆలోచిస్తున్నావ్ ?"

"ఏం లేదు" అన్నది.

"నాకు తెలుసు నిన్నటి విషయమే ఆలోచిస్తున్నావు. ఆ మేకప్ కన్నప్ప ఏమో అన్నాడట కదూ ?"

"మీ కెవరు చెప్పారు ?"

"వాడే ఇందాక వచ్చి క్షమార్పణ కోరుకున్నాడు. నువ్వు నాకు చెబుతావేమోనన్న భయం."

"ఏమిటో, ఎవరు మంచో, చెడో తెలుసుకోలేని అయోమయ ప్రపంచం. ఆడపిల్లంటే ప్రతి ఒక్కరికి అలుసే" అన్నది నిట్టూరుస్తూ. కొందరు మగవాళ్ళు వేసే పిచ్చివేషాలకు ఆమె విసిగిపోయింది. అప్పు



కొన్ని పత్రికలు "రాయ్ వడిలో పరవశించే ఛోటా భామ రాణి" అంటూ వేస్తున్నాయి.

"మగవాడి అండలో ఉన్న ఆడదంటే భయపడతారు. ఇప్పటికీ మాత్రం అయినా ఉందంటే నా రక్షణ ఉండబట్టి, లేకపోతే పీడిన పడాల్సిందే."

"థ్యాంక్యూ మిష్టర్ రాయ్."

రాయ్ తెల్లబోయినట్టు చూచాడు. వెంటనే పెద్దగా నవ్వేశాడు.

"రాణీ ! నువ్వు పూర్తిగా తర్ఫీదు పొందావు" అన్నాడు. రాణి మాట్లాడలేదు. ఇద్దరూ ఇల్లు చేరారు.

"రాణీ ! పారిజాతా మూవీస్ వారు వస్తారు .."

"ప్లీజ్ ! ఈ రోజు నేను మాట్లాడే మూడ్‌లో లేను రాయ్...." అన్నది విసుగ్గా రాయ్ కోపం దిగమింగి విశ్రాంతి తీసుకోమని చెప్పి వెళ్ళిపోయాడు.

చిట్టి ఏనాడు ఎవరికోసం అంతగా చూడలేదు. మర్నాటి సాయంత్రం కోసం కన్నులు కాయలు కాచేలా చూసింది. క్షణమొక యుగంలా తోచింది.

"అమ్మా !"

"ఏమిటే ?" అన్నది రామకోటి రాసుకుంటున్న సుబ్బాయమ్మ.

"నీవు ఉప్మా బాగా చేస్తావు. సాయంత్రమో ఫ్రెండ్ వస్తారు, చేస్తావా ?"

"అయ్యో, అదెంత భాగ్యమే తల్లీ. వంటావిడ వచ్చిన దగ్గరనుంచి విశ్రాంతే కదా" అన్నది. కాని ఆమె ఆశ్చర్యపోయింది. ప్రత్యేకంగా చెప్పి కూతురు ఏనాడు ఎవరి కోసం ఏదీ చేయించలేదు. అడగాలనుకుని మాని వేసింది.

క్రాంతికుమార్ వచ్చాక, సుబ్బాయమ్మకు కూతురి కళ్ళల్లోని కాంతి ఎందుకో అర్థం అయింది. ఫలహారాలు ముగిశాయి. ఇద్దరూ మాట్లాడలేకపోతున్నారు. ఒకరిని ఒకరు మౌనంగా తిలకించుకుంటున్నారు. ఓటి

హృదయంలో తీయని బాధ మెల్ల మెల్లగా రగిలిపోసాగింది. చివరకు తేరుకుంది.

"ఏదో అడగాలన్నారు?"

"మా "చిత్రవిచిత్ర"లో మీతో జరిపిన ఇంటర్వ్యూ వేద్దామని...."

"ప్రశ్నలు అడుగుతారా?"

"ప్రశ్నలు అడగాలనే వచ్చాను. మిమ్మల్ని చూశాక ఏమీ అడగలేకపోతున్నాను."

"పోనీ మరోసారి అడగండి" అన్నది.

"మీరు నిన్నటి అలంకరణలోకంటే ఈ రోజే బావున్నారు. వికసించిన పుష్పంలా నిర్మలంగా...."

"ఆగిపోయారేం?"

"మీరు అన్యథా భావించరు కదా!"

"ఆనందంగా వింటాను." అలాగే ఇద్దరూ రాత్రి ఏడు గంటల వరకు కూర్చున్నారు. టెలిఫోన్ మ్రోగటంతో లేచివెళ్ళింది చిట్టి. మాట్లాడి వచ్చింది.

"మీ సమయం చాలా తీసుకున్నాను." క్రాంతికుమార్ లేచాడు.

"ఫరవాలేదు. నాకు తెలిసినప్పటినుండి ఆనందంగా గడిపిన క్షణాలు ఇవే. ఎవరో నిర్మాత వస్తాడట" అన్నది.

"ఓ.కె. మళ్ళీ కలుస్తాను" అతను వెడుతుంటే గేటువరకు సాగనంపింది.

"మరిచిపోయాను. మీరు ఒక్కరే ఉంటున్నారా మద్రాసులో?"

"ప్రస్తుతం ఒక్కడినే. ఈసారి వెళ్ళినప్పుడు అక్కయ్యను తీసుకు వస్తాను."

"అమ్మా.... నాన్నా...."

"ఆ అదృష్టం నాకులేదు. చిన్నప్పుడే పోయారు. భర్తను కోల్పోయిన అక్కయ్య మాత్రం ఉంది."

"సారీ!...."



"మరేం ఫరవాలేదు. ఈ మాత్రం నా గురించి అడిగిన వారింత వరకు లేరు" అన్నాడు నవ్వుతూ. అతను నవ్వినప్పుడు మూసుకుపోయే కళ్ళు మళ్ళీ చూడాలనిపించింది చిట్టికి.

"గుడ్ నైట్!" అతన్ని సాగనంపి గదిలోకి వచ్చింది. సభాపతి నిల్చున్నాడు. అతని కళ్ళు దేన్నో వెతకాలని చురుకుగా చూస్తున్నాయి.

"వాడెవడు చిట్టీ?"

"కాస్త మర్యాదగా మాట్లాడు."

"మర్యాదగా మాట్లాడటం ఎవరికి ఎవరు నేర్పారో గుర్తు చేయమంటావా?"

"నీకేం కావాలో చెప్పరాదూ! నా విషయాలు అనవసరమంటున్నాను" అన్నది కోపంగా.

"ఓ వంద రూపాయలు ఇవ్వు."

"వంద రూపాయలిచ్చి పది రోజులు కాలేదు."

"వాటి వివరాలు చెప్పే అవసరం నాకులేదు."

"అయితే డబ్బిచ్చే అవసరం నాకులేదు" అన్నది కోపంగా. సభాపతి రెండు నిమిషాలు చూశాడు.

"చిట్టీ గొంగట్లో తిని బూర్లు ఎంచుకోవటం మంచిదికాదు" అన్నాడు విసుగ్గా. ఓ యాభై రూపాయలు అతనిముందు ఉంచింది. అందినంతచాలు మళ్లీ ఎక్కడకు పోతావు అన్నట్టు వెళ్ళిపోయాడు.

అంతవరకు అనుభవించిన ఆనందం ఆహ్లాదం ఎగిరిపోయాయి. మొన్నటికి మొన్న నిర్మాత ఇచ్చిన డబ్బంతా, అవసరమంటూ రాయ్ తీసుకున్నాడు. తినెందుకు కష్టపడుతున్నట్టు!

"చిట్టీ.... అమ్మా" తండ్రి పిలుపు విని అతని గదిలోకి వెళ్ళింది. అక్కడ శివరాజు కూర్చున్నాడు. అతనికి నమస్కరించి తండ్రి మంచంపై కూర్చుంది.

"బావున్నావా రాణెమ్మా?" శివరాజు అడిగాడు.

"బావున్నాను. ఇంటిదగ్గరంతా కులాసాయేనా?"

"కులాసేనమ్మా, యెప్పుడూ నీ గురించే అనుకుంటాము. కళా నాయిక అయినా గర్వం లేదని.... పెద్దమ్మాయి పెళ్లి చేయాలనుకుంటున్నా నమ్మా. ఓ రెండు వేలు చేబదులు ఇస్తే. ఓ రెండు, మూడేళ్ళలో తీర్చు కుంటాను."

శివరాజు ఇలా అడగటం మొదటిసారి కాదు. అయిదు, పది, పాతిక అడిగేవాడు. ఇప్పుడు ఒకేసారి వేలు అడుగుతున్నాడు.

"మాట్లాడవేమమ్మా? మా కంపెనీల ద్వారా పైకి వచ్చి, మాకు సహాయం చేస్తే ఏదో మేంపైకి వచ్చినంత సంబరం. అల్ప సంతోషులం" అన్నాడు శివరాజు.

"మిమ్మల్ని, మీ సహాయాన్ని మరచిపోలేదు అన్న సూర్య. నాదగ్గర అంత డబ్బు లేదు. ఈ ఇల్లు కొన్నాము. మొన్నటికి మొన్న అడ్వాన్స్ ఇవ్వగానే, కొట్టేసుకుపోయాడు రాయ్" అన్నది బాధగా.

"ఎలాగో చూడు రాణెమ్మా."

"రేపు రాయ్ ని అడిగి చెబుతాను" అన్నది. ఆమెకు మహా విసుగ్గ వుంది. శివరాజు భోజనంచేసి వెళ్లిపోయాడు.

ఆమె హృదయం క్రాంతికుమార్ తో మాట్లాడాలని, అతని అంద మైన రూపం చూస్తూ, గంటలు, గంటలు గడపాలని ఉవ్విళ్ళూరసాగింది. అ అతని అడ్రసు అడగని, తన తెలివితక్కువతనానికి తిట్టుకుంది. అ సున్నా తను వెళ్ళలేదు. తను ఓ బంగారు పంజరంలో బంధింపబడి వుం మూడు రోజుల తరువాత వచ్చాడు క్రాంతికుమార్. స్వేచ్ఛగా ఇంట్లో మాట్లాడలేదు. రాయ్ కారు ఇచ్చేవరకు బయటికి వెళ్ళలేదు. బంగా పంజరం లోంచి యెలా బయటపడాలో అర్థంకాలేదు. ఒకరిని ఒకరు చూ లతో ఆరాదించుకోవటం తప్ప మూగబోయినట్లు అవుతున్నారు. అత ఎదురుగా లేనప్పుడు యెన్నో విషయాలు మాట్లాడాలనుకుంటుంది ఎ అతను కనిపించగానే అన్నీ మరిచిపోతుంది. అతనూ అంతే, ఈసారి చె నప్పుడన్నా "చిత్రవిచిత్ర"కు ఆర్టికల్ తెస్తాను అనుకుంటాడు. చి చూచాక మరిచిపోతుంటాడు. అతనికి చిట్టి సమక్షంలో మంచిగంధం వలు వీచాయి. ఆ అమ్మాయి ఈ సినిమా ప్రపంచంలో ఇమడలేదు.



యెటన్నా దూరం తీసుకువెళ్లి ఏకాంతంగా తను, ఆమె వుంటే యెంత బావుంటుంది అనుకుంటాడు.

"మిస్ రాణీ! నేను వెళ్ళి వస్తాను" అతను లేచాడు.

"నన్ను చిట్టి అని పిలిస్తేనే సంతోషిస్తాను" అన్నది.

"మరి.... మరి.... నన్ను" అతను చెప్పలేకపోయాడు.

"ఏమిటి చెప్పండి మిమ్మల్ని ... ఏమని పిలవాలి?"

"క్రాంతీ, అనండి చాలు" అన్నాడు.

"థ్యాంక్స్" అన్నది నవ్వుతూ, ఆ నవ్వులోని స్వచ్ఛతకు ముగ్ధుడై చూశాడు కుమార్. అతను ఆమె దగ్గరగా వచ్చి, చెయ్యి పట్టుకున్నాడు.

"రేపు కుదరదు. యెల్లుండి వస్తాను చిట్టీ."

"ఆ.... ఏమన్నారు. యెల్లుండి వస్తారా. వద్దు. అవుట్ డోర్ షూటింగ్ కి వెడుతున్నాను" అన్నది.

"ఎన్నిరోజులుంటావక్కడ?" దిగులుగా అడిగాడు.

"ఆరు రోజులయినా పడుతుందేమో."

"అబ్బా ఆరు రోజులు నిన్ను చూడకుండా ఉండటం సంభవమా?" అన్నాడు మెల్లగా.

"నాకు అలానే అనిపిస్తుంది క్రాంతీ ఈసారి వెడితే నువ్వు రావాలి."

"తప్పకుండా, వారం రోజులు ముందు చెబితే సెలవు తీసుకుం టాను." అన్నాడు.

అతని చేతిలోని మధుర స్పర్శ శరీరం అంతా మీటినట్లు అయింది. అతను ఆమె చెయ్యి వదలలేకపోయాడు. దూరంగా సభాపతి ఈలవేస్తూ పాట పాడుతూ రావటం కనిపించి, క్రాంతికుమార్ ఆమెను వదిలి వెళ్ళి పోయాడు.

"ఏయ్ చిట్టీ! ఎవడే వాడు?"

"నీలాంటివాడు మాత్రం కాదు" అన్నది విసుగ్గా.

"వ్యవహారం చాలా ముదిరిందే... ఒసేయ్ డబ్బా, డబ్బు" అరి చాడు.

"లేదు—సినిమాకు వెళ్ళారు."

"ఓ..." అతను కోపంగా చూడబోయి కళ్ళు మూసుకుని సోఫాలో పడి నిద్రపోయాడు.

# 11

రాయ్ స్వంతంగా సినిమా తీస్తున్నాడు. తను దర్శకత్వం వహిస్తున్నాడు. రాణి హీరోయిన్. ఈ నిర్ణయం రాణికి యెందుకో చాలా ఆనందంగా ఉంది. రెండు మూడు బెంగాలీ పుస్తకాలు చదివి రాయ్ స్వంతంగా కథ తయారుచేసుకున్నాడు.

"రాణీ! నిజంగా ప్రొడ్యూసర్‌వి నీవు"

"అదేం?"

"డబ్బంతా నీదే కదా!"

"మంచి సంగతి జ్ఞాపకం చేశావు రాయ్. కొంత డబ్బు నా దగ్గర ఉంచు" అన్నది.

"ఈ డబ్బంతా నీది కాదా?"

"నాదే. కాని నా అవసరానికి ఒక్క పైసా ఉండదు."

"ఏం అవసరం? ఏవయినా కొనాలా? పద ఇప్పుడే వెడదాం. చీరలు కావాలా, కాస్మటిక్సా!" అన్నాడు ఆమె దగ్గరగా వస్తూ.

"ఉన్న చీరలు కట్టుకోవటానికే సమయం లేదు" అంది విసుగ్గా. తన డబ్బుకు ఈయన పెత్తనం ఏమిటి?

"ఎవరన్నా బంధువులు, శ్రేయోభిలాషులు అడుగుతారు. అందుకు?"

"నాకు తెలియని బంధువులెవరబ్బా?"



"ఏదో నాకు సహాయం చేసినవారు శివరాజు కూతురి పెళ్ళట. రోజూ తిరిగి పోతున్నాడు" అన్నది జాలిగా.

"ఏడ్చాడు. అలాంటి వారందరికి సహాయాలు చేస్తూ కూర్చుంటే ఇల్లు గుల్ల అవుతుంది. నీ మేలు కోరి చెబుతున్నాను" అన్నాడు అధికారంగా. ఆ అధికారం ఒకనాడు తానిచ్చిందే. ఈనాడు బాధపడితే ఏం లాభం? ముస్తాబై అతని వెనుక స్టూడియోకు వెళ్ళింది. రాయ్ ఆర్భాటం బాగానే చేశాడు. చాలామంది వచ్చారు ముహూర్తానికి. శ్రీమతి సురకంటితో ప్రారంభోత్సవం చేయించాడు. మొదటి షాట్‌లో రాణి నటించింది. తులసి చుట్టూ ముగ్గులు పెడుతూ తలెత్తుతుంది. వీధిలో గుర్రపు బండి వెడుతుంది. ముఖమంతా సంతోషం నింపుకుని పరుగెడుతుంది. ఓ. కె. అన్నాడు రాయ్. ఒక్కసారి సద్దుమణిగిపోయిన వాతావరణం తిరిగి ప్రాణం పోసుకున్నట్లు కిలకిలాలు బయలుదేరాయి.

"అబ్బా! రీటేక్ లేకుండా చేశారే!"

"మరి అదే కదయ్యా ఆవిడలోని ప్రత్యేకత."

"మరి అందుకే పైకి అంత త్వరగా వచ్చింది. మీరు పెద్ద కథానాయకులతో అందరితో బుక్ అయ్యారట కదా!" ఇలా రకరకాల స్టేట్‌మెంట్స్ వస్తున్నాయి. ఆ లైట్ల వెలుగులో ఉక్కగా వుంది.

"ఫ్యాన్... ఫ్యాన్...." అని అరిచాడు రాయ్. ఒక్కసారి పంకాలు తిరిగాయి.

"రాయ్‌గారూ, తేనేటి విందుకు అంతా సిద్ధంగా ఉంది. రండి" అతని స్నేహితుడు సహాయకుడు అయిన జాన్ పిలిచాడు.

"పదండి" అందరూ లేచారు. రాణి వెంట కొందరు అభిమానులు ఆటోగ్రాఫ్‌ల కోసం ఎగబడ్డారు. వారికి సంతకాలు పెట్టి ఇస్తూ, మెల్లగా విందు జరిగే చోటికి వచ్చింది.

"రాణీ! అందరూ నీ కోసమే చూస్తున్నారు, రా...." ఆప్యాయంగా ఆదరంగా పిలిచాడు రాయ్. రాణి కూర్చోగానే విందు ప్రారంభం అయింది. విందు ముగియగానే పత్రికలవారి గొడవ ప్రారంభం అయింది. వారడిగిన

ప్రశ్నలకు విసుగ్గా జవాబు చెబుతున్న చిట్టి కళ్ళు, అందరి వెనకవున్న క్రాంతికుమార్‌ను చూడగానే ప్రకాశవంతమయ్యాయి. ఉత్సాహంగా జవాబులు ఇచ్చింది.

రాయ్ పెట్లోకి వెళ్ళగానే, బయట చెట్టు క్రిందికి వచ్చింది. ఆమె మనసు గ్రహించినట్టే, క్రాంతికుమార్ ఆమె వెనకాలే వెళ్లాడు.

"క్రాంతి! పదహారునుండి వెలాఖరువరకు బృందావన్ గార్డెన్స్‌లో శ్రీ మధుతో అవుట్‌డోర్ షూటింగ్ ఉన్నది. నువ్వు తప్పక రావాలి" అన్నది.

"అన్ని రోజులా! సెలవు దొరకదు. ఇరవైనుండి ఇరవై అయిదు వరకుంటాను సరా?"

"థాంక్యూ" అన్నది ఆరాధనపూర్వకంగా చూస్తూ. అక్కడ అభిమానులు చుట్టుముట్టటంతో క్రాంతికుమార్ చూపులతోనే వీడ్కోలు తీసుకున్నాడు. మనసు విసుక్కుంటున్నా, చిరునవ్వుతో అందరినీ పలుకరించి ఆటోగ్రాఫులిచ్చి పంపేసింది. రాయ్‌దగ్గర కొచ్చింది.

"నేను ఇంటికి వెళ్ళిపోనా?"

"ఆఁ....వెళ్ళి ఫస్ట్‌షో ఇంగ్లీషు సినిమా చూడు రాణీ డియర్. అందులో సోఫియా లారెన్‌లా యాక్టుచేయాలి నువ్వు" అన్నాడు మృదువుగా. ఆమె భుజాలు తడుతూ, తలాడించి, కారు దగ్గరకు వచ్చింది. కారు కాస్త నెమ్మదిగా పోనివ్వమంది. రోడ్డుపై ఎక్కడయినా క్రాంతికుమార్ కనిపిస్తాడేమోనని ఆశ. కారు ఇల్లు చేరేసరికి ఆమెకు మెడనొప్పి వచ్చింది. కానీ ఎక్కడా క్రాంతికుమార్ కనిపించలేదు.

ఇంట్లో అడుగుపెట్టి ఆశ్చర్యపోయింది చిట్టి. ఇద్దరు అన్నలు భార్యలతో విచ్చేసి ఉన్నారు.

"యెవలూ! మన చిట్టి" గుండెలమీద చేతులు వేసుకున్నాడు శేషు.

"ఎంత ఎదిగావే చెల్లాయ్. నన్ను పేధించి ఒక్క రూపాయి తీసుకునే పిల్లవేనా అనిపిస్తుందే" ప్రభాకర్ ఒసువుగా చెల్లి భుజం తట్టాడు.



"ఎన్నాళ్ళయిందిరా అన్నయ్యా మిమ్మల్ని చూచి...." అన్నది సంబరంగా.

"ఎంత మారిపోయావే. మనిషి మారినా మనసు మారదు అంటారు. కాని నీ మనసు మారిందే. ఒక్కసారయినా మేము గుర్తుకు రాలేదా?" శేషు అడిగాడు.

అనుకోని విస్ఫూరానికి క్షణంబిత్తర పోయింది.

"దాన్ని మందిపీళ్ళయినా త్రాగనివ్వరా ఏం? మిమ్మల్ని అడగవలసినవి చాలా ఉన్నాయి." అచ్యుయ్య విసుక్కున్నాడు. "సరదాకు అంటే, ఏంది నాన్నా" ప్రభాకర్ సర్దేశాడు. చిట్టికి మహా ఇబ్బందియుంగా ఉంది. ముఖ్యం, మొహం తెలియని వదినలను పలుకరించాలా, ఏమని పలుకరించాలో కూడా అర్థం కాలేదు.

"రామ్మా-ఫలహారం చెయ్యి" తల్లి పిలిస్తే వెళ్లింది. వచ్చేటప్పుడు ఏదో సాకుపెట్టి ఇంగ్లీష్ సినిమా మానెయ్యాలని చూసింది. అందులో డైలాగ్స్ అర్థంకావు. సాఫీగా కథ సాగదు. అకస్మాత్తుగా మధ్యలో ఆపేస్తారు. అందరినీ చూశాక ఇంట్లో ఏదో కృత్రిమ వాతావరణం కనిపించింది.

"అక్కా! సినిమాకు వెళ్దామే." దమయంతిని పిలిచింది.

"వసంతమాళిగై బావుందటే" అన్నది. మద్రాసు వచ్చాక అరవ సినిమా చూడాలనే తపన బాగా ఎక్కువయింది దమయంతికి.

"అక్కా! అవి చాలా గొడవగా ఉంటాయే. దయచేసి నా వెంటరా. దాంట్లో ఆవిడెవరో....సోఫియా లారెన్ యాక్టింగ్ చూడాలట."

"వెళ్ళు పెద్దమ్మాయ్. కావాలంటే రేపు వెళ్దువు అరవ సినిమాకి" తండ్రి చెప్పటంతో దమయంతి తయారయింది. కారుకు ఫోన్ చేశారు. చిట్టి కారు హార్న్ విని బయటికి రాగానే. బిలబిలమంటూ అన్నలు, వదినలు వచ్చారు. మీ రెక్కడికన్నట్టు చూసింది.

"ఇంగ్లీష్ సినిమా ఎట్లా ఉంటుందో మేము చూస్తామే" అన్నాడు శేషు.

"ఏ పిల్లలు కొత్త కదరా. నా దగ్గర ఉంటావా?" సుబ్బాయమ్మ అడిగింది.

"మేము తీసుకపోతాములే" అన్నది శేషు భార్య.

"పిల్లలకు ఏమర్థం అవుతుంది?" చికాకుగా చూసింది చిట్టి.

"మరి ఎలా? వాళ్ళకు అమ్మ కొత్త కదా" శేషు కొడుకుని ఎ కున్నారు. తప్పదని సినిమా హాలుకు దారితీశారు. పిల్లలు కనిపించింద కొనమని ఒకటే గోలపెట్టారు. శేషు అత్త నసగండి. అంటూ ఎం అర్థమయిన వాడిలా సినిమా చూడటం మొదలుపెట్టాడు. వంద రూపాయ మూడు గంటలలో మాయం అయిపోయాయి. మద్రాసులో టిఫిన్లు రు చేస్తారని హోటల్‌కు కూడా వెళ్ళారు. హోటల్‌నుంచి బయటికి వస్తు ఓ పాత పరిచయస్తుడు కనిపించాడు.

"హల్లో మిస్ రాణీ, వీళ్ళంతా మీ ఎస్టేట్‌లోని పరివారమా" నవ్వుతూ అడిగాడు.

"అవును." అన్నది కొర కొర చూస్తూ ముందుకు వెళ్ల "నాలుగు డబ్బులు రాగానే .. నీల్గాడు ఏమేమో అంటున్నాడతను. ఇం రాగానే ఊపిరి ఆడినట్లు అనిపించింది.

"అమ్మా! మన చిట్టి ఎంతటిదో చూడవే." దమయంతి తల్లి అన్నది.

"ఎందుకే? ఏమన్నది?"

"ఇన్నాళ్ళయింది. తనవెంట కుక్కలా తిరుగుతాను కదా. ఒ నాడైనా అక్కా హోటల్‌కు వెళదాం రావే అన్నదా? ఈ రోజు అన్న వదినలను తీసుకువెళ్ళింది."

సుబ్బాయమ్మ పెద్దకూతుర్ని, చిన్నకూతుర్ని మార్చి మ చూసింది.

"అమ్మా! నాకు నిద్ర వస్తుందే" చిట్టి తలుపు వేసుకుంది.

స్త్రీలకు గదిలోను, మగవారికంతా హాల్లో పరిచింది సుబ్బాయ కొడుకులు, కోడళ్ళు ముఖాలు మాడ్చుకోవటం గమనిస్తూనే ఉంది.



ఏం మాట్లాడలేదు. భోజనాల గదిలో సభాపతి మంచం ఉంది. పదకొండు గంటలకు అతను వచ్చాడు.

"ఓ దమీ యెక్కడే?" సభాపతి బాగా నిషాలో ఉన్నాడు.

"ఏమిటి?" విసుక్కుంటూ, ఆయాసపడుతూ వచ్చింది.

"వీళ్ళంతా ఎవరే డబ్బా?"

"మా తమ్ముళ్ళు, మరదళ్ళు—" పకా పకా నవ్వాడు సభాపతి. మిగిలినవారు కంపరంగా చూశారు. ఎవరూ చెప్పకుండానే దమయంతి భర్త అని గ్రహించారు.

"డబ్బుండగానే బంధువులకు కనిపిస్తారు. ఊఁ....చిట్టి వచ్చిందా?"

"ఆఁ పడుకోండి. రేపు అవుట్‌డోర్ షూటింగ్‌కి వెళ్ళాలి ఉదయమే లేచి చిట్టి బట్టలు, నావి సర్దుకోవాలి" అన్నది. అతన్ని మంచం వైపు నెడుతూ.

"మంచినీళ్ళు ఇవ్వు. ఈ మూకనంత ఎందుకు రానిచ్చారే."తీవ్రంగా ఉంది ప్రశ్న.

ప్రభాకర్ కోపంగా జవాబు చెప్పబోయాడు. తల్లి ఆపింది అతన్ని.

"మంచో, చెడో, ఈ నాడు అతని మూలంగా రెండుపూటలా తిండి తింటున్నాము. మీరు అతన్ని ఏమనొద్దు. తాగినప్పుడు ఏదో వాగుతాడు" మెల్లగా నచ్చచెప్పింది.

తలుపు వేసుకున్నా అన్నీ వినిపిస్తున్నాయి చిట్టికి. బలవంతంగా నిద్రపోవాలని ప్రయత్నిస్తోంది. ఆమె కళ్ళముందు క్రాంతికుమార్ ఆకారం కనిపించింది.

"ఊఁ...." నవ్వుకుంది. లేచి, తనపర్సులో ఉన్న చిన్న పుస్తకం తీసుకుని ఇరవయ్యో తారీకు వోట్ చేసుకున్నది. ఆ తరువాత తృప్తిగా కళ్ళు మూసుకుంది.

# 11

బృందావన్ గార్డెన్‌లో ఒక యుగళగీతి చిత్రీకరణ ముగిసింది. మధుఅని పరిశ్రమలో పేరుమోసినతను కథానాయకుడు. మధుతో పాల్గొన్న ప్రతి సన్నివేశంలో క్రాంతికుమార్‌ను ఊహించుకున్నది

"మిస్ రాణీ! మీరు ఎన్నడూ లేనంత రసావేశం చూపారు. చాలా బాగా వస్తోంది చిత్రీకరణ" అన్నాడు మధు.

"నిజమా, థ్యాంక్స్" అన్నది. అతను సాధారణంగా ఎవర్నీ పొగడడు. అతన్ని చూస్తే తోటి ఆర్టిస్టుల నుంచి సాంకేతిక నిపుణులవరకు భయభక్తులతో ఉంటారు.

"మధుగారన్నది నిజమేనండీ" టీ పట్టించుకు వచ్చిన అసిస్టెంట్ డైరెక్టరు అన్నాడు.

"నాకు సరిగ్గా మూడు గంటలకు కారు కావాలండీ. నేను హోటల్‌కు వెళ్ళిపోవాలి."

"తప్పకుండాను. భోజనానికి ఏం తెప్పించమంటారు?"

"రెండు పుల్కాలు చాలు" అన్నది. రోజా అందరికీ అన్నీ అమర్చే శాస్త్రిగారికి జ్వరం వచ్చింది. ఎంతో ఉత్సాహంగా గదికి వచ్చింది. అయిదు దాటినా క్రాంతికుమార్ జాడ కనిపించలేదు. అతని కోసము ఎదురుచూస్తూ మూడుసార్లు టీ త్రాగింది. ఇక ఉండబట్టలేక స్టేషన్‌కు ఫోను చేసింది రావల్సిన రైలుబండి టైమ్‌కే వచ్చిందన్నారు. బస్సులో వస్తాడేమో! నిరీక్షణలో రాత్రంతా గడిచిపోయింది. క్రాంతికుమార్ వస్తాడనీ దమయంతిని దగ్గరలో ఉన్న పుణ్యక్షేత్రాలు చూడటానికి పంపింది మర్నాడు హోటల్ బాయ్‌కి లోకేషన్ గురించి వివరాలు ఒకటికి రెండు



సార్లు చెప్పింది. తనకోసం ఎవరయినా వస్తే అక్కడికి రమ్మనమని చెప్పింది. అతని చేతిలో పది రూపాయలు కూడా పెట్టింది.

సాయంత్రం వరకు ఎదురు చూస్తూనే ఉంది. ఆనాటి షూటింగ్ డ్యూయెట్ సాంగ్. ప్రేయసీ ప్రియులు ఒకరి కోసం ఒకరు నిరీక్షిస్తున్న ఘట్టంలో పాడాలి. రాణి భావాలు చాలా బాగా ప్రదర్శించిందని మెచ్చుకున్నారు. విరామ సమయంలో మధు రాణి ప్రక్కన కూర్చున్నాడు.

"టీ తీసుకుంటారా?"

"వద్దు. జ్యూస్ తెమ్మని బాయ్‌తో చెప్పాను" అన్నది. దూరంగా కనిపించే బాటను పరీక్షగా చూస్తూ "మీరు ఎవరి కోసమో ఎదురు చూస్తున్నట్టున్నారు?"

"అబ్బే.... ఆఁ.... లేదు అక్కయ్య ఇంకా రాలేదేమిటని చూస్తున్నాను" అన్నది కంగారుగా.

"అక్కయ్య కోసం చూసినట్టు అనిపించటం లేదు."

"మీరు అసాధ్యులు...." నవ్వేసింది. పేరు మాత్రం చెప్పకుండా చూచాయగా క్రాంతికుమార్ విషయం చెప్పింది. అతను నవ్వేశాడు. అతను ఎవరితోను ఎక్కువగా మాట్లాడడు. ఎందుకో చిట్టి అంటే ప్రత్యేకమైన వాత్సల్యం. ఇంకా చిత్రసీమలోని విచిత్రాలు తెలియని ముగ్ధ అనుకుంటాడు. చనువుగా మాట్లాడుతూ, ఆమె ఆ నాల్గురోజులు ఉత్సాహంగా ఉండటానికి కారణం అయ్యాడు. దమయంతి వచ్చింది. మామూలు దినచర్య ప్రారంభం అయింది. ఘాటుగా క్రాంతికుమార్ అడ్రసుకు ఓ ఉత్తరం రాసింది చిట్టి.

ఆ రోజు పని పూర్తి అయింది. డైరెక్టర్ తేలికగా నిట్టూరుస్తూ వచ్చి, మధు, చిట్టి కూర్చున్న దగ్గర కూర్చున్నాడు.

"థ్యాంక్స్ రాణీ, ఇంత బాగా చేస్తావని అనుకోలేదు" అన్నాడు అభినందిస్తూ.

"డైరెక్టరుగారూ. దానికి కారణం వేరే ఉన్నారు. థ్యాంక్స్ వారికి చెప్పాలి" అన్నాడు మధు నవ్వుతూ.

"ఎవరట్టా...." కుతూహలంగా చూశాడతను.

"పొండి మధుగారూ, మీరేదో పెద్ద మనుషులని చెబితే...." ముఖం-ాడ్చుకుంది చిట్టి.

"ఓ....సారి." మధు నవ్వాడు. "ఏది మీరు నవ్వాలి మరి...." కిత తలు పెట్టబోయాడు. చిట్టి లేచి పరుగెత్తింది పక పక నవ్వుతూ, క్కడున్న వారంతా నవ్వారు. ఆ క్షణంలో అది ఆహ్లాదంగా కనిపించింది.

"మనం బయలుదేరటం రేపు ఉదయం కదూ, మంచి హిందీ నిమా ఆడుతోంది చూద్దామా?" మధు అడిగాడు ఓట్టి సరేనంది. మయంతిని హోటల్‌కు పంపి సినిమాకు వెళ్ళారు. అలాంటప్పుడు దమ యంతికి చాలా సంతోషంగా ఉంటుంది. బెల్ నొక్కి ఇష్టమొచ్చినన్నిసార్లు క రకాల ఫలహారాలు చెయ్యొచ్చు. హోటల్ రూమ్‌కు వస్తూనే బెల్ నొక్కింది. వెయిటర్ వచ్చాడు. రెండు ఉత్తరాలు ఇచ్చాడు. దమయంతి ఆతృతగా రెండూ విప్పింది. ఒకటి రాయ్‌ది. బెంగుళూరు వెళ్లి కొన్ని సామాన్లు తెమ్మని రాశాడు. రెండవది క్రాంతికుమార్‌ది. అది ఒకటికి పది సార్లు చదివింది దమయంతి. ఇంత మధురమైన భాషకూడా ఉంటుందని మొదటిసారి తెలిసింది దమయంతికి. "ఓసేయ్," "డబ్బా" "సన్యాసి" "దమీ" అనే పిలుపులకు అలవాటుపడిన ఆమె మనసు ఆ ఉత్తరం చదువు తుంటే ఒక విధమైన కసి బయలుదేరింది. ఆ ఉత్తరం చదివి ఒక విధమైన ఆనందం పొందుతుందే తను. అది చదివి ఇంకెంత ఆనందిస్తుందో తన చెల్లెలు, ఆనందము దానికి దక్కకూడదు. ఉత్తరం కసిగా నలిపి బయటికి గిరాటు వేసింది.

"రెండు ఊతప్పం"....అన్నది. అప్పటికే దోశ, వడ, కట్‌లెట్ తెప్పించుకున్నది.

"భోజనం సమయం అవుతుంటాది. ఫలహారాలు ఎత్తివేస్తురు" అన్నాడు అతను.

"చపాతి, సాగో, బాదుషాలు తీసుకురా" అన్నది. వెయిటర్ వెళ్ళి పోయాడు. కసిగా తిట్టుకుంది. నేను ఎంత తింటే వీడికేం అనుకుంది. అతను నవ్వుకున్నాడని ఆమె అనుమానం, మరోసారి ఉత్తరంలోని ఆఖరి పేరా గుర్తుకు తెచ్చుకుంది. అడ్రసు మారింకన్నాడు. అనుకుంది, పారేసిన



LAXMI LIBRARY
MAGZINES, NT
Telugu, Hindi, E...
Shop No. 2-2-1164/...

ఉత్తరం కోసము చూసింది. అదెక్కడికి ఎగిరిపోయిందో! కవరు చింపి చెత్తబుట్టలో పడవేసింది.

ఏడింటికి వస్తూనే చిట్టి మొదటి ప్రశ్న ఏమైనా కేమయినా ఉత్తరాలు వచ్చాయా అనే "ఆం.... రెండు....కాదు ఒక్కటే...." తడబడుతూ రాయ్ రాసిన ఉత్తరం ఇచ్చింది.

"అక్కా! రాయ్ ఉత్తరం క్రాంతిది వచ్చినా చింపవద్దు" అన్నది కాస్త కరుకుగా.

"మంచిది" అన్నది దుప్పటి ముఖంమీదికి లాక్కుంటూ. చిట్టి గది లోకి వెళ్లిపోయింది.

# 12

"రాణీ! ఎందుకో నువ్వు చాలా ఆందోళన పడుతున్నావు. నాతో చెప్ప కూడదా?" మృదువుగా అడిగాడు రాయ్. చిట్టికి కన్నీరు వచ్చింది. ఆ మాత్రం ఆప్యాయత కూడా కరువయింది. ఇంట్లో ఇద్దరన్నలు, సభాపతి తలోక రకంగా కాల్చుకుతింటున్నారు. ఇంటి పరిస్థితి కాక క్రాంతికుమార్ జాడలేదు. అదికూడా బాధగానే ఉంది.

"మా శేషన్న వ్యాపారం చేస్తాడట. పాతికవేలు కావాలంటాడు. ప్రభాకరన్న హోటల్ పెడతాడట. నా దగ్గర అంత డబ్బు లేదన్నా వినరు" అన్నది దిగులుగా.

"డబ్బు కనిపిస్తే చాలు, బంధువులు, రాబందుల్లా వస్తారు, రాణీ, నువ్వు నీదంటూ ఓ సంసారం ఏర్పరచుకుంటే, ఈ బాధలుండవు. తేలికగా మీ ఆయనపై త్రోసివెయ్యవచ్చు."

అతని మాటలు వింటూ క్రాంతికుమార్‌ను ఊహించసాగింది. అతను ఎంత మృదువుగా మాట్లాడతాడు. ఎంత అందంగా నవ్వుతాడు అనుకుంది. ఎక్కడున్నాడో. ఏం చేస్తున్నాడో, తనను మరిచిపోయాడేమో.

"మాట్లాడవు రాణీ!"

"మనం పార్టీకి వెళ్ళాలి కదూ?" చప్పున లేచి ఇంట్లోకి వెళ్ళింది.

"త్వరగా రా" అన్నాడు సిగరెటు వెలిగించుకుని. ఆమె లోపలికి వెళ్ళగానే పోస్టుమాన్ వచ్చాడు.

"మిస్ చిట్టికి రిజిష్టర్ ఉత్తరం సార్" అన్నాడు. సంతకంపెట్టి తీసుకున్నాడు. పోస్టుమాన్‌కే కాదు, పనివారికి, కొట్లవారికి, బయటి వాళ్ళకంతా తెలుసు, రాయ్, రాణి. ఉరఫ్ చిట్టి గార్డియన్ అని. అందుకే నిస్సంకోచంగా ఉత్తరం ఇచ్చాడు. అది చదువుకుని రాయ్ మండిపడ్డాడు తనలో తాను.

"రడీ...." చిట్టి వచ్చింది. రాయ్ ముఖం కోపంగా ఉంది ఎందుకో.

"ఏమిటలా ఉన్నారు?"

"ఏం లేదు. నీ చుట్టూ అల్లుకుపోయిన ముళ్ళ కంపను ఎలా తొలగించాలి. అని ఆలోచిస్తున్నాను" అన్నాడు సిగరెట్ పారవేస్తూ. ఉత్తరం జాగ్రత్తగా పెట్టుకున్నాడు. ఇద్దరూ పార్టీకి వెళ్ళారు. విదేశాలు తిరిగి వచ్చిన నటుడికి ఇచ్చిన పార్టీ. రాయ్ అందరితో తను డైరెక్టు చేస్తున్న సినిమాను గూర్చి ముచ్చటిస్తున్నాడు. చిట్టి కళ్ళు మాత్రం పత్రికా విలేఖరులపైపే చూస్తున్నాయి. తనకు కావల్సినవారు మాత్రం కనిపించలేదు.

"కంగ్రాచ్యులేషన్ మిస్ రాణీ"

చిట్టి తల తిప్పి చూసింది. హాస్య పాత్రలు ధరించే కుందన నవ్వుతూంది.

"ఎందుకు" అన్నది అర్థం కానట్టు.

"నాకు తెలుసులే, బృందావన్ గార్డెన్స్‌లో నువ్వూ. మధూగారూ గోపికా కృష్ణులయి విహరించారట." అర్థం కానట్టు చూచింది.

"ఊఁ.... అమాయకత నటించటం బాగా చేతవు" నవ్వుకుంటూ వెళ్ళిపోయిందామె.



"నేనేం నటించాను?" ఆశ్చర్యపోయింది. తిరిగి వస్తుండగా ఆమాటే రాయ్‌తో అన్నది.

"పరిశ్రమలో అంతా పుకారుగా వుంది రాణీ. నువ్వూ మధుగారు ప్రేమించుకున్నారని, త్వరలోనే పెళ్ళి చేసుకోబోతున్నారని...."

"అబద్ధం...."

"అని నాకు తెలుసు. ఈ రోజు వీళ్ళు అనుకుంటున్నారు. రేపు పేపర్లో పడినా ఆశ్చర్యపోనక్కరలేదు." అన్నాడు సిగరెట్టు ముట్టించుకుంటూ.

"ఓ....పాపం అతని భార్య ఏమనుకుంటుంది. ఆవిడ అంటే నాకు చాలా గౌరవం." అన్నది ఏడుపు గొంతుకతో.

"ఇద్దరూ పోట్లాడుకుంటారు...."

"వద్దురాయ్ ఆ అనర్థం తప్పించే మార్గమే లేదా?"

"ఎందుకు లేదు. ఇన్ని సినిమాలలో నటిస్తావే. జీవితంలో కాసేపు నటించు. ఓ వ్యక్తిని చూచుకొని భర్తలా ప్రకటించు. నామకార్థమే సుమా! నీకు ఇప్పుడే పెళ్ళేమిటి? నువ్వు నిత్య నూతనంగా ఉండాలంటే పెళ్ళి, పిల్లలకు మరో పదేళ్ళు దూరంగా ఉండాలి రాణి" అన్నాడు.

"నామకార్థం భర్తగా ఉండటానికి ఎవరు అంగీకరిస్తారు?"

కష్టమేననుకో. నిన్ను చూస్తే నాకు అభిమానం మొదటినుంచీ నీకు ఉజ్జలమైన భవిష్యత్తుండాలని కోరుకునేవారిలో నేను మొదటివాడిని. నేనే ఆపని చేస్తాను. ఇందులో నా స్వార్థం లేదని నువ్వు గ్రహించాలి అన్నాడు.

"రాయ్...."

"రాణీ! నీ కెప్పుడు కావాలన్నా విడాకులు దొరుకుతాయి. నీకు పూర్తిగా స్వేచ్ఛ ఉంటుంది నాకు మాత్రం మనసు లేదా? మనిషిని కానా నీ అంత అమ్మాయిలున్నారు."

"ఏమిటి?" ఎగిరి గంతేసినంత పని చేసింది రాణి.

"మీకు పెళ్ళి అయిందా?"

"ఎంత పిచ్చిదానివి రాణీ, ఇంత వయస్సు వచ్చింది. పెళ్ళికాకుండా ఎలా వుంటావు? పిల్లలూ భార్య ఊళ్ళో ఉంటారు."

"ఊఁ....." ఆలోచనలో పడింది రాణి,

"నేనిలా ఎందరినో రక్షించాను రాణీ. ఇన్నాళ్ళయింది నీ వెంట తిరుగుతూ. ఒక్క నాడయినా అసభ్యంగా ప్రవర్తించానా?" అన్నాడు.

"నన్ను ఆలోచించుకోనివ్వండి రాయ్" అన్నది ఆమెను ఇంటి దగ్గర దింపి అతను వెళ్ళిపోయాడు.

రాణి ఇంట్లో అడుగు పెడుతుండగానే శేషు వచ్చాడు. అతను దిగులు ఉన్నాడు.

"చూడు చిట్టీ. నీపై ఆశలు పెట్టుకోవటం నాదే బుద్ధితక్కువ. ఉన్న ఉద్యోగం పోయి ఉంటుందీపాటికి. ఆ కులంవారు చూడు, ఒక్కడు పైకి వస్తే తనవారినందరిని పైకిలాగుతాడు."

"ఇప్పుడు నేనేం చెయ్యను అన్నయ్యా" విసుగ్గా గదిలోకి వెళ్ళి అక్కడు దృశ్యము చూచి అవాక్కయిపోయింది. చిట్టి పడుకునే మంచంపై దర్జాగా పడుకుంది శేషు పెళ్ళాం పిల్లలిద్దరూ కార్పెట్టుమీద మూత్రంచేసి చేతులతో అలుకుతున్నారు. ఛీ... ఛీ.... అమ్మా ఇదేమిటి?"

"నేనేం చెయ్యనే తల్లీ ఎవరికి చెబితే ఎవరు నా మాట వింటారు?" గల్లంతుకు ఆవిడ మేల్కొంది. ఆవిడ భయపడలేదు. పిల్లలను కోపగించనూ లేదు. సంబరంగా వారిని దగ్గరకు తీసుకుంది.

"ఒసే... బేవకూఫ్.... మీ అత్త... వస్తువులు ఖరాబుచేస్తార్రా..." అంది చిదంబరంగా నవ్వుతూ. చిట్టికి విసుగ్గావుంది. వాళ్ళంతా ఆత్మీయులేకాని. ఆ ఆత్మీయత ఇప్పుడేకాని యింతకు ముందు వారెప్పుడూ చూపలేదు.

"చాల్లెండి, మొదట ఆ మంచం దిగండి." అరిచింది.

"ఏందమ్మా ఈ సదమంతరపు సిరి? గోనె సంచులమీద నువ్వు పొర్లటం నేం చూసినము" చటుక్కున మంచం దిగిందావిడ.

"గోనే సంచులమీగ పండుకున్నా, మీ పరువు పాడుచెయ్యలేదు. మళ్ళీ నా గదిలోకి యెవరూ పోవద్దు." శాసించినట్టే అరిచింది.



"అన్నయ్యా!"

"అదేదో పద్దిమనిషి చిట్టీ నేను చెబుతానుగా...."

"నువ్వు చెప్పవద్దూ, ఆవిడ తిట్టనూ వద్దూ. మీకో ఇరవై వేలిస్తాను. దయచేసి హైదరాబాద్ వెళ్ళి ఏదయినా వ్యాపారం చేసుకో." అన్నది నిశ్చింతగా. అతను రాణి ముఖంలో ఏం చదివాడోగాని, వెంటనే అంగీకరించాడు. తను కారు కొనాలని ఉంచిన డబ్బిచ్చి అతన్ని సాగనంపింది.

"హైద్రాబాద్ వస్తే మాదగ్గర ఉండాలమ్మాయ్" అన్న చెబుతుంటే కళ్ళు చెమర్చాయి చిట్టికి. అతను వెళ్ళిపోయాక ఇంట్లో కాస్త ప్రశాంతత ఏర్పడింది. ఒరోజు రాత్రి షూటింగ్ ముగించుకుని వచ్చేసరికి సభాపతి, ప్రభాకర్ ముష్టియుద్ధం చేస్తున్నారు. వారి భార్యలు వాగ్యుద్ధం చేస్తున్నారు. ముప్పాయమ్మ ఇద్దరికి నచ్చచెప్పాలని చూసింది.

"నువ్వూరుకో అమ్మా. మన చిట్టి సంపాదించింది. తింటూ, మన మీద విరుచుకుపడతాడేం?"

"ఒరేయ్ చిట్టిని రాణిగా చేసింది. నేనురా బడుద్దాయి. నోరు మూసుకో."

"నోరు మూసుకుంటాం. నీపని చెప్తాం."

"ఒరేయ్ ప్రభాకర్. అక్కా, చెల్లెలు అనే ప్రేమ ఏడ్చిందట్రా, మా ఆయన కాబట్టి ..." దమయంతి నోరు పెగలటంలేదు.

"ఓ యబ్బ! నీ మొగుడి డబ్బా నువ్వేం వాయించుకోవద్దు. చిట్టిలో వస ఉండి పైకి వచ్చింది. నువ్వు రాలేదేం?" ప్రభాకర్ భార్య సవాలు చేసింది. చిట్టిని చూస్తూనే అందరూ తగ్గారు.

"ఇదిగో అన్నయ్యా – అక్కయ్యా, నామాట వినండి. నాగురించి మీరెవరూ పోట్లాడుకోవద్దు." ఆ అరుపులకి అందరు నోరు మూసుకున్నారు ఆ రాత్రంతా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చింది. మర్నాడు తన నిర్ణయం తల్లి తండ్రితో చెప్పింది.

"నీ ఇష్టం తల్లీ, మేము చెప్పింది చేసింది కూడు, గుడ్డ పెట్టాయా?" నిష్ఠూరంగా అన్నాడో, నిజమే అన్నారో అర్థంకాలేదు. చిట్టికి.

# 13

"క్రంగ్రాచ్యులేషన్స్ మిసెస్ రాయ్" మధు నవ్వుతూ పలకరించాడు.

సెట్‌లో ఆరోజు క్లైమాక్స్ దృశ్యం చిత్రీకరిస్తారు. అందరూ హడావుడిగా తిరుగుతున్నారు. మధు వచ్చి రాణి ప్రక్క సీట్లో కూర్చున్నాడు.

"థ్యాంక్స్" అన్నది ముక్తసరిగా.

"సింపుల్ మేరేజ్ అయినా పార్టీ తప్పదండోయ్" అన్నాడు.

"సంతోషంగా రెండు హృదయాలు ఏకమై చేసుకునే పెళ్ళికి పార్టీలు ప్రజంటేషన్లు. ఈ పెళ్ళి రక్షణకోసం చేసుకున్నది. పుకార్ల నుంచి తప్పించుకోవాలని..."

మధు పెద్దగా నవ్వాడు. ఆ నవ్వు ఆమె అమాయకతను ఎత్తి చూపినట్టు కనిపించింది.

"ఎందుకు?" అభిమానంగా అడిగింది.

"ఇంకా ఈ సినిమా పరిశ్రమలో చిత్రాలు మీకు అర్థం కాలేదా! ఇక్కడ పుకార్లు మన జీవితంలో ఒక భాగం...."

"మీపై పుకార్లు బయలుదేరితే మీ భార్యగారు బాధపడదా?"

"అఫ్‌కోర్స్ ఒకప్పుడు బాధపడ్డది. ఇప్పుడు నాకంటే యెక్కువ ఆమె అర్థం చేసుకుంది పరిశ్రమలోని గమ్మత్తులను. ఒకసారి తన ప్రక్కనే నిద్రపోతున్నాను. ఓ అనామకురాలి ఫోన్ వచ్చిందట. మీ భర్త ఫలానా హీరోయిన్‌తో హోటల్ సవేరాలో ఉన్నాడని...."

చిట్టి కూడా పక్కున నవ్వింది. అతను శృతి కలిపాడు.

ఇప్పుడు మనం యెందుకు నవ్వుతున్నాం మన విషయాలు చెప్పుకుని ఇక్కడెవరయినా, నారద అంశనజన్మించిన వారున్నారనుకోండి, రేపు తెల్లవారే పాటికి మన రొమాన్స్ గురించి ప్రచారం అవుతుంది.



"అది నిజమే...." ఆలోచనలో పడింది. తొందరపడి రాయ్‌ను చేసుకోలేదు కదా. ఏమో ఎన్నో ఆశలు పెంచుకున్న క్రాంతికుమార్ కంటికే కనిపించలేదు రాయ్ అన్న మాటలు మననం చేసుకుంది. "మనం లోకానికి భార్యభర్తలం రాణీ. నీ ఇష్టం లేనిదీ ఏదీ జరగదు" అన్నాడు.

ఇరవై వేలిచ్చి ప్రభాకర్‌ను బయటకు పంపేసింది. అతను షణ్ముఖం అనే ఆరవాయనతో హోటల్ పెట్టుకున్నాడు. ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నాడు, సభాపతికి చిన్న ఇల్లు కొనిచ్చారు. ఒక గదిలో ఉంటూ. అద్దెలు వసూలు చేసుకుని కాలక్షేపం చేయాలి. కాని అతను పదిహేను తారీఖునే డబ్బు అంటూ మళ్ళీ చిట్టి దగ్గరకు వస్తాడు. అతనికి మాత్రం లేదనకుండా ఇస్తూనే ఉంటుంది చిట్టి. వారం రోజులుగా రాయ్ లేడు, అరకులోయలో షూటింగ్ అతనికి. అక్కడే ఉన్నాడు. ఆ సాయంత్రమే వచ్చాడు.

"హల్లో రాణీ." చేయినొక్కి వదిలాడు.

"హల్లో... అనుకున్న సమయానికి ముగిసిపోయినట్టేనా?"

"అదృష్టం - వాతావరణం సహకరించింది...." అతను తన గదిలోకి వెళ్ళిపోయాడు. బాగా అలసి వచ్చినప్పుడు గదిలోకి వెళ్లి స్నానం చేసి త్రాగుతూ కూర్చుంటాడు. అలాంటప్పుడు పాపం అనుకునేది చిట్టి. అలసట స్నానం వల్ల పోతుందని అతని ద్వారానే తెలుసుకుంది. చిట్టి.

"రాయ్—" అతని గదిముందు నిల్చుని పిలిచింది.

"యస్ రాణి!" సిగరెట్టు తీసి చేతిలో పట్టుకుని అడిగాడు.

"మీరు ఒంటరిగా ఉండటం బాగాలేదు."

"నువ్వు తోడున్నావుగా" అన్నాడు నవ్వుతూ.

"నాలాంటి తోడుకాదు. నాన్నకు అమ్మకు ఉండే అలాంటి తోడు" అన్నది. ఇంకా వివరించి చెప్పడానికి సిగ్గుపడింది.

"నాకా అదృష్టంలేదు రాణీ. ఈ సినిమా ప్రపంచంలో యెంతో మందికి సన్నిహితంగా మెలగాలి. దాన్ని అర్థం చేసుకునే శక్తి, యుక్తి నా భార్యకు లేవు."

"ఏమయినా సరే. ఈసారి సమయం దొరకగానే మనం వెళ్లి ఆవిడను పిల్లలను తీసుకురావాలి" అన్నది. అలా అనటంలో రాణి స్వార్థం లేకపోలేదు. తనకు రాయ్ నుండి రక్షణ లభిస్తుందని ఆశించింది.

"ఆవిషయాలు మర్చిపో రాణి" చటుకున్న బాత్ రూంలోకి దూరాడు రాయ్.

రాణి. స్నానాదికాలు ముగించి ఓ అరగంటసేపు చదువుకుంది. అచ్చయ్య ఉంటే షూటింగ్ విశేషాలు చెప్పేది. అతన్ని తెలిసిన వారితో యాత్రలకు పంపింది. ఆఖరి క్షణాలలో తను వెడతానని వెళ్లింది సుబ్బాయమ్మ. పళ్ళరసం త్రాగి పడుకుంది. విధి చేసే విచిత్రాల పట్ల ఆమెకు నవ్వు వస్తుంది. ఒకనాడు కడుపునిండా తినాలనుకుంటే అన్నం దొరకలేదు. మిఠాయి కొట్లముందు నిలబడి ఆశగా చూచేది. నా దగ్గర ఓ పదిరూపాయలుంటే యెంత హాయిగా ఉండేది. చక్కగా, మనసారా, ఆ మిఠాయిలు కొనుక్కునేదాన్ని అనుకునేది. డబ్బు చేతినిండా పుష్కలంగా ఉన్నప్పుడు డయటింగ్ చేయాలి. తను లావు కావటం, తన భవిష్యత్తుకే తగదు. మంచి నిద్రలో ఉండగా తలుపు తట్టిన శబ్దం అయింది. ఎవరయి ఉంటారా అని ఆలోచించ సాగింది. మళ్ళీ అదే శబ్దం లేచింది. అప్పుడప్పుడు రాయ్ అలా కొడతాడు. తలుపుతీశాక 'పడుకో' అని నిట్టూర్చి వెళ్లిపోతాడు. ఈ రోజే కాదు కంట్రాక్ట్ మారేజ్ కాకపూర్వంకూడా అంతే. లేచి తలుపు తీసింది. చిరపరిచితమైన సిగరెట్టు వాసన గదంతా వ్యాపించింది.

"ఏమిటి ?" అన్నది, అతని కళ్ళలో మెదిలే భావం కొత్తగా ఉంది. మొదట పరిచయం అయినప్పుడు అలాగే ఉండేది. అతను గదిలోకి వచ్చి తలుపు మూశాడు.

"ఏమిటిది" వణికిపోయింది.

"రాణీ !" అతని మాట ముద్దగా ఉంది. "వెర్రి పిల్లవు. భర్త గదిలోకి వస్తే ఏమిటంటావా ? నువ్వు నా రాణివి...." ఆమెను రెండు చేతులతో బంధించాడు.

"రాయ్....వదులు....వదులు"



"వదల్డానికి ఇనాళ్ళ తపస్సా....పిచ్చి పిల్ల" ఆమె ముఖం అంతా చుంబించాడు,

"ఛీ....ఏమిటి....నన్ను అన్యాయం చెయ్యకు" విదిలించుకోవటానికి పెనుగులాడింది. లాభం లేకపోయింది. ఆమె ఊహించని విధంగా ఆమె యవ్వనం అతనికి అర్పణ అయిపోయింది.

ఏడుస్తూ సోఫాలో రాత్రంతా గడిపింది. తెల్లవారు జామున అతను మేలుకున్నాడు. ఓ సిగరెట్టు ముట్టించుకుని, రెండు దమ్ములులాగి, మెల్లగా గౌను సవరించుకుని ఆమె ప్రక్కన సోఫాలో కూర్చున్నాడు.

"రాణీ డియర్...."

"ఛీ....ఫో....నాతో మాట్లాడకు."

"సారీ డియర్. నా చెంపలు వాయించు" ఆమె రెండు చేతులతో తన చెంపలు వాయించుకున్నాడు.

"నువ్వు దుష్టుడివి దుర్మార్గుడివి...."

"ఇంకా తిట్టు, నీ కోపం పొయ్యేవరకు తిట్టు." ఆమె రెండు పాదాలు తీసి వడిలో పెట్టుకున్నాడు. "రాణీ....నువ్వు నా దగ్గర పవిత్రంగా ఉన్నానన్న యెవరూ నమ్మరు. నీకు ఇష్టం లేనప్పుడు వెళ్ళిపో" అన్నాడు.

"ఇప్పుడే వెళ్ళిపోతాను."

"ఆల్ రైట్. నీకు చెడిపోదాం అని వుంటే నేనేం చెప్పగలను? హాలివుడ్ తారలు చూడు వారెంత విశాల హృదయులో. వారికి భర్త వయసుతో ప్రమేయమే ఉండదు. ఇంతెందుకు జాక్వెలిన్ కెనడీ చూడు, ఒనాసిస్ వయసు ఆలోచించిందా...." ఇలాంటి మాటలు రెండు రోజులు చెప్పి పూర్తిగా తన దారిలోకి తెచ్చుకున్నాడు రాయ్. రాయ్‌ను అసహ్యించుకోబోయినా, అతనివల్ల కలిగే శారీరక సుఖాన్ని అసహ్యించుకోలేకపోయింది. వారం రోజులలో గది అలంకరణే మారిపోయింది.

"రాణీ! నీ తనువూ మనసు నావి. వాటిని జాగ్రత్తగా కాపాడుకునే భారం నాది. నువ్వు ఈ చిత్రసీమలో మకుటంలేని మహారాణిలా వెలిగిపోతావు చూడు...." ఆమెతో ప్రతిరోజు చెప్పే కబుర్లు ఇవే.

"రాణీ! మనం హోటల్ సవేరాకు వెళ్ళి అక్కడో ప్రొడ్యూసర్‌ని కలుసుకోవాలి. అతను నిర్మించే కథలో కథానాయిక వేషం దొరికిందో. నీ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది డార్లింగ్" ఆమె అందమైన మెడను చుంబించాడు.

ఇద్దరు తయారయి హోటల్‌కు వెళ్ళారు. నిర్మాత గదిలో అర్ధ నగ్నంగా పడిఉన్న శ్రీమతి సురకంటిని చూచి దిమ్మెరపోయింది. రాయ్ వంక చూచింది. "ఉష్! అదంతా పెద్దింటి వ్యవహారం. మనకు వాళ్ళతో ఏమిటి?" రాయ్ మెల్లగా చెప్పాడు. నిర్మాత టూకీగా కథ చెప్పారు. కథ విన్నాక చిట్టికి కూడా అందులోని కథానాయిక పాత్ర వెయ్యాలనిపించింది. నిర్మాత అడ్వాన్సు ఇచ్చి అగ్రిమెంట్ రాసిచ్చారు. ఇద్దరూ సంతకాలు పెట్టుకున్నారు. సాక్షులుగా శ్రీమతి సురకంటి, రాయ్ చేశారు. టీ, ఫలహారాలు అయ్యాయి. రాణి తను క్రొత్తగా కొన్న కారు నడుపుకుంటూ ఇంటికి బయలుదేరారు.

"మిస్టర్ సురకంటికి ఈ విషయాలు తెలియవా?" చిట్టి అడిగింది.

"ఏ విషయాలు?"

"భార్య నిర్మాతతో తిరగటం?"

"ఎందుకు తెలియదు? అతని వ్యాపారమంతా ఈ నిర్మాతవల్లేకదా నడుస్తుంది."

"ఇలాంటి భర్తలు కూడా ఉంటారా?"

"కోకొల్లలు. అసలు భార్యాభర్తలకు పడదు. ఒకరి దారికి ఒకరు అడ్డురారు. గుట్టుగా లాక్కొస్తారు" నవ్వాడు. మరి సంసార స్త్రీలే ఇంత విచ్చలవిడిగా తిరుగుతూ, సినిమావారిని నిందిస్తారేం నీతి జాతి లేనివారంటూ?" ఆలోచిస్తూ కారు పేవ్‌మెంటు యెక్కించింది.

"రాణీ!" కంగారుగా రాయ్ స్టీరింగ్ కంట్రోల్ చేశాడు.



"భయపడ్డావా డియర్?" కారాపి ఆమె వీపు తట్టాడు, ఆమె గుండె దడ ఆగినా, కళ్ళు భయంతో కదలాడాయి. అతను చాలాసేపు నచ్చ చెప్పాడు. ఇద్దరూ నవ్వుతూ ఇల్లు చేరారు. ఆమెకు ఈ మధ్యనే ఓ ఆంగ్లో ఇండియన్ బ్యూటర్ని కుదిర్చాడు. ఆమె నవ్వుతూ హాల్లో ఎదురు వచ్చింది.

# 14

రాయ్ ఊళ్ళో లేడు. చిట్టి పొద్దుయెక్కినా ఇంకా నిద్ర లేవలేదు. రాత్రి ఆలస్యంగా పడుకుంది. హాల్లోంచి కేకలు, బొబ్బలు వినిపించాయి. తండ్రికి ఏమన్నా అయిందా, మూడు రోజుల క్రితమే జ్వరంతో యాత్రల నుండి తిరిగి వచ్చారు. ఒక్క ఉదుటన లేచింది. కాని తల్లి అంత గట్టిగా ఏనాడు అరవలేదు. కొత్తగొంతు, కొత్త రకమయిన తిట్లూ వినిపిస్తున్నాయి. తల వెనక్కు దువ్వుకుని వచ్చింది. హాల్లో సన్నగా వాడిన చెట్టును గుర్తుకు తెచ్చేలా ఉన్న స్త్రీ నిలబడి శోకాలు పెడుతోంది. ఆమె పిల్లలే అయి ఉంటారు. ఆమె అంత పొడవు లేకపోయినా మంచి పొడగరులే, ముగ్గురు అమ్మాయిలు నిల్చున్నారు. హాల్లో ఉన్న చిన్న మేడపై కూర్చున్నాడో అబ్బాయి. అబ్బాయిని చూస్తూనే ఉలిక్కిపడింది. అచ్చం రాయ్‌లా ఉన్నాడు.

"నీకేం పొయ్యేకాలం వచ్చిందే. తండ్రి వయసులో ఉన్నవాడితో కులుకుతావా? ఇన్నాళ్ళు ఏమో అనుకున్నాను. సరదాగా సినిమాలు తీస్తున్నాడో, పాడు చేస్తున్నాడో, నెల నెలా ఇంటికి వచ్చేవాడు. నీ వలలోపడి బయటికి యెలా వస్తాడు?"

"ఎవరండీ?" అని అడగబోయి ఆ ప్రశ్న మింగేసింది. తెలిశాక నటించలం బాగా ఉండదు. లోపల నుండి వచ్చిన సుబ్బాయమ్మ ఆ ప్రశ్న అడిగింది.

"ఇదేం కాలం! నా భర్త ఇంట్లో ఉండి నన్నే పొమ్మంటావా! మెవరంటావా?" ఆమె రాగం మొదలు పెట్టింది.

"ఏమిటమ్మా, గోల! అవిడేమంది? మా నాన్నగారు లేరాండీ?" అందర్లోకి పెద్ద పిల్ల అడిగింది.

"రాయ్...." ఆగిపోయింది చిట్టి.

"అవునండీ. స్నేహితులంతా రాయ్ అంటారు. మా ఊళ్ళో రాయుడు అంటారు" చిట్టికి చేదు మింగినట్టుంది. అతను వివాహితుడని తెలుసు, కాని ఇంత పెద్ద అమ్మాయి ఉంటారని తెలియదు. నీరసంగా కుర్చీలో కూర్చుంది. సుబ్బాయమ్మ వాళ్ళందరిని కూర్చుండబెట్టి కాఫీలు ఇచ్చింది. ఓ గదిలో సామాను పెట్టించింది. వాళ్ళ గదిలోకి వెళ్ళి గోలగా వాదించుకొంటున్నారు. పిల్లలు మాత్రం తల్లి తొందరపాటుకు తిట్టారు. అందుకే చిట్టికి వారంటే సదభిప్రాయం ఏర్పడింది. పైకి వెళ్ళి రాయ్ భార్యను పిలిపించింది.

"ఏమిటి?" అన్నది ముఖం చిట్లిస్తూ.

"కూర్చోండి" ఎదుటి సోఫా చూపించింది. ఆమె అసహనంగా కూర్చుంది.

"రాయ్ పెళ్లి చేసుకున్నాడని తెలియదా?"

"సినిమాల మోజులోపడి రోజుకో అమ్మాయిని చేరదీసేవాడు. అలాంటి రకం అనుకున్నాను. కాపురం పెట్టారని మొన్ననే తెలిసింది" అన్నది. చిట్టికి స్త్రీ జాతిపైన, కొన్ని నియమాలకు బానిసగా పుట్టించిన ప్రకృతిపైన విపరీతమయిన కోపం వచ్చింది ఎంత నిర్వికారంగా చెబుతోంది?

"నన్నూ, నా పిల్లను పూర్తిగా మరిచిపోయాడు. నలుగురూ మొగపిల్లలే అయితే అభిమానంగా నా బ్రతుకేదో బ్రతికేదాన్ని. ఈ ఆడపిల్లల్నేం చేయను? రెండు పూటలా తిండి పెట్టేవాడయితే పాతిక వేల కట్నం



కావాలంటాడు?" ఆమె బింకం సడలిపోయింది. కళ్ళు నీటితో నిండిపోయాయి.

చిట్టికి బాధగానే ఉంది.

"చూడమ్మా. మా విషయము ఆలోచించాల్సిందేం లేదు. నేను కడుపు నొప్పి రోగిష్టిదాన్ని. ఏనాడు ఆయన సరదాలకు అడ్డురాలేదు. నా పిల్లలకు ఇన్ని అక్షింతలు పడేస్తే చాలు" అన్నది దీనంగా.

"ఊరుకోండి మీ పిల్లలకు ఈ ఇంట్లో అన్ని హక్కులు ఉన్నాయి... రాయ్‌ని రానివ్వండి" అన్నది.

"సరేనమ్మా, కాస్త దయ చూడు...."

"అంత మాట వద్దు. మీ పేరు?"

"నా పేరు అన్నమ్మ. పెద్దది రాధ. రెండవది దుర్గ. ఆఖరుది సునీత. అబ్బాయి పేరు మామగారి పేరే. వీర రాఘవేంద్రరాయ ప్రసాద్. రాఘవ అంటాము" అంటూ అన్ని వివరాలు చెప్పింది.

"పసుపు కుంకం కింద మావాళ్ళిచ్చిన పొలంతప్ప అంతా పాడు చేశాడు. దానిమీదొచ్చే ఆదాయంతో ఏం చెయ్యను చెప్పు" అరగంటలో ఎంతో ఆత్మీయంగా మాట్లాడింది. చిట్టి తేలికగా నిట్టూర్చింది. రెండు రోజులలో పిల్లలంతా ఆంటీ, ఆంటీ అంటూ ఎంతో ఆప్యాయంగా వెంట తిరిగసాగేరు. ఇదో క్రొత్త బంధం అనుకుంది.

తన సినిమా వందరోజులు ఆడిందట. విజయవాడలో శతదినోత్సవం జరుపుతున్నారు. కొత్తగా కుదిరిన సెక్రెటరీని పిలిచింది.

"మనం ఎప్పుడు బయలుదేరుతున్నాం?"

"ఈ రాత్రికే మేడమ్. అక్కడ మీరు మాట్లాడదలిస్తే ఉపన్యాసం కూడా సిద్ధంగా ఉంది." సెక్రెటరీ జయం కాగితాలు తీసి ఇచ్చింది. వాటిని ఒకటికి నాల్గుసార్లు చదువుకుంది. సాయంత్రం రాధను వెంటబెట్టుకుని బయలుదేరింది.

విజయవాడలో హోటల్ బుక్ చేశారు. రాధ ఉండటంమూలాన సరదాగా గడిచింది. అరమరిక లేకుండా మాట్లాడుకున్నారు. మర్నాడు థియేటర్‌కు బయలుదేరారు.

"మేడమ్ గాగుల్స్...." జయం పెద్ద పెద్ద అద్దాలున్న కళ్ళజోడు తెచ్చింది.

"మనము వెళ్ళేది సినిమా హాల్లోకికదా. ఎండ ఉన్నప్పుడు పెట్టుకోవాలి" అన్నది- తనకు తెలిసినంతవరకు ఎవరూ ఇంట్లో గాగుల్స్ పెట్టుకోరు. ప్రత్యేకంగా అవి సింగపూర్ నుండి తెప్పించినవి.

"ఉండనియ్యండి మేడమ్. మిమ్మల్ని గొర్రెదాటుగా అనుకరించే జనానికో ఖర్చు- రేపటినుండి అంతా గాగుల్స్ పెట్టుకుంటారు" జయం పక పకా నవ్వింది. రాధ కూడా శృతి కలిపిం...

"నిజమే ఆంటీ! మా కాలేజీలో అంతా అంతే సినిమాల్ని అనుకరించడంలో ఫస్టు వస్తారు."

"నాకు తెలియక అడుగుతాను రాధా మేము విద్యావంతులమా, కళ, కళ అంటారు నాకింత వరకు అదేమిటో తెలియదు."

"అంత అమాయకంగా మాట్లాడక ఆంటీ ఆటలు పట్టిస్తారు. మనం చేసే ప్రతిపని కళాత్మకమైనదని డబ్బా వాయించుకోవాలి!"

"బాగుంది రాధా, కాలేజీలో ఎంతవరకు చదివావు?" అన్నది.

"మొదటి సంవత్సరం చదివాను. మే ముండే ఊరికి చాలా దూరం కాలేజి అందుకే వదిలేశాను" అన్నది. చిట్టి గాఢంగా నిట్టూర్చింది. తను ట్యూటర్ దగ్గర ఇప్పుడే ఇంగ్లీష్ మాట్లాడటం నేర్చుకుంటోంది తమ బ్రతుకులు స్వేచ్ఛలేని బ్రతుకులు. తొంభై వంతులు జీవితం ఇతరులను సంతోష పెట్టటానికి గడపాలి. తనకంటూ ఏముంది? డబ్బు. ఇది కూడా ఇన్‌కమ్‌టాక్స్‌వారికి భయపడి ఇంతా అని చెప్పుకోలేని డబ్బు ఉంది. కావల్సినవి తినటానికి లేదు- లావెక్కిపోతామన్న భయం వుంది. నలుగురు చేరినప్పుడు కులాసా మాట్లాడుకోవటానికి వీలులేనంత గొప్ప వుంది. ఎలా మాట్లాడినా పత్రికలవాళ్ళు వాళ్ళ పత్రికల సేల్స్ పెంచుకోవటానికి ఏవో తమాషా అయిన రూమర్స్ లేవదీస్తారు. స్వేచ్ఛగా వీధులవెంట తిరగడానికి వీలులేదు. జనం రాళ్ళు రువ్వుతారు. ఇదేనా తార జీవితం అంతా అయోమయంగా వుంది చిట్టికి.



"కారు వచ్చింది మేడమ్" జయం బ్యాగు సర్దుకుంది. అందరూ ఎక్కగానే కారు స్టార్టు అయింది. హోటల్ బయట జనాన్ని చూచి ఆశ్చర్యపోయింది.

"ఓ.... మిస్ రాణీ!"

"హాయ్.... స్వీట్...."

"ఇది మేకప్పు లేకున్నా బాగానే ఉంది రోయ్."

ఇంకా అభిమానంగాను, అసభ్యంగాను జనం తమ అభిమాన తారకు స్వాగతం పలికారు. చిట్టికి ఇలాంటి అనుభవం ఇదే మొదటిసారి. ఒళ్ళంతా చెమటలు పట్టాయి. మద్రాసులో అసలు వీళ్ళ నెవరూ పట్టించుకోరు. హోటల్‌కు దూరం అయ్యాక హమ్మయ్య అని గాలి పీల్చుకుంది. ఆమె నిశ్చింతగా వుండలేకపోయింది. సినిమా హాలుచుట్టూ జనం కిటకిటలాడుతున్నారు. పోలీసులకు విసుగు వస్తోంది కాబోలు, కర్రలతో అదలిస్తున్నారు. జనం మేడలపై నిలబడి చేతులూపుతున్నారు.

"ఓ రాణీ....కళావాణీ...." కేకలు మొదలుపెట్టారు. కారు హాలు ముందు ఆగగానే భయంతో, ఒక్క అంగలో దిగి హాల్లోకి వెళ్ళింది. వెనుక ఈలలు, కేకలు గోలగా వినిపిస్తున్నాయి.

"ఆంటీ! భయపడ్డారా" రాధ అన్నది.

"అమ్మో...." ఊపిరి పీల్చుకుంది.

"నిజం ఆంటీ. వాళ్ళ వైపు తిరిగి చిరునవ్వుతో నమస్కారం పెడితే సంతోషిస్తారు" అన్నది రాధ.

"ఇటు రండి మేడమ్...." జయం బాత్‌రూమ్‌వైపు తీసుకుపోయి చెదిరిన అలంకరణ సరిచేసింది. హాలు దగ్గర ఉన్న ఆహ్వాన సంఘ సభ్యులు చిరునవ్వుతో యెదురు వచ్చారు అందరికి ధైర్యం పుంజుకుని నమస్కరించి హాల్లో అడుగుపెట్టింది.

"రాణీ....రాణీ...." ఆడ. మొగగొంతులు గీ పెట్టాయి. ధైర్యం చేసి అందరికీ ఓ నమస్కారం పెట్టింది. తరువాత అందరూ వెళ్ళి ముందు వరుసలో కుర్చీలలో కూర్చున్నారు. బయట గల్లంతు ఇంకా అవుతోంది, హాలుకూడా కిటకిటలాడి పోతోంది. "అందరూవస్తే- బ్రాహ్రే" అనుకుంది.

ఆ తరువాత అందరిని వేదికపైకి పిలిచి పూలమాలలు వేశారు. ఒక్కొక్కరి పేరున పిలుస్తుంటే హర్షధ్వానాలు వినిపించాయి. అందరూ మాట్లాడారు. చిట్టివంతు వచ్చేసరికి వణికిపోయింది. ఇంత జనం ముందు ఎలా ఏం మాట్లాడటం? డైలాగ్స్ చెప్పి చెప్పి అలవాటు పడివున్న ధోరణిలో. జయం రాసిన నాలుగుముక్కలూ గుర్తుకు తెచ్చుకుంది.

"మహా జనులారా. పెద్దలారా, మీరంతా ఇలా సమావేశం అయి, మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారంటే, అదంతా మీకు మాపైనున్న అభిమానం. ఈ అభిమానం నిలుపుకోవటానికి ప్రయత్నిస్తాను. ఇక ఏం మాట్లాడాలన్నా, మాకంటే ముందు మాట్లాడిన వారు అంతా చెప్పేశారు. తిరిగి దాన్నే చెప్పటం బావుండదు. ఈ విధంగా నేను నటించిన సినిమా శతదినోత్సవం జేసుకుంటోందంటే, అది ఏ ఒక్కరి చాతుర్యం కాదు. సమిష్టిగా చేసిన కృషి ఫలితం-నమస్తే...." కూర్చుని, తను మాట్లాడిందా అని తనలో తనే ఆశ్చర్యపోయింది చిట్టి. ఆ తరువాత తనతోపాటే మరో చిత్రంలో నటించిన కథానాయకుడు మధు అందరికి మెమెంటోలు ఇచ్చాడు. నిర్మాతలలో ఒకరు ముందే మాట్లాడారు. మరొకరు లేచి వందన సమర్పణ చేశారు. హాల్లోనే అల్పాహార విందు ఏర్పాటు చేశారు. డబ్బు యెక్కువ ఉన్నచోట అసహజం యెక్కువ అవుతుందేమో, అక్కడ ఒక్క జహంగ్రే తినలేని నాజూకు మనుషులెవరూ లేరు. అయినా దాన్ని వదిలేశారు. అక్కడ అభిమానులు చేరి సంతకం పెట్టమని అందమైన చిన్న పుస్తకాలతో తయారయ్యారు. ఆటోగ్రాపుల గోల ఔట్‌డోర్ షూటింగ్‌లలో ఉండేది. అలవాటే చకాచకా సంతకాలు పెట్టేసింది. మధును అలాగే చుట్టుముట్టారు జనం. మళ్ళీ కార్లు బయలుదేరే సరికి గోల మొదలయింది. నవ్వుతూ రుమాలు ఊపింది. కారు హోటల్‌కు వచ్చాక తేలికగా ఊపిరి పీల్చుకుంది.

సాయంత్రం నిద్ర లేచేసరికి టీ రడీగా ఉంది. జయం రాధ కూడా బట్టలు మార్చుకుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

"జయం! మనం గాజులమ్మే షాపులున్న బజారుకు వెళ్ళాలి."

"గోడవ అవుతుందేమో మేడమ్...."



"ఫరవాలేదు. చిన్నతనంలో నాలో ఏర్పడిన కోర్కె. అది- రంగు రంగుల గాజులు తెచ్చుకుని చేతులకు వేసుకుని చూడాలని. డిస్ట్రిబ్యూట గార్కి ఫోన్ చెయ్యి." చిట్టి తయారయి వచ్చేసరికి కారు రడీగా వుంది.

కారు వెళ్ళి గాజుల షాపుముందు ఆగింది. యెవరన్నా చూస్తే నార్తిండియన్‌లా భ్రమకలగాలని, తలపై ముసుగు లాక్కుంది చిట్టి. వెళ్ళి గాజులు కొన్నది. రాధకు. చెల్లెళ్ళకు కూడా తీసుకుంది. ప్రక్కనున్న ఆడ మనిషి పరీక్షగా చూడసాగింది. చిట్టి కంగారు పడింది! అవి పేక్ చేయించే లోపలే రాణీ, రాణీ అంటూ గొడవ మొదలయింది. ఆ నోట ఈ నోట బజారంతా పాకింది.

"రాణీ, బయటికి రా" అని అరుపులు

"రాణీ బయటికి రావాలి....రావాలి"

కొట్టు అతను జాలిగా చూచాడు. నాకొట్టు రక్షించమన్నట్టుంది అతని భావం. బయటికి వచ్చి జనానికి నమస్కరించింది. వెనకాల ఉన్న జనం ఏమీ కనిపించక, రాళ్ళు రువ్వటం మొదలు పెట్టారు. "రాణీ...." అంటూ అభిమానులు ముందుకు వచ్చారు. చిట్టికేం పాలుపోలేదు.

"మేడమ్ ఇక్కడ నిల్చుంటే ప్రాణాలు దక్కవు. రండి" జయం రాణిని లాక్కొని వెనుకవైపుకు వచ్చింది. కొందరు ఆమెను అనుసరించారు. దూరంగా పోలీసుల ఈలలు వినిపించాయి. కనిపించే టాక్సీలో యెక్కి పోనిమ్మన్నారు. హోటల్ చేరాక చిట్టి హృదయం కుదుటపడింది.

జయం, "ఆ షాపు యజమాని బాగా నష్టపోయి ఉంటాడు" అన్నది విచారంగా.

"ఇదో లెక్క! రోజుకో ఉద్యమం, నెలకో స్ట్రయిక్- వాళ్ళకు అర్థం అయి ఉంటుంది ఈపాటికే పరిస్థితి" జయం తేలికగా కొట్టేసింది.

"కాదు ఆంటీ, వాళ్ళకు నష్టపరిహారమిస్తే...."

"చాల్లెండి, రోజూ జరుగుతూ ఉంటాయి" జయం తేలికగా కొట్టేసింది. చిట్టికి చప్పున ఓ నిర్ణయానికి వచ్చే అలవాటు లేదు. అవన్నీ సాధారణంగా రాయ్ చూసుకునే వాడు. అశాంతిగా పక్కమీద దొర్లుతూ గది

పింది. అరగంట తర్వాత ఏమయిందంటూ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్స్ వాళ్ళంతా వచ్చి పరామర్శించారు. ఆమెకు కలిగిన మనస్తాపానికి సాను భూతి చూపారు. భోజనాల తరువాత ప్రయాణం అని చెప్పి వెళ్ళిపో యారు. అందరిలా బయటికి వచ్చి చూచి, నలుగురిలో తనకు తిరిగే అవ కాశం లేదని తెలిసిపోయింది బాల్కనీలోకి వచ్చిన చిట్టి కళ్ళు మిలమిల మెరిశాయి. దూరంగా వెళ్తున్న క్రాంతికుమార్ కనిపించాడు.

"క్రాంతి... క్రాంతికుమార్...."

అతను తిరిగి చూచి తలదించుకుని వెళ్ళిపోయాడు.

మళ్ళి పిలుపేబోయింది.

"మేడమ్ లోపలికి రండి" జయం పిలిచింది. అప్పటికే అతను గేటు దాటిపోయాడు.

"ఏమిటి జయం" విసుగ్గా చూచింది.

"మధ్యాహ్నంలా మరో సీన్ క్రియేట్ అవుతుంది. మేడమ్..." చిట్టి మాట్లాడలేదు. శతదినోత్సవం జరిగిందన్న సంబరం ఎప్పుడో గాలిలో కలిసిపోయింది.

# 15

రాయ్ పదో సిగరెట్టు వెలిగించాడు. చిట్టి అతని వంక విసుగ్గా చూసింది.

"నో రాణీ, నీవు పిచ్చిపని చేశావు"

"నువ్వు చేసింది మంచిపనా, ఆమె నాలాంటి స్త్రీ."

"చాల్లే.... నీలాంటి స్త్రీ అయితే వదిలిపెడ్దునా. వెళ్ళిపొమ్మను."

"చాల్లే తెలిసి. ఆ పిల్లలకు సంబంధాలు చూడు. చేసిన పాపా పరిహారం చెల్లించుకుందాము" అన్నది లేస్తూ.



పనివాడు విజిటింగ్ కార్డు తెచ్చి ఇచ్చాడు.

"ఎవరు?" అన్నాడు.

"మీ మిసెస్ సురకంటి బాయ్ ఫ్రెండ్" అన్నది.

"నిర్మాత చంద్రన్‌గారా? త్వరగా తెములు. అతను ఏదో చర్చించాలన్నాడు" అతను సిగరెట్టు పెట్టె జేబులో వేసుకుని బయలుదేరాడు.

"రాయ్! నీ కిప్పుడే చెబుతున్నా. అన్నమ్మను ఏమన్నా అంటే ఊరోర్కను" అన్నది.

"నా మాట కాదంటున్నావు అనుభవించు." కోపంగా క్రిందికి వెళ్ళిపోయాడు ఆమెకు మనసంతా పుండులా ఉంది. క్రాంతికుమార్ యెందుకలా చేశాడు. మర్నాటి పేపర్లో తనను షాపింగ్‌కు వెళితే అభిమానులు చుట్టుముట్టి గోల చేశారని ఉంది. దాని క్రిందే మధుగారితో క్రాంతికుమార్ గోష్ఠి ఉంది. అది చూశాక మరీ నీరసం వచ్చేసింది. మగవారందరిపై కోపం వచ్చేసింది. అభిమానించిన స్త్రీని యెంత త్వరగా మరచిపోతారు! అందుకే అన్నమ్మను, పిల్లలను గాలికి వదలదలుచుకో లేదు. తను ఒక విధంగా అదృష్టవంతురాలు. తన తండ్రి యెంత ప్రేమగా చూసేవాడు తిండికిలేని కాలంలోకూడా. రాయ్ హృదయంలో బండరాయి ఉండేమో. పిల్లలను ప్రేమగా పిలువడు సరికదా, కసరికొడతాడు. నిట్టూర్చింది తయారయి క్రిందికి వచ్చింది. చంద్రన్, రాయ్ బీర్ త్రాగుతున్నారు.

"హల్లో రాణీ!" అతను తలపంకించాడు.

నమస్తే ..." వచ్చి వారి ప్రక్కన కూర్చుంది.

"మన కథలో చిన్న మార్పు చేస్తున్నాం. బ్రతుకుమీద విసుగు పుట్టిన కథానాయిక, ఏ దారీ కానక ఆత్మహత్య చేసుకోబోతూ, కథానాయకుడిచే రక్షింపబడుతుంది. అది మార్చి. ఎందుకు చావాలి. ఈ సమాజం మీద కక్ష తీర్చుకుంటానని వేశ్యావాటికలోకి వెడుతుంది...." చంద్రన్ ఆగి బీడిపప్పు తీసుకున్నాడు.

"ఈ మార్పు అవసరమంటారా?" రాయ్ అడిగాడు.

"అవును. ఈ మార్పువల్ల క్లయిమాక్స్‌లో పాత్రల మధ్య ఘర్షణ. మనసులలో మధింపు. ఎఫెక్టివ్‌గా వస్తుంది" అన్నాడు చంద్రన్.

"నాకేం అభ్యంతరం లేదుసార్" అన్నది చిట్టి.

"గుడ్ అలా ఉండాలి. రెండు సినిమాలు బాగా పోతే మన కథా నాయికలు అందరిని డామినేట్ చేస్తారు. ఇలా వుంటే ప్రేక్షకుల సానుభూతి పోతుందని, తనకు ప్రాముఖ్యత ఉండదనీ...."

"నో....నో....అలాంటి అభ్యంతరాలు ఏం లేవు."

"థాంక్యూ. వస్తాను, మిసెస్ సురకంటి షాపింగ్ వెళ్ళాలంది. మీ అంగీకారం డైరెక్టర్‌గారితో చెప్పి వెడతాను" అతను లేచి వెళ్ళిపోయాడు.

"ఇంత బాహాటంగా ఆవిడను గూర్చి మాట్లాడుతాడేం?" చిట్టి ఆశ్చర్యపోయింది. ఇలాంటివారు వేదిక లెక్కితే మాట్లాడేది భారత స్త్రీని గూర్చే. రాయ్‌ది ఒక్క పిక్చర్ విడుదలయింది. ఆయన డైరెక్షన్ గొప్పగా లేకపోయినా, రెండు మూడు సెక్సీ డాన్సు లుండటం మూలాన సినిమా బాగానే పోయింది. అతనికో ఆత్మవిశ్వాసం ఏర్పడింది. తను పెద్ద డైరెక్టర్ల లిస్టులో చేరిపోయానని భావిస్తాడు. ఈ మధ్య త్రాగుడు యెక్కువయింది. అతన్ని తను ప్రయివేటు గదిలో వదిలి బయటికి వచ్చేసింది. హాల్లో సభాపతి కూర్చున్నాడు.

"ఏమిటి బావా, ఇలా వచ్చేవు?" నవ్వుతూ అతని ఎదురుగా కూర్చుంది.

"చిట్టీ! ఎంత మారిపోయినా నా మరదలివేనే...."

"కాదని యెవరన్నారు?"

"ఇంటిమీద వచ్చే అద్దె మీ అక్క తిండికే సరిపోదు చిట్టీ" అన్నాడు దీనంగా.

"ఇంకేదయినా పని చేసుకో. ఈ విషయాలన్నీ నాకు చెప్పటం దేనికి?" అన్నది విసుగ్గా.

"చిట్టీ ఒక్కసారి నీ స్థితి ..."

"బావా! పదే, పదే గుర్తుచేయాల్సిన పని లేదు. నువ్వు నన్ను రంగుల వలలో బంధించినందుకే ఆ ఇల్లు కొనిచ్చాను. ఉపవాసాలు చెయ్యకూడదనే అద్దెలు వచ్చే ఏర్పాటు చేశాను."



"నీకు విశ్వాసము లేదే...."

"బావా! ఈ ఊర్లోనే అందమైన అమ్మాయిలు చాలామంది ఉన్నారు. వారిని తీసుకువచ్చి నటీమణిని చేయరాదు." అన్నది అసహనంగా.

"నీలో టాలెంట్ ఉంది. ఒక వంద రూపాయలు ఇవ్వు మళ్ళీ నీ జోలికి రాను"

"జయం...." ఆమె సెక్రెటరీని పిలిచి వంద రూపాయలు యిప్పించింది.

"థ్యాంక్యూ డియర్...." సభాపతి వెళ్ళిపోయాడు.

"మేడమ్! మీ కోసం విజిటర్స్ ఉన్నారు. తిరుపతి వచ్చారట. అలాగే చూసిపోదామని...."

"వస్తున్నాను పద...." బయటి గదిలోకి వచ్చింది. ఇరవై మంది దాకా ఉన్నారు. వారితో పది నిమిషాలు మాట్లాడి డ్రింక్సు ఇచ్చి పంపివేసింది. వాళ్ళు మంచివారిలా ఉన్నారు. పిచ్చి ప్రశ్నలు వెయ్యలేదు అనుకుంది. షూటింగ్ టైమ్ గుర్తు చేసింది జయ. స్టూడియో కారు రానే వచ్చింది. కారు దగ్గిర కొచ్చేసరికి శివరాజు కనిపించాడు.

"నమస్తే! ఏమిటిలా వచ్చారు?" అన్నది నవ్వుతూ. అతను యెందుకు వస్తాడో ఆమెకు తెలుసు. డబ్బు అవసరం అయినప్పుడల్లా వస్తాడు. అతను సభాపతిలాగే నేను లేకపోతే నీగతి ఏమిటని అడుగుతాడు? వారు తనకు చేసిందానికి పది రెట్లు సహాయం చేసింది.

"ఏం లేదు. అత్యవసరంగా వెడుతున్నట్టున్నారు. మళ్ళీ వస్తాను" అతను పోబోయాడు.

"ఫరవాలేదు చెప్పండి. ఇంకో అయిదు నిమిషాలు ఆలస్యం అయినా ఫరవాలేదు" అన్నది.

"ఎంత చేసినా చేతికి, మూతికే అన్నట్టుంది నా బ్రతుకు. యెవరయినా సహాయం ఎల్లకాలం చేస్తారా! నాకో చిన్న సహాయం చెయ్యి చెల్లెమ్మా" అతని కళ్ళల్లో ఆశ, ఆవేదన స్పష్టంగా కనిపించాయి.

"త్వరగా చెప్పండి ఏం చెయ్యాలో?"

"మా పెద్దబ్బాయి బాబు ఉన్నాడు. వాడికి చిన్న వేషం ఏదయినా ప్పించండి. వాడు కథానాయకుడు కావాలనేలేదు. ఏదో వాడి పొట్ట వాడు షించుకుంటే చాలు" అన్నాడు.

"మీకు నిర్మాతలు అంతా తెలుసుకదా!"

"తెలుసమ్మా. మాలాంటి డబ్బులేని వారిమాట ఎవరు వింటారు?"

"సరే ప్రయత్నం చేస్తాను" అన్నది కార్లో కూర్చుని. కారు గింది. అతను ఇంకా అక్కడే నిల్చున్నాడు. చిట్టి స్టూడియోకు వెడు నే మేకప్పు గదివైపు పోబోయింది.

"రాణిగారూ! ఈ పూట షూటింగ్ కేన్సిలయింది." దూరాన ర్చుని కిళ్లీ నములుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ కేక [illegible]డు. వెనుతిరిగి ల్లోకి వెళ్ళింది సందడి లేదు. బయటినుండి దర్శకుడు వచ్చాడు.

సారీ మీకు కారు పంపాక షణ్ముఖం ఫోను చేశాడు. తన కాలు ప్పని ...." విసుగ్గా చెప్పాడు.

"ఈ రోజు కాలు నొప్పి. ఏ రోజు షూటింగ్‌కు సరిగ్గా వచ్చాడు ర్?!" అసిస్టెంటు అడిగాడు.

"అవును సార్ అతని పోర్షన్ చిన్నదేకదా! ఎవరికయినా జూని యర్ ఆర్టిస్టులకు అవకాశం ఇవ్వకూడదూ"

"ఇవ్వాలనే ఉంటుంది రాణీ, కాని వాళ్ళకు ట్రైనింగ్ ఇవ్వలేక వాలి" అన్నాడు దర్శకుడు.

"అవును....కాస్త శ్రమ అయినా కొత్తవారికి అవకాశం ఇచ్చా న్న తృప్తి మిగులుతుంది" అన్నది

"అదేమిటి, ఎవరయినా బంధువుల అబ్బాయి ఉన్నాడేమిటి?"

"బంధువులబ్బాయికాదు. మాకు తెలిసిన వారు" శివరాజు ఉదంతం ప్పింది.

"ఇంకో సినిమాలో చూద్దాంలెండి" అన్నాడు. దర్శకుడు వెళ్ళి యాడు. తనూ వెళ్ళటానికి కారు దగ్గరకు వచ్చింది.

"నేను ఉడ్‌లాండ్స్‌లో దిగి వెళ్ళిపోతాను. మీ కేమయినా అభ్యంత మా రాణీ?".



"రండి. కారంతా నాకు అక్కరలేదుకదా" అన్నది.

"నిజంగా మీకు ఎవరికయినా అవకాశం ఇప్పించాలని ఉంటే పద్ధతి ఇది కాదు రాణి. శాసించాలి. కంట్రాక్ట్‌కి ముందే. ఎవడి కోసం బుక్ చేస్తారు? మీకు డిమాండ్ ఉన్నది" అని చెప్పాడు. ఇతర్ల కథానాయికలను గూర్చి యెంత నీచంగా మాట్లాడుకుంటారో తాను ఎరగనిది కాదు!

"ఫలానాగా.... అది మద్రాసు వచ్చినప్పుడు రెండో చీర గతిలేదు. ఇప్పుడు ఏమాత్రం చవక చీరలు కొన్నా పెంట చీరలు అంటుంది" అని ఒక నిర్మాత అంటాడు.

"ఉష్! రాణిగారిముందు అనకండి. ఇప్పుడు ఆమె సాదా, సీదాగా ఉంది. అవన్నీ నేర్చుకోగలదు" ఇంకొకర్తు అన్నారు. తనకు అలాంటి మాటలు వడటం ఇష్టంలేదు. ఆ తరువాత తానవరన్నా అనుకుంటే అది వాళ్ళకు సంస్కారమే అవుతుంది.

అసిస్టెంట్ డైరెక్టర్ దిగిపోయాడు. రాణి దృష్టి యెదురుగా ఉన్న హోటల్‌వైపు పోయింది.

"డ్రైవర్!....అదుగో....ఆ కనిపించే తెల్ల ప్యాంటు అబ్బాయిని పిలు...." అన్నది. డ్రైవర్ వెళ్లి తిరిగి వచ్చాడు. అతను లేచి లోపలికి వెళ్ళాడు.

"అతనికి మీతో మాటలు ఏం లేవంటనే ..." అన్నాడు.

క్రాంతికుమార్‌కి తనంటే అంత అసహ్యమా! ఆమె దిగి హోటల్‌కు వెడదాం అనుకుంది. అదంత పరువుగల పని కాదని ఊరుకుంది.

ఇంటికి వచ్చేసరికి హైద్రాబాద్ నుంచి వచ్చిన విజిటర్స్ ఉన్నారు. ఆ రోజు చికాకుగా ఉంది. నటించాలి. ఏ మాత్రం చికాకు కనబరిచినా అది ప్రమాదం అవుతుంది. ముఖానికి చిరునవ్వు పులుముకుని వెళ్లి వాళ్ళకు నమస్కరించింది. వచ్చిన వారంతా చిన్న వయసువారే.

"ఏమండీ రాణీగారూ మీరు బీద కుటుంబంలోంచి వచ్చారట కదా నిజమేనా?"

"నేరమా?" అని అడుగబోయి నాలుక కరుచుకుంది. సమాధానంగా చిరునవ్వు నవ్వింది.

"మీరు ప్రఖ్యాత కథానాయకుడు మధుగార్ని ప్రేమించారట కదా!" ంకొకరు అడిగారు.

"ఈ ఫీల్డులో రూమర్స్ చాలా వస్తుంటాయి. అన్నింటిని నమ్మ ాడదు" అన్నది.

"అది రూమరేనంటారా!"

"ఊరోక్కు! రూమర్ కాకపోతే వారు మధుగార్నే వివాహము చేసు ానేవారు." వారిలోనే ఒక యువతి జవాబు చెప్పింది.

రక రకాల ప్రశ్నలు వేశారు. ఆ తరువాత కూల్ డ్రింక్స్ ఇప్పించి ంపించివేసింది. ఆమె మనసంతా అల్లకల్లోలంగా ఉంది. ఎందుకీ డబ్బు పేరు? తన కోరికలు అతి చిన్నవికూడా తీరవు, అని నిరాశగా కూర్చుండి ోయింది రేడియో గ్రామ్ ముందు.

# 16

ఉదయం లేచి, తెలుగు పేపర్ చూస్తుండగా, నిమ్మరసం తీసుకుని వచ్చింది అన్నమ్మ.

"మీరు తెచ్చారేం?"

"తప్పేముందమ్మా? నా పిల్లలలో పిల్లలాంటిదానవు. నీ చెవిలో ఓ సంగతి వేద్దామని"

"చెప్పండి" అన్నది, నిమ్మరసం త్రాగి గ్లాసు బల్లమీద పెడుతూ.

"రాధకు. దుర్గకు మంచి సంబంధాలున్నాయట. అన్నయ్య వచ్చాడు" అన్నది.

"మరి రాయ్‌తో అన్నారా?"



"చూడమ్మా, నాకు చెల్లివయినా, నా పిల్లలకు తల్లివయినా నువ్వే. ఆయనతో నాకేం సంబంధం లేదు" కంట నీరు పెట్టుకుందావిడ. చిట్టి కరిగిపోయింది. భర్త నిరాదరించిన స్త్రీలకు ప్రతినిధిగా నిల్చిందేమో అన్నమ్మ" అనుకుంది.

"సరే చూడమనండి" అన్నది.

"కట్నం కాస్త ఎక్కువ...." ఆగిపోయింది.

"పరవాలేదు. ఇద్దాం. వారు ప్రతిసారి మీ నుంచి సాయం ఆశించ కుండా ఉంటే చాలు" అన్నది. మహా అయితే పది వేలు అంతేకదా, తనకో తృప్తి అయినా మిగులుతుంది అనుకుంది.

సాయంత్రం రాయ్ వచ్చాడు. అతను రెండో సినిమా డైరెక్ట్ చేస్తు న్నాడు. తీరుబడి చాలా తక్కువ. "రాణీ.... మిసెస్ సురకంటి పుట్టిన రోజు పండుగ. త్వరగా తెముులు" అన్నాడు. రావాలనే ఆవిడ ఉదయం ఫోన్ చేసింది పసిపాపల్లా యిప్పుడేం బర్త్‌డేలు! నవ్వుకుంది.

వాళ్ళింట్లో రెండు కుటుంబాలు తప్ప. యెవరూ కనిపించలేదు. చంద్రన్ ఖరీదైన బహుమతి తెచ్చాడు.

"అతిథులు ఇంతేనా?" చిట్టి అడిగింది రాయ్‌ని.

అంతే. మరి. చాలా మంది వస్తే అసలు సంగతి బయటపడదూ? చంద్రన్ పని లేని వేళంతా ఇక్కడే ఉంటాడు" అన్నాడు రహస్యంగా.

వ్హాట్ మీన్: ఇంటి దగ్గర గుసగుసలు సరిపోలేదా! కమాన్ స్వీట్! లెట్ అజ్ డాన్స్...." ఓ ఇంగ్లీష్ రికార్డు వేశాడు. దానికి అనుగుణంగా స్టెప్స్ వేస్తూ చిట్టికి దగ్గరగా వచ్చాడు చంద్రన్.

"నాకీ రోజు చేయాలని లేదండి." అన్నది కంగారుగా.

"వెళ్ల రాణీ! వాడిని ఫూల్‌ని చేయాలి" నెమ్మదిగా గొణుగుతూ రాణిని లేపదీశాడు రాయ్. రాణి వెళ్లి అతనితో డాన్స్ మొదలుపెట్టింది.

"ఆ ముష్టి వెధవని వదిలేయి స్వీట్.... నేను నీకు తాజమహల్ కట్టి స్తాను" అన్నాడు ముద్దు ముద్దుగా. మిసెస్ సురకంటి యెంతో మర్యాదగా మరో కుటుంబంతో తను పడిన సాధక బాధకాలు చెబుతోంది.

"ఈ రాయ్‌గాడితో జాగ్రత్త. వాడి పెళ్ళాం నిజమైన నటకురాలు." చంద్రన్ హెచ్చరించాడు. అరగంట తరువాత తలనొప్పి సాకుతో బయట బడింది. ఆమె మనసంతా అల్లకల్లోలంగా ఉంది. రోజూ మేడమీదికి వెళ్ళే మనిషి. ఈ రోజు సరాసరి తల్లి గదిలోకి వెళ్ళింది. తండ్రి రామాయణం చదువుకుంటున్నాడు.

అతని కంఠం చాలా గంభీరంగా, స్పష్టంగా ఉంది.

"నాన్నా! అర్థం తెలుసా?" అని అడిగితే ఆ శ్లోకానికి అర్థం చెప్పాడు. ఎందుకో చిట్టి మనసు కుదుటపడింది. తను చూసిన గదియ చాలా మంచిది. అన్నమ్మపై జాలేగాని కోపం రావటంలేదు.

"చిట్టీ! చాలా రాత్రయింది కదమ్మా పడుకో" అచ్చయ్య కూతురి తల నిమిరాడు.

"నిద్ర రావటంలేదు నాన్నా. ఈ పూట అమ్మ దగ్గర పడుకుంటాను" తల్లి మంచంపై చోటు చేసుకుంది.

సుబ్బాయమ్మ కూతురి తల నిమురుతూ ఉండిపోయింది.

"అమ్మా! అన్నమ్మ ఏమయినా అంటుందా?"

"తన దురదృష్టాన్ని నిందించుకోవటం తప్ప. మరేం అనదమ్మా నా ముందు" అన్నది సుబ్బాయమ్మ. చంద్రన్ అన్నమాట చెప్పాలా, వద్దా అని చాలాసేపు ఆలోచించి చెప్పలేకపోయింది. అలసి ఉండటంవల్ల నిద్రపోయింది.

తాంబూలాలు పుచ్చుకునే రోజు గుడ్లు వెళ్ళబెట్టింది చిట్టి. రాధకు డెబ్భైవేలు, దుర్గకు లక్ష రూపాయలట కట్నం.

"రాయ్....ఏమిటిది?" ప్రక్కకు పిలిచి అడిగింది.

"బాపుంది నన్ను అడుగుతావేం? నువ్వే కొంత యెక్కువయినా ఫరవాలేదు. మనకు చేయి చాపని సంబంధం చూడమన్నావట."

"పదివేలో, పదిహేనో అనుకున్నాను."

ఆమె మాట పూర్తికాకముందే అన్నమ్మ అన్న వచ్చాడు అక్కడికి.



"చెల్లెమ్మా! నీ సంపాదన పెద్దదేగాని, ఆలోచన యెంత చిన్నదమ్మా. ఆఫీసులలో ప్యూన్లకు పదివేల కట్నం ఇస్తున్నారు డబ్బు విలువ పడిపోయింది" అన్నాడు.

"అది కాదండి...."

"నువ్వేం మాట్లాడకమ్మా నీ హోదాకు తగ్గటు నేను మాట్లాడాను. నీకు ఇష్టం లేకపోతే పోనివ్వు" అన్నాడు. ఆ హోదా అనే మాటతో కట్టి కాడు. చిట్టి మాట్లాడక తలాడించేసింది.

వివాహాలు అయి దుర్గ, రాధ వెళ్ళిపోయేనాటికి చిట్టికి మిగిలింది ఇల్లు, కారు, కొద్దిపాటి నగలు మాత్రమే. చిట్టి చాలా సున్నితంగా ఆలోచిస్తుంది. రాయ్‌ను పెళ్ళి చేసుకున్నదానికి ప్రాయశ్చిత్తంగా అతని పిల్లలకు మేలు చేశాను అనుకుంది.

కొద్ది రోజులకే ఆమెకు అన్నమ్మ వాళ్ళను యెలా వదిలించుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. దినానికి అయిదారు మంది అతిథులు. ఆమె పుట్టింటివారు, కూతుళ్ళు అత్తగార్లు, అల్లుళ్ళు. కాదనటానికి వీలులేని పరిస్థితి. అదే సమయములో రాయ్ తన కొత్త సినిమా ప్రారంభించాడు నిర్మాత దర్శకుడు తనే. కథానాయిక రాణి. కథానాయకుడుగా మధు అంగీకరించాడు. అతను తన సంపాదన ఒక్క పైసా ఖర్చు పెట్టడు. సామాన్ల లిస్టు తెచ్చింది జయం. ఆమె జీతం కూడా ఇవ్వలేదు.

"మేడమ్! కొట్లో రెండు వేలుదాకా బాకీ ఉన్నాము. అంటే ఇక ఇవ్వరేమోనన్న భయం ప్రకటించింది. చర, చరా రాయ్ గదిలోకి వెళ్ళింది. అతను నిశ్చింతగా త్రాగుతున్నాడు. చేతిలో గ్లాసు లాక్కుంది.

"రాణీ! ఏమిటి కోపంగా ఉన్నావు!"

"ఈ ఇంటి సంగతి నీకేం పట్టదా?" పరిస్థితి వివరించింది.

"పూర్ రాణి. నేను యెప్పుడో చెప్పాను గెటవుట్ అంటే పోయేదానికి, లేనిపోని తద్దినం కొని తెచ్చుకున్నావు. వారితో వేరయితే తప్ప ఆ బెడద తప్పదు."

"వేరయినా వారికేదో ఇవ్వాలి కదా?"

"ఏదో ఇచ్చి శాశ్వతంగా వదిలించుకోవాలి" అన్నాడు.

"అదెలా?"

"నువ్వు నిశ్చింతగా ఉండు డియర్. నీ కష్టం నాది కాదా! ఏదో ఆలోచిస్తాను. ఇదిగో ఈ డబ్బు నీ ఖర్చులకు ఉంచు" వెయ్యి రూపాయలు ఇచ్చాడు. అతనివైపు కృతజ్ఞతాపూర్వకంగా చూసింది. సామాను తెప్పించి, జయకి ఓ నాలుగువందల రూపాయలు ఇచ్చింది. స్టూడియోకు బయలుదేరుతుండగా సభాపతి వచ్చాడు. తన దగ్గిర ఒక్క పైసాలేదని కచ్చితంగా చెప్పింది.

"చిట్టీ! నీ పరిస్థితి మెరుగుకాగానే మమ్మల్ని హీనంగా చూడటం భావ్యం కాదు."

"నా పరిస్థితి మెరుగు కావడానికి మీరు చేసిన సాయం ఒక వంత యితే. నేను పదివంతులు చేశాను, ప్రతిసారి బ్లాక్‌మేల్ చెయ్యవద్దని అభ్యసాంగా చెబుతున్నాను. కోపంగా చూసింది.

"ఛీ....ఛీ... విశ్వాసంలేని సన్యాసులు. ధూ వీళ్ళది ఓ బ్రతుకేనా! పది వంతులు చేసిందట ...ఉంచుకున్న మొగుడికోసం, లక్షలు ఖర్చుపెడుతుందట...."

"గెటవుట్ ... " కోపంగా అరిచింది. అప్పటికే పనివారంతా చేరి తమాషా చూడసాగేరు. అందరినీ అదిలించింది. ఆమెకు యెక్కడలేని విసుగు కలిగింది. అసలు ఎవరినీ ఇంటి ఛాయలకు రానివ్వకూడదని నిర్ణయం చేసుకుంది. సాయంత్రం దమయంతి వచ్చి పోట్లాడిపోయింది. ఫ్యాన్ మేల్ చదువుతుంటే నవ్వు వచ్చింది. ఉత్తరాలు రాసేవారిలో సగంమందికి ఒకటే ఆశ తను నటీమణి కావాలని. జీవితం అంటే సినిమా తారలదేనని వారి భావన.

"రాణిగారూ! నేను అందంగా ఉంటాను డాన్స్ చేయగలను. పాట వచ్చు. కాలేజీ డ్రామాల్లో పాల్గొన్నాను మీరు అవకాశ మిప్పిస్తే. మీరు రమ్మన్నప్పుడు మద్రాసు వస్తాను. తప్పక సాయం చెయ్యండి."

"రాణీ! నా పేరు లక్ష్మి. యెవరూ ఆ పేరుతో పిలవరు. సినిమా తార రాణి. రాణి అంటారు. మీరు నాకీ సాయం చేయాలి. నాకు తారను కావాలని వుంది. మొదటి సినిమాకు డబ్బులేకపోయినా ఫరవాలేదు."



"రాణీ! మిమ్మల్ని అక్కా, అని పిలిస్తే కోపం వస్తుందా ఈ చెల్లెలు ఎవరని? నేను జూనియర్ రాణిని...."

"రాణిగారికి నమస్కారం. నేను అందమైన యువకుడిని. మొదటి సారి తెరమీద చూసే మిమ్మల్ని ప్రేమించాను."

"రాణీ! ఫలానా సినిమాలో మీరు నటనకు భాష్యం చెప్పారు. నా ఆరాధ్య నటీమణులు...." దాదాపు ఇలాంటి ఉత్తరాలే. రాణికిప్పుడు ఈ జీవితం అంటేనే విసుగు పుడుతోంది. ఇదో రంగుల వల. దూరాన ఉన్న వారికో అందమైన స్వప్నం. రంగుల కల. స్వేచ్ఛగా ఏ పని చెయ్యటానికి లేదు.

రెండు రోజుల తరువాత రాయ్ చెప్పింది విని ప్రాన్పడిపోయింది.

"రాయ్...." ఆశ్చర్యంగా చూసింది.

"ఇంతకంటే చవకలో వీళ్ళను వదిలించుకునే మార్గం లేదు. రాణి మళ్ళీ సునీతి పెళ్ళికి లక్ష. అబ్బాయి చదువు, అల్లుళ్ళకు లాంఛనాలు, రోజూ భోజనాలు."

"అదీ నిజమే."

"అందుకే మొదటే వారిని వదిలేయమన్నాను." నిర్విచారంగా చెప్పాడు రాయ్. అతని సలహామేరకు. తను ఉంటున్న ఇల్లు అన్నమ్మ పేరున రాసి తనకు వాళ్ళకు యెలాంటి సంబంధం లేదని, కాగితం రాయించుకున్నాడు రాయ్. మళ్ళీ బస రాయ్ కొన్న చిన్న ఇంట్లోకి మారింది. అనుకోకుండా తల్లి, తండ్రితో కూడా దూరం అయింది. ఆమె అన్న ప్రభాకర్ పూనమల్లిలో హోటల్ పెట్టాడట. బయటవారు వస్తువులు కాజేస్తున్నారని, అచ్చయ్యను పిలిచాడు. అచ్చయ్య దానికి సంతోషించాడు. భార్యతో అతను వెళ్ళి ప్రభాకర్ ఇంట్లో ఉంటున్నాడు. వ్యాపార దక్షతగలవాడు. వ్యాపారం బాగానే సాగుతోంది.

# 17

రాణిని తన పిక్చర్ పూర్తి అయ్యేవరకు మరో నిర్మాతకి కాల్‌షీట్లు ఇవ్వకూడదని గోలపెట్టాడు రాయ్. అతను చెప్పింది వింటే ఒక్కొక్కసారి పదిపైసలకు కటకటలాడి పోవల్సివస్తుంది. ఏం మా డినా నిర్లక్ష్యంగా ఉంటుంది ధోరణి.

"రాయ్! నీకు ఎన్ని గంటలు పనిచేయాలో చెప్పు. ఎడిటర్ రామంగారు తీసే సినిమాలో వేషం ఇస్తామంటున్నారు"

"వాడువేషం ఇస్తాడుగాని డబ్బిస్తాడేమో అడిగావా?" కోపంగా వుంది ధోరణి.

"నా సందేహం గ్రహించినట్టే. అంతా మొదటే ఇస్తానన్నాడు. అతను మొత్తం ఇస్తేనే కంట్రాక్ట్ రాద్దాం."

"ఎలాగో ఏడ్వు" విసుక్కున్నాడు.

"అదేమిటి అంత దురుసుగా మాట్లాడుతావు?" విసుక్కుని వెళ్ళిపోయింది. ఆ సాయంత్రమే రామం దగ్గర డబ్బు తీసుకుని బ్యాంక్‌లో వేసింది, కంట్రాక్ట్‌పై సంతకం పెట్టింది.

"రాణీ! డబ్బేది?"

"బ్యాంక్‌లో ఉంది."

"నాకు చెప్పకుండా బ్యాంక్‌లో వేశావేం?"

"నాకు చెప్పకుండా నువ్వుచాలా పనులు చేస్తున్నావు" అన్నది తీక్షణంగా చూస్తూ. అతను కలవరపడ్డాడు.

"ఓ.... అన్నమ్మ దగ్గరకు వెళ్ళాననే కదూ నీ కోపం! నీ మూలంగా వెళ్ళాల్సి వచ్చింది. నీవు చాలా మంచిదానివని, నేనే వాళ్ళను నిర్లక్ష్యం



చేశానని అందరితో వాపోతున్నారు. అల్లుళ్ళతో నిరోధం ఎందుకని ఒకసారి వెళ్ళివచ్చాను."

"వెళ్ళవద్దని ఎవరు అనలేదు. రంగధామ్‌గారు తన సినిమాలో కథానాయిక వేషంకోసం అడిగితే నన్ను అడగకుండా కాదని ఎందుకన్నావు?"

"కారణం ఉందే...."

"ఏమిటో ఆ కారణం సెలవీయండి?" కోపంగా అడిగింది.

"నువ్వు మంచిగా వున్నప్పుడు చెబుతాను." అతను వెళ్ళిపోయాడు. నిజానికి అతను భార్యా బిడ్డల దగ్గరకు వెడుతున్నాడని తనకు తెలియదు. అనుకోకుండా బయటపడింది. క్రింది పెదవి కొరుక్కుంది రాణి కోపం అణచుకోవడానికి.

"మేడమ్ మనం రాజారావుగారి అమ్మాయి పెళ్ళికి వెళ్ళాలి." జయం గుర్తు చేసింది. రాజారావు సంగీత దర్శకుడు. వారి పెద్దమ్మాయి పెళ్ళి. తయారయి వెళ్ళింది. పెళ్ళి తంతు ముగియగానే వెడతానని లేచింది.

"భోజనాలకు సమయం అయింది" రాజారావు వచ్చి ఉండమని ప్రాధేయపడ్డాడు.

"అవతల బోలెడు పని ఉంది. భోజనానిదేం? మరోసారి వస్తాంలెండి" అన్నది. నిజానికి పనేం లేదు. ముచ్చటగా జరుగుతున్న వివాహపు తంతు చూడాలని వుంది. కాని మొదటి పాఠం ఇండస్ట్రీలో నేర్చుకున్నది బిజీ అవటం. జయం రావటానికి ఇష్టపడటం లేదు. ఎవరో స్నేహితురాండ్రు కలిసినట్టున్నారు. ఆమెను తరువాత రమ్మని కారుదగ్గరకు వచ్చింది. క్రాంతికుమార్ నిలబడి ఎవరితోనో మాట్లాడుతున్నాడు. డ్రైవర్ని పంపితే వస్తాడో, రాడోనని తనే వెళ్ళింది.

"హల్లో కుమార్‌గారూ!"

"హల్లో!" వెనక్కు తిరిగి అతను తెల్లబోయినట్టు క్షణం చూసి, మరుక్షణమే సంభాళించుకున్నాడు.

"బావున్నారా?" అతనే ప్రశ్నించాడు. ముఖంలో మొదటి పసితనము, అమాయకతకు బదులు, గాంభీర్యం కనిపిస్తోంది.

"చాలా బావున్నాను. ఒక్కసారి వస్తారా మిమ్మల్ని ఒక్క విషయం అడగాలి" అన్నది.

"పదండి నేనుకూడా మిమ్మల్ని అడగాలి" ఆమె వెనకాలే వెళ్ళాడు. ఇద్దరూ బ్యాక్ సీట్లో కూర్చోగానే కారు కదిలింది.

ఇంటికి రాగానే టీ తెప్పించింది. ఇద్దరూ మౌనంగా టీ త్రాగారు.

"ఇప్పుడు చెప్పండి, మైసూర్‌కు వస్తానని వెళ్ళారు. మళ్ళీ ముఖం చూపలేదు" అడిగింది.

"నేను రాలేని కారణాలు వివరిస్తూ, కొత్త అడ్రసు ఇస్తూ ఉత్తరం రాశాను."

"నాకా? యెక్కడికి?"

"మీకే. మీరుంటున్న హోటల్‌కి అదొక్కటేకాదు. ఆ తరువాత కూడా యెన్నో రాసి విసిగి వూరుకున్నాను. నేను బాగయి, మద్రాసు రాగానే పిడుగులాంటి వార్త తెలిసింది. మీరు.... మీరు పెళ్ళి చేసుకున్నారని...."

"క్రాంతీ!" ఆమె ముఖం నల్లబడింది. కళ్ళముందు మసక మసకగా యెన్నో దృశ్యాలు కదలిపోయాయి.

"నన్ను నమ్ము క్రాంతీ! నాకు ఒక్క ఉత్తరం అందలేదు." గొంతు కీచుమంది. క్రాంతికుమార్ సినిమా హీరో కాడు అనవసరంగా అపార్థం చేసుకోవడానికి. ఆమె కళ్ళలోకి చూశాడు. ఆమె నిజమే చెబుతుందని నమ్మాడు. తరువాత మెల్లగా తను ఏ పరిస్థితులలో రాయ్‌ను పెళ్ళాడిందో చెప్పింది.

"ఉత్తరాలు రాయ్ అందకుండా చేసి ఉంటాడు" అన్నది సాలోచనగా.

"మరి హోటల్‌కు రాసిన ఉత్తరం?"

"అది మా అక్కయ్య ప్రసాదం అయివుంటుంది. వీటి వెనుక నా దురదృష్టం కూడా ఉందేమో" అన్నది నీరు నిండిన కళ్ళతో.

"ఏమో! ఆ సమయానికి జబ్బు చేయటం, ఊరు వెళ్ళటం, దురదృష్టమే. నిజంగా రాణీ. నేను పడ్డ ఆవేదనా అంతా, ఇంతా కాదు.



విజయవాడలో హోటల్లో పట్టుకుని చెడా, మడా తిడదామనుకున్నాను. అది అంతమంచిపని కాదని గ్రహించాను."

"తిట్టాల్సింది."

"తిడితే నువ్వు పేరున్న సినిమా తారవు నేను? పోలీసులు పట్టుకుపోయి లాకప్పులో పడేస్తారు" అన్నాడు నవ్వుతూ.

"పోనీ క్రాంతి, నాకో మంచి స్నేహితుడున్నాడని తృప్తిపడతాను. నువ్వు రాణీ అని పిలిచినప్పుడే నామీద కోపంలేదని అర్థం అయింది" అన్నది. అలా అన్నప్పుడు ఆమె కళ్ళు నీటితో నిండినవి. ఆమెను దగ్గరగా తీసుకుని కళ్ళు ఒత్తి వివాహితురాలయినా పరవాలేదు రాణీ. అనాలనిపించింది. అనలేకపోయాడు. అలా వారు మాట్లాడుతుండగానే రాయ్ వచ్చాడు. అతన్ని చూడగానే నమస్కరించి వెళ్ళిపోయాడు క్రాంతికుమార్.

"ఈ బడుద్దాయి యెందుకు వచ్చినట్టు?"

"ఆ బడుద్దాయి రాసిన ఉత్తరాలు తమ రెందుకు దాచినట్టు?" అతనికంటే వెటకారం చేస్తూ అడిగింది.

"ఓహో! వ్యవహారం ముదురుతుందే!"

"నేనూ అదే అంటున్నాను. నా కొచ్చిన ఉత్తరాలు చించుతావు, నా కొచ్చిన ఆఫర్స్ నువ్వే నిరాకరిస్తావు...."

"భార్యపై భర్తకు సర్వ హక్కులున్నాయి."

"భరించే భర్తకు, పోషించే భర్తకు హక్కులున్నాయి. నీకుకాదు. నాకు క్రాంతి ఉత్తరాలు రాసింది నేను కుమారిగా ఉన్నప్పుడు."

"వాగక నేను చెప్పింది విను. ఆ బికారి వెధవను చేసుకుంటే హాయిగా ఈపాటికి ముగ్గుర్నో. నల్గురినో కని, నీదంటూ ఏం మిగలక...."

మధ్యలోనే త్రుంచేసిందామె. ఆమెకు కోపంగా ఉంది.

"నా దంటూ ఇప్పుడేం మిగిలిందని! ఆ పిల్లలు మిగిలినా ఆడుకోవటంతో ఈ బాధలన్నా మరిచిపోయేదాన్ని" అన్నది.

ఇద్దరికీ మాటా, మాటా పెరిగింది. నువ్వెంత అంటే, నువ్వెంత అనుకున్నారు. ఫలితంగా వారం రోజులు మాట్లాడుకోలేదు. రాయ్‌పై

ఎప్పుడు పెంచుకోనంత అసహ్యాన్ని పెంచుకుంది. అప్పుడు తనదంటూ మూడు లక్షల రూపాయలు. ఇల్లు ఉండేవి. ఇప్పుడేం ఉన్నాయి. ఆ డబ్బుతో హాయిగా బ్రతికేవారు. రాయ్ తనను పైకి తేవాలని కృషి చేయటం అబద్ధంకాదు దానికి ఫలితంగా తన జీవితాన్ని కోరటం అన్యాయం. నిద్ర పోయాక అతని తలపై ఏదయినా బరువయిన వస్తువు విసిరివేయాలన్నంత ఆవేశం వచ్చేది.

ఒకరోజు అతనే మాట్లాడించాడు. చంద్రన్‌గారి రెండవ సినిమాలో తనను కథానాయిక వేషం వెయ్యమని కోరాడట. అలా తిరిగి మాటలు కలిసినా ఇద్దరూ మునుపటిలా కాలేకపోయారు. అప్పుడప్పుడు క్రాంతికుమార్ రావటం అసలు మంటగా ఉంది రాయ్‌కి. అతని కోపతాపాలు లెక్క చెయ్యటంలేదు రాణి. ఆ రోజు పేపర్ చూస్తోంది. ఆ పేపర్లో సినిమా వార్తలు, వాటికి సంబంధించినవారి వార్తలు తప్ప ఏం ప్రకటించరు. ఒక దగ్గర ఆమె దృష్టి నిలిచిపోయింది. ప్రఖ్యాత నేపథ్య గాయకుని కుమారుడు చి॥ వరప్రసాద్‌కి విఖ్యాత నిర్మాత రాయ్‌గారి మూడవ కూతురు సునీతకి వివాహం చేయుటకు, వధువు ఇంట్లో నిశ్చయం జరిగింది. పరిశ్రమ లోని పలువురు వచ్చేసి, వియ్యంకులను అభినందించారు." అది అబద్ధం అనుకోటానికి వీలులేదు. నిజం అని నమ్మలేకపోతుంది. రాయ్ ఇలాంటి పని చేస్తాడేమో, తనను ఉడికించడానికి, కాని అన్నమ్మ, పిల్లలు ఎలా ఉన్నారు? మనసు కుత కుతలాడి పోతోంది. వారెవరని వారికి తన డబ్బూ ఇల్లూ ఇచ్చింది. ఇంట్లో వుంటే పిచ్చి లేస్తుందని తల్లి దగ్గరకు వెళ్ళింది. తండ్రి హోటల్లోనే కాలం గడుపుతాడు. అక్కడ ఓ అరగంట గడిపి. ఉండబట్టలేక రాయ్ సంగతి తల్లితో చెప్పింది.

"అనుబంధాలు తెగిపోతాయటే పిచ్చితల్లీ, మమ్మల్నే చూడు. ఒకనాడు పలుకరించని కొడుకు వచ్చి, "రా" అనగానే వచ్చాము. కొడుకు దగ్గర ఉంటే అదో గొప్ప తనమని మనవారు నూరిపోశారు ఉగ్గుపాలతో" అన్నది సుబ్బాయమ్మ వేదాంతిలా.

"అతను భార్య దగ్గరకు పోయినందుకు కాదమ్మా, నా బాధ. నాతో ఒక్కమాట చెబితేనేం?" అన్నది ఏడ్వబోయినట్లు.



"పోనీ, వాళ్ళు తేలిక బుద్ధే బయటపెట్టుకున్నారు. మళ్ళీ బహుమతులని. అవని బోలెడు ఖర్చులుండేవి" అని ఓదార్చింది. రాత్రి అక్కడ ఉండలేకపోయింది. చుట్టుపక్కలవారి కుతూహలం ఇంతా, అంతా కాదు. అందుకే వచ్చేసింది. ఆ విషయం తనకు కాసుగా రాయ్‌ను అడగదలచుకోలేదు. మెట్లెక్కి హాల్లోకివచ్చి 'అమ్మా' అని కేకవేసింది. హాల్లో అస్థిపంజరం ప్రత్యక్షం అయింది.

"ఎవ్వరమ్మా! తిరుడనా...." డ్రైవర్ వచ్చేసరికి గజగజ వణికి పోసాగింది. అతను లైటు వేశాడు. నవ్వుతూ సిగరెట్టు వెలిగించుకుంటున్నాడు సభాపతి.

"నువ్వా!" అన్నది కుదుటపడుతూ, అతని వదులు చొక్కావంక చూస్తూ.

నేనే సినీభామ. నాకు గిట్టుబాటు కాకపోతే ఇలాగే వొంచి నీ పని చెప్తాను" అన్నాడు. అతని రూపంలాగా భాషకూడా వికృతంగా ఉంది.

"బాబా."

"అహహా ...అలా దారికి రా. చిట్టీ! నువ్వు నన్ను మరిచిపోయిన క్షణం నీ గుండెల్లో నిద్రపోతాను గుర్తుంచుకో" అన్నాడు. రాణి చేతిలోని పర్సు తీసుకుని, దనువుగా అందులోని డబ్బు తీసుకుని వెళ్ళిపోయాడు. డ్రైవర్ అడ్డుపడబోయాడు. రాణి వారించింది.

జయం ఏదో షో చూస్తానని వెళ్ళింది. మద్రాసులో ఉన్నవారికి తెలుగు సినిమాల కరువు ఏ నిర్మాత వేసినా, సన్నిహితులకు, మిత్రులకు చూపిస్తారు. పనిమనిషి ఓ మూల నిద్రపోతోంది.

"జయం .... వచ్చేదాకా ఉండునా అమ్మా....?" డ్రైవర్ అడిగాడు. ఉండుమని అనేలోగానే కాంతికుమార్ వచ్చాడు. అతని చేతులలో ముఖందాచుకుని బావురుమంది.

# 18

"రాణీ!"

"ఊఁ ..."

"ఏమిటా నిర్లక్ష్యం! చంద్రన్‌గారిచ్చిన డబ్బేది?"

"దాచిపెట్టుకున్నాను రాయ్...."

"ఊఁ.... దాచిపెట్టావో ఆ పుండాకోర్ కుమార్ గాడికే ఇచ్చావో తెలియదా? వాడు పారిస్ వెడుతోంది నీ డబ్బుతోనే అని అందరు అను కుంటున్నారు తెలుసా?" రాయ్ హూంకరించాడు.

"ఒకప్పుడు నా డబ్బుతోనే పిల్లలకు పెళ్ళిళ్ళు చేశాడు రాయ్ అని అన్నారు."

"నీకు గర్వం బాగా బలిసింది. నువ్వు క్రాంతికుమార్‌తో తిరుగు తావో, వల్లకాట్లో రామయ్యతో తిరుగుతావో నా కనవసరం నీ పాతివ్రత్యంతో నాకేం ఒరిగిపోదు. డబ్బు మాత్రం నాకే ఇవ్వాలి...."

"ఎందుకో?"

"నా ఇంట్లో నా భార్యగా ఉంటున్నావు కాబట్టి.

"మిష్టర్ రాయ్ నీ సంగతి నాకు అనవసరం. నీ ఇంట్లో ఉండ వద్దంటే ఓ ఫ్లాటు తీసుకుని ఉంటాను. ఇకనుండి నా సంపాదనలో ఒక్క పైసా ఇవ్వను." అన్నది కచ్చితంగా. అప్పటికి రాయ్ మౌనం వహిం చాడు. అతనికి బాగా తెలుసు తన సంపాదనతో. ఇల్లు గడుపుతూ పెళ్ళి చేయటం కష్టం. ఇప్పటికే భార్య పోరు పెడుతోంది. చిన్నపిల్ల పెళ్ళి అయ్యేవరకు కాస్త ప్రేమగా ఉండాల్సిందని. ఆమెను ప్రసన్నం చేసు



కోవటం చాలా తేలిక అనుకుని, బయటికి వచ్చాడు. రాణి ఎక్కడాలేదు కారు లేదు. రాయ్ వెళ్ళి సీసా తీసుకున్నాడు.

రాణి ఏర్‌పోర్టుకి వెళ్ళింది. క్రాంతికుమార్ నలుగురు స్నేహితులు తప్ప ఎవరూలేరు. మరో అరగంటలో బొంబాయి వెళ్ళే ప్లేను బయలుదేరు తోంది. వారిముందు స్వేచ్ఛగా మాట్లాడలేకపోయారు. ఇద్దరికీ ఏమేమో చెప్పుకోవాలని ఉంది. ఇద్దరు బిడియపడుతున్నారు. "బొంబాయి వెళ్ళే ప్లేన్ నలభై నిమిషాలు ఆలస్యంగా బయలుదేరు"తుందని అనౌన్స్ చేశారు.

"మేం అలా వెళ్ళి వస్తాం...." స్నేహితులు వెళ్ళిపోయారు. అప్పుడు ఇద్దరూ ఒకరిని, ఒకరు చూసుకున్నారు. లాంజ్‌లో యెవరి గొడ వలో వారున్నారు. క్రాంతికుమార్ ఆమెకు దగ్గరగా జరిగాడు.

"రాణీ!"

"ఊఁ...." అన్నది చెప్పమన్నట్టు.

"రాణీ! నేను తిరిగి వచ్చేవరకు ఎలాగయినా ఉండు. తిరిగి రాగానే మనం భార్యా, భర్తలం...."

"క్రాంతీ!" ఆర్ద్రంగా అరిచింది.

"నిజం రాణీ! నాకు పవిత్రతపట్ల నమ్మకం వుంది. కాని పరిస్థితు లను అవగాహనం చేసుకునే శక్తికూడా ఉంది" అన్నాడు ఆమె చేతిని చేతి లోకి తీసుకుంటూ.

"క్రాంతీ! ఆ భావనే చాలు నాకు బ్రతకడానికి బలం యిస్తుంది." అన్నది కన్నీళ్లతో.

"ఛట్టు రాణీ! నువ్వు కన్నీరు కార్చవద్దు." అంతకంటే ఏం చెప్పాలో అతనికి తెలియలేదు.

"అతను నా యింట్లో ఉంటున్నావు. నా భార్య అన్నట్టు మాట్లాడు తున్నాడు. అవసరమయితే ఇల్లు ఖాళీ చెయ్యాల్సి వస్తుందేమో!"

"నీకు అవసరం అనుకుంటే నా పోర్షన్‌లో ఉండు రాణీ. ఫణిచక్ర వర్తి దగ్గర తాళాలుంటాయి."

"అతనెవరు?"

"నా స్నేహితుడులే. పాల ప్రాజెక్ట్‌లో పని."

"థాంక్స్...." అన్నది అతనేం మాట్లాడలేదు. ధనస్సులా వంగిన ఆమె కనుబొమ్మలవైపు. చేపల్లా కదిలాడే ఆమె కళ్ళవైపు చూశాడు.

"ఉత్తరాలు రాస్తావుకదూ."

"ఆ మాట చెప్పాలా? ప్రతి ఆదివారం నేను రాస్తాను. శుక్రవారం నీకు అందాలి. ఆలస్యం అయితే ఏదో గల్లంతు జరిగిందనుకో. వెంటనే నువ్వు ఉత్తరం రాయి అన్నాడు.

"మంచిది" అన్నది. అతను చూపుడువేలుతో గడ్డం రాసుకుంటూ ఆలోచనలో పడ్డాడు. పది నిమిషాలు మౌనంగా దొర్లాయి.

"ఏమిటి ఆలోచిస్తున్నావు క్రాంతి."

"రాణీ. డబ్బుతో సుఖం అంటారు. నిన్ను చూచాక అది అబద్ధం అనిపిస్తుంది" అన్నాడు.

"క్రాంతీ! సుఖం అన్న పదానికి సరైన నిర్వచనం లేదు. ఒక్క వ్యక్తి సుఖపడుతున్నామని గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పగలడా! లేదు సుఖంగా ఉండే వ్యక్తి ఆలోచించనివాడు అంటే పిచ్చివాడేమో."

"ఏమిటో మాట్లాడుతున్నావు. నిరాశ. నిస్పృహలు నీ దగ్గరకు రానీయకు రాణీ. ఇందాక నువ్వే అన్నావుగా సుఖానికి నిర్వచనం చెప్ప లేమని. అలాగే ప్రతి వ్యక్తికి సమస్యలుంటాయి. అవి జీవితంలో ఒక భాగం. వాటికి భయపడతారా? ఆప్యాయంగా ఆమె భుజాలు నిమిరాడు. భుజంమీద ఉన్న అతని చెయ్యిని తను చేత్తో ఎత్తి పట్టుకుంది.

క్రాంతీ! నిజంగా నన్ను వివాహం చేసుకుంటావా!" అన్నది.

"నిజం రాణీ! నా మాట నమ్ము" వాగ్దానం చేశాడు సమయం గడిచిందే తెలియలేదు. ప్లేన్ వచ్చిందని అనౌన్స్ చేయగానే ఇద్దరూ లేచారు. అతనులేచి పోతవగా ఆమె చేతిని ముద్దు పెట్టుకున్నాడు. "అరే మరిచే పోయాను... ఉండు." తొందరగా తన పర్స్ తీసి. తెల్లని మల్లెపూవులాంటి జేబురుమాళ్ళు. వాటిపై చిన్నపూలు కుట్టినవి తీసింది. పదిలంగా అతని బ్యాగ్ సర్దింది.

"రుమాళ్ళా!"



"అవును క్రాంతీ! ప్రతిక్షణం నన్ను గుర్తుకు తెచ్చుకోవాలి మీరు. ఇవయితే కూడా వుంటాయి."

"అదికాదు రాణీ! మా ఫ్రెండ్ అంటారు జేబురుమాళ్ళు స్నేహం చెడగొడతాయట" అన్నాడు.

"పోదురూ....నమ్మకాలు అంతే" అన్నది నవ్వుతూ.

అతను వెళ్ళిపోయాడు. అతను కనిపించేవరకు చేయి ఊపి, ఇంటికి వచ్చేసింది. అతని ఉత్తరం కొరకు యెదురు చూస్తుండగా రాయ్ న్యూస్ పేపర్లాంటిది తెచ్చి ఆమె ముఖాన విసిరినంత పని చేశాడు. అతనినంత విసుగ్గా చూసి అది విప్పింది. మొదటి పేజీలో హెడ్డింగు.

"ముసలి రాయ్‌తో విసిగిపోయిన రాణీ. వయసులో ఉన్న జర్నలిస్టుకోసం వల."

అతను విసిరినదానికన్నా బలంగా తను విసిరింది పేపర్ అతని పైకి.

"సంతోషంగా చదువుకో" అన్నది కసిగా.

"రాణీ! హద్దుమీరుతున్నావ్"

"నీ హద్దులో నీ వుండు చాలు." విసురుగా జవాబు ఇచ్చింది. ఆ రాత్రి తన పానకపూజ తరువాత రాయ్ రాణి తలుపులు తట్టాడు.

"మిస్టర్ రాయ్! నీకు అవసరానికో స్త్రీ కావాలనుకుంటే క్షమీ ఇంటికి వెళ్ళు. ఇకనుంచి నీతో నాకేం సంబంధంలేదు" అన్నది గట్టిగా.

"ఒక్కసారి తలుపు తియ్యి రాణీ" దబాదబా బాదుకున్నాడు. తీయకపోతే చుట్టుపక్కలవారికి వినిపిస్తుంది. కొందరు త్రాగితే పశుబలంతో ప్రవర్తిస్తారు. అతని బారినుండి తప్పించుకోవాలి. నెమ్మదిగా తలుపు తీసింది. ఆమె అంచనాకు విరుద్ధంగా అతను క్రింద కూర్చుని ఆమె కాళ్ళపై తల పెట్టాడు.

"రాణీ! నన్ను క్షమించు" బోరున ఏడ్చాడు.

"ఛ....ఏం పనిది? లే...." అతన్ని బలవంతంగా లేవదీసి మంచంపై కూర్చోబెట్టింది.

"రాణీ! నువ్వు కసిరికొడితే నేను బ్రతుకగలనా! నేను అనే మాటలు నీమేలు కోరి" అన్నాడు.

"మంచిదే రాయ్. నేను చాలా అలసిఉన్నాను. దయచేసి నన్ను పడుకోనియ్యి" అన్నది. అతను ఒకసారి ఆమెవంక చూచి నెమ్మదిగా లేచి వెళ్ళిపోయాడు. అతను వెళ్ళిపోగానే, తేలికగా నిట్టూర్చి తలుపు వేసుకుంది ఆ రాత్రంతా తీయని కలలతో గడిపింది.

ఆనాడు లేవగానే, చిరునవ్వుతో పలుకరించాడు రాయ్. ఎనిమిది గంటలకు యెవరి పనులమీద వారు వెళ్ళారు. మధ్యాహ్నం సెట్టు మారుస్తున్నారు విశ్రాంతి తీసుకుంటుంటె, మారుతి స్టూడియోలో" హడావుడిగా రాయ్ అసిస్టెంట్ డైరెక్టర్ వచ్చాడు. "రాణిగారూ" అని పక్కకు పిలిచాడు.

"రాయ్‌గారు చాలా ప్రమాదంలో ఇరుక్కున్నారు. స్నేహితుని డబ్బు అవసరానికి వాడుకున్నాడట. అతనిది గవర్నమెంటు డబ్బట. అతను జైలుకు వెళ్ళే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మీరే అతన్ని కాపాడాలి." బాస్ చెప్పింది తు. చ. తప్పకుండా అప్పగించాను. రాణీ క్షణం ఆలోచించింది.

"యెవడి కోసం కడతాను? ఇల్లు అమ్మి కట్టమను" విసురుగా అని పోబోయింది.

"మేడమ్ మీరు ఆలోచించాలి. అతను ప్రమాద స్థితిలో ఉన్నాడు. ఇల్లు అమ్మకంగాని, అద్దెకివ్వటంగాని ఇంత త్వరగా అయ్యే పనా?"

అప్పటికే అక్కడివారు గుసగుసలు ప్రారంభించారు.

"అతను చేసిన సాయం అప్పుడే మరచిపోయిందా?"

"అంతా-ఇంతే చెరువుదాటి తెప్ప తగలేసే రకాలు" అని మరొకరు. రాణీకి మండిపోతోంది. ఏమనలేకపోయింది. ఆ రోజు రాయ్ పిక్చర్‌లో కూడా తన పక్కవుంది. పని ముగించుకుని "రాకెట్ స్టూడియోకి వెళ్ళింది. ఓ మూల విచారంగా కూర్చున్నాడు రాయ్. అతని చుట్టూ ఉన్న జనం విచారం వ్యక్తపరుస్తూ, రకరకాలుగా అంటున్నారు. ఒక్కతననే కాదు మొత్తం స్త్రీ జాతినే అవమానపరుస్తున్నారు. చిట్టింకా వేదరక్తం,



అభిమానపర్చి గాయపరచాలని అలా చేస్తున్నారు అని ఆలోచించే పరిణతి ఆమెలో రాలేదు. ఈ డబ్బుతో రాయ్ పీడా వదుల్చుకోవాలనే డబ్బు తెచ్చి ఇచ్చింది.

"థాంక్స్ రాణీ! ఈ డబ్బు నాకు ఉత్తగానే వద్దు. తిరిగి ఇచ్చేస్తాను." అన్నాడు. అది ఒట్టి మాటని తెలుసు. నవ్వి ఊరుకుంది. ఈనాడు ఆమె దగ్గర తనదంటూ ఏంలేదు. మనిషికి ఏం లేకపోతే యెంత బలహీనంగా ఉంటారో తెలియదు. వున్నది వున్నదని పెద్దలు అన్నారు అది కొంత వరకు నిజమే. మానసికంగా బలంగా ఉంటారు. ఒంటరితనం, భయం పట్టుకున్నాయి చిట్టికి. రాయ్ ఎక్కువగా తన కుటుంబంతో ఉంటాడు. ఆమెకు చీకటిలో చిరుదీపంలా క్రాంతికుమార్ ఉత్తరాలే తోడు. మిణుకుమిణుకుమంటూన్న ఆశతో అతని రాకకోసం ఎదురు చూస్తోంది.

ఆ రోజు ఉదయం నుంచి రాత్రి యెనిమిది గంటలవరకు పని చేసింది. రెండూ పూర్తి అయిన చిత్రాలే. కొంత మిగిలిపోయిన పని ఉంటే అది పూర్తి చేసుకుంది ఇంటికి వచ్చి టీ త్రాగుతుంటే. అక్కడే నిద్ర వచ్చింది. జ్వరం వెళ్లిపోయింది. పనిమనిషి స్నానానికి నీళ్ళు పెట్టానని చెప్పింది స్నానానికి లేస్తూండగా డ్రైవర్ వచ్చాడు.

"అమ్మా! అయ్యగారు మిమ్మల్నిదా రమ్మందురు. మీకు ఫ్రెండుగా పనిచేయునే కమలం. ఊరు పోదురంట. పని పూర్తి కావాలంట ..."

"అయ్యగారితో చెప్పు నేను ఇప్పుడే వచ్చాను. ఈ పూట పని చేయలేనని. ఆవిడతో తియ్యాల్సిన షాట్స్ తరువాత ఎప్పుడయినా తీయాలని...." అతను వెళ్లిపోయి. మరో అరగంటలో వచ్చాడు.

"వీండా మండిపడుదురమ్మా—త్వరగా రండి."

పడుకోబోయేదల్లా వచ్చి కార్లో కూర్చుంది. డ్రైవర్ దిగమంటే బలవంతంగా కళ్ళు విప్పింది. హాయిగా నిద్రపోవాలనిపిస్తోంది. అలాగే పడుకుందామని ఉంది. ఆవులిస్తూ దిగింది. బ్రతుకుపై విపరీతమైన అసహ్యము పుట్టింది. "ఛీ హాయిగా పడుకోవడానికి లేదు అనుకుంది. సెట్‌లోకి వెళ్ళేసరికి రాయ్ మండిపడుతున్నాడు.

"ఏం రాణిగారూ, ఎన్ని పిలుపులు కావాలి?"

"ఇది షెడ్యూల్డా! ఉదయమునుండి పని చేసివస్తున్నాను" అన్నది కోపంగా.

"ఏడ్చావ్! నాతోకూడా షెడ్యూల్డులోనే పనిచేస్తావా? బుద్ధి ఉందా?" రాయ్ అరుపులకి తెల్లబోయింది అందరిముందు అలా అరుస్తుంటే కోపం వచ్చింది కూడా. మరో మాట చెప్పకుండా మేకప్పు వేయించుకున్నది. కమలం వచ్చింది.

"నా వల్ల మీరు శ్రమ పడవల్సి వచ్చింది. క్షమించండి. నేను రెండు నెలలు విదేశాలలో ఉన్న మా చెల్లెలి దగ్గర ఉండివస్తాను" కమలం నొచ్చుకున్నట్టు చెప్పింది.

"పరవాలేదు" అన్నది. ఇంకేం మాట్లాడినా ఏడుపు వచ్చేస్తుందని ఆమెకు తెలుసు" ఇద్దరూ చాలా రోజులకు కలుసుకున్న స్నేహితురాళ్లు. ఆనందంగా ఒకరిని ఒకరు కౌగలించుకోవాలి.

"ఒక్కసారి రిహార్సల్ చేద్దామా?" అసిస్టెంట్ అడిగాడు, డైరెక్టర్ రాయ్‌ని.

"అక్కరలేదు. ఇద్దరూ చెయ్యి తిరిగిన నటీమణులే. అదీకాక ఒకే ఒక డైలాగు కదా." రాయ్ కొట్టిపేశాడు ప్రతిపాదనను.

"రడీ...."

సెట్ అంతా నిశ్శబ్దంగా మారిపోయింది. మేడపేసిన మెట్లమీంచి నెమ్మదిగా దిగుతుంది చిట్టి. ఆమె మీదినుండి కెమెరా వాకిటివైపు మళ్లింది. కమలం వస్తుంది. ఆమె కళ్లు సంభ్రమంగా విచ్చుకున్నాయి. సంతోషంతో మాటరానట్టుండిపోయింది.

"జానకీ.... నువ్వా!" మరుక్షణంలో ఒకరి చేతులలో ఒకరు ఇమిడిపోయారు.

"కట్!" అన్నాడు రాయ్. మళ్ళీ కోలాహలం మొదలయింది.

"అసలు నీకు బుద్ధి ఉందా! కమలం ఎంత ఎఫెక్టివ్‌గా చేసింది..." ధాయ్ మన్నే చిట్టి చెంపమీద లాగికొట్టాడు.



"ఛ... ఛ ... అదేమిటి సర్.... మళ్ళీ చేస్తానుగా!"

"నువ్వు చేస్తావ్! ఆ పిచ్చిముండ చేయొద్దూ! ఛీ....ఛీ...." కమలం మాటలు వినిపించుకోకుండా, ఇంకా తిట్టటం మొదలు పెట్టాడు. చిట్టి చెంప చేత్తో పట్టుకుంది. ఆమెకు జరిగిన సంఘటనలు అర్థం చేసుకోవటానికి అయిదు నిమిషాలు పట్టింది. పిచ్చిచూపులు చూడసాగింది.

"రాణీ!" కమలం ఆప్యాయంగా భుజం తట్టింది.

"ఛీ .. జిడ్డు ముఖాలు! దీనికి నటన వచ్చునా పాడా!" ఈ ధోరణి భరించలేక పోయింది. అవమాన భారంతో వెళ్లి కార్లో కూర్చుంది.

"డ్రైవర్ ... పోనియ్యి...." అన్న ఇంటి అడ్రసు చెప్పింది. అక్కడికి వెళ్లేసరికి అందరు మంచి నిద్రలో వున్నారు.

"ఏం జరిగింది తల్లీ!" సుబ్బాయమ్మ అడగ్గానే అంతవరకు బిగబట్టిన దుఃఖం గట్టుతెగిన చెరువులా వచ్చేసింది. తల్లి చేతుల్లో తల దాచుకుని బావురుమంది

"అమ్మా .... ఆ పాపిష్టివాడు .... కొట్టాడమ్మా! పదిమంది ముందు...."

"నువ్వూరుకో... నా తల్లివిగా...." ఓదార్చింది. ఇక అతనితో తనకేం సంబంధం లేదని చెప్పింది.

"అలాగే లేమ్మా ... పడుకుందువురా" కాస్త హార్లిక్స్ కలిపి ఇచ్చింది తల్లి. త్రాగి పడుకుంది. అన్న వదిన రెండో ఆట సినిమాకు వెళ్ళారట. ఆ రాత్రంతా యెవరికీ నిద్రలేదు. ఏదో ఒక అండన బ్రతుకనీయి అనుకుని తృప్తిగా గడుపుదామన్నా వీలులేకుండా పోయింది. ఏమిటో ఈ జీవితం? అహూయకురాలు చేతిలో ఒక్క పైసాలేదు. ఎలా జీవిస్తుంది? దాదాపు తల్లి, తండ్రి ఇదే ఆలోచనలో ఉన్నారు. చిట్టి ఇంకో రకంగా ఆలోచిస్తుంది. ఎలా రాయ్‌మీద కక్ష తీర్చుకోవాలి? ఆమె అభిమానం పూర్తిగా దెబ్బతింది.

## 20

క్రాంతికుమార్ గదిలో కూర్చుని ఫలహారం చేస్తోంది రాణి. అప్పుడే చుట్టుముట్టిన పత్రికా విలేకరులను తప్పించుకుని బయటపడింది. ఏదో నోటికి వచ్చిందల్లా చెప్పింది. అందరూ వెళ్ళాక ఫలహారం చేసి, కాఫీ తీసుకుని మంచముపై పడుకుంది. ఆమెకు యెంతో ప్రశాంతంగా నెమ్మదిగా ఉంది. ఆ రోజు పునర్జన్మ యెత్తినట్టు భావించింది. క్రాంతి అర్ధాంగినై, మాటలో మాటనై, మనసులో మెత్తదనాన్నై. అతని ఆశయాలకు గమ్యాన్నై జీవిస్తాను. యెవరేమనుకున్నా ఫరవాలేదు అనుకుంది. తలుపు తట్టిన శబ్దం అయింది.

"యెవరూ?"

"నేను మేడమ్ ..." జయం గొంతు.

లేచి తలుపు తీసింది. జయం వచ్చింది. తను తెచ్చిన పళ్ళు బల్ల మీద పెట్టింది.

"ఏం జయం ఇలా వచ్చావు? నిన్ను పెట్టుకునే శక్తి నాకు లేదు."

"నేను అందుకు రాలేదు మేడమ్. రాయ్‌గారు చాలా బాధపడుతున్నారు. చనువు ఉందని ఒక్క దెబ్బ వేశాను. అది నేరమా అంటున్నారు."

"నాకు తెలుసు జయం. చనువుగా మా బావ సభాపతి ఒళ్ళంతా హూనమయ్యేలా కొట్టేవాడు. అతన్ని నిందించలేదు. ఆ పరిస్థితి వేరు. ఒక్కసారి నా స్థానంలో నిన్ను ఊహించు. పదిమంది యెదుట...." చిట్టి ముఖం ఎర్రబడింది.

"అది నిజమే.... అతను పొరపాటు చేశాడు."



"అతనొక్క మాటతో సరిపెట్టుకో చూస్తున్నాడు. నా బాధ ఎవరికీ అర్థంకాదు. నాకు ఒక ఛాన్సు ఇప్పించిన దానికి ఫలితంగా నేను సంవత్సరాలుగా సంపాదించిందంతా దోచిపెట్టాను."

"ఆ మాట నిజమే మేడమ్ నాలుగో వంతు తయారయిన సినిమా మానుకోవటం నష్టంకదా? పోనీ ఇతర నిర్మాతల సినిమాలో నటించినట్టే నటించండి."

"అతని దర్శకత్వంలోనా! అసంభవం. మా మేరేజ్ కంట్రాక్టు మూడు సంవత్సరాలే. అతను నన్నేం చేయలేడు" అన్నది కోపంతో కంపించిపోతూ.

"మరెలా మేడమ్! మీకు ఇండస్ట్రీలో మంచి పేరున్నది. ఒకరిని నొప్పించరని వాడుక. మీరు అతని తప్పు క్షమించకూడదూ?"

"జయం! ఈ ముఖప్రీతి మాటలు అక్కరలేదు. ఆయనకు నష్టం కల్గించి నేను బావుకునేదేముంది! నాకు అందరిచ్చినట్టు పారితోషికం ఇవ్వమనండి. అలాగే ఇంకో దర్శకుడిని పెట్టుకుంటే చిత్రం పూర్తికావటానికి నా సహకారం ఉంటుంది" జయం వాదించినా లాభం లేకపోయింది. ఆమె వెళ్ళిపోగానే అచ్చయ్య, సుబ్బాయమ్మ టిఫిన్ కారియర్‌లో అన్నం తీసుకుని వచ్చారు.

"ఎందుకమ్మా శ్రమపడి వచ్చారు?"

"బావుంది తల్లీ నీ వాదం! కన్నకడుపే." అన్నది సుబ్బాయమ్మ. కూతురు భోజనం చేశాక ఇద్దరూ మిగిలింది తిన్నారు.

"అందరికీ దారి చూపి. నువ్వే ఏదారి లేనట్టుండిపోయావా!" వాపోయారు ఇద్దరూ.

"వదిన ఏదో పిచ్చిగా మాట్లాడింది. అన్న చాలా బాధపడుతున్నాడు కనీసం నీకో ఇల్లు ఏర్పడే వరకు టిఫిన్ పంపుతాము కాదనకమ్మా" అన్నది సుబ్బాయమ్మ.

"సరే " అన్నది పౌరుషపడి లాభం లేదు. చేతిలో డబ్బులేదు. అందుకే వారితో గట్టిగా వద్దని చెప్పలేకపోయింది.

"నేను ఇక్కడే ఉండిపోతాను" తల్లి అన్నది.

"వద్దమ్మా. చుట్టూ కాపరాలున్నాయిగా, నాకేం భయంలేదు. పదిన పసిపిల్లతో కష్టమగుతుంది" అని వారిని పంపివేసింది. ఏం తోచటంలేదు. ఒకే ఒక చిత్రం షూటింగ్ జరుగుతోంది. నల్గురు నిర్మాతలు అడ్వాన్సు ఇచ్చారు. ఇంకా సినిమా ప్రారంభించలేదు. చంద్రన్ ప్రారంభోత్సవం చేశాడు. రాయ్ చిత్రం వదిలిపోయినట్టే.

వారం రోజులలో పత్రికలన్నీ రాణిని ధూర్తురాలిగా విమర్శించాయి. కృతఘ్నురాలిగా వర్ణించాయి. అవి చదువుతుంటే, మీరు రాసేది నిజం కాదు. అన్నీ పచ్చి అబద్ధాలు అని అరవాలనిపించేది. కాని తనమాట ఎవరు నమ్మతారు? పిల్లులో అర్థబలం ఉన్న వారు గాడిదకు కొమ్ములున్నాయంటే నమ్మాలి. ఒక నటినిగాని, రచయిత్రినిగాని: నటుడినిగాని ఎవరి నయినాసరే, వారి కిష్టమైతే పైకి తెస్తారు. లేకపోతే అట్టడుక్కు తొక్కేస్తారు. విసుగు వచ్చింది.

రాయ్ తనకున్న అధికారం, అర్థబలం వెచ్చించి ఒక పల్లెటూరి పిల్లను, చిట్టిని రాణిగా మారిస్తే నాల్గు డబ్బులు చూడగానే రాణి. సానయి కూర్చుంది. రాయ్‌ను తన్ని తగిలేసింది...."

పేపర్ విసిరికొట్టింది. గబగబా లేచింది. ఎక్కడికి వెడుతుంది? రాయ్ ఆదేశప్రకారం ఏ ఒక్కడితో స్నేహం పెంచుకోలేదు. మిసెస్ సురకంటి గుర్తుకు వచ్చింది. పోనీ ఆమెతోనే కాసేపు మాట్లాడితే మనసు శాంతిస్తుందని బయలుదేరింది. ఇంటిముందు కారున్నది. ఎవరి కారబ్బా ... అని క్షణం ఆలోచించింది. అలాంటి కారు ఎవరికున్నది? గుర్తుకొచ్చింది. లైట్ గ్రీన్ ఫియట్ నిర్మాత చంద్రన్‌గారిది. అతనుంటే వెళ్ళటమా, మానటమా, తనకేం? వెళ్లింది. హాల్లో పనిమనిషి యెదురయింది,

అమ్మగారున్నారా?"

ఆమె క్షణం తటపటాయించింది. యెగాదిగా చూసింది తల పంకించింది.

"బయటికి వెళ్ళారు" అన్నది.

"ఆ మాట చెప్పటానికి ఇంత ఆలోచనా!"



LAXMI LIBRARY MAGZINES... Telugu, Hindi, English... Shop No. 2-1164/1/4

"మరి పెద్దోళ్ళకాడ మసలుకోవాలెంకదటే" అన్నది. చిట్టికి అనుమానంగా ఉంది మిసెస్ సురకంటి ఇంట్లోనే ఉందని. కానీ ఎలా అడుగుతుంది? కాళ్ళీడ్చుకుంటూ గేటు దాటింది.

"అరే ... రాణీ ఆంటీ ..." ఆశ్చర్యపోయేరు పిల్లలు.

రాణి అంటే ఆకాశంలో ఉండే తారలాంటిది. కార్లో రాగానే ఆదరణ. గౌరవం లభించేవి. నడిస్తే కందిపోయేటంత అపురూపంగా చూడబడేది. అలాంటిది నడిచి రావటమా! ఇద్దరమ్మాయిలు సురకంటి పిల్లలు. బలవంతంగా తిరిగి చూసింది.

"హల్లో ... రోజా, మల్లీ!" దగ్గరగా వెళ్లింది.

"పోతున్నావేం ఆంటీ?" వాసు వచ్చి చెరొక చెయ్యి పట్టుకున్నారు.

"అమ్మతో మాట్లాడదాం అని వచ్చాను ఇంట్లో లేరు."

"ఇప్పుడు యెక్కడకు వెడుతుంది ...." ఇద్దరు ఆలోచనలో పడ్డారు. పెద్దమ్మాకి యెనిమిదేళ్ళు. చిన్నమ్మాయికి ఆరేళ్ళు.

"ఆఁ ఆంటీ. చంద్రన్ అంకుల్ కారుందా?" మల్లి అడిగింది. చిటికె వేసి.

"అదిగో .. ఆఁ.... అందుకే అమ్మలేదని చెప్పారు ఆంటీ. చంద్రం అంకుల్. అమ్మ బిజినెస్ విషయాలు మాట్లాడాలి కదా...." రోజా చెప్పింది. చిట్టికి నవ్వు వచ్చింది వారి మాటలకు తన బాల్యం గుర్తుకు వచ్చింది. "యెంత అందమైన దశ?"

"కమిన్ .... ఆంటీ."

వారిని విడిపించుకోలేక బలవంతంగా వెళ్ళింది ఇంట్లోకి. పనిమనిషి భూతాన్ని చూసినట్టు చూసింది.

"పాపలు తీసుకువచ్చారు" అడక్కపోయినా సంజాయిషీ యిచ్చింది.

పిల్లలు గోలగా అరుస్తూ పైకి వెళ్ళారు. హాల్లో కూర్చుంది. అర గంట తరువాత మిసెస్ సురకంటి వచ్చింది. ఆమె యెప్పటిలా కంగారుగా లేదు తీవిగా వచ్చింది. యెప్పటిలా పలుప లేదు.

"ఇప్పుడే....వచ్చావా?" పొడిగా అడిగింది.

"అవునండీ, ఏం తోచలేదు. మీతో కాసేపు మాట్లాడుదామని వచ్చాను."

"పాపం! రాయ్ ను వదిలివేశావట కదా. ఆడవారం సర్దుకుపోవాలి" అన్నది.

"నిజమే....కాని పరిస్థితులు అలా వచ్చాయి" గుండెలు మండి పోతున్నాయి. ఆడవారు సర్దుకుపోవాలట ఎందుకో! తనకు అతని అవసరం యెంత ఉందో, తనతో అతనికి అంతే అవసరం వుంది. ఎందుకో ఈ ఆడ, మగ పక్షపాతం?

"ఏ పరిస్థితిలో, అతను క్షమార్పణ చెప్పుకుంటానంటే వద్దన్నావట."

"మీకు అసలు సంగతి తెలియదండీ."

"అంతా తెలుసు. అయినా ఒకరి సంగతులు నా కెందుకు? నీ భవిష్యత్తు నువ్వే పాడుచేసుకున్నావు. రేపు ఏ ప్రొడ్యూసరు నిన్ను బుక్ చేసుకోడు. మేము సినిమాకు వెళ్ళాలి...." అని పనిమనిషిని పిలిచి, ఏదో పురమాయించింది. ఆమె హృదయంలో సన్నని మంట ప్రారంభం అయింది. పరోక్షంగా తనను పొమ్మనేకదా లేచింది. వెడతానని చెప్పాలనిపించలేదు. బయటికి రాగానే ఆపత్ బాంధవిలా ఆటో కనిపించింది. దాంట్లో యెక్కి ఫ్లాట్ కు వచ్చేసింది. ఈ రంగమే అంతేనేమో, ఆకాశం, భూమి రెండే కనిపిస్తాయేమో? ఎంత నిరాదరణ? తనకు గాదు ఈ పేరు ప్రతిష్టలు. తనలోని రాణికి, నటనకు....ఆవేదనలో ఓదార్పుగా క్రాంతికుమార్ ఉత్తరం వచ్చింది. అది చదువుకొని ఉపశమనం పొందింది.

పనిచేసే సెట్లో కూడా అంటుకు. ముట్టుకు అన్నట్టు ప్రవర్తించేవారు తోటివారు. అన్నింటినీ భరిస్తుంది.



# 21

"ఇది అన్యాయమండీ!" చిట్టి అభిమానం దెబ్బతిన్నది.

"మిస్ రాణీ! మనము రాసుకున్న కంట్రాక్ట్ లో కథానాయిక పోర్షన్ ఇస్తానని లేదు, మరోసారి చదువు. 'నా చిత్రంలో పని చేస్తాను' మాత్రం ఉంది" చంద్రన్ నింపాదిగా చెప్పాడు.

"మొదట అలాగే రాసుకున్నాము. నా కిచ్చింది నాయిక పాత్రే కదా!

"అవును కథనుబట్టి మేము ఆర్టిస్టులను మారుస్తుంటాము" అన్నాడు.

తనెంత మూర్ఖురాలు! ఇకముందు అగ్రిమెంటు రాసుకునేటప్పుడు జాగ్రత్తగా వుండాలి, అనుకుంది.

"నీ కిష్టం లేకపోతే మానెయ్యి. అడ్వాన్సు కూడా ఉంచుకో" అని, అతను నిర్లక్ష్యంగా వెళ్ళిపోయాడు. వెనుకవైపు బాల్కనీలోకి వచ్చింది. అక్కడ చంద్రన్ కారు దగ్గర రాయ్ కనిపించాడు. ఆమెకు అర్థం అయిపోయింది. ఇదంతా కుట్రతో జరుగుతున్న పని అంటూ. మరేం మాట్లాడలేనట్టు, అలసిపోయినట్టు నిల్చుండిపోయింది.

సాయంత్రం మరో నిర్మాత వచ్చాడు. అతను ఇదివరలో చాలా సార్లు వచ్చాడు. సమయం సందర్భం కలసిరాక, అతని సినిమాలో పని చేయలేదు! ఈసారి తనే ఒప్పుకుంటుంది. ఈ ఒక్క అవకాశం వచ్చినా, తను నిలదొక్కుకుంటుంది. సాదరంగా ఆహ్వానించి, కాఫీలు ఇచ్చింది. అతను తీస్తున్న చిత్రం విశేషాలు చెప్పి, అందులో కథానాయకుడి మారుటి

తల్లిగా వెయ్యమని చెప్పారు. చిట్టి ముఖం పాలిపోయింది. ఏదో కొంత డబ్బయినా వస్తుంది వేద్దామా అనుకుంది. కాని ఒకసారి అలాంటి పాత్రలకు అంగీకరిస్తే అదే ముద్ర పడుతుంది. కష్టంలో కష్టం, వేచి చూద్దాం అనుకుని. వాళ్ళకు తను చెయ్యదలుచుకోలేదని, కొన్నాళ్ళు విశ్రాంతితీసుకోదలచానని చెప్పింది.

మర్నాడు అశాంతిగా గడిపింది. అచ్చయ్య రెండు మూడుసార్లు చాటుగా డబ్బుతెచ్చి ఇచ్చాడు. ఇలా ఎన్నాళ్ళు గడుస్తుంది? క్రాంతికుమార్ వెళ్ళేటప్పుడు మాటిచ్చింది. అక్కడ అవసరమయితే డాలర్స్ వాడుకొమ్మని, దాని విలువ ఇక్కడ డాలర్స్ ఇచ్చిన వారి బంధువులకు చెల్లిస్తానని చెప్పింది. ఎవరి దగ్గరో అప్పు చేశానని వ్రాశాడు. అతనికి వాస్తవం రాస్తే బాధపడతాడేమో! రాయటమే మంచిదని తన పరిస్థితి వివరిస్తూ ఉత్తరం రాసింది.

పులిమీద పుట్రలా మరో వార్త! రాణికి నటన చాతకాదని నిర్మాతలు చిన్న చిన్న వేషాలు ఇస్తామంటున్నారని వార్తా పత్రికలలో ప్రకటించారు. ఇలాంటి వార్తలు చాలా తొందరగా ప్రచారంలోకి వస్తాయి. పిచ్చి యెక్కినట్టుగా వుంది. రాయ్ మాటకు విలువ ఇచ్చి ఇలాంటి ప్రచారం ప్రారంభమయిందా? కాదు. ఆమె ఒకేసారి పైకి వచ్చిన తార. అదో రకమయిన ఈర్ష్యతో అలా అంటున్నారు. అదే గుడ్డిగా వార్తాపత్రికలు ప్రచారం చేస్తున్నాయి. రెండు నెలలు భారంగా గడిచాయి. ఒకరిద్దరు నిర్మాతలు వచ్చినా, దుష్ట పాత్రలు, అక్కపాత్రలు, వదినగానో వెయ్యమని అడిగారు. నిబ్బరంగా మనసును దిటవు పరచుకొని తిరస్కరించింది. రేపు అన్నది అతి భయంకరంగా కనిపిస్తోంది. ఎడారిలో నీరు దొరికినట్టు ఒకే ఒక ఆశాకిరణం. అది కుమార్ ఉత్తరం. అతను ధైర్యంగా ఉండమని, ప్రతి మనిషికి జీవితం ఇలాంటి పరీక్ష సమయం వస్తుందని రాశాడు. ఒకటికి పదిసార్లు ఉత్తరం చదువుకుని భద్రంగా దాచుకుంది.

ఉదయంనుంచి ఒకటే ముసురు పట్టింది. ఏ కాస్త తెరిపి ఇచ్చినా అలా ఒకసారి వెళ్ళి తల్లిని, అన్నగారి పాపాయిని చూసి రావాలని వుంది. లేచి కిటికీలోంచి బయటికి చూసింది. రోడ్డు కడిగినట్టుంది. ఆకులపై



దుమ్ము కొట్టుకొనిపోయి, పచ్చగా అందంగా మెరుస్తున్నాయి. వర్షం పూర్తిగా తగ్గినా, అక్కడక్కడా నిలిచిన నీరు పారుతోంది. వెనుతిరిగింది. ఎవరో తలుపు తట్టారు. తలుపుతీసి ఆశ్చర్యపోయింది. సభాపతి నిల్చున్నాడు. రెండు చేతులు జోడించింది.

"బావా! నా దగ్గర ఏం లేదు. నా మనసు బావుండలేదు. మీరిలా వెంటాడితే నేను పిచ్చి ఆసుపత్రికి పోవాల్సి ఉంటుంది...."

"చిట్టీ.."

"అవును బావా! చంపుతానన్నా, కొడతానన్నా, నా దగ్గర ఏం లేదు." కళ్ళు నిండుకున్నాయి.

"నేను అంతా విన్నాను చిట్టీ! డబ్బు అడగాలని రాలేదు" అన్నాడు అతని మాటలలో నిజాయితీ కనిపించిందేమో, దారి తొలగింది. వచ్చి కూర్చుని సిగరెట్టు వెలిగించుకున్నాడు.

"తెలిసినతను సినిమా తీయాలని మద్రాసు వచ్చాడు చిట్టీ. అతను అందరిని కొత్త వారినే పెట్టుకుంటున్నాడు. ఒక కథానాయికను మాత్రం పేరున్న వారిని పెట్టుకోవాలని నిన్ను అడగమన్నాడు...."

"నీ దగ్గర దాపరికం ఏముంది బావా! కొత్త సంస్థో, పాతదో మనకు అనవసరం. ప్రస్తుతం నాకు ఆర్థికంగా నిలబడే శక్తి కావాలి."

"నేను మాటిచ్చాను అనుకో కాని, నీ మామూలు పారితోషికం ఇవ్వలేరు."

"పరవాలేదు బావా, నా శక్తి సామర్థ్యాలుపయోగించి నటిస్తాను. ఆంధ్రదేశమంతా మా "నటి" అని గర్వంగా చెప్పుకొనేలా చేస్తాను." అన్నది ఆవేశంగా.

"గుడ్ చిట్టీ! అతన్ని తీసుకుని సాయంత్రం వస్తాను."

"చాలా థ్యాంక్స్ బావా! అక్కయ్య ఎలా వుంది?"

"మీ అక్కయ్యకేం మరో పది పౌన్లు పెరిగింది." అన్నాడు లేస్తూ,

"నిజమా!..., అయినా నీ కళ్ళెప్పుడూ మా అక్కయ్య మీదే ఉంటాయి" అన్నది తనూ నవ్వుతూ.

ఈసారి నిర్మాతను అడగాలనుకుంటున్నాను. హిందీ ఫీల్డులో "టున్ టున్" లా మీ అక్కయ్యను ఉపయోగించుకొమ్మని."

ఇద్దరూ నవ్వుతున్నారు. మనిషికి ఆశ ఎంత చెరుపో తెలియదుకాని, ఆశ, డబ్బు క్షణంలో నవ్విస్తుంది, ఏడ్పిస్తుంది మనిషిని. చిట్టి, సభాపతి మిణుకు మిణుకు మనే దీపాన్ని చూసి బాట వెతుక్కుంటున్నారు. అది రహదారో ముళ్ళతో వున్న బాటో తెలియదు.

వారం రోజులలో అగ్రిమెంటు పూర్తి అయింది. చేయి తిరిగిన వారితో పని చేస్తుంటే ఒకటే భయం. అంతా క్రొత్త వారే, చిట్టి స్వేచ్ఛగా నిర్భయంగా నటించ గలుగుతుంది. ఆమె నటన చూసిన సభాపతికి నిజంగా ఆమె అన్నమాట నిలబెట్టుకుంటుందని నమ్మకం కలిగింది.

చిట్టి ఆనందం ఇంతా, అంతా కాదు. మళ్ళీ తన జీవితం ప్రారంభం అయిందని మురిసిపోయింది. కాని జీవితంలో అందమైన, ఆనందమైన వాటి ఆయుస్సు అతిస్వల్పమని తెలియదామెకు పాపం!

మర్నాడు త్వరగా తెమిలి, స్టూడియో కారుకోసం చూస్తూ కూర్చుంది. కారు రాలేదుగాని, పిడుగులాంటి వార్త వచ్చింది. నిర్మాత రాత్రి గుండె జబ్బుతో చనిపోయారట. ఇంట్లో టెలిఫోన్ లేదు కాబట్టి తెలియ చేయలేక పోయారట. కాలం కలసి రానప్పుడు కర్రే పామై కరుస్తుందంటారు ఇదే కాబోలు! శక్తి కోల్పోయినట్టు ప్రాణం ఎవరో నిర్దాక్షిణ్యంగా లాగేసి నట్టు అయింది. అలాగే సాయంత్రం వరకు కూర్చుండి పోయింది. సాయం త్రము సభాపతి వచ్చాడు.

"నువ్వేం బాధపడకు చిట్టీ! అతని కొడుకు ఆ చిత్రం పూర్తి చేస్తాడు." చిట్టికి నవ్వు వచ్చింది. ఒకరి మరణం మరొకరికి బంధుత్వం లేకపోయినా బాధ కల్గిస్తుందని తెలిసిపోయింది.

"పాపం! ఆయన కుటుంబం ఎంత బాధపడుతోందో బావా!"

"అవును...." అన్నాడు అన్యమనస్కంగా, సభాపతి ఆ కబురు, ఈ కబురు చెప్పి వెళ్ళిపోయాడు

చిట్టి మనసు సముద్రంలా వుంది. ఎందుకిలా జరుగుతోంది? తలుపు తీసుకుని జయం వచ్చింది.



"బావున్నావా జయం?"

"ఆఁ.... మీ గురించే నా బాధ మేడమ్. నేను ఓ మాట చెబుతాను. వింటారా?"

"చెప్పు జయం, ఇప్పుడు ఎవరేది చెప్పినా వింటాను."

"ఇదంతా రాయ్, మిసెస్ సురకంటీ కలిసి చేసిన కుట్ర అనిపిస్తుంది. చంద్రన్ తన చిత్రంలో కథానాయికగా ఇంకా యెవర్నీ బుక్ చేయ లేదు...."

"ఎందుకో?"

"ఆ పాత్రకు మీరే సరిపోతారు కాబట్టి"

"అదంతా మన భ్రమ జయం. ఒక ప్రియురాలి మాటకోసం తన లాభాలు వదులుకుంటారా?"

"మీకు తెలియదమ్మా. ఆడవారి విషయంలో కొందరు చాల బల హీనులు. చంద్రన్ అలాంటివాడే."

"మనం వద్దని చెప్పలేముగా" అన్నది నిరాసక్తంగా.

"చూడండి మేడమ్, మీరు కాస్త చనువు చూపితే...."

"జయం...."

"అంతేనమ్మా. నీకు కోపం వచ్చినా సరే. ఈ పరిస్థితులలో అంత కంటే వేరే మార్గం లేదు. మీరు ఆర్థికంగా బలంగా వుంటే యేం ఫరవా లేదు."

కోపం వచ్చినా, కోపం తెచ్చుకోలేదు. చిట్టి ఆలోచనలో పడింది. ఆమె ముందు మిసెస్ సురకంటి, రాయ్ పకపక నవ్వుతున్నట్టు ఫీల యింది.

"వస్తాను మేడమ్. నా సహాయం కావాలంటే, చంద్రన్ గారింటికి ఫోన్ చెయ్యండి."

చిట్టి కనుబొమ్మలు ముడిపడ్డాయి. జయం చంద్రన్‌గారి దగ్గర పని చేయటమా? ఆమె అనుమానం గ్రహించినట్టే జవాబు చెప్పింది,

"వారి ఆఫీసులో టైపిస్టుగా పని చేస్తున్నాను మేడమ్." అన్నది. నీవు ఆయనతో రాజీపడితే నా సహకారం ఉంటుందని తెలుపడానికి అన్నట్టు

జనరంజని పుస్తకమాల ✻ 40 ✻

LAXMI LIBRA
MAGZINES, NEWS
& Telugu, Hindi, English. Books
No, 2-2-1164/1/4, Tilak Na

మాదిరెడ్డి సులోచన

# అభినేత్రి

నవభారత్ బుక్ హౌస్
ఏలూరురోడ్డు * విజయవాడ-2

ఉన్నాయి ఆమె చూపులు. ఆమె వెళ్ళిపోయాక చాలాసేపు ఆలోచిస్తూ ఉండి పోయింది. తల భారమయిపోయింది. రెండు అనాసిస్ మాత్రలు వేసుకుని, వేడి టీ త్రాగింది.

# 22

మూడంతస్తుల మేడ పై భాగంలో నిలబడి క్రిందికి చూస్తోంది ప్రఖ్యాత సినిమా తార రాణి. ఆమె ఒక చిత్రం శత దినోత్సవం సందర్భంలో మొమెంటోలు ఇవ్వాలని ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా ప్రఖ్యాత చిత్ర నిర్మాత చంద్రన్ వస్తున్నారు. చంద్రన్ వచ్చి ఆమెను తీసుకు వెడతానంటే అతనికోసం యెదురు చూస్తూ నిల్చుంది. అరగంట తరువాత చంద్రన్ వచ్చాడు. పైకి చూసి చిన్నగా నవ్వాడు. ఆమె చెయ్యూపి క్రిందకి దిగింది. జయం బ్యాగు పట్టుకుని సిద్దంగా వుంది.

"నువ్వు మన కారులో రా జయం" అన్నది. ఆమె అర్థం గ్రహించి నట్టు తలాడించింది. కారువరకు రాణిని సాగనంపింది. చంద్రన్ కారు తలుపు తీసి ఆహ్వానించాడు. ఆమె ఎక్కగానే డ్రయివర్ తలుపులు వేశాడు. కారు తలుపుల వెనక భాగం డార్క్ గ్రీన్ కలర్ లో వున్నాయి.

ఇప్పుడు రాణి ఆంధ్రుల అభిమాన తారకాదు. తమిళుల, మళయాళీయుల అభినేత్రి. ఇద్దరు, ముగ్గురు కన్నడ నిర్మాతలు అడిగి వెళ్ళారు. ఆమెకు ఇవ్వగలిగినంత పారితోషికం ఇవ్వలేమోనని వారి భయం.

"బయట చలిగా ఉంది. రాణీ! స్వెట్టర్ తెచ్చుకోవాల్సింది" చంద్రన్ సుతారంగా ఆమె పమిట సర్దాడు. ఆమె మాట్లాడలేదు.

"రాణీ!"

"ఊఁ....చాద స్తం కాకపోతే మద్రాసులో చలేమిటండీ. యెప్పుడు చమట కారుతూ, ఉప్పు ఊరుతూ ఉంటుంది."



"మద్రాసంటే పడదా?"

"మీకు నచ్చినంత నాకేం నచ్చదులెండి. పేరుకూడా మార్చుకున్నారుగా."

"నీకు లౌక్యం తెలియదు రాణీ! వీళ్ళకున్నంత భాషాభిమానం, ప్రాంతీయ అభిమానం మరెవరికీ లేదు. చంద్రంకు బదులు చంద్రన్ అంటే ఏం పోయింది?"

"పోయిందేంలేదు కాని, అందరిని బోల్తా కొట్టించవచ్చు." నవ్వింది రాణి...."ఆఁ" అన్నది నాజూకుగా.

"ఏమిటి? గాభరాగా అడిగాడు చంద్రన్.

"ఈ కంకణం నీల చీరకొంగులో చిక్కుకుంది." అతను మృదువుగా విడిపించాడు. ఆమె మృదువైన అరచేతి అందాలు పరిశీలించటానికా అన్నట్టు పైకియెత్తి చెంపకు ఆనించుకున్నాడు.

"మీరు త్వరగా వస్తే షాపింగ్‌కు వెళ్దాం అనుకున్నాను" అన్నది వీలయినంత ముద్దుగా.

"రేపు వెళ్దాం" అన్నాడు. ఆమె మాట్లాడకుండా నెమ్మదిగా తన చేయి విడిపించుకుంది.

"ఈ వారాంతంలో మనం బొంబాయి వెడుతున్నాము. అక్కడ నిర్మాతకు నచ్చితే, నా రాణి హిందీ తార అయిపోతుంది" అంటూ ఆమె బుగ్గ మీటాడు.

"ఏమిటి డ్రైవర్ చూస్తాడని లేకుండా" కాస్త దూరం జరిగి కూర్చుంది.

కారు గమ్యం చేరింది. పెద్దలు వచ్చి సాదరంగా ఆహ్వానించారు. ప్రేక్షకులలో కూర్చున్న మిసెస్ సురకంటిని చూసి చిన్నగా నవ్వింది రాణి. ముందు వరుసలో కూర్చున్న రాయ్ ఇబ్బందిగా కదులుతున్నాడు. రాణి ఠీవిగా వేదికపై కూర్చుని తన పేరు పిలిచినప్పుడు లేచి సుతారంగా సెక్రెటరీ అందించిన మొమెంటోలను నటీనటులకు, సాంకేతిక నిపుణులకు పంచిపెట్టింది.

అల్పాహారం తరువాత ఓ తమిళ నిర్మాత వచ్చాడు రాణీ దగ్గరకు. అతనిపేరు దొరై.

"రాణీ అమ్మా....మీతో సిత్రం తియ్యవలె....అని నిండా కోరిక మాకు. తెలుగు, తమిళం రెండు భాషలందు తీయవలె...." ప్రాధేయ పూర్వకంగా అడిగాడు.

"చాలా సంతోషం. రేపు కథ తీసుకుని రండి ఇంటికి. నచ్చితే తరువాత సంగతి...." వెళ్లి కార్లో కూర్చుంది. మిసెస్ సురకంటి చంద్రన్‌తో మాట్లాడాలని మహా తాపత్రయపడుతోంది. ఆమె అతని దగ్గరకు వచ్చేవరకు ఊరుకుని ', ఆ తరువాత హార్న్ కొట్టింది. చంద్రన్ అదరా బాదరాగా పరుగెత్తుకు; వచ్చాడు.

"ఏమిటట ?" విసుగ్గా అడిగింది.

"తనను మరిచిపోయానని గోల...." నెమ్మదిగా అన్నాడు.

"సిగ్గు లేదూ ! అమ్మాయిలు పెద్దవారవుతున్నారు. అమ్మ ఇలా తిరిగిందంటే ఎంత అవమానం ?" అన్నది.

"చిట్టీ !" ఇటు తిరిగింది రాణి. సభాపతి నిల్చుని ఉన్నాడు.

"ఏమిటి ?"

"దమయంతిని ఆస్పత్రిలో చేర్పించాను. రెండుసార్లు వచ్చినా గూర్ఖా వదలలేదు" అన్నాడు దీనంగా.

"చాల్లే....ఉన్నదాంట్లో గడుపుకోరూ. ఊఁ....ఓ యాభై రూపాయలు ఇవ్వండి" చంద్రన్‌వైపు తిరిగి అన్నది. అతను పాతిక రూపాయలు గిరాటు వేశాడు.

"ఊఁ వెళ్ళు" హూంకరించాడు. కారు కదిలింది.

"రాణీ ! దొరై ఏమంటాడు ?"

చెప్పింది. చంద్రన్ క్షణం ఆలోచించాడు. అతని ముఖం ప్రసన్నం అయింది.

"రాణీ ! అతను ఏ కథ తెచ్చినా అంగీకరించకు. తరువాత కథ నేను నడుపుతాను" రహస్యంగా చెప్పాడు. చిట్టి తలాడించింది. చిట్టి చంద్రన్‌ను పూర్తిగా పరిశీలించుకుంటున్నది. ఆమెకు పూర్తిగా ఓ విషయం తెలిసి వచ్చింది.



సినీ ఫీల్డ్‌లో తనలాంటి బీదవారు స్వంతంగా, తనలోని నటనా చాతుర్యంతో పైకి రావటం కల్ల అని తెలిసిపోయింది. ఒక ఆలంబన కావాలి. అదే ఆమెకు చంద్రన్ రూపంలో దొరికింది. క్రాంతికుమార్‌ను తలుచుకుని నిట్టూర్చింది. పేదవాడి ఆశలు, ఆశయాలు కుక్క చంటి పాలచందల, తనను చిన్న చూపు చూసిన నిర్మాతలంతా, తన ఇంటి చుట్టూ తిరుగుతున్నారు. రాధను గొప్ప చేస్తూ తనను అవమానిస్తూ రాసిన పత్రికలన్నీ నేడు తనకు బ్రహ్మరథం పడుతున్నాయి.

"రాణీ !"

"ఊఁ.... ఏమిటి ఆలోచిస్తున్నావ్ ?"

"ఏం లేదు. మనం నిజంగా బొంబాయి వెడుతున్నామా ?"

"పరిహాసంగా కూడా వెడతారేమిటి !"

"నాకు హిందీ రాదు కదా....?"

"ఇప్పుడు హిందీలో నటించే వారంతా హిందీ వచ్చిన వారేనా ! అగ్రిమెంట్ రాయగానే, హిందీ నేర్చుకుందువుగాని" ఆప్యాయంగా ఆమె చేతిని నిమిరాడు.

"మేనకలో ఇంగ్లీష్ పిక్చర్ ఉందట."

"రాత్రికి త్వరగా ఇంటికి పోవాలి...." టైమ్ చూసుకున్నాడు.

"ఏం, మీ ఆవిడ తన్ని తగిలేస్తుందా ? లేక మిసెస్ సురకంటి దగ్గరకా ?"

"ఛీ....ఛీ....ఒకప్పుడు స్నేహితురాలు. ఆమెతో నాకేం పని....పద సినిమాకు." ఇద్దరు సినిమాకు వెళ్ళారు. సినిమా నుంచి వచ్చాక రాత్రి అక్కడే నిద్రపోయాడు చంద్రన్. మర్నాడు ఆమె యింకా నిద్రలో ఉండగానే లేచిపోయాడు

చిట్టి షూటింగ్‌కు తయారవుతోంది. పని మనిషి వచ్చి ప్రభాకర్ వచ్చాడని చెప్పింది. క్షణం అన్నను చూడాలని మనసు పీకింది. కాని వెంటనే మనసు మార్చుకుంది. ప్రభాకర్ హోటల్ కోసం బిల్డింగ్ కొనాలని

చూస్తున్నాడు. ఆ విషయంలో అప్పు అడగడానికే వచ్చి వుంటాడు. తనిక ఎలాంటి సంబంధ బాంధవ్యాలు పెట్టుకోదలుచుకో లేదు.

"ఇప్పుడు చూడటం కుదరదని చెప్పేయి." ప్రక్కగది తలుప తీసుకుని వెళ్లి కార్లో కూర్చుంది. అదుర్దాగా ప్రభాకర్ రావడం గమనించి కారును పోనిమ్మంది. ఆమె ఈ మధ్య డబ్బు విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటోంది. ఎక్కడా తన డబ్బు ఖర్చుపెట్టటంలేదు. ఇంట్లోకూడా చాలా పొదుపు చేస్తోంది. కొన్నిసార్లు జయం విసుక్కుంటోంది ఆమె కాపీనం చూసి. కారుతోపాటు ఆమె ఆలోచనలు సాగుతున్నాయి. కారు స్టూడియో చేరగానే తను వేయవలసిన వేషం స్వభావం గుర్తుకు తెచ్చుకుంది. మధ్యాహ్నం అరగంట రెస్ట్ దొరకగానే దొరై వచ్చాడు. అతనిచ్చిన కథ, అక్కడక్కడ చదివినట్టుచేసి పెదవి విరిచింది.

"ఏమండీ నచ్చలేదా ?

"ఊహుం.... రేపు సాయంత్రం రాకూడదూ ? నూతనత్వం ఉన్న కథను గూర్చి చర్చించుకుందాం" అంది. అతను నీరుగారిపోయాడు. ఆ కథ యెంతో బావుందని పలువురు అన్నారు. మరి కథా నాయికకు యెందుకు నచ్చలేదో. అతను వెళ్ళిపోయాక తీరికగా జస్ట్ చదివితే బాగా నచ్చింది చిట్టికి.

సాయంత్రం ఆమె కంటే ముందే చంద్రన్ వచ్చి కూర్చున్నాడు.

"హలో డియర్ ! దొరై వచ్చాడా ?"

"వచ్చాడు."

"ఏం చెప్పావు ?"

"చెప్పమన్నదే.... కాని అతను తెచ్చిన కథ నాకు చాలా నచ్చింది" అన్నది.

"నచ్చితే మనం తీద్దాం."

"మన కథ ఆయనకిచ్చి, ఆయన కథ మనం తీసుకోవడం దేనికి?"

"రెండింటికి డబ్బుతో లంకె గనుక."



"ఇదిగో.... ఈ కథ నాది. నీది కాదు. మళ్ళీ ఇన్‌కమ్‌టాక్స్ వారి గొడవ వుంటుంది. ఆ కథ నా భార్యది." చిట్టి అసంతృప్తిగా నిట్టూర్చింది. అతని భార్యకు ఉత్తరం రాయటం రాదని ఎన్నోసార్లు చెప్పాడు. మాయా జాలం ఇక్కడే ఉంటుందేమో ? ఆ సాయంత్రం ఇద్దరూ ఒక ప్రణాళిక ప్రకారం అతని ముందు నటించడానికి నిర్ణయించుకున్నాను.

"ఏమి జీవితాలో, అనుక్షణం నటనే." అనుకోబోయి పైకే అనేసింది.

"మరి స్వర్గం అంటే ఇదే డియర్ ...." అతను ఆమెను ఒడిలోకి లాక్కున్నాడు. ఒకప్పుడు క్రాంతికుమార్ జ్ఞాపకాలు మధురంగా, మరుపు రానివిగా ఉండేవి. ఇప్పుడు అతన్ని జ్ఞాపకం చేసుకోవటమే ఇష్టంలేదు చిట్టికి. అంత తీరిక కూడా దొరకటంలేదు.

## 23

బొంబాయి వాతావరణం ఇంకా కలుషితం అనిపించింది దక్షిణాది వారంటే చులకన భావం కూడా ఉంది బొంబాయి వారికి. ఆంధ్ర-మద్రాసు, మైసూర్, కేరళ రాష్ట్రాలకు వుండే తారతమ్యమే తెలియదు వారికి అందరిని "మద్రాసీ" అనే పిలుస్తారు. ఆ నటనా, డైలాగులు అర్థం కావటానికి కొన్నిరోజులే పట్టింది చిట్టికి. తెలుగులో పరవాలేదనిపించిన తన కంఠం స్థాయి హిందీ వారికి హెచ్చుగాను, అరవ వారికి సన్నగాను అనిపించేది. ఈ పరకాయ ప్రవేశం చేయటం అంటే విసుగు వచ్చేది. తన మంచం క్రింద రహస్యంగా అరలో దాచిన నోట్లు ఆ విసుగును మర పింపజేసేవి. ఆ రోజు బొంబాయి కాల్‌షీట్సు పూర్తి చేసుకుని మద్రాసు వచ్చింది.

"స్థిర చిత్రాలు, స్క్రిప్ట్ తీసుకుని వచ్చాడు దొరై. ఆ స్క్రిప్టు చదువుతుంటే. సగం తనీమధ్య బొంబాయిలో చూసిన హిందీ సినిమా గుర్తుకు వచ్చింది కథ రాసింది చంద్రన్ కాబట్టి మరోమాట అనకుండా చాలా బావుందని మెచ్చుకని పంపించింది. తన ఛాయాచిత్రం తనకే ముద్దు వచ్చేలా ఉంది. దానిని చూస్తూ చాలాసేపు కూర్చుంది. ఈ మధ్యే ఆల్సేషియన్ కుక్కను పెంచుతోంది. అది దగ్గరగా వస్తే, దాన్ని చేత్తోనే పలుకరించింది. స్నానానికి నీళ్ళు సిద్ధంగా ఉన్నాయని చెబితే. లేచి స్నానం చేసి వచ్చే చంద్రన్‌కు ఫోన్ చేసింది. అతను వస్తూనే ఆమెను ఎత్తి గిరగిర తిప్పినంత పనిచేశాడు.

"రాణీ! నిన్ను బొంబాయి నిర్మాతలకు ఎందుకు పరిచయం చేశానా అని బాధపడుతున్నాను" అన్నాడు. చిట్టి కిలకిలా నవ్వింది.

"ఎందుకు?"

"నా కంటే బాగా నటించగలవు. ఈ సారి మన చిత్రంలో కథానాయకుడివి నువ్వే...." అన్నది.

"నా ప్రేమ అంత చులకనగా వుందన్న మాట...."

"ప్రేమ....ఆ పదం డైలాగులలో విని వినీ విసుగెత్తి పోయింది. డియర్...." అన్నది మరోసారి నవ్వుతూ. ఇద్దరు ఫలహారం చేశాక వ్రాతప్రతి ముందు పెట్టుకున్నారు.

"హిందీ సినిమాలోంచి కాపీ కదూ!"

"మిగతా సగం ఇంగ్లీష్ సినిమా డియర్" అతను గర్వంగా నవ్వాడు.

"మరి నీ కథకి పదివేలు పుచ్చుకున్నావ్ అతను తెచ్చిన కథకేం ఇస్తున్నావు?"

"అతని కథను మారుస్తున్నాము. అతని కిచ్చేది టోపీ మాత్రమే" ఇద్దరూ పకా పకా నవ్వారు. లా అంగీకరిస్తుందట. వరుసగా పది, పదిహేను పుట్టాలు కాపీ కొట్టటానికి, ఆ విషయం దృష్టిలో పెట్టుకుని కొందరు నిర్మాతలు, చదివిన పుస్తకాల నుంచి విషయాలు సేకరించడం లేదా? చూచిన సినిమాలనుంచి విషయాలు సేకరించటం చేస్తున్నారు. అలా కక్కుర్తి తిన్నే తినేవారికి నీతి. నియమా లేంటి? డబ్బే అర్థు డబ్బే సినిమా, డబ్బే జీవితం."



"డార్లింగ్! ఈ సారి చిత్రం మన పేరున తీస్తున్నాం. కాబట్టి ఫైనాన్సర్‌వి నువ్వే సుమా." అన్నాడు చంద్రన్.

"నథింగ్ డూయింగ్, మీ మగాళ్ళను నమ్మొందెవరట. తియ్యటి మాటలతో గొంతులు కోస్తారు. ఆ రాయ్ చేసినట్టు చేద్దాం అనుకుంటే తమరు పొరపాటు పడ్డారన్న మాటే" అన్నది లేచి కూర్చుంటూ.

"రాణీ!"

"అవును, మీరు పైసాకోసమే నన్ను అభిమానిస్తే ఇప్పుడే వెళ్ళిపోండి" అన్నది తర్జనితో బయటిద్వారం చూపుతూ. ఇంకో ప్రదేశంలో అయితే అలా అన్నవారి అంతు చూసేవాడు చంద్రన్. కాని స్త్రీ సమక్షంలో కాబట్టి తన భావాలు దిగమింగాడు.

"అది కాదు రాణీ, డబ్బు, లాభాలు నీకేగా."

"పెట్టుబడి నువ్వు పెట్టు. లాభాలు నాకు పంచి ఇవ్వు....మరి ఈ రాణీ నీదేగా...." అన్నది చిరునవ్వుతో అతని భుజంపైకి ఒరుగుతూ. అతనో అరగంట వుండి లేచి వెళ్ళిపోయాడు. చిట్టి నవ్వుకుంది. ఒకసారి బోల్తాపడ్డాక, మళ్ళీ మళ్ళీ పడగలరా! తన జాగ్రత్తలో తనుంటుంది. పళ్ళరసం తాగి పక్కపైకి ఒరిగింది. మరో గంటలో శారదా స్టూడియోలో షూటింగ్ ఉంది, విశ్రాంతి తీసుకుంటేగాని పని చెయ్యలేదు. పనిపిల్ల వచ్చింది.

"ఏమిటే?"

"అమ్మా, నాన్నగారు వచ్చారు."

లేచి పమిట సర్దుకుని క్రిందికి వచ్చింది. సుబ్బాయమ్మ. అచ్చయ్య కూర్చున్నారు.

"ప్రయాణం కులాసాగా జరిగిందా అమ్మా, ఈ విమాన ప్రయాణా లంటే నాకు భయం తల్లీ. నువ్వు మళ్ళీ ఈ ఊరు వచ్చేవరకు నా ప్రాణాలు అల్లాడుతాయి" అన్నది సుబ్బాయమ్మ.

"నేను ఒకర్తిని కాదు కదమ్మా, ఎందరో ఉంటారు. మీ ఆరోగ్యం ఎలా ఉంది?"

"మా ఆరోగ్యం బాగానే ఉందమ్మా. శేషుకే ఒంట్లో బాగా లేదట బ్రతుకుతానో లేదో ఒకసారి చూసిపొమ్మని రాశాడమ్మా" అచ్చయ్య చెప్పాడు.

"ఎప్పుడు వెడతారు ?"

"ఎంత తొందరగా అయితే అంత తొందరగా వెళ్ళాలని ఉంది."

"వెళ్ళగానే ఉత్తరం రాయండి" అని లేచింది. దంపతులు తెల్లబోయారు అవును మరి, కొడుకు దగ్గర ఉంటూ కూతుర్ని డబ్బు అడగడం అన్యాయమే. డబ్బే లోకంగా మారిపోయిన కూతురు ఎంతవరకు సుఖపడగలదో, వారికి అర్థం కాలేదు.

"వస్తామమ్మా" వాళ్ళిద్దరు లేచి వెళ్ళిపోయారు జయం వచ్చింది.

"వెళ్దామా మేడమ్ :"

"ఆ...." అన్నది ఆలోచిస్తూ.

"ఏమిటి ఆలోచిస్తున్నారు :"

తల్లీ, తండ్రి వచ్చిన విషయం చెప్పింది వారికి తను డబ్బు ఇవ్వలేదని కూడా చెప్పింది.

"చాలా పొరపాటు చేశారు మేడమ్. వారెంత ఆశతో వచ్చారో...."

"జయం, నేను ఏమయిపోతున్నానో నాకే తెలియదు. దయచేసి కావలసిన ఏర్పాట్లు చూడు" అన్నది కణతలు రుద్దుకుంటూ. మనిషెందుకిలా మారిపోతాడో అర్థం కాలేదు. తన బలహీనత తనకు తెలుసు దాన్ని అణచివేసే మానసిక శక్తి తనకు లేదు. ఏమిటో ఈ జీవితం? జయం వెళ్ళి రావటానికి గంటసేపు పట్టింది. షూటింగ్‌కు ఆలస్యం అవుతుందని స్టూడియోకు వెళ్ళింది.

కథానాయకుడిని పనిమనిషి రూపంలో ఏడిపించే సీన్ చిత్రీకరిస్తారు. అన్యమనస్కంగా ఉన్న చిట్టి చిత్రానికి కావలసిన నిండుతనం, చిలిపితనం ప్రదర్శించలేక పోయింది. దర్శకుడు విసిగిపోయాడేమో, పైకి తేలలేదుగాని, షూటింగ్ కేన్సిల్ చేశాడు. తిరిగి ఇంటికి వస్తుంటే చిట్టికి గత స్మృతులు చేదు చేదుగా వచ్చాయి. రాయ్ చెంప దెబ్బ గుర్తుకు వచ్చింది ఆమె చేతిలోని రుమాలుకు మెత్తదనమే లేకపోతే పిండి పిండి అయ్యేదేమో ?



# 24

చిట్టి నటించిన హిందీ చిత్రం విడుదలయింది. విశేషంగా అభినందనలు వచ్చాయి. మరో ఇద్దరు హిందీ చిత్ర నిర్మాతలు, రషెల్ చూసే ఆమెను తమ చిత్రాలలో బుక్ చేసుకున్నారు. మునుపటికన్నా నాజూకుగా తయారయింది ఒక శరీర పోషణలోనే కాదు. వేష భాషలలో కూడా స్పష్టంగా నాజూకుతనం బొంబాయి వాసనలు పొడ కడుతున్నాయి. ఆ రోజు తలంటుకుని బొంబాయిలో కొన్న పెద్ద పెద్ద పువ్వులున్న మాక్సీ వేసుకుంది జయం రాసిపెట్టిన వ్యాసం 'నేను-నా నట జీవితం' ఒక పేరు మోసిన పత్రికలో ప్రచురించారు. అది చదువుతూ కూర్చుంది. ప్రక్కనే మరో ప్రముఖతార ఆలేఖ్యాది వేశారు. ఆవిడ చిత్ర ప్రపంచంలోకెల్లా విద్యావంతురాలని పేరు ఆమెది కుదించి మూడు పేరాలు వేశారు.

చిట్టికి నవ్వు వచ్చింది. ఏ పరిశ్రమలోనైనా తమంత తాముగా రాణించే వారు బహు తక్కువేమో ?

"మేడమ్ ..." జయం వచ్చింది.

"యస్"....అన్నది. జయం ఎంత బాగా రాయగలదు అని లోపల అనుకుంది.

"మీ కోసం ఓ నిర్మాతని వెంటబెట్టుకుని రాయ్ వచ్చారు. మీకు ఖాళీలేదని ఎంత చెప్పినా వినిపించుకోవటం లేదు."

"అచ్చా!" చేతిలోని పత్రిక గిరాటువేసి లేచింది. ఒకసారి అద్దంలో అలంకరణ సరిదిద్దుకుని విజిటర్స్ గదిలోకి వచ్చింది.

"హల్లో..." అని కూర్చుంది. నిర్మాత నమస్కరించినా, రాయ్ సీటు పటాయిస్తూ విబ్బున్నాడు.

"టేక్ యువర్ సీట్ మిష్టర్ రాయ్.... చెప్పండి" నిర్మాతవైపు తిరిగి, ప్రక్కనున్న చిన్న దిండు ఒడిలోకి లాక్కుంది. దానిపై రెండు మోచేతులు పెట్టి చేతులు చెంపలకు ఆన్చుకుంది.

"మా కొత్త చిత్రంలో కథానాయిక వేషం...." అతను మాటలు నములుతున్నాడు.

"ఓ యస్ దానిదేముంది ?...."

"చాలా థాంక్స్ ..."

"మరి మీరు మరో రెండు సంవత్సరాలు వేచిచూడాలి. నాకు అంత వరకు తీరికలేదు."

"మీరే అలా అంటే యెలా మేడమ్ ?"

"నిజంగానండీ. నా డైరీ చూస్తారా ? హిందీ నిర్మాతలను కూడా నిరాశపరచవలసి వస్తుంది" రాయ్ వైపు కూడా చూడలేదు.

"అదికాదు రాణీ...." రాయ్ ఏమో చెప్పబోయాడు. ఆమె ఇటు తిరగ్గానే ఆ చూపులలోని తిరస్కారం, కోపం అతన్ని కలవర పెట్టాయి.

"మిష్టర్ రాయ్.... మీరు వీరు తీసే చిత్రానికి దర్శకులా ?"

"అవును రాణీ...." ముఖం ప్రసన్నం అయింది.

"అచ్ఛా.... చూడండి మీరు నిర్మించే చిత్రానికి సమర్థుడైన దర్శకుడిని పెట్టుకోవాలి. రాయ్‌కి ఏమీ తెలియదు...."

"రాణీ ! నేను డైరెక్టు చేసిన చిత్రం విజయవంతంగా పోతుంది.

"మిష్టర్ రాయ్.... అది నీ దర్శకత్వంవల్ల కాదు. ఆ చిత్రంలో మధుగారు కథానాయకుడుగా ఉన్నాడు. అతని చిత్రం తప్పక విజయవంతంగా పోతుంది" అన్నది. ఇక మాట్లాడడానికేం లేనట్టు, లేచి లోపలకి వచ్చింది. జయం కూర్చునే గదిలో క్రాంతికుమార్‌ను చూచి షాక్ తిన్నట్టు ఆగిపోయింది. అతను అదే స్థితిలో ఉన్నాడు. తాను చూసిన రాణికి, ఇప్పుడు చూస్తున్న రాణికి పోలికలు లేనేలేవు అమాయకంగా, నిర్మలంగా ఉండే కళ్ళల్లో గాంభీర్యం, కొంటెతనం కనిపిస్తున్నాయి. అతి సాధారణంగా అప్పుడే విచ్చిన కలువ పూవులా ఉండే రాణి వేషధారణ ఎంతో కృత్రిమంగా వుంది.



"చిట్టీ !" అస్పష్టంగా గొణిగాడు.

"లోపలికి రా" క్రాంతీ మాట్లాడుకుందాం" గబగబా పైకి వెళ్ళిపోయింది. ఆమె వెనుకే జయం దారి చూపిస్తుండగా వెళ్ళాడు. పై గదిలోకి తీసుకువెళ్ళి కూర్చోమని తను వెళ్ళిపోయింది. అతను గది అలంకరణ చూస్తూ కూర్చున్నాడు. అందమైన ఆయిల్ పెయింటింగ్స్, ఆకర్షణీయమైన పరదాలతో ఎంతో కళాత్మకంగా కనిపిస్తోందా గది.

"హల్లో.... క్రాంతీ !" అన్నది చిట్టి వచ్చి అతనికి ఎదురుగా కూర్చుంటూ.

"చాలా మారిపోయావు చిట్టీ" అతని చూపులనుండి తన చూపులు విడదీసుకుని, అతని పాయింటెడ్ షూ పైకి చూపుల్ని మరల్చింది.

"అవును.... ఎప్పుడొచ్చావ్ క్రాంతీ ?"

"మొన్న సాయంత్రం వచ్చాను. రాగానే చూడవలసిన వ్యక్తివి నీవే. కాని చూడవద్దని, ఉత్తరాలు రాయవద్దని కోరావు. ఇప్పుడు రాణిని అభిమానించే ఒక ఫ్యాన్‌గా వచ్చాను.

"క్షమించు క్రాంతీ !" అన్నది. ఆమె కళ్ళు దుఃఖాశ్రువుల్తో నిండు కున్నాయి. మాట్లాడలేకపోయింది.

"నువ్వేం తప్పు చేశావని ! నీ జీవితం మలుచుకోవటం నీ ఇష్టం. కాని, ఒక స్థిరత్వం ఏర్పరుచుకుంటే ఆనందించే వాడిని" అన్నాడు ఈసారి తలెత్తి అతని వంక చూసింది. మునుపటిలా బిడియం, సంకోచం లేవు. అతని మాటలో ఏదో పూర్వంలేని గాంభీర్యం కనిపించింది. లోకపు తీరు తెన్నులు అర్థం చేసుకున్నట్లున్నాడు.

"నాలాంటివారి జీవితాలకు స్థిరత్వం ఉండదేమో క్రాంతీ ! నా జీవితంలో కోరని మార్పులు ఎన్నో వచ్చాయి. వాటిని అర్థం చేసుకో...."

"అపార్థం చేసుకునేంత సంకుచితుడిని కాను, నా ఉన్నతికి కారణమైన నీకు ఏ విధంగా సహాయం చెయ్యలేని వాడిని...."

అలా అనకు క్రాంతీ. నేను కప్పు కాఫీ ఇస్తే, అలాగే కాఫీ ఇచ్చి బదులు తీర్చుకున్నాను అనుకోవటం పొరపాటు. నా జీవితంలో నటించకుండా స్వచ్ఛంగా మాట్లాడేది నీ వద్ద, నా తల్లిదండ్రులవద్దే. ఈ మధ్య వారి దగ్గర కూడా కాస్త కపటం ప్రదర్శిస్తున్నాను. స్వచ్ఛంగా మాట్లాడి నా హృదయభారం తీర్చుకునేది నీ దగ్గరే" అన్నది. అతని హృదయం ఆర్ద్రమయి పోయింది. ఒక విధంగా రాయ్‌తో కలహించటానికి తనే కారణమేమో ? కొన్నాళ్ళు తన ప్రమేయం లేకుంటే పాపం ఎలా వుండేది.

"ఏమిటి ఆలోచిస్తున్నావు ?"

"ఏం లేదు చిట్టీ ! నీ కోసం ఒక బహుమతి తెచ్చాను. తీసుకుంటావో...."

"నువ్వు ఫూల్‌వి క్రాంతీ ! ఏది ?" ఆదుర్దాగా అడిగింది.

ఓ పాకెట్ ఆమె చేతికి ఇచ్చాడు.

"థాంక్స్ !" పాకెట్ విప్పింది. లేత గులాబి రంగు ఫారిన్, నైలెక్స్ చీరపై సన్నని చుక్కలు, ఓ పార్కర్ పెన్ సెట్.

"చాలా బాపుంది క్రాంతీ."

అతను మౌనంగా ఆమె వంకే చూస్తున్నాడు. బహుశ ఆ చీరలో ఆమె ఎంత అందంగా ఉంటుందో ఊహించి ఉండి ఉంటాడు.

"మాట్లాడవేం ?"

"నువ్వు కట్టుకుంటే ఇంకా బాపుంటుంది...." అనబోయి మాటలు మింగేశాడు. ఆ క్షణంలో తనను తాను సంబాళించుకోవటానికన్నట్టు వెడతానని లేచాడు.

"అప్పుడేనా ? కూర్చో...." అన్నది చిట్టి.

"నన్ను ఆత్మవంచకుడిగా తయారు చేయకు" అన్నాడు.

"క్రాంతి, మనిషిలో ఆవేశం అతని ఆలోచనను. అతనిలోని పగ లోపలి ప్రేమను నాశనం చేస్తుంది. నీ పట్ల నాకున్న భావం అత్యున్నతమయింది. నన్ను ఒక స్నేహితురాలిగా గుర్తుంచుకో" అన్నది. అతను అక్కడ చాలాసేపు ఉండటం అతనికి, ఆమెకు క్షేమం కాదని ఇద్దరికీ తెలుసు.



"అప్పుడప్పుడు వస్తూ ఉండు" అతన్ని హాలువరకు సాగనంపింది. అతను వెళ్ళిపోయినా ఆలోచిస్తూ కూర్చుంది.

"చిట్టీ !"

కర్కశంగా ఉన్న గొంతు విని తలెత్తింది. సభాపతి నిల్చున్నాడు.

"ఏమిటి ? నిర్లక్ష్యంగా అడిగింది.

"నీ ఉద్దేశం ఏమిటి ? ఘూర్ఖాతో రానియ్య వద్దన్నావట."

"అవును, జలగల్లా మనుష్యుల రక్తం పీలుస్తే ఏం చేయాలి ?"

"చేస్తున్నావుగా, నా శాపం ఊరికేపోదు చిట్టీ. అప్పుడే చేసిన సహాయం మరిచిపోయావా ?"

"నాకు ఎవరు సహాయం చేసినా, రెండింతలు నేను చేశాను. ఇక నాకు ఓపికలేదు "

"ఏమ్మా నల్ల ధనంమీద మోజు పెరిగిందా ? అక్క ఉండే అదో పిచ్చి సన్యాసి, ఒకసారి దాని ముఖం చూశావా ?"

"అక్కా, బావల్లాగా వస్తే మీరంటే గౌరవముంటుంది. అప్పులవాడిలా, ఇలా వెంటబడితే అక్కయినా, అమ్మ అయినా ఇంతే...." అని వెనక్కు తిరిగింది.

"చిట్టీ !" సభాపతి ఒక్క అంగలో ముందుకువచ్చి ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

"ఒక్కసారి... గుర్తుకు తెచ్చుకో....సంగారెడ్డి వీథులు గుర్తు తెచ్చుకో."

"ఛ, వదులు...." ఆమె అరిచింది. జయం, పనివాడు, ఘూర్ఖా పరుగెత్తుకు వచ్చారు.

"మీరంతా వస్తే నాకు భయమా ? తిక్క రేగిందంటే అందరినీ చంపిపడేస్తాను రాస్కెల్స్...." అతని దగ్గర నాటుసారా వాసన గుప్పుమంది.

చిట్టి మాటలు రానట్టు నిల్చుండిపోయింది. అందరిముందు అతనలా మాట్లాడేసరికి మతిపోయింది. పట్టుదల కూడా పెరిగిపోయింది. ఒక్కసారి అతని చేయి విదిల్చి వేసింది.

"ఇంతవరకు గౌరవంగా చెపితే నీకు వినిపించదు ఇక ఒక్క పైసా ఇచ్చేది లేదు. ఎక్కడ ఏడ్చుకుంటావో, ఏడ్చుకో...." అని చంచర లోపలికి వెళ్ళిపోయింది తను వెళ్ళనంటే ఘూర్ఖా గెంటి వేస్తాడని నాన తిట్లు తిడుతూ వెళ్ళిపోయాడు సభాపతి.

# 25

చిట్టి ఎంత బిజీ స్టార్ అయినా, రాత్రులు ఇల్లు చేరితే ఏదో ఒంటరితనం పీడించేది. తనింత సంపాదించేది ఎవరి కోసం, తను ఆలస్యంగా వస్తే ఎదురు చూసేవారుగాని, ఏడ్చేవారుగాని లేరు. ఈ మధ్యే తనూ, కథ నాయకుడు. కాశ్మీర్‌లో ఔట్‌డోర్ షూటింగ్ పూర్తి చేసుకుని వచ్చారు. అతని పేరు సాగర్ అతను ఎన్నతగిన కథానాయకులలో ఒకరు. కాని ఆయనతో నటించడం ఇదే ప్రథమం. ఆయన గురించి చిట్టికేం తెలియదు। కాశ్మీర్‌లో జల్లులు పడటం మూలాన రెండు, మూడు రోజులు ఆలస్యంగా వచ్చారు సాగర్ ఏర్‌పోర్టులో దిగుతుండగానే, అతని పిల్లలు స్వాగతం పలికారు.

"డాడీ.... మీరు ఎందుకు ఆలస్యంగా వచ్చారు."

"డాడీ.. మీరు మమ్మీతోనే ఫోన్‌లో మాట్లాడారు, నాతో ఎందుకు మాట్లాడలేదు ?"

"నాకు ఏం తెచ్చావ్ !" ఇలా ముగ్గురు ముత్యాల వంటి పిల్లలు అతన్ని చుట్టుముట్టారు ఇద్దరమ్మాయిలు, ఒక అబ్బాయి. వారిని దగ్గరకు తీసుకునేటప్పుడు అతని కళ్ళల్లో కనిపించిన మెరుపు, తనకు అపూర్వమయినవి. చిట్టి కదలలేనట్టు నిల్చుండిపోయింది.

"మేడమ్ !" జయం పిలిచింది.

"ఆఁ...." వారిద్దరి మాటలకు సాగర్ ఇటు తిరిగాడు,



"హల్లో, మిస్ రాణీ, మీరిక్కడే ఉన్నారా ?.... ఇదిగో మా చిరంజీవులు. ఆంటీకి నమస్తే చెప్పండి."

"నమస్తే !...." ముద్దుగా చేతులు జోడించారు. వారి బుగ్గలుమీటి. దగ్గరగా తీసుకుంది

"డాడీ !.... మమ్మీ తొందరగా రమ్మంది...." అబ్బాయి ఏమాత్రం ఆలస్యం సహించలేనట్టు చెప్పాడు.

"వెడుతున్నాంగా... వీళ్ళకు నన్ను వదిలి ఉండటం అలవాటు లేదండీ...." ఇటు తిరిగి అన్నాడు సాగర్.

"వాళ్ళకా, వాళ్ళమ్మకా ?"

అతను హృదయ పూర్వకంగా నవ్వాడు. పిల్లలను దగ్గరకు తీసుకున్నాడు.

"మీరన్నది నిజమే. ఇదివరకయితే అందరం కలిసే వెళ్ళేవాళ్ళం. ఇప్పుడు పిల్లల చదువులు పాడవుతాయని ఒక్కడినే వెడుతుంటాను" అన్నాడు. అతను సెలవు తీసుకుని వెళ్ళిపోయినా, ఆమె మనసు అతని చుట్టూ తిరగసాగింది. ఎంత అదృష్టవంతుడు ? యాంత్రికంగా కారెక్కి ఇంటికి వచ్చినా, ఆమె మనసు సాగర్ ఇంటి చుట్టూ తిరుగుతోంది. తనకేముంది ? వచ్చి ఒంటరిగా ఈ గదిలో పడుకోవటమో, చదువుకోవటమో చేస్తుంది. అతను హాయిగా షూటింగ్ విశేషాలు భార్య, పిల్లలతో చెబుతూ ఆనందం అనుభవిస్తుంటాడు. అశాంతిగా దొర్లుతుండగానే చంద్రన్ నుంచి ఫోన్ వచ్చింది. ఉత్సాహంగా తీసుకుంది

"హల్లో డార్లింగ్ ! నువ్వువెళ్ళి అప్పుడే వారం రోజులయిందా- నమ్మలేకుండా ఉన్నాను... నేను సముఖంలో అన్ని తెలపాలనుకున్నాను. మా అమ్మాయికి సంబంధం చూడ్డానికి వెడుతున్నాము. రేపు వస్తాను.... బై బై...." మరో మాటకు ఎదురు చూడకుండా పెట్టేశాడు ఫోను. తనపై ఎంత ప్రేమవున్నా, కుటుంబ బాధ్యతలముందు అది దిగదుడుపే. కోపంగా ఆవేశంగా వుంది. ఒకప్పుడు ఏమనుకుంది. మిసెస్ సురకంటి వంటివారు భర్తలచాటున నాటకాలు ఆడుతారు. తను మాత్రం ఎలా వున్నా తప్పు లేదనుకుంది. ఈనాటో నగ్న సత్యం తెలిసింది, తనకు డబ్బున్నా, నా అన్న

ారులేరు. బాధ పడేవాడు అంతకంటే లేరు తన సుఖసంతోషాలు, దుఃఖం
న ఒక్కదానివే. వాటిని పంచుకునే వారులేరు. డ్రైవర్‌ను పిలిచి క్రాంతి
ుమార్ ఇంటికి పంపింది. అతను ఊళ్ళో లేడని కబురు వచ్చింది.
ునుగెత్తి ప్రభాకర్ హోటల్‌కు ఫోన్ చేసింది. తల్లిని, తండ్రిని పంపమని.

అరగంట తరువాత ఆదుర్దాగా తల్లి, దండ్రి టాక్సీలో వచ్చారు.

"చిట్టీ ...ఏమయిందే అమ్మా !" ఆప్యాయంగా కూతురి శరీరం
మిరింది. చిట్టికి కళ్ళనీళ్ళు వచ్చాయి. అందుకే అన్నారు కాబోలు, తల్లి
ునసు వెన్నలాంటిదయితే కూతురి మనసు రాయిలాంటిదని.

"ఏం లేదమ్మా, మిమ్మల్ని చూడాలనిపించింది" అన్నది. వాళ్ళతో
ం కబుర్లు చెబుతుంది. తెలుగు పేపర్ చూస్తూ మధ్య మధ్యన తల్లీ
ాతుళ్ళ సంభాషణలో పాల్గొంటున్నాడు అచ్చయ్య.

"నా మాట వినవే తల్లీ, మీరున్నారు. మిమ్మల్నే చూసుకుని
ా కాలం వెళ్ళబుచ్చుకుంటున్నాము రేపు నీకెవరున్నారు ? డబ్బుకోసం
చ్చే ఆత్మీయులు. నీకే విధంగాను సహాయం చెయ్యరమ్మా" అంది
ుబ్బాయమ్మ.

"నిజమేనమ్మా."

"సంపాదించింది చాలు. ఇక జీవితం గూర్చి ఆలోచించు." తల్లి
ప్పిన మాట తన మనసులోనిదే. వాళ్ళు రాత్రి భోజనాలు కాగానే వెళ్లి
ోయారు.

చంద్రం తన భర్త కాకపోయినా, తన పిల్లలకు తండ్రి అయితే
ాలు తనకు పిల్లలుంటే చాలు. జీవితం అంటే ఏమిటి ? జీవితంలో
ొందినవారు, భార్యా పిల్లలు డబ్బు, హోదా, ఉద్యోగం వున్నవారు.
ివితం అంటే ఫ్రాయిడ్ సిద్ధాంతం, సోక్రటీస్ వేదాంతం అంటారేమో.
క చిట్టిలాంటి వారు కోరే జీవితం వేరు.

మరుసటిరోజు షూటింగ్ కార్యక్రమంతో చంద్రన్‌ను చూడటం
ులేదు. తీరిక చిక్కాక అతనితో మాట్లాడాలనుకుంటే అతను తీరిక
ట్టు ఎప్పుడో వారంరోజుల తరువాత వచ్చాడు.

"హల్లో డియర్ ! ఏమిటి అంత మందకొడిగా ఉన్నావు ?"



"ఏం లేదు. మీ అమ్మాయికి సంబంధం కుదిరిందా !"

"కుదిరినట్టే. అంత మంచి సంబంధం దొరుకుతుందని కలలోకూడా
అనుకోలేదు" సంబరంగా చెప్పాడు.

"మీకు చాలా సంతోషంగా ఉన్నట్టుంది."

"ఉండదా ! పిల్లల భవిష్యత్తే కదా తల్లి తండ్రులు కోరేది"
అన్నాడు.

"మరి పిల్లలు లేనివారికి !"

ఈసారి తలెత్తి చూశాడు. రాణి కళ్ళలో కన్నీటి పొరలు కదలాడు
తున్నాయి.

"ఏమిటి డియర్ ...." అంటూ చప్పున ఆమెను దగ్గరకు తీసు
కున్నాడు.

"మీరు ఎలా భావించినా సరే... నాకెందుకో పిల్లలు కావాలని, ఈ
ఇంట్లో నిశ్శబ్దానికి బదులు చిట్టి పాపల అల్లరి తాండవిస్తే చూడాలని
మనసుగా వుంది" అన్నది. అతని భుజంపై తల ఆన్చి. అతను ఫక్కున
నవ్వాడు. ఆమె తల ఆప్యాయంగా నిమిరాడు.

"ఇదో పెద్ద కోర్కె అయినట్టు మాట్లాడతావేం రాణి."

"నాకు కలిగే పిల్లలు అనామికులుగా పెరగటం యిష్టం లేదు. మీ
ఆస్తి పాస్తులలో వాటా వద్దు నా పిల్లలకు తండ్రిగా నిలబడండి చాలు....
ఇంకేం వద్దు" అన్నది దీనంగా.

"పిచ్చిదానా ! ఆ విషయం నువ్వు ప్రత్యేకంగా చెప్పాలా ?
పద. కావాలంటే ఇప్పుడే ఆ శ్రీనివాసుని సన్నిధిలో వివాహం చేసు
కుంటాను."

"థ్యాంక్స్...." అన్నది ఇక నోటమాటలు రావటంలేదు. ఆరోజు
చంద్రన్ సొంత పిక్చరు సీన్సు షూటింగ్ తీయాల్సి వుంది రాణికి ఒంట్లో
బావుండలేదని షూటింగ్ కేన్సిల్ చేయించాడు

"షూటింగ్ కేన్సిల్ చేయడం ఎందుకు."

"నీవు నీ కంటే నీ మనసు ముఖ్యం నాకు. పద మహాబలిపురం
వెళ్ళి కాసేపు సముద్రపు ఒడ్డున కూర్చుందాం" ఆమెను తొందర చేశాడు.

రాణి మనసు ఆనందంతో పురకలు వేస్తున్నట్లుగా ఉంది. చంద్రన్ ఎంత
యినా గొప్పవాడే. తన జీవితం రాయ్ నిరాదరణతో ముగిసిందనుకుంది.
అది ముగింపు కాదు. తన జీవితంలో మరొక కొత్త అధ్యాయం పుటల్ని
యిప్పుడే తెరుచుకుంటోంది.

మహాబలిపురంలో ఎక్కువసేపు వుండలేకపోయారు. అరవ సినిమా
లో వేషాలు వెయ్యటం మూలాన అరవ వారంతా అక్కడ గుర్తుపట్టి వెంట
పడ్డారు అక్కడ ఫాన్సును భరించలేకపోయింది. చంద్రన్ పేరవున్న
తోటకు వెళ్ళారు.

"మన కొత్త పిక్చర్లో రోల్ నచ్చిందా డార్లింగ్!" అక్కడ టీ
తాగుతుండగా అడిగాడు చంద్రన్.

"రోల్ సంగతి ఎలా ఉన్నా మన తెలుగువారు ఆదరిస్తారా అని
అనుమానంగా వుంది."

"అదేం?"

"ఏమో తెలుగులో హిట్ అయినవి హిందీలో ఫెయిల్ అవు
తున్నాయి. అలాగే తమిళుల అభిరుచే వేరు, బరువైన సంభాషణలు!
మోతాదును మించిన హాస్యం వాళ్ళకి కావాలి– మనకలా కాదు."

"నాకు నూటికి నూరుపాళ్ళు నమ్మకం వుంది మన పిక్చర్ సిల్వర్
జూబ్లీ చేసుకుంటుంది." నమ్మకంగా చెప్పాడు సాయంత్రం వరకు తోటలో
గడిపి ఇంటికి వచ్చారు. చంద్రన్ పని వుందంటూ వెళ్ళిపోయాడు. షూటిం
గుల హడావుడిలో ఈమధ్య తను నటించిన చిత్రాలు చూసుకోలేదు. స్టూడి
యోలో ఉన్న మినీ థియేటర్‌లో వేయించుకు చూసింది.

తను తీస్తున్న చిత్రం యెంత తొందరగా అయితే అంత తొందరగా
ప్రేక్షకుల ముందు ఉండాలని నిర్విరామంగా షూటింగు జరుప సాగేడు
చంద్రన్. ఒకొకసారి అర్ధరాత్రివరకు షూటింగులో పాల్గొనేది చిట్టి. తన
స్వంత చిత్రం అయినప్పుడు, ఆమాత్రం శ్రమ పడకూడదా అనుకునేది.
ఆలభై అయిదు రోజులలో సినిమా పూర్తి అయింది. చంద్రన్ ఊళ్ళో లేడు.
అతను డిస్ట్రిబ్యూటర్స్‌తో కలిసి ఆంధ్రకు వెళ్ళాడు. సినిమా విడుదల



సన్నాహాల సందర్భంగా. ఎందుకో సన్నగా తలపోటు ప్రారంభం అయింది
చిట్టికి.

"మేడమ్!.... ఓ రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటేగాని మీరు
పని చేయలేరు" అన్నది జయం. కాని సాయంత్రానికే జ్వరం కూడా
వచ్చింది. చంద్రన్ ఫ్యామిలీ డాక్టరే వచ్చాడు. అతను పరీక్షలన్నీచేసి లేడీ
డాక్టరు మిసెస్ కురియన్ దగ్గరకు వెళ్ళమని చెప్పాడు మరో అరగంటలో
జయంతోపాటు లేడీ డాక్టర్ వచ్చింది. ఆమె పది నిమిషాలు ప్రశ్నలు వేసి
ఆ తరువాత స్టూల్ లాక్కుని కూర్చుంది.

"మిస్‌రాణీ! మీకు మూడోనెల వచ్చింది. ఇప్పటికయినా ఫరవా
లేదు. ఇట్ ఈజ్ ఈజీ టు గెట్ రిడ్ ఆఫ్."

చిట్టి తెల్లబోయింది. ఆమెకు తెలుసు తన స్థితి. తెలుసుకోవాలనే
డాక్టర్‌ని పిలిపించుకుంది.

"ప్లీజ్!.... అలా అనకండి .. డాక్టర్ ఐ వాంట్ టు బికమ్ ఎ
మదర్" దీర్ఘంగా శ్వాస తీసుకుంది. "నేను తల్లిని కావాలి ... మీ ఫీజు....
జయం డాక్టర్‌గారిని పంపించు" అన్నది.

లేడీ డాక్టర్ చిత్రంగా చూస్తూ వెళ్ళిపోయింది. జయం ఆమెను
సాగనంపి వచ్చింది.

"మేడమ్ ..."

"జయం...." ఆమె చేతులు పట్టుకుని ఊపేసింది. "చంద్రన్
యెక్కడున్నా రమ్మని ట్రంకాల్ చేయి ప్లీజ్...." అన్నది కళ్ళుమూసు
కుని. ఆమెకు ఆనందంగా ఉంది. తన ఆనందం పంచుకోగల వ్యక్తి
ఒక్కడే. అతని రాకవల్ల తన ఆనందానికి పరిపూర్ణత వస్తుంది. ఆ రోజంతా
ఆరాటంగా గడిపింది షూటింగ్స్ కేన్సిల్ చేసుకుంది అనారోగ్యమనే
తెలుసు అందుకే నిర్మాతలు ఒకటే ఫోన్లు చేస్తున్నారు. చిట్టికి తెలుసు తన
మీద ప్రేమతో కాదు. ఆరోజు వారికి కలిగే నష్టం రీత్యా ఆలోచిస్తారు.
అందరికి నిదానంగా సమాధానాలు చెప్పింది. తల్లిని, తండ్రిని పిలిపించాలని
అనుకుంది. కాని చట్టరీత్యా తన పుట్టబోయే బిడ్డలకో రక్షణ కల్పించుకుని

ఆ తరువాత అందరికీ ఈ శుభవార్త సంతోషంగా సగర్వంగా చెబుదామని అనుకుంది. ఇంతలో జయం దానే వచ్చింది.

"మేడమ్ చంద్రన్‌గారు బయలుదేరారుట."

"కారు తీసుకుని ఎర్‌పోర్టుకు వెళ్ళు."

జయం వెళ్ళబోయింది. చిట్టి వెనక్కి పిలిచింది.

"జయం ? ఇది అపురూపమైన విషయం నేను నానోటితో ఆయనకు చెబితేనే నాకు తృప్తి నువ్వేం చెప్పకు."

"అలాగే" అన్నది చిన్నగా నవ్వుతూ,

"యెందుకు నవ్వుతున్నావు ?

"ఏం లేదు మేడమ్ ! ఎంతవారికైనా తల్లికావాలనివుండటం సహజం." నవ్వింది.

"నిజమే జయం. ఈ ఊహ ఇంత తియ్యగా ఉంటుందా ? ఇంత ఆనందంగా ఉంటుందా ? నాకు ఆశ్చర్యంగా వుంది." అంది.

ఆమె కళ్ళముందు కేర్ కేర్ మనే చిన్ని పాప. పాపకు తను కొన బోయే చిన్ని చిన్ని చొక్కాలు బొమ్మలు గిరగిర తిరుగుతున్నాయి. ఈ మధ్య సెట్లో ఓ అందమైన ఉయ్యాల చూసింది. అలాంటి అపురూపమైన వస్తువులు తన పాపకు వుంటే యెంత బావుంటుంది ? వెంటనే స్టూడియోకు ఫోన్ చేసింది. దాన్ని తెచ్చిన నిర్వాహకులను పిలిపించి మాట్లాడింది.

"అది మికెందుకూ ?"

"అ... అది కాదండీ ఓ స్నేహితురాలికి బహుమతి ఇవ్వాలని నాకొకటి తెప్పించి పెట్టాలి."

"దాని ఖరీదు తెలుసా ?" అతనుతెల్ల బోయాడేమో.

"ఫరవా లేదు. యెంతయినా సరే. అది రాగానే నాకు ఫోన్‌చేయండి థ్యాంక్స్ ..." ఫోన్ పెట్టేసింది.

చంద్రన్ ఎందుకు ఆలస్యం చేస్తున్నాడు ? ఆలస్యాన్ని భరించ లేకుండా వుంది. రెండు మూడుసార్లు బాల్కనీలోకి వచ్చి చూసింది– ప్లేన్ లాండ్ కావటానికే యింకా అయిదారు నిమిషాలుంది. దిగాలి. రావాలి– తన తొందరకు నవ్వుకుంది.



గంట పోయాక వచ్చాడు చంద్రన్. అతని ముఖంలో కోపం. విసుగు కనిపిస్తున్నాయి, చిట్టి ఎదురుగా వెళ్ళింది.

"ఓ జయం వేరుగా ఇక్కడికి వెళదాం అంటే నీ ఆరోగ్యం గురించి ఎంతో ఆందోళన పడ్డాను" అన్నాడు. అందులో ఆప్యాయత, అనురాగం కనిపించలేదు

"మీరేమిటి అంత చికాకుగా ఉన్నారు."

"ఓ....రాణీ, నా ప్రణాళికలు అన్నీ తల క్రిందులయ్యాయి. బాక్సా ఫీసు వద్ద చిత్రం పూర్తిగా దెబ్బతిన్నది. ఓపెనింగ్స్ లేవు" అన్నాడు నిస్పృహగా, నిరాశగా.

"అప్పుడే ఏం తెలుస్తుంది డార్లింగ్. కొన్ని చిత్రాలు మొదటిరోజు కలక్షన్ లేకపోయినా, దినదినం పుంజుకుంటాయి" అన్నది ఆప్యాయంగా అతని జుట్టు నిమురుతూ.

"కాసిని మంచినీళ్ళు తెప్పించు" అన్నాడు చేరబడుతూ. పడక గదిలోఉన్న రిఫ్రిజిరేటర్ ఓపెన్‌చేసి సోడాతీసి విస్కీ కలిపి అందించింది,

"థాంక్యూ డార్లింగ్ ..." రెండు గుక్కల్లో త్రాగేశాడు.

"చిత్రం గురించి అభిప్రాయాలు బాగాలేవు రాణీ. నాకు భయంగా వుంది. లక్షలు పోసి రంగులలో తీశాను. అపారమైన నమ్మకంతో జిల్లాల వారిగా అమ్మమంటే కూడా వినలేదు" నిట్టూర్చాడు. దాదాపు అతని గొంతు ఏడుస్తున్నట్లు వుంది.

"అప్పుడే ఇంత నిరాశ వద్దు. ఒకవారం రోజులు ఆగండి" అన్నది రెండోసారి విస్కీ కలుపుతూ.

"నీకింత వరకు చెప్పలేదు రాణీ, పోయిన సారి నేను తీసిన అరవ చిత్రం కూడా దెబ్బ తిన్నది."

"అదేం ? వందరోజులు ఆడిందిగా."

"వంద రోజులు ఆడలేదు. ఎదురిచ్చి ఆడించాను ప్రిస్టేజి కోసం. ఇప్పుడు తీసిన తెలుగు సినిమాపైన డబ్బు చేసుకుందామని ఆవిధంగా ఆ నష్టం పూడ్చుకుందామని ఆశపడ్డాను."

"పరవాలేదు లెండి...." మీరు అధైర్యపడితే ఎలా ?" యెంత నచ్చచెప్పినా చంద్రన్‌కు ఊరట కలగలేదు. మామూలు మాటలా లక్షలతో పని. అతనికి ఒకటే ఆశాకిరణం. మరో రెండు చిత్రాలలో నటిస్తే తనకు బాక్సాఫీస్ రికార్డ్ సృష్టిస్తుందిరాణీ. ఆమెను ఆరాధనా పూర్వకంగా చూస్తూ పెగ్ మీద పెగ్ వేసుకున్నాడు. ఆ తరువాత నామకార్థం భోజనం చేశారు. ఆ తరువాత రాణి వడిలో తల పెట్టుకుని పడుకున్నాడు.

"రాణీ!"

"చెప్పండి."

"ఏమిటి ఆలోచిస్తున్నావ్ ?"

"నేను చెప్పబోయే సంతోషవార్త ఇంతటి విచార పరిస్థితులలో చెప్పవలసి వచ్చిందేమా అని ఆలోచిస్తున్నాను."

"ఏమిటా సంతోష వార్త ?" లేచి కూర్చున్నాడు. మళ్ళీ ఒకటి రెండు హిందీ సినిమా ఛాన్స్‌లు వస్తేగాని, తను నష్టం పూడ్చుకోలేడు.

"చెప్పుకోండి చూద్దాం ?" అన్నది. అతని నెరసిన వెంట్రుకలపై దృష్టి నిలిపి.

"ఏ ముంటుందబ్బా... హిందీ నిర్మాత లెవరయినా వచ్చారా."

"మీకు సినిమా ప్రపంచం తప్ప మరేం గుర్తుకు రాదా ?"

"మనం బ్రతుకు తున్నదే ఈ ప్రపంచంలో డియర్" బుగ్గలు మీటాడు.

"మనం ...మనం...." నీళ్ళు మింగింది.

"ఏమిటి మనం ? చెప్పు ? డియర్...." ఆదుర్దాగా అడిగాడు.

"మనం త్వరగా పెళ్ళి చేసుకుందాం" అన్నది.

"నేను అదే ఆలోచనలో వున్నాను" అన్నాడు. ఆమెను వివాహం చేసుకుంటే తప్ప ఆమె డబ్బు స్వాధీనం కాదు. అది స్వాధీనం అయితే తప్ప తను ఇండస్ట్రీలో నిలదొక్కుకోలేడు.

"మాట్లాడవేం ?" చిట్టి అతన్ని కుదిపింది.

"ఆఁ ఏమన్నావ్ ?"

"పోండి, నేను చెప్పేది వినిపించలేదా ?" అలక సాగించింది.



"అదికాదు డియర్ మన పెళ్ళి క్లుప్తంగా జరగాలా, గ్రాండ్‌గా జరగాలా అని ఆలోచిస్తున్నాను."

జుట్టు నెరుస్తున్నా, మనమలు పుడుతున్నా సిగ్గులేదు. పెళ్ళికొడుకులా తయారవుతాడట" అన్నది సున్నితంగా అతని తొడమీద దెబ్బ వేస్తూ.

"నిన్ను చూస్తుంటే మళ్ళీ బాలా కుమారుడిగా మారాలనిపిస్తుంది రాణి. నీ అందం అడవిపూల సుగంధం...." చిట్టి ఫక్కున నవ్వేసింది.

"ఇది సబ్బుల కంపనీ వాళ్ళు విన్నారంటే ప్రాణాలు తీస్తారు" అన్నది.

"అసలు శుభవార్త దాటేశావు."

"మీరు....మీరు ... తండ్రి కాబోతున్నారు" చటుక్కున అతని హృదయంలో తల దాచుకుంది.

"అదేం? తాతను అయ్యానని ఇప్పుడేగా వెక్కిరించావ్. కొత్తగా తండ్రిని అయ్యానంటావేం ?"

చిట్టికి మండిపోయింది. అతను నటిస్తున్నాడో నిజం మాట్లాడుతున్నాడో తెలియదాయె.

"క్రొత్తగా పెళ్ళికొడుకునవుతానని నీవు అనటంలేదా ?" అన్నది కొర కొర చూస్తూ.

"ఓ...." అర్థం అయిందన్నట్టు తల పంకించినా క్షణం స్తంభించి పోయినట్టు నిలబడిపోయాడు.

"అదేం అలా అయ్యారు. మీకు సంతోషంగా లేదా !"

"నా కని ప్రత్యేకంగా ఏంలేదు చిట్టీ, నా జీవితం నీతో ముడిపడి పోయింది. నీ ఆనందం, సంతోషం అన్నీ నావే" అన్నాడు ఆమె దగ్గరగా కూర్చుని తల హృదయానికి హత్తుకుంటూ, అది ఎందుకు చేశాడో చిట్టి గమనించలేకపోయింది. తన ముఖంలో మారే రంగులు ఆమెకు కనిపించ రాదని అలా చేశాడు. ఆమె ఆనందం ఇంతా అంతా కాదు. నల్గురు బిడ్డలున్న చంద్రన్ మరో బిడ్డకు తండ్రి అయినా ఎంత ఆనందిస్తున్నాడు? అతని వంక చూడాలని తల ఎత్తింది. అతని చేతులు ఆమెను కదలనీయలేదు. అతని హృదయంపై తలాన్చి చాలా సేపు అలాగే ఉండిపోయింది.

చిట్టికి మహా చిరాకుగా ఉంది. ఈ వారం రోజులనుంచి తన ముందు అందరూ పిల్లల మాటే మాట్లాడుకుంటున్నారు. కావాలనా ! పిల్లలు పుడితే తల్లుల అందం చెడిపోతుందట. సినిమా తారలకయితే గ్లామర్ తగ్గిపోతుందట అదేదో మామూలుగా చెప్పి ఉంటారు తను గర్భిణి అని వారికేం తెలుసు అని సరిపెట్టుకుంది. షూటింగ్ కార్యక్రమాలు ముగించి ఇంటికి వచ్చింది. హాల్లో చంద్రన్ ప్రఖ్యాత దర్శకులు రామానుజారావుతో కూర్చుని వున్నాడు. అతనికి నమస్కరించి, స్నానం చేసి వచ్చింది.

"మా రాణీ అనుభవం లేకపోయినా సినిమా కథ వినిపించగానే 'మన ఆంధ్రులు ఈ కథను ఇష్టపడరేమో' అన్నదండీ అంతే డబ్బాలు తిరిగి వచ్చాయి" అన్నాడు చంద్రన్.

"నిజమా ! ఆవిడ అలా అన్నప్పుడయినా జాగ్రత్త పడాల్సిందండీ" దర్శకుడు నవ్వాడు.

"అదే నేను చేసిన పెద్ద పొరపాటు. ఇక మీదట మా రాణి ప్రమేయం లేకుండా ఏ పనీ జరగదు. చూడు రాణి, ఈ నవల తీయబోయే సినిమా కోసం కొంటున్నాను. రామానుజరావుగారు దయతో మన చిత్రానికి దర్శకత్వం వహించటానికి అంగీకరించారు కథానాయిక ప్రాధాన్యం గల కథ. మిగతా ఆర్టిస్టులు సాంకేతిక నిపుణులు నీవు సూచించినవార్నే తీసుకుదాం."

"నాకేం తెలుస్తుందండీ ?"

"అట్నే అలా అనకండి రాణీ, మీరు వచ్చేసరికి నిర్మాతగారు మీ గురించే చెబుతున్నారు. బొంబాయిలో శ్రీమతి జమునాబాయి తెచ్చుకున్న పేరు ప్రఖ్యాతులు మీరు తెచ్చుకోవాలి. నిర్మాత, దర్శకురాలు. కథకురాలు ఒకటేమిటి అన్ని రంగాలలోను ఆరితేరిన చేయి ఆమెలాగే మీరు దక్షిణ భారతంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలి" రామానుజరావు కల్పించుకున్నాడు.

"ఇప్పుడావిడ పేరు అంతగా వినిపించటంలేదు కదండీ" అన్నది చిట్టి.



అది నిజమే. స్వయంకృతాపరాధం, ఎవరేం చేస్తారు. సినిమా రంగంలో ధృవతారలా వెలిగి పోతుండగా ఏవో సెంటిమెంట్లతో భవిష్యత్తు పాడుచేసుకుంది. కళాకారిణిగా జీవితం ఒక రంగానికి అంకితంచేశాక పెళ్ళి-పిల్లలను గురించి ఆలోచించకూడదు. వివాహితులయి పిల్లలను కన్న తల్లుల ముఖం ఎవరు చూస్తారండీ....?" అన్నాడు అతను చిట్టి ముఖం జాగ్రత్తగా పరిశీలిస్తూ. అతనికి ఆశాభంగమే అయింది.

"పోనీలెండి సంపాదించినంత వరకు చాలు. తృప్తిగా భర్తాపిల్లలతో జీవిస్తుంది" అన్నది.

"అమ్మమ్మ, మీలాంటి కళాకారిణులు అలాంటి మాటలు అనరాదు. భర్త, పిల్లలు ప్రతి స్త్రీకి వుంటారు. అందులో ప్రత్యేకత ఏముంది ? పెద్ద కుటుంబాల ఇల్లాళ్ళు వున్నారు. వారి పేరు ఆంధ్ర దేశంలో యెందరికి తెలుసు ? మీ పేరు ? ఇటు ఆంధ్రలోనే కాక, అటు బొంబాయి, మద్రాసు అన్ని రాష్ట్రాలలో అందరి నాలుకలపై ఆడుతూ వుంటుంది. మాట్లాడరేమండి చంద్రన్ గారూ ?"

"నేను ఎప్పుడో చెప్పాను కదండీ ! రాణీ మాటే నామాట, రాణీ అన్నదే సత్యం." చంద్రన్ నవ్వుతూ చిట్టి వంక చూశాడు.

"మీకు సన్మానం చేయాలని మీ పేరున షాపులు, పరిశ్రమలు పెట్టాలని యెందరో ఉవ్విళ్ళూరుతున్నారు, ఏదీ ఒక్క గృహిణి పేరున ఏదయినా చెయ్యాలనుకుంటున్నారా చెప్పండి ?"

"నాకు అలసటగా ఉంది. అసలింతకీ మీరు చెప్పేది ఏమిటి ?" విసుగ్గా అడిగింది.

"ఏం లేదు. మీరు జమునాబాయిలా తొందరపడి మీ భవిష్యత్తును అయోమయం చేసుకోకండి. తల్లి అయిన తార గ్లామర్ ఎగిరిపోతుంది."

"ఎక్కడికి ?" అసహనంగా లేచింది.

"మీరు విసుగులో నేను చెప్పింది అర్థం చేసుకోవటంలేదు. సరే మరోసారి మాట్లాడుకుందాం. మీరు విశ్రాంతి తీసుకోండి" అతని నోట ఇంకేం వినవల్సి వస్తోందోనని వెళ్ళిపోయింది చిట్టి.

"విన్నావు కదూ చంద్రన్ !" రామానుజరావు అడిగాడు.

"ఊఁ...."

"నీ ప్రయత్నం నువ్వు చేసుకో" ఓ అరగంట మాట్లాడి వెళ్ళిపోయాడు రామానుజరావు. చంద్రన్ ఆఖరి పెగ్గు పట్టించి పైకి వెళ్ళాడు. చిట్టి పడకపై అశాంతిగా వుండి యిటూ అటూ కదుల్తూ.

"రాణీ! నేను వెళ్ళిరానా?"

"మీరిలా రండి" అతని చేయిపట్టి లాగింది. అతను మంచం పైకి తూలాడు.

"మన పెళ్ళి గురించి ఆలోచించారా?"

"ఆఁ—మన భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నాను."

"అంటే...." చటుక్కున లేచింది.

"నీకీ మధ్య కోపం ఎక్కువయింది రాణీ. శాంతంగా వింటానంటే చెబుతాను. లేకపోతే వెడతాను" లేచాడు.

"అబ్బ చెప్పు. శాంతంగా వింటాను."

"అలా దారికి రా" ఆమె ప్రక్కనే కూర్చుని, ఆమె భుజాల చుట్టూ చేయి వేశాడు.

"ఇప్పుడు చెప్పు. నేనెవరు?"

"మంచి పేరున్న నిర్మాతలు"

"అవునా. నువ్వెవరు? మంచి పేరున్న తారవు....కాదు ఆంధ్రుల ఆరాధ్య అభిమాన నటీమణివి. మనిద్దరం పెళ్ళచేసుకుని ఆరు నెలలు తిరక్కుండానే పాపని కంటే అందరు ఏమనుకుంటారు?"

"ఏమిటి మీ ఉద్దేశం?"

"సదుద్దేశమే రాణీ! నీవు నా మాట విను. ఇప్పుడు మనం ప్రజల మనుషులం. వారికోసం మన గౌరవం కాపాడుకోవాలి."

"మనం కలిసి ఉంటున్న విషయం ఎవరికీ తెలియదంటారా!"

"అది వేరు. మన చనువును రకరకాలుగా ఊహించుకుంటారు, అది ఊహ మాత్రమే. దానికి రుజువు సాక్ష్యం మనంతట మనం ఎందుకు కల్పించాలి?"

"మీరు అనేది ఏమిటి."



"ఏంలేదు. ఈ కాలంలో వద్దనుకున్న దేదయినా వదిలించుకోటం తేలికే. ఒక సంవత్సరం పోయిన తరువాత వివాహం ఆ తరువాత....

"మీరు ఇంకేం మాట్లాడవద్దు.... పెళ్ళికి సంవత్సరం గడువెందుకో! ఇష్టంలేదని చెప్పరాదూ?"

"ఎందుకు ఇష్టంలేదో అడగవేం. నేను పూర్తిగా నష్టపోయాను. ఆ సంగతి అందిరికీ తెలుసు. నిన్ను పెళ్ళి చేసుకుంటే నా స్వార్థం కోసమే అనుకుంటారు."

"అనుకుంటే లెక్కచేసే దెవరు?"

"నేను."

"మీరు... మీరు.... అందరిలాంటి వారే నన్న మాట...."

"ఆవేశం వద్దు రాణీ. నువ్వు నింపాదిగా ఆలోచించుకో" అన్నాడు లేస్తూ.

"మీరు బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చారా!"

"ఊఁ...." ఇద్దరు మౌనం వహించారు రాణి ఏం మాట్లాడక పోయేసరికి అతను వెళ్ళిపోయాడు, ఆమె అలాగే పడుకుంది. ఆమె గాలి మేడలు కూలిపోయాయి. అర్ధరాత్రివరకు అక్కడే అదే స్థితిలో పడుకుంది. ఉదయం జయం లేపిన తరువాతే లేవగలిగింది, సెట్‌లో కూడా అన్యమనస్కంగానే గడిపింది. సాయంత్రం ఇంటికి రావటానికి బదులు నేరుగా క్రాంతికుమార్ ప్లాట్‌కు వెళ్ళింది. అతను ఇంట్లోనే ఉన్నాడు. పేపర్ చదువుతున్నాడు. పేపర్ తీసిన అతను ఆశ్చర్యంతో ఒక నిముషం అలాగే ఉండిపోయాడు.

"ఇంటికి వచ్చిన స్నేహితులను ఇలాగేనా ఆదరించేది!" నిష్ఠూరంగా అంది,

"నువ్వేనా కాదా అన్న అనుమానంతో ఒక క్షణం చూశాను రాణీ.... రా...."

"నాపేరు రాణియా?"

"ఏ పేరయితే ఏంలే...." అన్నాడు ఎటో చూస్తూ. ఆమె అతని ప్రక్కనే ఉన్న గార్డెన్ చైర్ తీసుకుని కూర్చుంది.

"స్టూడియో నుంచి వస్తున్నట్టున్నావు. కాఫీ తీసుకుంటావా ?" అన్నాడు లేస్తూ.

"నాకు కాఫీ టీ అంటే చచ్చే వికారంగా ఉంది. కూర్చో నీతో కొంతసేపు మాట్లాడి మనసులోని బరువు దించుకుందామని వచ్చాను" అన్నది కలయ చూస్తూ. ఆ ఫ్లాట్ పాతదే అయినా క్రొత్త వస్తువులతో యజమాని ఆర్థిక స్తోమత తెలుపుతుంది. చక్కని ఫర్నిచర్ అందమైన తెరలతో ఉంది.

"సతీష్ !.... రెండు గ్లాసుల జ్యూస్ తీసుకురా" పనివాడిని కేక వేశాడు క్రాంతికుమార్. తన స్థితి చంద్రన్ అభిప్రాయం నాల్గు ముక్కల్లో చెప్పింది చిట్టి. దోసిట్లో ముఖం దాచుకుంది. ఆమె నేత్రాలు వర్షించడానికి సిద్ధంగా వున్నాయి.

"చెప్పు క్రాంతి నన్నేం చేయమంటావ్ ? ఏ స్త్రీ అయినా బిడ్డ కావాలనుకుని తన అందం పేరు ప్రఖ్యాతులు చెడతాయని భ్రూణ హత్యకు పాలుపడుతుందా ?"

"చూడు చిట్టీ మనం కొన్ని సెంటిమెంట్లు వదులుకోవాలి. భ్రూణ హత్య పాపమో, పుణ్యమో తెలియదుగాని, ఇప్పుడు కుటుంబ నియంత్రణలో ఒక భాగంగా పరిగణిస్తున్నారు. నీకు పాపలపై అంత మోజుగా వుంటే భ్రూణహత్య చెయ్యమని నిన్నెవరూ బలవంతం చెయ్యరు" అన్నాడు ఆమె ముఖం పైకి యెత్తుతూ.

"చంద్రన్ అన్నదానికి అర్థం ఏమిటి ?"

"అతని మాటలకు అంత ప్రాముఖ్యం ఎందుకిస్తావు ?"

"క్రాంతి ! నువ్వు అమెరికాలో వున్నట్టు మాట్లాడకు. తండ్రిలేని బిడ్డకు ఈ సమాజంలో ఏం గౌరవముంటుంది ?"

" నీ బిడ్డకు తండ్రేకదా కావల్సింది. తండ్రిగా రక్షణ యిస్తే ఇక అతనితో నీకేం సంబంధం ఉండదా ?"

"ఎవరిస్తారు ?"



"అదంతా నా కొదిలేయి"

మెల్లగా తన ముఖం పట్టుకున్న అతని చేతులు తొలగించింది.

"సూటిగా మాట్లాడు క్రాంతి"

"నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను చిట్టీ."

"ఋణం తీర్చుకోవాలనా ?"

"చిట్టీ !" విస్మయంగా చూశాడు. "నాకు ఒట్లు, ప్రమాణాలంటే చాలా అసహ్యం. ఒక విషయం చెబుతున్నాను. నువ్వు నాకు కావాలి. ఎందుకు అంటె నా ప్రశ్నకు జవాబు నాకే దొరకదు నీ డబ్బు కోసం నీ ఋణం తీర్చుకోవటం కోసం కాదు నేను నిన్ను పెళ్ళి చేసుకుంటా నన్నది. నీవంటే విపరీతమైన అభిమానం! ఆపేక్ష ఆరాధన ఇక చాలా ?"

"క్రాంతీ" అతని చేతులు అలాగే చెంపలకు అన్చుకుంది. ఇద్దరూ మాట్లాడలేక పోయారు. వారు కోరినది లభించిందినదేమో. ఇద్దరూ మూగగా, అచేతనంగా మిగిలిపోయారు.

# 28

"ఆస్నీ" నర్సింగ్ హోమ్ ముందు స్కూటర్ ఆపి లోపలికి వెళ్ళాడు క్రాంతికుమార్. మందులుంచిన ట్రే పట్టుకుని వస్తున్న నర్స్ యెదురుగా వచ్చింది.

"సిస్టర్ మిస్ రాణి ఏ గదిలో ఉంది ?"

"ఎవ్వరు !"

"మిస్. రాణి...."

"సినిమా స్టార్ రాణియా .. ....అంద పక్కం రూమ్ నంబర్ ఫైవ్...." చేత్తో యెడమవైపు గదులు చూపింది.

"థ్యాంక్స్ " అటు వెళ్ళాడు. గదికి "నో విజటర్స్" అన్న బోర్డు పెట్టి వుంది రెండు మూడు నిముషాలు గదిముందు నిల్చున్నాడు. అంతలో తెర నెట్టుకుని సుబ్బాయమ్మ బయటికి వచ్చింది.

"నువ్వా బాబూ....రా" లోపలికి దారి తీసింది. ఆమె వెనకాలే గదిలోకి వెళ్ళాడు. పిండి బొమ్మలా మంచంలోపడి వుంది చిట్టి."చక్కనమ్మ చిక్కినా అందమే" అన్నట్టు ఉంది. అలంకారం లేని చిట్టి అందం అదొక రకంగా వుంది. స్టూల్ లాక్కుని కూర్చున్నాడు. అలికిడికి కళ్ళు విప్పింది.

"ఎలా ఉంది చిట్టీ ?"

"చూస్తున్నావుగా! క్రాంతీ దయచేసి టాక్సీ తీసుకురా....నన్ను యెక్కడికయినా తీసుకోపో...." అతని చేయి గట్టిగా పట్టుకుంది.

"చిట్టీ! ఆవేశం వద్దు. నేను ఇక్కడే ఉంటాను." దగ్గరగా జరిగి ఆమె నుదురు ముద్దు పెట్టుకున్నాడు. ఆమె కళ్ళు అవిరామంగా కన్నీరు కారసాగాయి.

"ఊరుకో చిట్టీ. తలనొప్పి వస్తుంది" ఓదారుస్తూ కూర్చున్నాడు నర్సు వచ్చింది, మందుతోపాటు ఓ గార్డినల్ మాత్ర ఇచ్చి వెళ్ళింది. పది నిమిషాల తరువాత నిశ్చింతగా నిద్రపోయింది.

"నాల్గు రోజుల క్రితం బావుందికదమ్మా"

"ఏమిటో నాయనా, నిన్న సాయంత్రం వాంతులయ్యాయట, డాక్టరమ్మ మందు ఇచ్చారుట. ఆ తరువాత బాధతో మెలికలు తిరిగి పోసాగిందట నాకు కబురు చేసింది. వెంటనే వచ్చాను. రాత్రి పది గంటలకు పిండం పోయింది అప్పటినుంచి తెల్లవారేవరకు స్మారకం లేని స్థితిలోనే వుంది. ఉదయంనుంచి ఏమయిందో చెప్పదు. రెండుసార్లు చంద్రన్ వస్తే పిచ్చిదానిలా ప్రవర్తించింది. అతన్ని వెళ్ళిపొమ్మని ఒక్కటే అరుపులు" అన్నది ప్రమాదం గడిచిందని నిట్టూరుస్తూ.

"మీకు ఏమీ చెప్పలేదా ?"

"ఏం చెప్పలేదు నాయనా. పోయినసారి వచ్చినప్పుడు అనుమానం వచ్చింది తనే చెబుతుందని ఊరుకున్నాను."

"ఊఁ.. " అతను ఆలోచనలో పడ్డాడు. తన దగ్గరకు వచ్చిన విషయం చెప్పాలా, వద్దా. అని క్షణం ఆలోచించి చెప్పకపోవటమే మంచిదని! ఆమె ముఖాన పట్టిన స్వేద బిందువుల్ని తుడుస్తూ చెంపలు నిమురుతూ కూర్చున్నాడు.



మధ్యాహ్నం చంద్రన్ వచ్చాడు. క్రాంతికుమార్‌ను చూడగానే అతని ముఖంలో రంగులు మారిపోయాయి కాని వెంటనే సర్దుకుని చిరునవ్వు నవ్వి చేయి ముందుకు చాచాడు. అతను చాచిన చేయిని అందుకోకనే నమస్కరించాడు. స్టూల్ పైనుంచి లేచాడు. అతని వెనకాలే జయం, డ్రైవర్ వచ్చారు.

"ఎలా వుంది ?" చంద్రన్ అడిగాడు.

"మీరు వెళ్ళగానే ఆ అబ్బాయి వచ్చాడు. ఏడుస్తూ ఏదో చెప్పబోయింది. ఆవేశం మంచిదికాదని నిద్రమాత్ర ఇచ్చారు" అమాయకంగా చెప్పింది సుబ్బాయమ్మ.

"ఓ మీరు భోజనంకూడా చెయ్యలేదా ?" క్రాంతికుమార్‌ని అడిగాడు.

"లేదు.... టిఫిన్ బాగానే చేశాను."

"భలేవారే. పదండి దగ్గరలోనే హోటలుంది"

"వద్దండీ నేను వెళ్ళిపోతాను."

"మొహమాటం వద్దు. జయం అమ్మగార్ని భోజనం చేయమను" ఆదేశించాడు. డ్రైవర్ తెచ్చిన కేరియర్ తీయసాగింది జయం.

క్రాంతికుమార్ తప్పదన్నట్టు చంద్రన్‌ను అనుసరించాడు. ప్రక్కనే ఉన్న హోటల్‌కు వెళ్ళారు. అక్కడ అతనికి గది ఉందట. ఇద్దరూ గదిలో కూర్చున్నాక. చంద్రన్ ఫ్యాన్ వేశాడు. బెల్ నొక్కాడు! బేరర్ రాగానే రెండు భోజనాలు తెమ్మని చెప్పాడు.

"ఇప్పుడు మీరు "ఆర్తనాదం" అన్న పత్రికకు పని చేస్తున్నట్టున్నారు."

"అవునండి త్వరలోనే నా ఆశయాలకు తగిన విధంగా ఓ పత్రిక తీద్దామని కాని ఈ పేపర్ గొడవలు - కొరత అంటూ గోల. పరిస్థితులు అనుకూలిస్తే త్వరలో తీస్తాను" అన్నాడు.

"పరిస్థితులు అంటే ?.... ఓ రాణి. మీరు పెళ్ళి చేసుకుందాం అను

"సారీ నా ప్రణాళిక ప్రారంభమయి దాదాపు ఒక సంవత్సరం అవుతుంది. నాకు ప్రెస్ కొనడానికి బేంక్ లోన్ ఇస్తుంది," అన్నాడు వస్తున్న కోపం అణచుకొంటూ.

"అలాగా...." అంటుండగానే భోజనాలు వచ్చాయి. ఇరువురూ ప్రత్యర్థులులాకాక, స్నేహితుల్లా మాట్లాడుతూ భోజనం చేశారు. చంద్రన్ కుర్చీ నమిలి నెమ్మదిగా పక్కమీదికి ఒరిగాడు.

"చూడు కుమార్. నువ్వు యువకుడవు. మంచి, చెడు ఏం తెలియదు. తెలియచేసే బాధ్యత నాపైన వుంది.

"చెప్పండి!"

"నువ్వు రాణి డబ్బును ప్రేమించటం వదిలివేయి."

"చంద్రన్‌గారు!" కాస్త బిగ్గరగానే అన్నాడు. "డబ్బు విషయంలో నాకు నిశ్చితమైన అభిప్రాయం లేదండి అది ఒకేచోట తిష్ట వేసుకుంటుందన్న నమ్మకం లేదు. నా విషయమే చూడండి. ఇరవై ఏళ్ళ వయసులో యెన్నో దశలు చూశాను. ఇప్పుడు లక్షాధికారిలా, మరొకప్పుడు బికారిలా కాలం గడిపాను."

"గుడ్! మా సినిమా రైటరుగా పనికి వస్తావు. మరి చెడిపోయిన ఆడదాన్ని కోరటంలో ఆంతర్యం!"

"కొన్ని విషయాలకు వివరణ చెప్పటం కష్టం. నాకు రాణి అంటే చాలా యిష్టం"

"ఒకరిని ఇష్టపడటం అంటే వారి పేరు ప్రఖ్యాతులకు ఆనకట్ట వేయుటమా?"

"మనిషికి పేరు ప్రఖ్యాతులవల్ల తాత్కాలిక ఆనందం కలగవచ్చు. జీవితానికో గమ్యం కావాలి.

"నువ్వు గమ్యానికి చేరుస్తావన్నమాట" చంద్రన్ లేచాడు.

"చూడు కుమార్ నాకు నాన్పుడు గిట్టదు. రాణీ వీధిలోపడి చేతులు మారే సమయానికి నేను ఆదుకున్నాను. నేడు ఆమెకున్న పేరు ప్రతిష్ఠలు, డబ్బూ అన్నీ నా వల్ల సంక్రమించినవి! వాటిపై ఎవరికీ అధికారం లేదు" అంటూ ఆగాడు. క్రాంతికుమార్ శ్రద్ధగా వింటున్నాడన్న నమ్మకం కలిగింది.

"నువ్విప్పుడన్నావే కొన్ని వివరించలేని విషయాలని, కొందరి జీవితాలకు తాము ఆశించిన గమ్యముండదు. రాణి వివాహానికి అనర్హురాలు, ఆమె జీవితం ఈ చిత్రసీమకే అంకితం కావాలి" ఆజ్ఞాపిస్తున్నట్టు అన్నాడు.

"చంద్రన్‌గారూ! ఆమె సంపాదించిన డబ్బు అంతా మీకే వదిలేస్తే."

"డబ్బు ఒక్కటే కాదు. నాకు రాణి కూడా కావాలి ఆమె వలన నాకు నిల్రదొక్కుకునే అవకాశం వుంది"

"ఆమె మీ మాట వినకపోతే?"

"నువ్వు అడ్డం రాకపోతే అంతా సక్రమంగా జరుగుతుంది. నిన్ను బ్రతిమాలుతున్నానని మాత్రం అనుకోకు. అనవసరంగా ఇతరులను బాధించడం నా కిష్టం ఉండదు."

"అంటే.... బెదిరిస్తున్నారా?"

"సలహాగా నేను చెప్పాను. బెదిరింపు అన్నా నాకేం నష్టంలేదు."

"అంటే నా అభిప్రాయంకూడా వినండి. రాణి తనంతట తాను నాతో సంబంధం తెంచుకుంటే తప్ప నేను ఎవరి బెదిరింపులకు లొంగను, ఆర్థిక బలం లేకపోయినా! నా ఆశయాలకు అనుగుణంగా నడిచే మానసిక బలం వుంది... వస్తాను" అంటూ లేచాడు.

"నా అభిప్రాయంకూడా విను. రాణి చంద్రన్‌కు తప్ప మరెవరికీ లభ్యం కాదు" చంద్రన్ హూంకరించాడు. క్రాంతికుమార్ నిర్లక్ష్యంగా నవ్వి బయటికి వెళ్ళాడు. —తను సరాసరి నర్సింగ్ హోమ్‌కే వెళ్ళాడు. నిద్ర లేచిన చిట్టి హర్లిక్స్ త్రాగుతోంది. స్టూలు లాక్కుని కూర్చున్నాడు. చిట్టి గ్లాసు తల్లికి యిచ్చేసింది.

"ఏమంటున్నాడు.... విలన్?"

"విలన్ ప్రేలాపన హీరోయిన్‌వి నీకే యెక్కువ అనుభవం" అన్నాడు. ఇద్దరూ నవ్వుకున్నారు.

"నిజంగా. కథా నాయకుడివి కాగలవా క్రాంతీ?"

"తప్పక.... నువ్వు అనవసరంగా బాధపడకు చిట్టీ.... నేను నీకున్నాను. ఒకవేళ అవసరమైతే నీ డబ్బూ సర్వం వదిలి చిట్టిగా నా వెంట రాగల ధైర్యం తెచ్చుకో."

"కాంత్రీ !"

"అవును చిట్టీ. మిగతా విషయాలలో నిశ్చింతగా వుండు. ఇప్పుడు నీ ఆరోగ్యం ముఖ్యం."

"ఊఁ".... అతని చేయి అలాగే బిగించి పట్టుకుంది. రెండో చేత్తో ఆ చేతిని నిమురుతూ ఉండిపోయాడు, సాయంత్రం వరకు ఉత్సాహంగా కబుర్లు చెప్పుకున్నారు.

"విశ్రాంతి తీసుకో చిట్టీ.... రేపు వస్తాను" లేచాడు.

"నేను ఇందాక విన్నదంతా నిజమేనా క్రాంతీ !"

"నేను నటుడిని కాదు...."

"ఊఁ.... రేపు జీవితాంతం నేను ఏం చెప్పినా నటిస్తున్నాననే అంటావా ?"

"నేను అలా అనను మరి నేను చెప్పింది నువ్వు నమ్మాలి. అప్పుడే నేను నిన్ను నమ్ముతాను." నిజమే ఒకరినొకరు నమ్మితేనే జీవితం. క్రాంతి కుమార్ యింటికి వచ్చాడు. అతను వరుసగా పది రోజులు ఉదయం, సాయంత్రం సమయం దొరికినప్పుడు వెళ్ళి ఆమెనుచూసి కబుర్లు చెప్పి వస్తున్నాడు. చంద్రన్ కూడా రోజూ తప్పక వస్తున్నా చిట్టి మాట్లాడటంలేదు.

# 29

"రాణీ ! నేను అంగీకరిస్తున్నానుగా నీ భవిష్యత్తు ఒక్కటే ఆలోచించాను. నేను నీ మనసు కూడా తెలుసుకోవాల్సింది. ఇక ముందెప్పుడూ అలా జరగదు. నా మాట నమ్ము.

"చంద్రన్‌గారూ ! మనం ఒకరిని ఒకరం నమ్మేకాలం ఎప్పుడో దాటిపోయింది. మీరు ఏదో నాకు అన్యాయం చేశారని కోపం కూడా లేదు. ఏది జరిగినా నా మంచికే అనుకుంటున్నాను. ఈ దేశంలో తనదికాని బిడ్డను మగవారు ఎంతగా ఆదరిస్తారో అనూహ్యమే...."



"రాణీ ! అదంతా మరిచిపో. మనం కొత్త జీవితం ప్రారంభిద్దాం" అంటూ అనునయించబోయాడు.

"తప్పకుండా మీరు మీ కొత్త జీవితం ప్రారంభించండి. ఇంత జరిగాక కూడా ఈ మూడు నెలలు మీతో వున్నానంటే మనిద్దరికి చెడ్డపేరు రాకూడదు. పత్రికలకు మేత యివ్వకూడదనీ నా వల్ల మీకు నష్టం రాకూడదని మాత్రమే ! నేను ఒప్పుకున్న చిత్రాలన్నీ దాదాపు పూర్తి అయ్యాయి." అనేసి నిశ్చింతగా వెనక్కి ఒరిగి కళ్ళు మూసుకుంది.

"రాణీ !" అతను ఆమె చెయ్యి పట్టుకున్నాడు" నా మాట విను. నువ్వు ఆస్పత్రిలో ఉండగా హిందీ నిర్మాతలు అడ్వాన్స్ యిచ్చారు."

"ఎవరికిచ్చారో వారితో పని చేయించుకుంటారు" విసురుగా లేచింది.

"నా మాట విను రాణీ ! నీ గార్డియన్‌లా శ్రేయోభిలాషిగా...."

"చంద్రన్‌గారూ !" అరిచింది. నాకు శ్రేయోభిలాషులంటూ ఎవరూ లేరు. మీ చదరంగపు ఎత్తులో నన్ను పావులా వినియోగించాలనేగా, మీరు నష్టపోయిన డబ్బు, పేరు ప్రతిష్టలు తిరిగి పొందాలనేగా అది నావల్ల జరగదని చెబుతున్నాను.

"రాణి"

"మీ అంత అవకాశవాదిని కృతఘ్నురాలను కాను. నేను అందుకే ఈ బంగళా, కారు, దాచిపెట్టిన నల్లధనం అంతా మీరే తీసుకోండి. బ్యాంక్‌లోఉన్న కొద్దిపాటి డబ్బు మాత్రం తీసుకువెడతాను. హిందీ నిర్మాతలకు డబ్బు వాపస్ యివ్వండి."

"రాణీ ! నేను.... కేవలం డబ్బు కోసమే నిన్ను కోరానా ?"

"కాదని మొన్నటి వరకో భ్రమ వుండేది" చిత్రంగా నవ్వింది.

అతను రాణి వదిలిన డబ్బుతో అప్పుడే మనసులో వ్యాపారం గురించి ఆలోచించడం ప్రారంభించాడు. ఆమె యెప్పుడైనా అదంతా నాది అంటుందేమోననే భయం వెంటనే కలిగింది.

"ఏమిటి ఆలోచిస్తున్నారు ?"

"ఇప్పుడే వెళ్లిపోతావా రాణీ?"

"లేదు రెండు రోజులుంటాను. ఇంకా నీ ఆధీనంలోనే- ఎలుండి క్రాంతి వచ్చి రిజిష్ట్రాఫీసుకు తీసుకువెడతాడు. అక్కడ క్లుప్తంగా వివాహము జరిగాక ఇంటికి వెళ్ళిపోతాం."

"ఓ... ఐసీ....కంగ్రాట్స్ రాణీ!"

తెల్లబోయినట్టు అతనివంక వెర్రిగా చూసింది.

"అలా చూస్తావేం ధైర్యం చేసి నీ జీవితాన్ని ఓ గమ్యానికి చేర్చుకుంటున్నావు" అతనివంకే చూస్తూ నిల్చుండిపోయింది.

"నాదో చిన్న మాట. ఇద్దరికీ మంచిదే- ఇందాక నువ్వు అన్న విషయాలు లాయర్ ముందు సెటిల్ చేసుకుందాము"

"ష్యూర్ ...." అన్నది ఉత్సాహంగా. ఆమె చెయ్యి గట్టిగానొక్కి వదిలిపేశాడు. క్షణం అతనివంక చూసి తన గదిలోకి వెళ్లిపోయింది చిట్టిగా మిగిలి మళ్ళీ మామూలు మనిషిలా జీవితం గడపాలనుకునే రాణీ. క్రాంతీ కుమార్ బహుమతిగా తెచ్చిన చీర తీసి పదిలంగా హృదయానికి హత్తుకుంది. చీర మంచంపై పెట్టి ఫోన్ చేసింది.

"హలో....నేను క్రాంతి....రేపు రాకూడదూ....పని వుందా? పని.... పని..... నాకంటే యెక్కువా. సరే....నువ్వు తెచ్చిన చీరలో ముస్తాబై నీకు ఫోన్ చేస్తాను. నువ్వు బ్రౌన్ సూట్లో రావాలి. అలాగే... బై క్రాంతీ! నాకెందుకో భయంగా, సంతోషంగా తమాషాగా వుంది .. బై ..." ఫోన్ పెట్టేసింది. ఆమె కళ్ళ ముందు ఎన్నో దృశ్యాలు కమనీయంగా కదలిపోతున్నాయి. అలా మంచంపై పడుకుంది.

"అమ్మా సభాపతిగారొచ్చారు" పని పిల్ల వచ్చి చెప్పింది?

"కూర్చోమను...." అంటూ లేచింది చిట్టి. పని పిల్ల తెల్లబోయింది. ఎప్పటిలా యజమానురాలు సభాపతి పేరు వింటూనే విసుక్కోనందుకు. మరోసారి అనుమానంగా ఆమె వంక చూసి వెళ్లిపోయింది.



హాల్లో కూర్చున్న దమయంతిని చూడగానే చిట్టి హృదయం తరుక్కుపోయింది. లావెక్కి, సన్నబడ్డవారని చూడలేం, తోళ్ళు వ్రేళ్ళాడిపోతాయి. సభాపతి ఎప్పటిలాగే వున్నాడు.

"చిట్టీ! మీ బావ మాటలు పట్టించుకోకే. జరిగినవి మరచిపో, అందరము నిన్ను పీక్కుతిన్న వాళమే. ఇది....ఆఖరిసారి అడుగుతున్నాను, కొంత డబ్బిస్తే ఊరు వెళ్ళిపోదాం అనుకుంటున్నాను" ఆత్రంగా తన బాధను చెప్పింది దమయంతి. ఇల్లు అమ్ముకున్నారట అప్పులు తీర్చడానికి.

"ఊరికి వెళ్లి ఏం చేస్తారక్కా!"

"ఏమీ ఆలోచించ లేదు,"

"మీరు ఇక్కడే హాయిగా ఉండేవారు. కాని బావే డబ్బు డబ్బు అని ప్రాణం తీశాడు. ఇప్పుడు నాకు యెవరిమీదా కోపం లేదక్కా. ఎలాంటి జీవితం గడిపినా బావగారి చలువ వల్లే ఈనాడు ఈ స్థితిలో ఉన్నాను ఆ సంగతి మరచిపోను. ఇప్పుడు వెయ్యి రూపాయలు ఇస్తాను. ఊరు వెళ్ళండి నెల నెలా కొంత డబ్బు పంపుతాను."

"చిట్టీ!" సభాపతి చెమర్చిన కళ్ళతో చటుక్కున లేచి ఆమె రెండు చేతులు కళ్ళనుకుని కళ్ళకు అద్దుకున్నాడు.

"ఇక నిశ్చింతగా వెళ్లిరండి" చిట్టి లేచి పైకి వెళ్ళింది. ఓ పెట్టెలో అక్కకు చీరలు ఇచ్చింది. తన చేతులకున్న బంగారు గాజులు అక్క చేతికి వేసింది. "బావా! అవసరం వస్తే అమ్ముకునేవు .."

"ఒట్టు చిట్టీ ఇంకా అలా చేస్తానా" వారిద్దరూ ఆ రాత్రి అక్కడే భోజనం చేసి చిట్టిని విడవలేక, విడిచి వెళ్లారు. వారు వెళ్లాక తల్లి, తండ్రి దగ్గరకు వెళ్ళి తను తీసుకున్న నిర్ణయం చెప్పింది. భార్యాభర్తలు కన్నీరు నింపారే తప్ప ఏం అనలేకపోయారు. రాత్రి తిరిగివచ్చి నిశ్చింతగా ప్రశాంతంగా నిద్రపోయింది చిట్టి, కొన్నాళ్ళుగా నిద్ర మాత్ర వేసుకుంటేగాని నిద్ర పోలేకపోయేది.

# 30

ముస్తాబుముగించి మూడోసారి అద్దంలోచూసుకున్నాడు క్రాంతికుమార్. అతని నిర్ణయాన్ని స్నేహితులెవరూ హర్షించలేదు. కొందరయితే ముఖంమీదే అనేశారు.

"వాడేం ఆవిడపై ప్రేమ ఒలికిపోయి పెళ్లి చేసుకోవటం లేదురా. ఆవిడ డబ్బు పైకి మళ్లింది వీడి దృష్టి."

"ఆఁ.... పెళ్ళి కాగానే ఆ డబ్బు నీ పేర మార్పించుకో, ఆ తరువాత ఆమె ఎవరో, మనం ఎవరమో...."

"వీళ్ళ మాటలకేం లేరా! ఆవిడ గృహ ప్రవేశం చెయ్యగానే నీవు నిర్మాతవు అవుతావు. అప్పుడు మాలాంటి వారినో కంట కనిపెట్టరా బాబూ."

"నిర్మాత అవడం తరవాత. ఇప్పుడు ఓ బ్రహ్మాండమైన కాక్ టైల్ పార్టీ అరేంజ్ చెయ్యరా"

"విదేశాలకు వెళ్ళాక నీ హృదయం ఇంత విశాలం అయిందేరా!"

ఫణిచక్రవర్తి తప్ప అందరూ ఇలాంటి మాటలే అన్నారు. అందులో ఏ ఒక్కరూ శ్రీరామచంద్రుని సోదరులు కారు, కోపం దిగమింగాడు.

"అవునుగా మనలాంటివారి భావాలు సంకుచితమయ్యే ఈ రోజు మన సంఘం పతనమైపోయింది. మగాడు ఎన్ని వివాహాలు చేసుకుంటే చెడిపోడా? స్త్రీ మాత్రమే చెడిపోతుందా? ఆధునికులం అని విర్రవీగే మీలాంటి వారంతా ఉరి వేసుకోవాలిరా. ప్రేమకు లేని పవిత్రత పెళ్లికి...."

"కుమార్!"

"అవునురా. నీవు యెన్ని తిరుగుళ్లు తిరిగినా మొగ మహారాజునని కులుకుతావు. కట్నం కావాలి. అందం కావాలి. మనలాంటి యువకులవల్లే వ్యభిచార గృహాలు వెలుస్తున్నాయి రా. రాణి డబ్బుకు ఆశించి వివాహం



చేసుకుంటున్నాను అనుకుంటే మీ అంత మూర్ఖులు లేరు. నేను నిర్మాతను కాదలచుకోలేదు...."

"మేం హాస్యం చేశాం రా?"

"మీరు హాస్యం చేసినా, అపహాస్యం చేసినా స్నేహితులేరా. నాపై అనుమానంతోనే అంటున్నారు. వివాహము కాగానే మా ఊరు వెళ్ళిపోతాం. అక్కడ ప్రెస్సు పెట్టుకుని నా ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా ఓ పత్రిక నడుపుతాను...."

"సారీ బ్రదర్. నీవు నొచ్చుకున్నట్టున్నావు." అందరూ వెళ్ళిపోయారు. ఫణి మాత్రం వారిని సాగనంపి వచ్చాడు. అతను ఉంగరం, పూలదండలు తెస్తానని వెళ్ళాడు. చిన్నగా నవ్వుకున్నాడు క్రాంతికుమార్. మరోసారి తను తీసుకున్న ఇల్లు అలంకరణ చూసుకున్నాడు. ఫ్లవర్ వాజ్‌లో పూలు మరోసారి సర్దాడు,

"ఏరా, అయిందా ముస్తాబు!" ఫణి వచ్చాడు పూలమాలలతో.

"అయినట్టే" అన్నాడు. బ్రష్‌తో కోటు దులుపుకుంటూ.

"మరిక బయలుదేరుదామా?"

"రాణి తను తయారవగానే ఫోన్ చేస్తానందిరా!"

"టైమ్ చెప్పిందా?"

"సరిగ్గా పది గంటలకురా."

ఫణి వాచీ చూసుకున్నాడు, ఇంకా పదిహేను నిమిషాలుంది టైమ్. వంటింట్లోకి వెళ్లి రెండు కప్పుల కాఫీ తెమ్మని కుర్రాడితో చెప్పాడు. తిరిగి హాల్లోకి వచ్చాడు.

"ఉంగరం మనం చెప్పినట్టే చేశాడ్రా."

"నీ రాణికి నచ్చే విధంగానే చేశాడు." జేబులోంచి చిన్న నల్ల అట్ట డబ్బా తీసి చూపాడు. ఒంటి ముత్యం పొదిగిన ఉంగరం ముద్దుగా ఉంది.

కాఫీ త్రాగారు. కబుర్లు చెప్పుకున్నారు. గోడ గడియారం తన విధిని మరిచిపోవటం లేదు. పది సార్లు మ్రోగింది. కబుర్లలో మరొకసారి మ్రోగింది.

"పదిన్నర అయిందిరా. నీ రాణి ముస్తాబు ముగించలేదు. వెళ్ళేది సినిమా సెట్లోకి కాదని తెలియదా?"

"అదేం కాదురా. ఆ చంద్రన్‌గాడు ఏం గొడవ చేస్తున్నాడో...." ఆందోళనగా అన్నాడు.

"ఆవిడ పెట్టిన గడువు అయిపోయిందిగా నువ్వయినా ఫోన్‌చెయ్యి."

ఇంకో పది నిమిషాలు చూసి తప్పదన్నట్టు ఫోన్ యెత్తాడు క్రాంతికుమార్. ఫణి అతన్నే చూస్తున్నాడు. ఉన్నట్టుండి "నో....నో! అలా జరగడానికి వీలులేదు" ఫోను పడేసి పరుగెత్తాడు.

"కుమార్.... ఒరేయ్.... ఏం జరిగిందిరా!" ఫణి ప్రశ్న వేసే లోపలే అతని స్కూటరు కాంపౌండ్ దాటిపోయింది. ఫణికేం పాలుపోలేదు. ఫోన్ తీసి మరోసారి రాణి ఇంటికి ఫోన్ చేశాడు. పనిమనిషి ఎత్తిందిఫోన్.

"అమ్మగారు.... ఆత్మహత్య.... చేసుకుంది బాబూ.." బొంగురు కంఠంతో అన్నది. ఫణికేం పాలుపోలేదు. నమ్మశక్యం కాని వార్త. పిడుగు లాంటి వార్త. ప్రాణం లేనట్టు నిలబడిపోయాడు కొన్ని నిముషాలు. కర్తవ్యం గుర్తుకు వచ్చినట్లు త్వరగా మెట్లు దిగాడు. ఆటోను కేక వేసి అందులో కూర్చున్నాడు.

ఫణి వెళ్ళేసరికి ఇద్దరు మనుష్యులు బలవంతంగా క్రాంతికుమార్‌ను ఆపుతున్నారు. అందరిని దాటి పడకగదిలోకి వెళ్లాడు. రాణి నిశ్చింతగా తన మంచంపై శాశ్వతంగా నిద్రపోతుంది. ముఖం మాత్రం కాస్త నీలవర్ణం దాల్చింది. పోలీస్‌లు తిరుగుతున్నారు. మంచం ప్రక్కనే ఏడ్వడానికి శక్తి లేనట్టు కూలబడి ఉన్నారు అచ్చయ్య, సుబ్బాయమ్మ. ప్రభాకర్ ఓ మూల నిలబడి కళ్లు ఒత్తుకుంటున్నాడు.

"ఫణీ! చూడరా. ఆత్మహత్య అంటే నమ్ముతావా? తల దగ్గర తీసి పెట్టుకున్న ఆ చీర చూడరా. నా కిష్టమని ముత్యాల సెట్టు, తీసి పెట్టుకుంది. ఇది హత్యరా..." ఆవేశంగా అరుస్తున్నాడు క్రాంతికుమార్.

"మిష్టర్ కుమార్ —— మీ ఆవేశం కట్టిపెట్టి కాస్త మేం చెప్పింది వింటారా! .... ఇదిగో రాణిగారు రాసిపెట్టిన ఉత్తరం" క్రాంతికుమార్‌ను బాగా యెరిగిన సబిన్‌స్పెక్టర్ అతని చెయ్యిపట్టి లాగాడు.



ఏదీ?.... మోసం.... దగా.... ఇది చిట్టి దస్తూరికాదు. ఆమె ఇంతబాగా రాయలేదు. వాడే ఆ చంద్రన్‌గాడే హత్యచేశాడు. ఏడీ వాడు? ఎంత పట్టుకున్నా ఫణిచక్రవర్తికి వశం కావటంలేదు స్నేహితుడిని ఊరడించటం. క్రాంతికి పిచ్చిపడుతుందేమోనని భయం కూడా పట్టుకుంది. చంద్రన్ క్రితం రోజే పనిమీద విజయవాడ వెళ్ళాడట. పోలీసులు తమ పని చురుకుగా కానిచ్చారు హడావుడిగా తిరుగుతున్నారు.

క్రాంతికుమార్ వెళ్ళి రాణి తల దగ్గర కూర్చున్నాడు. అతని కళ్ళముందు ఎన్నో దృశ్యాలు కదలిపోతున్నాయి. ఆ కదలికకు చిహ్నం అన్నట్టు కన్నీరు ధారగా రాలుతోంది.

"ఫణీ! వెళ్ళు.... ఆ పూలమాలలు, ఉంగరం తీసుకురా. చిట్టికి నాపై కోపం వచ్చింది. అలిగి వెళ్లిపోయింది నాకు ఆమెపై కోపం లేదురా....లేదు...."

ఫణి నెమ్మదిగా జనాన్ని త్రోసుకుని బయటికి వచ్చాడు. చేతులకు బేడీలు వేసి. సభాపతిని, దమయంతిని పట్టుకు వస్తున్నారు. వారి వెనకాల వచ్చే పోలీసు చేతిలో సూట్‌కేసుంది.

"దొంగ రాస్కెల్ - సార్ హైద్రాబాద్ వెళ్ళే సన్నాహంలో వున్నాడు" సబ్‌ఇన్‌స్పెక్టర్ చెప్పాడు.

"ఏమయినా వస్తువులు దొరికాయా?" సి. ఐ. అడిగాడు.

"పది, పన్నెండు రాణిగారి చీరలు. ఒక జత గాజులు, ఎనిమిద వందల రూపాయలు దొరికాయి.

"ఇన్‌స్పెక్టరుగారూ! మా చిట్టి ఇచ్చింది అవి. ఒట్టండి...."

"నోర్ ముయ్యి ఆమెను డబ్బుకు పీక్కుతిని. ఎన్నోసార్లు అంతు చూస్తానని బెదిరించి...." ఎస్. ఐ హూంకరించాడు.

సభాపతి తెల్లబోయినట్టు చూశాడు. దమయంతి ఏడుస్తోంది. ఒక్కసారి చెల్లెలి శవాన్ని చూస్తానని.

"ఊర్కో దమ్మీ! ఇవి న్యాయాన్ని కొనేరోజులు....డబ్బున్న చంద్రన్ కొనుక్కుంటున్నాడు....ఊర్కో! మనం తెలియక ఎన్నో పొరపాట్లు చేశాం. వాటికి శిక్ష అనుభవించాలి...." వేదాంతిలా మాట్లాడు

తున్నాడు రాణి బావ. సాయంత్రానికి చంద్రన్ వచ్చాడు. అతనికీ మార్పియా ఇవ్వవలసి వచ్చింది.

తన చేతుల మీదుగా క్రాంతికుమార్ రాణిని సాగనంపవలసివచ్చింది క్రాంతికుమార్ ఆశ్చర్యపోయాడు. రాణి రాసిన వీలునామా సంగతి తెలిశాక తన ఆస్తి అంతా చంద్రన్‌కే రాసింది. అతను వెళ్లి ఈ విషయంలో ఏదో తిరకాసుందని పోలీసులతో చెప్పినా, అతనికి రాణి మరణంతో మతి భ్రమిం చిందని నవ్వుకున్నారు.

చంద్రన్ రాణి ఆత్మశాంతికై పూజలు, భజనలు, అన్నదానాలు చేయిస్తున్నాడు, ఆమె ముసలి తల్లిదండ్రులను ఓదారుస్తున్నాడు.

"మనము పేపర్ చదువుతూనే హాజీమస్తాన్, బాకియాలాంటివారిని దేశద్రోహులుగా చేసితిట్టుకుంటాము. ప్రతిచోట మన చుట్టే ప్రతి డిపార్ట్ మెంటులోను అంతకంటె వంచకులున్నారు. ఆ సంగతి అందరికీ తెలుసు, కాని ఈ ప్రభుత్వం ఈ వ్యవస్థలో కలవారు, బలంకలవారు. న్యాయాన్ని ఖరీదుకే కొంటూ వుంటారు. రాణిలాంటి వారు వారి అక్రమాలకు దౌర్జన్యా లకు ఆహుతవుతూనే వుంటారు. యువతరంలో చైతన్యం రావాలి. చెప్పేది చెయ్యాలి. బాకి, హాజి మస్తాన్‌లకేనా వుంది. బ్యాంక్‌బ్యాలెన్స్ ఒక్కొక్క దేశభక్తుడి దగ్గర యెంత వుందో, ఎక్కడి నుంచి వచ్చిందో ఆలోచించాలి. అన్యాయాన్నియెదుడుకోవాలి అప్పుడే న్యాయాన్ని కొనే రోజులు నశి స్తాయి...." పేపరు నేలకేసి కొట్టాడు చంద్రన్. "అశాంతి"లో క్రాంతి కుమార్ రాసిన వ్యాసం పూర్తిగా చదివే ఓపికలేదు.

తన జీవితంలో ఇలాంటి దశకూడా ఒకటి వుంటుందని ఊహించని సభాపతి మట్టి చిప్పపట్టుకుని, ఎముకల గూడులా, అన్నానికి క్యూలో నిల బడ్డాడు. ఒకసారి తన చారల చొక్కా లాగు వంక చూసుకుని నవ్వు కున్నాడు. అందరిచేత తను నాటకాలు ఆడిస్తే, ఇప్పుడు విధి తనచేత నాటకం ఆడిస్తున్నదని గొణుక్కున్నాడు.

---

# స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః

మధుసూదన్‌రావు కారు పార్క్ చేసి, వెనక సీట్లోని ప్యాకెట్లు తీసుకుని, లాక్ చేసి హుషారుగా మేడ యెక్కాడు. ఆ రోజు మేడంతా నిశ బ్దంగా ఉంది కారణం ఊహించలేకపోయాడు. చైతన్య స్రవంతిలా తిరిగే రాధిక జాడ కనిపించలేదు. ప్యాకెట్లు సోఫాలో పడేసి కూర్చున్నాడు.

"రాధీ! రాధికా...." పలుమార్లు పిలిచినా జవాబు రాలేదు. నిస్సుగ్గా లేచి పడక గదిలోకి దారితీశాడు. రాధిక గోడవైపు తిరిగి పడుకున్న ఆమె పక్కలు యెగిరి పడుతూ, ఆమె ఏడుస్తుందని అతనికి తెలిపాయి. వివాహ మైన పన్నెండేళ్ళ నుండి ఆమెలో ఆనందోత్సవాలే చూచాడుగాని యెన్నడూ ఆమె కంటిలో అశ్రుబిందువులు చూడలేదు.

"రాధీ! రాధీ ఇటు చూడు, ఏమిటి? యెందుకు ఏడుస్తున్నావు?"

"............"

"చెప్పు రాధిక! నా మనసు కీడును శంకిస్తుంది."

"ఏం చెప్పాలి?" నిసుకుగా లేచి కూర్చుంది. "నేను.... నేను గొడ్రాలిని ... పిల్లలంటే ఏమిటో తెలియనిదాన్ని, పాపిష్టిని. చాలా."

"అలా అని యెవరన్నారు?" అతని కళ్ళు ఎర్రబడ్డాయి.

"ఈ యింటి పెద్ద కోడలు, మీ ప్రియమైన వదిన.... ఈ అపహాసం భరించేకన్నా చావటమే మేలు...." రెండు చేతులమధ్య తలపెట్టుకుని

ఘోరున ఏడ్చింది రాధిక. వదిన పేరు వినగానే అతను కాస్త వెనక్కు తగ్గాడు. ప్రియమైన ఇల్లాలి దుఃఖం చూడలేకపోయాడు. ఆమె తల మృదువుగా నిమిరాడు.

"వదినకు పిచ్చి యెత్తిందేమో, ఊర్కో రాధీ." చాలాసేపటికి రాధిక వెక్కిళ్ళు ఆపుకుంది.

"అసలు వదినగారలా యెందుకన్నారు?"

"మీకు తెలుసుకదా పిల్లలని నేను యెంత అపురూపంగా చూస్తానో. వందలుపోసి కొన్న ఆటవస్తువులు పాడుచేసినా నేను ఒక్కమాటనలేదు. వివాహమైన క్రొత్తలో మీరు ప్రేమతో బహూకరించిన టాయిలెట్ సెట్ లోని అద్దం ముక్కలు, ముక్కలుగా చేశారు. నాకెందుకో అశుభంగా తోచింది. బేబిని రెండుదెబ్బలు వేశాను. అంతకే ఆమె యెన్నిమాటలన్నదని. ఇన్నాళ్ళకు మరో సత్యం తెల్సిందండీ, పరాయి పిల్లలపై ప్రేమ పెంచుకోవటం భ్రమేనని...." ఆమె చెప్తూనే ఉంది, మధుసూధనరావు ముఖం వివర్ణమయింది. యెంతో గాయపడితేగాని రాధిక అలా అనదు. ఆమె ప్రేమమయి, అందుకే వెలమదొరల సాంప్రదాయాలు, వేలమీదవచ్చే కట్నాలు వదలి మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాధికను వివాహం చేసుకున్నాడు. ఆమె కాలేజిలో అతనికి జూనియరు.

సాంప్రదాయాలు సరిపడక పోయినా, పుట్టింటి లేమిని చూపుతూ అత్తింటి బంధువులు హేళన చేసినా, భర్త చిరునవ్వు నీడన అన్నింటిని ప్రక్కకునెట్టి తాను నవ్వడానికే పుట్టానన్నట్టు బ్రతికింది. తనకు సంతానము లేదని ఏనాడూ తిరిగ్గా కూర్చుని విచారించలేదు. మధుసూదన్‌రావు అన్న శ్రీహరిరావుకు ఏటా సంతానం కలుగుతుంటే, తోడికోడలికి ఏ కష్టం కలుగకుండా రాధిక తాను పెంచింది. క్రొత్తవారికి పిల్లలను కన్నవారెవరో తెలుసుకోవటం కష్టంగా వుండేది. తన ఇద్దరి కొడుకులమధ్య అన్యోన్యత కలకాలం అలాగే నిలవాలని వృద్ధమాత యెప్పుడూ ప్రార్థించేది. అన్యోన్యతకు అసలు కారణం రాధికేనని కోడలిని విపరీతంగా అభిమానించేది. శ్రీహరిరావు భార్య అరుంధతి అయినా అసూయాపరురాలుకాదు. తో కోడలిపై కోపంవస్తే "ఆ చిన్నదొరసాని పని ఇదంతా" అంటూ పె



క్కవటమే అందరూ యెరుగుదురు. ఈనాడు అంత లేని మాటలన్నదంటే నమ్మశక్యం కాకుండా ఉంది. చెప్పింది రాధిక కాబట్టి నమ్మవల్సి వస్తోంది.

"అదంతా పీడకలగా మర్చిపో రాధికా. నీవు కావాలన్న శాంతినికేతన్ చీరలు తెచ్చాను లే." బయటనుండి ప్యాకెటు తెచ్చి విప్పాడు.

"ఇప్పుడేం వద్దండీ. నా మనసు బావుండలేదు."

"ఈ చీరలో నిన్ను చూడాలని యెంతో ఉత్సాహంగా వచ్చాను." అతను నిరాశగా ముఖం పెట్టాడు.

"మీరు మరీ చిన్న పిల్లల్లా పట్టుపడతారు" బలవంతంగా నవ్వి లేచింది. తెల్ల చీరపై కాఫీరంగు పువ్వులతో ఆకర్షణీయంగాఉన్న దుస్తులు రాధిక శరీరానికో వింత అందాన్ని చేకూర్చాయి. ఆమెకు ఉల్లాసం కల్గించే చోట్లన్నీ తిప్పి తీసుకువచ్చాడు. అందరూ నిదురబోయాక యిల్లుచేరి నిదురబోయారు. మర్నాడు ఏదో గ్రంథాలయం ప్రారంభోత్సవముందని భర్త వెళ్ళిపోయాక, వెల్తిగా తిరిగింది రాధిక. పిల్లలనుండి తప్పించుకోవటానికి తలనొప్పి సాకుతో తలుపులు బిగించింది. అరుంధతి అయినా ఒక్కసారి వచ్చి "ఏదో నోరు జారాను చెల్లీ" అంటే పోయేది. పిల్లలు చుట్టూచేరి చేసే అల్లరి చూచి గర్వంగా నవ్వుకుంది.

ఈ చిన్న దొరసాని పిల్లలను చూడకుండా యెన్నాళ్లుంటుందో చూద్దాం అనుకుంది. అటు పిల్లలను అదుపులో పెట్టలేక, ఇటు చిన్న కోడలికి నచ్చచెప్పలేక అత్తగారు సతమతమవుతున్నారు.

క్రొత్త రోడ్డు వేయించే విషయమై అధికారులతో వాదించి అలసటగా యిల్లు చేరాడు మధుసూదన్. రాధిక కిటికీ దగ్గర నిలబడి యెటో చూస్తుంది.

"రాధీ!" మృదువుగా భుజం తట్టాడు.

"వచ్చారా," వెనుకకు తిరిగింది. భర్త రెండు చేతులు పట్టుకుంది. ఉబికివచ్చే కన్నీరు బలవంతంగా ఆపుకుంది.

"ఏమండీ— వివాహమయిన యిన్నేళ్ళలో మిమ్మల్ని ఏదీ కోరలేదు. నా కోర్కెలు గ్రహించి మీరే అన్నీ తీర్చారు. ఇప్పుడు నా అంతట నేనే కోరే ఈ ఒక్క కోర్కె తీర్చండి."

"ఛ. నన్ను కన్నీటితో అర్థించాలా ! పిచ్చిదానా ! ఆజ్ఞాపించే అధికారం ఉంది." కన్నీరు వత్తి భుజాలచుట్టూ చేయిచుట్టాడు.

"మీ విశాల హృదయం నాకు తెలుసు. మనసు దర్పణం వంటిది. తెలిసి విసిరినా, తెలియక విసిరినా రాయి దాన్ని ముక్కలు చేస్తుంది. ఆ ముక్కలు అతికినా అసహజంగానే కనిపిస్తాయి. నా హృదయ దర్పణం ముక్కలు అయిపోయింది. నేను పిల్లలకు దూరంగా ఈ యింట ఉండలేను. వారిని దగ్గరకు తీసుకోనూలేను. నన్నీ బాధనుంచి రక్షించండి. నన్ను అపార్థం చేసుకోకండి ..." అతని చేతులు విడిపించుకుని మరో గదిలోకి పారిపోయి తలుపు వేసుకుంది "స్త్రీ అనాదిగా పురుషునికో సమస్యగానే మిగిలిపోయింది" అనుకుని నిట్టూర్చాడు మధుసూదన్‌రావు.

దంపతులకు చెందిన వస్తు సముదాయమంతా తోటలోని బంగళా చేరింది. అపరాధిలా అత్తగారికి పాదాభివందనం చేసి పరుగెత్తినట్టే కార్లోకి వెళ్లి కూర్చుంది రాధిక.

"అన్నయ్యా.... నన్నపార్థం చేసుకోవద్దు." దూరంగా నిల్చున్న అన్నగారివద్దకు వెళ్ళాడు అతను.

"అదేమిటి మధూ. మనము శాశ్వతంగా విడిపోతున్నామా. మరదలి మనసు కుదుటపడగానే వస్తారుగా." తమ్ముడి భుజం తట్టాడు. గదిలో అరుంధతి కుత, కుతలాడిపోతుంది. "సాగితేసరి- యింత చిన్న విషయానికి రాద్ధాంతం చేసి యిల్లు వదలాలా ? పోనీ." అనుకుంది. తోటలోకి వచ్చాక రాధిక కాస్త తేరుకుంది. ఉదయమే లేస్తూనే మొక్కల సంరక్షణలో లీనమయ్యేది.

* * *

రవీంద్ర భారతిలో చిత్రకారుల సమావేశం ఉందని భార్యాభర్తలు తయారవుతుండగా వరసకు ఆడబడుచు అయిన సుధాదేవి వచ్చింది. రాధిక తన ప్రయాణము మానుకుంది. ఆడపడుచు మర్యాదలన్నీ పొందిన పిమ్మట అరుంధతి అతిశయం, రాధిక మర్యాదలతో పోల్చి చూచుకున్న ఆమె హృదయం అరుంధతి పట్ల కసిగా మూలింది.



"ఒక్కసారయినా పిల్లలను తీసుకుని ఇటుగా వచ్చిందా మీ అక్క యెంత చేశావు, దానికి తెలుసులే. ఉత్తుత్త అలకలేగా సాగనిమ్మని. ఎలాగు ఆ స్తంతా తన బిడ్డలకేగా."

"పోనివ్వండి వదినా," తేలికగా సుధాదేవి నోరు మూసింది గాని, తన హృదయంలో బయలుదేరిన సంచలనాన్ని అణచలేకపోతుంది. తన వాటాలో నుండి ఒక్క పైసాకూడ అరుంధతి పిల్లలకు దక్కరాదు, దక్కగూడదు. స్థిర నిశ్చయానికి వచ్చింది. 'అనాథ శరణాలయాలకు రాస్తే ?' "యెవరినైనా దత్తత తీసుకుంటే ? అవేవి సాగవని తెలుసు ! శ్రీహరి, మధుసూదన్ల మైత్రి అలాంటిది. అన్నదమ్ములే కాక ప్రియమిత్రులు కూడా వారి మైత్రికి భంగం రాకుండా పని సాధించాలి. బాల్కనీలో నిలబడి ఆలోచిస్తుండగా నౌకరు నారయ్య సాయంత్రం పోస్టులో వచ్చిన ఉత్తరాలు తెచ్చాడు. వృద్ధ దాసి మంగమ్మ పూలమాల తెచ్చింది.

"యెక్కడ నుండి దొరసానమ్మా ఉత్తరం ?"

"నాన్నగారు రాసినట్టున్నారు." ఉత్తరం చించింది.

చి॥ లక్ష్మిసౌభాగ్యవతి రాధికను నాన్న ఆశీర్వదించి వ్రాయునది.

ఇక్కడంతా క్షేమము. నీ క్షేమము తెలుప గోర్తాను. నీ తరువాత ముగ్గురు చెల్లెండ్ల పెండ్లి యెలాగో చేశాను. పదే, పదే నిన్ను సాయం అడగటం సమంజసము కాదు కాని అడగక తప్పటంలేదు. ఆఖరు చెల్లి శశిరేఖ పెళ్ళిచేసి నిశ్చింతగా ఉండాలని. ఈ యేడు తన చదువుకూడా ఆపేశాం. అబ్బాయి భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో ఫిట్టర్‌గా ఉద్యోగం చేస్తున్నాడట. అయిదువేలు కావాలంటున్నారు. ఒక్కసారి నువ్వు వచ్చి చూస్తే నిశ్చయించుకుందాం. మీ అమ్మ నిన్ను అడిగినట్టు చెప్పమంది ...."

తను చూడటమంటే ఆర్థికంగా ఆదుకోమనే చిన్నగా నవ్వుకుంది.

"ఏమిటో ! దానిష్టం. నేను చెబితే వినేదా !" అంటుంది హాల్లో మంగమ్మ। "ఏమిటి మంగమ్మా ?" నవ్వుతూ వచ్చింది రాధిక.

"మా పెద్ద అమ్మాయి మొగబిడ్డలు లేరని భర్తకు మళ్ళీ పెళ్ళి చేసిందమ్మా. ఆ వచ్చింది దీన్ని నానా మాటలంటుందంట, తెచ్చి యిక్కడే ఉంచుకోరాదా. అట్టాండు నారయ్య...." ఆ తరువాత మంగమ్మ మాటలు

వినిపించలేదు. మెరుపులాంటి ఆలోచన ఆమె బుర్రను తొలిచివేయసాగింది. త్వరగా పడక గది చేరి తండ్రికి జవాబు రాసింది.

"రాధీ నీ కేం మతిగాని పోయిందా ? ఆవేశంలో ఏదో అంటున్నావనుకున్నాను. శశినేమిటి, నేను పెళ్ళిచేసుకోటం ఏమిటి ? బహు భార్యాత్వము యెప్పుడో మా వెలమ దొరల్లో అమల్లో ఉండేది. కాలంతోపాటు మనుష్యులు మారారు." అన్నాడు తీవ్రంగా.

"నామతి ఉందనే అంటున్నాను. మన ఆస్తి పాస్తులు పరాయివారికి పంచి పెట్టే విశాల హృదయం నాకులేదు. ఈ వివాహం జరగాలి...."

"వీల్లేదు. నా కెంత మాత్రం ఇష్టంలేదు, యెంత ఆడపిల్ల తండ్రి అయినా మీ నాన్నకు మనసెలా ఒప్పింది ?"

"మా నాన్న నా హృదయా వేదన గ్రహించారు. మీరు గ్రహించటం లేదు. సరే నేను చచ్చిపోతే యెలాగూ చేసుకుంటారుగా" అన్నది రోషంగా. "పిచ్చిమాటలు మాని శాంతంగా ఆలోచించు రాధీ, వదిన చిన్నమాటన్నందుకు యింత బాధ పడుతున్నావ్. రేపు శశి మాత్రం అనదా ?" "యెందుకంటుంది ? పట్టబోయే బిడ్డలు మన పిల్లలు. శశి నా చెల్లెలు." అన్నది. గర్వంగా. మధుసూదన్ యెన్ని విధాలుగా చెప్పినా వినలేదు. నిరాహార దీక్ష పూనింది. కడకు సాధించింది. ఆవేశం, పట్టుదలంత చెడ్డవి మరోటి లేవు. వాటిముందు విద్య, వివేకం కొరగానివే.

తిరుపతిలో పద్మావతీ దేవి ఆలయ ప్రాంగణములో శశిరేఖ మెడలో మాంగల్యం కట్టాడు మధుసూదన్. బంధువులు, స్నేహితులు గుస గుసలాడారు. రాధిక పట్టుదలతో వివాహం చేసిందిగాని భర్త పరాయి వ్యక్తి అనుకుంటే యెక్కడ లేని దుఃఖం వచ్చింది. బలవంతంగా నిగ్రహించుకుని తిరుగుతుంది. బంధుజనంతో బంగళాకు తిరిగివచ్చారు. "చంద్రికా ! మిగతా తతంగమంతా పూర్తి చేయండే నాకు తలనొప్పిగా ఉంది." రెండవ ... గదిలో దూరింది.



"రాధీ....తలుపు తీయి." పది నిమిషాలు పిలిచాక తలుపు తీసింది. వెంట డాక్టరున్నాడు. ఆ క్షణంలో భర్త అనురాగానికి గర్వపడింది. అతను యిచ్చిన మాత్రలు తీసుకుని పడుకుంది. తను నిదురబోతేగాని భర్త కదలడు కళ్ళు బలవంతంగా మూసుకుంది. యెవరో వచ్చారు గదిలోకి.

"చంద్రా ! రాధికి ఒంట్లో బావుండలేదు. ఈ లాంఛనాలు జరక్కపోతేనేం ?" భర్త నెమ్మదిగా అనటం వినిపించింది. అడుగుల సవ్వడి దూరం అయింది. అతన్ని బలవంతంగా అక్కడ నుండి పంపే బాధ్యత తన మీ దుందని తెల్పినా స్త్రీ కుండే సహజమైన బలహీనత వల్ల. అతని సమక్షంలో కనుకుతీసింది. కలత నిద్రనుండి మేల్కొన్న రాధిక సిగ్గుపడింది. తల దగ్గర ఈజీ చెర్‌లో వెనక్కు వాలి నిదుర బోతున్నాడు మధుసూదన్. తన ప్రక్కన చోటు చేసుకుని గువ్వలా ఒదిగి నిదురబోతుంది శశిరేఖ. అమాయకంగా నిదుర బోయే చెల్లి చెక్కిలి ముద్దాడింది. నెమ్మదిగా మంచము దిగింది.

"మధూ !" భర్త చెవిదగ్గర గొణిగింది."

"ఇప్పుడెలా ఉంది రాధీ ?"

"నాకేం ! బాగున్నాను, లేచి యిలా మంచముపైకి పడుకోండి మీరి మధ్య మరీ మొండికేశారు. చిన్నగా మందలించి గది విడిచి వెళ్ళిపోయింది ఆరోజే కాదు యేరోజు అతను శశిరేఖతో గడపాలని ఆమె సన్నిధిలో సర్వం మరిచిపోవాలని కోరలేదు. ఒకవిధంగా రాధికకు తృప్తిగానే వుంది "అక్కయ్య. నాకేమన్నా పుస్తకాలు తెప్పించి పెట్టు" అని చెల్లెలు అడిగినప్పుడు గర్వంతో కూడిన చిరునవ్వుతో తల పంకించేది. యెన్నో సాయంత్రాలు భార్యా భర్తలు షికారుకెళ్తే తోటలో ఒక మూల కూర్చుని చదువుతూ గడిపేది శశిరేఖ పేదరికంలో పెరగటం చేత ప్రతిదానికి రాజీపడటం అలవాటయింది తండ్రి వివాహము నిశ్చయించినాడు హృదయము పగలకుండా పదిల పర్చుకుంది. యెదిరించితే అక్కడనుండి యే సహాయమూ లభించదు. తండ్రి యెట్టి పరిస్థితులలోను వివాహం చెయ్యలేడు. యెదిగిన ఆడపిల్లను చూచి లోకం చేసే అవహేళన భరించేకంటే కుటుంబ గౌరవం కాపాడటము ఉత్తమని భావించింది. మధుసూదన్ ముసలి వాడేం కాదు

ఆ యింట్లో తనకు లభించే ఆదరణ యెలాంటిదో కూడు అంచనా వేసింది. భర్త వేశ్యాగృహంలో ప్రవేశించినట్టు రావటం పోవటం బాధగా తోచేవి, కోర్కెలను, ఆవేశాలను. ఆశలను అదిమిపట్టి యెప్పుడూ పుస్తకాలతో కాలక్షేపం చేయటం నేర్చుకుంది.

* * *

మూడురోజులు బెంగుళూరులో గడిపి వచ్చారు మధుసూదన్, రాధికలు. తోటలో మొక్కలను సంరక్షణ జరుగలేదని మాలిని కేకలేస్తూ వెళ్లిందామె. మధుసూదన్ పైకి వెళ్ళాడు, తనగదికి వెళ్తుంటే శశిరేఖ గదిలో మాటలు వినిపించాయి.

"ఏమోనమ్మా! మీ గొప్పోళ్ల సంగతులన్నీ చిత్రమే. యింత కాడికి పెండ్లెవరు చేయమన్నారు? కొత్త పెళ్ళికూతుర్లా తను ఆయ నెంబడి తిరుగుతూ మిమ్మల్ని ఇలా వదిలేయటానికి మనసెలా ఒప్పిందో? పరాయి దానివా సమాన చెల్లెలివి."

ఊరుకో మంగమ్మా ఏం మాటలవి. నాకిలాగే బావుంది."

"గొప్పోళ్ళకు గుండెలు లోతేనమ్మా. ఆయన కన్నా కట్టుకున్న దానివని కనికరాం లేదా? అసలు తప్పంతా మీ చేతుల్లో ఉంది."

"నా చేతుల్లోనా! లేదే?" నవ్వుతుంది శశిరేఖ!

"యహ పొండమ్మా. ఈ వనవాసం దేనికట. మీకు మొగాళ్ళను యెలా వశపరచుకోవాలో తెలియదు." ఈసారి ఆమెకు రోషం వచ్చింది కాబోలు.

"అదేం పెద్ద విషయం కాదు. పురుషుడు వెన్నవంటి వాడు. స్త్రీ అగ్ని గోళము. ఆ తీక్షణతకు కరిగిపోతాడు. స్వంత అక్కతో పోటీ పడటం చాతకాదు. నేను ఏమయినా ఫరవాలేదు." చిన్నదయినా శశి మాట్లాడిన మాటలు అతన్ని కదల్చివేశాయి. మంగమ్మ వెళ్ళిపోగానే అపరాధిలా గదిలోకి వెళ్ళాడు. శశిరేఖ అదిరిపడి లేచింది. ఆ సమయంలో యెప్పుడూ భర్త తన గదిలోకి రావటం యెరగదీ ఆరుమాసాల్లో.

"అంత అదిరిపాటు దేనికి శశీ?"



"లేదు బావా.... ఇప్పుడే వచ్చారా. అక్కయ్యేది?"

"క్రింద ఉన్నది క్రిందకురా. నాకో కప్పు టీ ఇద్దువుగాని." అతని వెనుక దిగి వచ్చింది, మంగమ్మ తెచ్చి ట్రే తీసుకుని టీ కలిపి యిచ్చింది.

ఆ నాటినుండి రాధికతోపాటు శశిరేఖను యెక్కడికి వెళ్లినా పిలిచేవాడు రాధికకు కోపము వచ్చినా వెంటనే సర్దుకొనేది. ఒకోసారి గంటలు గంటలు శశిరేఖ దగ్గర కూర్చుండి పోయేవాడు.

"అక్కయ్య కనిపెట్టుకుంటుంది వెళ్ళండి బావా"

"నా ఉనికి భరించరానిదిగా ఉందా శశీ?"

"బావా!" ఆమె కళ్ళు అశ్రుపూరితములయ్యేవి. "స్త్రీ భర్త సాన్నిధ్యంకంటే ఏం కోరుకుంటుంది బావా. మన కాపురం అందరి వంటిదికాదు. మీరు ఒకవైపు మొగ్గుచూపి కలతలురేపుట భావ్యం కాదు." అతను అత్యంత ప్రేమతో దగ్గరకు తీసుకునేవాడు.

"పరిహాసానికి కూడా కన్నీరా. నీ వింత క్షుణ్ణంగా ఆలోచిస్తావని తెలియదు" ఓదార్చి రాధిక దగ్గరకు వెళ్ళేవాడు. కాలం ప్రశాంతంగా గడిచిపోతున్నది.

* * *

మధుసూదన్, రాధికలు ద్రాక్షతోట వేయిస్తామని గోతులుతీయిస్తూ తీరిక లేకుండా ఉన్నారు శశిరేఖ తన శరీరంలో ఏదో మార్పు గమనించింది యెంతో సిగ్గుతో ఆ వార్త మంగమ్మ చెవిన వేసింది. మంగమ్మ సంతోషం యింతా అంతా కాదు. నౌకర్ల కందరకూ చాటింది. పెద్ద యజమానురాలికీ వార్త అందజేసి బహుమతి కొట్టాలని నారయ్య మధుసూదన్ తల్లి దగ్గరకు పరిగెత్తాడు. తలనొప్పితో పడుకున్న రాధికకే ఈ విషయము ఆలస్యంగా తెలిసింది. ఓపిక చేసుకుని లేచింది. తన శ్రమ ఫలించినందుకు, తోడికోడలి ముందు గర్వంగా తలెత్తుకు తిరిగే అవకాశము కలిగినందుకు ఎంతో ఆనంద పడింది. చెల్లెలి గదిలోకి పోబోయి, కిలకిల నవ్వులు వినరావటంతో ఆగిపోయింది.

"వదలండి బావా.... వదలమంటే. ఏమిటా అల్లరి?"

"ఊం... ఈ రోజు నాకెంత సంతోషంగా ఉందో తెలుసా?"

"యెంతేమిటి?" శశి కంఠం పరిహాసంగా వుంది.

"ఇలా దగ్గరకు వచ్చి నా హృదయముపై చెయ్యిపెట్టి చూడు తెలుస్తుంది."

"ఏం తెలుప వద్దులే"

"ఇంత సంతోషాన్ని నాకంద జేసిన నీకేం ఇవ్వగలను?"

"ఏమిస్తారేమిటి?"

"నువ్వేది కోరితే అది. నా ప్రాణమైన సరే...." అక్కడ నిలబడలేకపోయింది రాధిక. గదిలోకి పరుగెత్తి వచ్చి మంచాన్ని ఆశ్రయించింది.

మధుసూదన్ మారిపోతున్నాడు. శశి దాసదాసీ జనానికి అందజేసిన వార్త తనకు చెప్పలేదు. తనకాయింట్లో ప్రాముఖ్యం ఏంలేదా? ఆ క్షణంలో సర్వం యెవరో దోచుకుపోయినట్లు బాధపడింది.

"అమ్మగారూ! పెద్దమ్మగారు వచ్చారు." వార్త అందజేసి పరుగెత్తింది పనిపిల్ల. అత్తగారు వేరుగా వచ్చిన తరువాత రావటం మొదటిసారి తొందరగా బట్టలు సరిచేసుకుని వచ్చింది. క్రింది హాల్లోని దృశ్యము మరింత కలవరపరచింది. సిగ్గుల పెళ్ళికూతురిలా కూర్చున్న శశిని అక్కున చేర్చుకుని సంతోషం ప్రకటిస్తుంది అత్తగారు. చిరునవ్వుతో, గర్వంగా (అది రాధిక ఊహకావచ్చు) వింటున్నాడు మధుసూదన్.

తనంత ఒంటరి వారెవరు లేరని ఫీలయింది. తనపై తనకే జాలి కలుగసాగింది. వచ్చి అత్తగారికి పాదాభి వందనము చేసింది.

"లేమ్మా రాధికా. నీ కోర్కె నెరవేరింది. భగవంతుడు మిమ్మల్ని చల్లగా చూడాలి నాల్గుకాలాలపాటు."

"ఇప్పుడే వచ్చారా?"

"అవునమ్మా. పూజలో ఉండగానే నారయ్య వచ్చి చెప్పాడు. అదుంభతి వాళ్ళు కూడు చాలా సంతోషించారు వస్తామన్నారు. ఈ విధంగానైనా మీరంతా కలుసుకుంటున్నారని నాకు తృప్తిగా ఉంది. అత్తగారి మాటలు



వింటుంటే రాదిక హృదయము కలుక్కుమంది. తను యెవరిపై పగ సాదించాలని.... తన సర్వస్వము పణంగా పెట్టింది ... త్వరగా అటునుండి పూజాగృహముకేసి నడిచింది. సర్వ అలంకారములతో శిలలాఉన్న మూర్తి ముందు పడిపోయింది. భగవాన్! నా హృదయములో అసూయకు తావు ఉండనీయకు, తెలీక నేను పారేసుకున్న వస్తువుపై భ్రమతొలిగించి, త్యాగ గుణం ప్రసాదించు తండ్రీ. ప్రార్థిస్తూ అచేతనంగా పడిపోయింది. యెంతసేపలా వుందో తెలియదు. తన కత్యంత ప్రియమైన స్పర్శ అది. ఆ స్పర్శతో మెదడు పని చెయ్యటము మొదలు పెట్టింది.

"డాక్టరుగారిని పిలిపించండి బావా." దీనంగా అంది శశి.

"వద్దమ్మా. సంతోషంతో మతిపోగొట్టుకుని స్పృహకోల్పోయింది. ఇలా పడుకోబెట్టు బాబూ" మధు చేతులలోని రాధిక తనూలత సోఫాలో విశ్రాంతి తీసుకుంది.

"రాధీ రాధీ" ఆదుర్దానిండిన కంఠంతో పిలుస్తున్నాడు భర్త.

"ఆఁ. ఏంలేదు" సిగ్గుపడి లేచికూర్చుంది. దినమంతా వచ్చేపోయే బంధువులతో, అభినందనలతో గడిచిపోయిందామెకు. సాయంత్రము వెళ్ళి తోటలో, కూర్చుంది. వెనుకాలే శశిరేఖ వచ్చింది.

"అక్కా! ఇలా ఒంటరిగా కూర్చున్నావేం?"

"నేను వంటరిదాన్నేగా శశీ."

"అక్కా...." దెబ్బతిన్నట్లు చూచింది.

"యెందుకే ఆ అరుపు. అంత సంతోష వార్త దాసీలకు చెప్పావుముందు. అది నీ బంధువులకు అందింది."

"అక్కా! అపార్థం చేసుకుంటున్నావు. నీకు మొదట అందజేయాలనే రాత్రి నీ దగ్గర కూర్చున్నాను. తలనొప్పితో బాధ పడుతున్నావని, ఏ మాట చెప్పొద్దన్నారు బావగారు. ఉదయము నీ గదికి వద్దామనుకునే లోపలే, మంగమ్మ పసిగట్టి అడిగితే దాచలేక పోయాను. ఆమె అంత తొందరగా చాటిస్తుందని తెలియదు." అన్నది దీనంగా. అప్పటికే ఆమె కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి.

"ఛ, నేను యేమన్నానని," చెల్లిలిని దగ్గరగా తీసుకుని నుదురు ముద్దు పెట్టుకుని, కన్నీరు వత్తింది.

నవ్వుతూ మధుసూదన్ కూడా వచ్చాడు. అందరూ ఆ సాయంత్రము కులాసాగా గడిపారు.

మునుపులేని ఆరాటం, ఆందోళన, అవమానము, అనుమానము రాధిక గుండెల్లో గూడుకట్టుకుంటున్నాయి. మధుసూదన్ శశితో మాట్లాడు తున్నప్పుడు తన గుండెల నెవరో వేరుచేస్తున్నట్టు ఆరాటపడేది. భర్త కాసేపు కంటికి కనిపించకపోతే దూరమైపోతాడేమోనని ఆందోళన పడేది. అతను శశి గదిలో గంటసేపు గడిపితే తనను నిర్లక్ష్యము చేస్తున్నాడేమో నని, అవమాన పరుస్తున్నాడేమోనని రాధ శశి కాస్త నవ్వుతూ మాట్లాడితే భర్తను తనకు దూరం చేస్తుందని, అనుమానపడేది. అంతా రాధికదే ఊహ అనటానికి వీల్లేదు. మధుసూదన్‌కు తండ్రి నవుతాననే ఊహ అతి మధురంగా గర్వంగా ఉన్నది. అంత గర్వానికి కారణమైన శశి అంటే అపురూపము, ఆరాధనా ఉన్నాయి. మాతృత్వము పొందుతున్న ఆనందము కంటే తను ఆ యింటి కోడలుగా వచ్చిన కార్యము సఫలము అయినందుకు చాలా సంతోషించేది శశి.

ఆ రోజు మధురాధికలు యెటో వెళ్ళారు. తోచక ట్రాన్సిష్టర్ పట్టుకుని వెన్నెల్లోకి వచ్చింది. పచ్చికపై పడుకుంటే మనసు ఉల్లాసంగా ఉంది. ట్రాన్సిష్టర్‌లో వచ్చే కర్ణాటక సంగీతానికి తన గొంతు కలిపి సన్నగా పాడుతూ పడుకుంది. పిలువడానికి రెండుసార్లువచ్చి, ఆమె ఆనందానికి అంతరాయము కల్గించలేక వెళ్ళిపోయింది మంగమ్మ. బయట నుండి వచ్చిన మధు. రాధిక వాడి చూపులు లెక్కచేయక భార్యను వెతుక్కుంటూ ఆమె పడుకున్న చోటికి వచ్చాడు. తెల్లని, వెంకటగిరి చీరలో శరీరపు ఒంపులు దాచుకోలేక పోతుంది. కొందరు గర్భవతులు శరీరము లావెక్కి నికారంగా కనిపిస్తారు. శశిరేఖ మాత్రం అందంగా కనిపిస్తుంది. మోయలేని బరువు అన్నట్టు ఉంది.

"శశీ"



"మీరా." తిరిగి చూచింది. అతనికళ్ళు చల్లని వెన్నెలలు కురుస్తు న్నాయా అన్నట్లు ఉన్నాయి. ట్రాన్సిస్టర్ ఆఫ్ చేసింది. అతని కళ్ళల్లోకి చూస్తూ.

"ఊం. రాణీగారూ విహరిస్తుంటే" పక్కన నవ్వింది.

"పడుకున్నాను దొరగారూ" అన్నది.

"నిన్నిలా చూస్తూంటే మాటలు తడబడుతున్నాయి." నెమ్మదిగా వచ్చి ఆమె తలవైపు కూర్చున్నాడు. ఆమె అతని ఒడిలోకి ఒరిగిపోయింది.

"ఇలా వెన్నెలలో పడుకుంటే హాయిగా ఉందండీ."

"అలాగా పాపం. రోజూ ఉండదుగా నాకు నీ సాన్నిధ్యమే వెన్నెలగా ఉంటుంది శశీ. నాకింతటి ఆనందాన్ని యిచ్చిన నిన్ను ఎలా పూజించాలో."

"పూజలు పునస్కారాలు వద్దులెండి. ఇలా ప్రేమగాచూస్తే చాలు.

"అల్ప సంతోషివి శశీ! ఎప్పుడూ ఏవీ అడగవు. ఏం కోరికలు లేవా?"

"ఎందుకులేవు? అవి అడక్కుండానే తీరుతున్నాయి. అమృత మూర్తి అక్కయ్యవల్ల, అనురాగమూర్తియయిన మీవల్ల, అతని గుండెల్లో తలదాచుకుంది. అలాంటి కబుర్లతో కాలం తెలియలేదు. తన రేడియం వాచీకేసి చూచాడు. ఒంటిగంట చూపింది.

"చాల రాత్రి అయింది. శశీ!" అతను లేచాడు. ఆమె లేచింది.

"అబ్బ....కాళ్ళు వాచాయి." అన్నది. అతను చేతులమీదుగా తీసుకున్నాడు.

"దించండి."

"ఇక్కడ కాదు. మేడపైన, ట్రాన్సిష్టరు తీసుకున్నాడు.

"బావుంది. దించమంటే."

"దించనంటే" ఆమెలాగే సాగదీశాడు. అవలీలగా ఆమె నెత్తుకుని మేడ యెక్కాడు అతను సంతోషములో. తనకంటే ముందు మరొకరు వెళ్తున్నారన్న విషయము గ్రహించలేదు.

"గదిలో ఉక్కగా ఉంది" అన్నది.

"అయితే బాల్కనిలో పడుకో ప్రక్కవేయలేదు కదూ!"

"దించండి. నేను తెచ్చుకుంటాను."

"ఇంట్లో ఇంతమంది ఉండగా నీవు తెచ్చుకోవటమేం కర్మ."

"దినమంతా పనిచేసి వారు అలసిపోతారు. వద్దండి."

"అయితే మీ అక్కయ్యను పిలుస్తాను. రాధీ....రాధీ...." అంత వరకు అవతలిగదిలో నిల్చున్న రాధిక హృదయము కుమ్మరాములా ఉంది. పెదవులు బిగపట్టి కోపాన్ని దిగమింగింది.

"మీకు బొత్తిగా ఏం తెలియదు. దించండి" అతను భద్రంగా పడక కుర్చీలో దించాడు.

"నేను తెస్తానుండు." గదిలోకి వెళ్ళి పరుపుదిండుతెచ్చి అమర్చాడు. తన వస్తువులు తను తీసుకోలేని భర్త....ఈనాడు? రాధిక గదిలోకి పారి పోయింది. తను అరుంధతికి ఆస్తి దక్కకూడదనే అనుకుంది. కాని, తన భాగ్యం దొంగిలింపబడుతుందనుకోలేదు. తను నిర్మించుకున్న ఆశల సౌధంలోకి అప్సరసలా శశి ప్రవేశిస్తుందనుకోలేదు. రూపమేర్పడని సంతానముపై అపేక్షతో తనను చెల్లిలికి దాసిగా పనిచేయమనే భర్త రేపు సంతానాన్ని చూచుకుంటే ఏముంది? శశిరేఖ అతని హృదయాన్ని పరి పాలించే మహారాణి. ఆమెకు ఆమె సంతానానికి చాకిరీ చేసేదాసి తను. మంగమ్మకు, తనకు బేధంలేదు.

"ఇంతమంది పనివారుండగా నా పనులు నువ్వే చేయాలా రాధీ." అనే భర్త యెంత తేలికగా అవమాన పరిచాడు. అదంతా వ్యామోహము. బంధువులంతా శశిని మాతృస్థానములో కూర్చుండబెట్టి గౌరవిస్తే తను చూడలేదు చూచి భరించలేదు. భర్త తనను విస్మరించి శశిరేఖచుట్టూ తిరిగితే సహించలేదు. సహించి బ్రతుకలేదు. ఒకరోజు మధుసూధన్ రాధికల ప్రేమనుచూచి ఈర్ష్యపడే బంధు జనము. తనను చూచి పరిహసిస్తే భరించలేదు. అన్నింటికన్నా ముందు తను తప్పుకోవాలి. యెలా? యెలా? ఆలోచిస్తూ కిటికీదగ్గర కూర్చుంది. సూర్యోదయమయినా ఆమె కనులముందు అంతా చీకటిగానే ఉంది. అవిరామంగా స్రవించే అశ్రువులు ఒత్తుకుని



బయటకు చూచింది. మొక్కలకు మందుకొడుతున్న నారయ్యను చూడగానే ఆమె మస్తిష్కంలో మెరుపులాంటి ఆలోచన కల్గింది. గుండె నిబ్బరం చేసుకుని బాల్కనీలోకి తొంగి చూచింది. నిశ్చితంగా ఒక ప్రక్కకు తిరిగి పడుకుంది శశి. ఆమె ముఖానబడే భాస్కరునివేడి కిరణాలను నిరోధించాలని బాల్కనీలో తెర కడుతున్నాడు మధుసూదన్.

"యెందుకూ...." అంది అసహనంగా.

"ఉష్...." బయటకు వచ్చాడు. "రాత్రి ఆలస్యంగా నిదుర పోయింది. ఏ మాత్రం అలికిడి అయినా లేస్తుంది. పద." ఆమె ముఖం చూస్తే అంతమాట అనేవాడేకాదు. బుసలు కొడుతూ భర్తవెనుకాలే మేడ దిగింది రాధిక. రాధామాధవులమధ్య మరొకరికి స్థానము లేదనుకొన్నది.

"బెంగుళూరునుండి వ్యాపారం సాగటంలేదని మేనేజరు ఉత్తరంరాసి నెలరోజులయింది. వెళ్ళి విషయాలు కనుక్కోండి."

"రేపు వెళ్తాను. అమ్మగారికి సంపాదనపై మోజు పెరిగిందే" అన్నాడు నవ్వుతూ.

"మరి పెరక్కపోతే యెలా." రేపటికీ పనంతా పూర్తిచేసి భర్తతిరిగి వచ్చేసరికి శోకమూర్తిలా తను మిగిలిపోతుంది. తన శోకము నివారించుటకై తన బాధను మరచి పూర్వపు భర్త తనకు మిగులుతాడు. ఒకరికొకరు ప్రాణమై మిగిలిన జీవితము గడుపుతారు. తమ తదనంతరము ఆ ఆస్తి ఎవరికి పోతేనేం. గంగలో కలిస్తేనేం."

"అమ్మను రమ్మని ఉత్తరం రాయండి. నాకేదో భయంగా ఉంది. మీరుకూడా దగ్గర లేకుండా వెళ్తున్నారు" అంది శశి.

"ఇంకా పదిరోజులకుకాని ప్రసవించవన్నాడుగా డాక్టరు. రేపు సాయంత్రం వచ్చేయనూ! అమ్మగార్కి ట్రంక్‌కాల్ చేస్తాను. అన్నింటికి మీ అక్కయ్య ఉంది." మృదువుగా భార్య బుగ్గలు నిమిరి బయలుదేరాడు. అతను వెళ్ళాక వచ్చి మంచముపై పడుకుంది. తోచక పుస్తకం దీసింది. "అబ్బ యింకెన్నాళ్ళో ఈ బరువు" అనుకుంది. వారి సంతోషం చూస్తే అలాంటి బరువు ఓ బరువేనా అని నవ్వుకుంది. పాలగ్లాసుతో రాధిక ప్రవేశించింది.

"రా అక్కా" లేచి కూర్చుంది. చాలా రోజులకు అక్క తన గదిలోకి వచ్చింది. రాధిక వెళ్ళి చెల్లెలి మంచంలో కూర్చుంది.

"రావద్దామరి. నిన్న మొన్నంటే మీ బావగారు చూచుకొనేవారు." కాస్త నిష్ఠూరంగా అంది.

"పో." నవ్వుతూ ముఖం ప్రక్కకు తిప్పుకుంది.

"పోవాలి. మీ బావగారు నీ వెనకాల తిరుగుతూ పనులేం పట్టించుకోటంలేదు. ఈ పాలు త్రాగు. పుట్టబోయే బిడ్డలకెలాంటి రోగాలు రావని మందు పంపారు అత్తగారు. అది కలిపాను." పాలగ్లాసు అందించింది. రాధిక చెయ్యి వణకడం శశి గమనించనేలేదు. పాలు తీసుకుని గడగడ త్రాగేసింది.

"ఏం మందక్కా. వెగటు!" ముఖం చిట్లించింది.

"మందులు తియ్యగా ఉంటాయా...." శశికేసి చూడకుండానే బయటికి వచ్చింది. అదిరే గుండెను అదుపులోకి తెచ్చుకుంటూ రెండు మెట్లుదిగింది. క్రింది మెట్లదగ్గర భర్తను చూచి పాలిపోయిన ముఖంతో నిలబడిపోయింది.

"మీరు.... మీరు...."

"ఏమిటి రాధీ అలా చూస్తావు. నేనే. ట్రైన్ మిస్ అయింది." అతను పైకివచ్చాడు, ఆమె చర చర క్రిందికి దిగింది.

"మీరు వచ్చేశారా." ఆనందంతో లేవబోయిన శశి "అమ్మో" అంటూ కడుపు పట్టుకుంది.

"ఏమిటి శశీ." ఆమె భుజాలు పట్టి కుదుపుతూ అడిగాడు.

"కడుపులో నొప్పి, అబ్బా భరించలేని నొప్పి.... మంచినీళ్ళు" మెలికలు తిరిగిపోసాగింది. నీళ్ళు త్రాగించాడు. వాంతి చేసుకుంది. గదంతా వెగటువాసన వెయ్యసాగింది.

"ఏం.... ఏం తిన్నావు."

"ఏం తినలేదు.... అమ్మో, అక్కయ్య ఇస్తే కప్పు పాలు త్రాగాను.... బావా .... నా ప్రేవులు .... బయటికి వస్తున్నాయి.... జాలిగా చూచింది. ఆమెను చేతులపై ఎత్తుకుని క్రిందికి దిగాడు.



"మంగమ్మా.... నారయ్యా!" అతని అరుపులకు యింట్లోని నౌకర్లంతా హాల్లోకి వచ్చారు.

"జాఫర్‌ను కారు బయటకు తియ్యమను. మంగమ్మా రెండుదిళ్ళు తీసుకునిరా" నిమిషాలమీద అన్నీ జరిగిపోయాయి. దుమ్మురేగి కళ్ళల్లో పడితే కారు కదలిపోయిందని తెలుసుకున్నారు మిగిలిన నౌకర్లు.

"జాఫర్ .. పోనియ్యి..." మాటఇరవై మైళ్ళ స్పీడుతో పోతోందికారు.

"బావా నేను.... నేను.... బ్రతకను" ఒరిగిపోతోంది.

"వద్దుశశీ, ఆ మాటనకు. నా ఆస్తినంతా వెచ్చించి, నిన్ను రక్షించుకుంటాను." కదలకుండా గుండెల కదుముకున్నాడు. కారువెళ్ళి ఆస్పత్రి ముందాగింది. స్ట్రెచ్చర్ కోసం ఎదురుచూడక ఎమర్జెన్సీ రూమ్‌లోకి తీసుకెళ్ళాడు.

"డాక్టర్! ఆమెను రక్షించాలి బిడ్డ ఏమయినా పరవాలేదు."

"మా ప్రయత్నము మేము చేస్తాము" అతను వెళ్ళి తలుపు వేసుకున్నాడు. మంగమ్మతోబాటు మధుసూదన్‌రావు అసహనంగా, అసహాయంగా చూడసాగేడు. మరో గంటలో అన్నగారూ తల్లీ వచ్చారు.

"ఐ యామ్ సారీ! మా ప్రయత్నం మేం చేశాము స్ట్రాంగ్ పాయిజన్—"

మధుసూదన్ శిలలా నిలబడిపోయాడు. "నాతల్లో" అంటూ మంగమ్మ తీసే శోకాలు కూడా అతని చెవులకు సోకలేదు. పోలీసులు గొడవ కాకుండా అన్నీ చూచుకున్నాడు శ్రీహరిరావు

బిడ్డతో తీవిగా ఇంట్లోకి రావాల్సిన శశి విగతజీవియై. నిర్మలంగా నిశ్చలంగా భర్త ఒడిలో పడుకుని యిల్లుచేరింది. సాయంత్రము వరకు ఆమెను అగ్నిదేవుడికి ఆహారంగా సమర్పించి, అందరూ యిల్లుచేరారు. గదిలో శిలా ప్రతిమలా కూర్చున్న రాధికలో చలనము కలుగసాగింది. తలగోడకువేసి బాదుకుంది. భర్తను క్షమార్పణ కోరాలని ఎంతో ధైర్యం కూడగట్టుకుని అయినారుసార్లు లేచి, కూర్చుండి పోయింది. కోళ్ళు కూస్తున్నాయి. నెమ్మదిగా లేచి శశి పడుకునే గదిలోకి వెళ్ళింది.

రాత్రి భర్త ఆ గదిలోనే పడుకోవటం చూచింది. లైటువేసింది. నలగని పడక ఆమెను వెక్కిరించింది. క్రిందికి దిగబోయింది.

"ఏం మనుషులో, గొప్పోళ్ళమనస్సులో కనికారం ఉండదే మంగమ్మా."

"ఏం గొప్పో. ఇంత పాపమా." వినలేక మళ్ళీ తన గదిలోకి పరుగెత్తింది.

మసక వెల్తురులో గది గుమ్మముదగ్గర కాగితము కనిపించింది. ఆత్రంగా తీసింది. విప్పింది భర్తవ్రాతే.

రాధికా అననా, రాక్షసీ అననా ....

"స్త్రీని.... కవులు యెంత అందంగా వర్ణిస్తారు. స్త్రీ హృదయము అసూయకు ఆలవాలమని నేడో కఠిన సత్యము తెలుసుకున్నాను. మనది ప్రేమ వివాహము. దాని పర్యవసానము ఇంత దారుణంగా వుంటుందని నేను ఊహించలేదు. బిడ్డలు లేరని నేను ఏనాడు విచారించలేదు. పసిబిడ్డల చిలిపి చేష్టలు చూసినప్పుడు క్షణం చలించినా, ఇంతే రాసిపెట్టి ఉందని సరి పెట్టుకునేవాడిని. నా మెదలువంచి. వద్దో అంటున్నా నాకు తిరిగి వివాహం చేశావు. నా వంశాంకురమునకు కారణమైన నిన్ను నా హృదయములో దేవతగా పూజించుకున్నాను. నీవు మట్టిబొమ్మవని నాకేం తెలుసు. నా ఊహాలకు... తీయని ఊహలకో రూపము ఏర్పడకముందే, నా ఆశలు, తుంగంటించావు. నీదెంత పాషాణ హృదయము. నీవిచ్చిన విషము ఔషధంలా త్రాగిన నీ రక్తం పంచుకు పుట్టిన చెల్లెలిని చూస్తూ యెలా నిగ్రహించుకున్నావు? నీలో యింత అసూయ ఉందని తెలిస్తే, ఆ అమాయకురాలిని కొట్టేవాడిని, తిట్టేవాడిని, నీ అసూయాగ్నిలోపడి భస్మము కానిచ్చేవాడినేకాను నీ ఆస్తిని, అతిశయాన్ని, వంతాన్ని నీకే వదిలి పోతున్నాను. ఎక్కడికో ఎందుకో నాకే తెలియదు...." అంతే తరువాత అలాగే విరుచుకు పడిపోయింది. శబ్దంవిన్న మంగమ్మ పరుగున వచ్చింది. "రాధమ్మో... రాధమ్మతల్లో" అంటూ వచ్చేసంత వేగంగా పరుగెత్తుకు పోయింది క్రిందికి.